తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
21 Glorious years
epaper.vaartha.com WWW.VAARTHA.COM హైదరాబాద్ సిటీ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
9-1-2018 మంగళవారం సంపుటి :23 సంచిక : 339 పేజీలు :16 వెల : 5.00


సోమవారం తాండూరులో కారును ఢీకొడుతూ లాడ్జి సెల్లార్‌లోకి దూసుకుపోయిన లారీ

రహదారులు రక్తసిక్తం

రెండు వేర్వేరు ప్రమాదాల్లో ఆరుగురు దుర్మరణం

గద్వాల జిల్లాలో బొలెరో బోల్తా... ఐదుగురు మృతి

తాండూరులో పార్క్ చేసిన కారును ఢీకొట్టి లాడ్జి సెల్లార్‌లోకి దూసుకుపోయిన లారీ

హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త: జోగుళాంబ గద్వాల జిల్లాలో ఆదివారం అర్థరాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మరణించగా 15 మంది గాయపడ్డారు. ఇందులో కొందరి పరిస్థితి ఆందోళనకరంగా వుంది. చిన్నపాడు గ్రామానికి చెందిన కూలీలు గద్వాల పట్టణంలోని ఓ మిల్లులో పనిచేస్తున్నారు. ఆదివారం అర్థరాత్రి ≫2


గద్వాల జిల్లాలో సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాద దృశ్యం

తెలంగాణ చట్టసభలు దేశానికే ఆదర్శం


ఉదయ్‌పూర్ సమావేశానికి హాజరైన ప్రభుత్వ విప్‌లు

శీతాకాల సమావేశాలు కూడా 20రోజులు నడిపాం!
వేతనాలపై చట్టసభ సభ్యులందరికీ ఒకే విధానం
ప్రజల ఆశలు వమ్ముకాని రీతిలో సభానిర్వహణ
రాజస్థాన్‌లో 2 రోజుల అఖిల భారత విప్‌ల సదస్సు
తెలంగాణ రాష్ట్రం నుంచి హాజరైన ప్రభుత్వ విప్‌లు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి 8: రాజస్థాన్ రాష్ట్రంలోని ఉదయపూర్‌లో రెండు రోజుల 18వ అఖిల భారత విప్‌ల సదస్సు సోమవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా రాజస్థాన్ ముఖ్య మంత్రి వసుంధరరాజే, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి అనంత కుమార్, కేంద్ర మంత్రి విజయ్ గోయెల్ పాల్గొన్నారు. ఈ సదస్సుకు తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రభుత్వ చీఫ్ విప్‌లు, ప్రభుత్వ విప్‌లు హాజరయ్యారు. అసెంబ్లీ ప్రభుత్వ విప్‌లు గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, గంపా గోవర్దన్, శాసనమండలి చీఫ్ విప్ పాతూరి సుధాకర్‌రెడ్డి, శాసన మండలి ప్రభుత్వ విప్‌లు డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, బోడకుంటి వెంకటేశ్వర్లు, టిఆర్ఎస్ పార్లమెంటరీ విప్ జి.నగేశ్, అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ నరసింహాచార్యులు హాజరయ్యారు. ఈ సదస్సులో పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ గోవాలో 2014లో, విశాఖపట్నంలో 2016లో నిర్వహించిన ఆల్ ఇండియా విప్స్ సదస్సులో చేసిన సిఫార్సులను సక్రమంగా అమలు చేయడంలో తెలంగాణ రాష్ట్ర చట్టసభలు ముందంజలో ఉన్నాయని తెలిపారు. గత సదస్సుల్లో చేసిన తీర్మానాలు తెలంగాణలో అమలు జరుగుతున్న తీరును ఆయన వివరించారు. ఫ్లోర్ మేనేజ్‌మెంట్, క్రమశిక్షణ, ప్రైవేటు మెంబర్ బిల్లు, కోడ్ ఆఫ్ కండక్టు, కోడిఫికేషన్ ఆఫ్ ప్రివిలేజెస్, సభ్యుల హాజరు శాతం, సభ్యులకు శిక్షణ, ఈ-లెజేస్లేచర్, మినిమం నెంబర్ ఆఫ్ వర్కింగ్ డేస్ వంటి అంశాలపై గోవా సదస్సు తొమ్మిది కీలకమైన సిఫార్సులు చేసిందన్నారు. తర్వాత విశాఖపట్నంలో జరిగిన విప్స్ సదస్సులో గోవా సదస్సు చేసిన సిఫార్సులు ఎలాఅమలు జరిగాయన్న అంశంపై చర్చ జరిగిందన్నారు.

అంతే కాకుండా దేశవ్యాప్తంగా చట్టసభల సభ్యులందరికీ జీత భత్యాల చెల్లింపులలో ఒకే విధానం ఉండేవిధంగా స్వతంత్ర కమిషన్ ఏర్పాటు,చట్ట సమావేశాల ప్రారంభానికి ముందు, సమావేశాల సమయంలోనే బిఏసీ సమావేశాలు నిర్వహించిన అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లతో కూలంకషంగా చర్చించి సభలో అర్థవంతమైన చర్చ జరిగేలా చూడటానికి ఇంటర్ పార్టీ ఫోరం ఏర్పాటు, ఎంపీ, ఎమ్మెల్యేలకు ఇచ్చే నియోజకవర్గాల నిధుల వినియోగంలో ఉన్న అవరోధాలను తొలగించడం వంటి అంశాలపై విశాఖపట్నం సదస్సు సిఫార్సులు చేసిందని రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. కొత్త రాష్ట్రమైనా ఈ సిఫార్సులను అమలు చేయడంలో తెలంగాణ ప్రభుత్వం ఫలవంతమైన కృషి చేసి అసెంబ్లీ, శాసన మండలి సమావేశాలను స్ఫూర్తిదాయకంగా నిర్వహిస్తున్నదన్నారు. బిఏసి సమావేశాలు ఏర్పాటు చేసి అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్ల సూచనలు తీసుకుని అన్ని అంశాలు చర్చకు వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. గోవా సదస్సు రికమండేషన్ల అనుసారం తెలంగాణ సమావేశాల పని గంటలు గణనీయంగా పెరిగాయని, ప్రైవేట్ మెంబర్ బిల్లుకు రెండు రోజులు కేటాయించుకున్నామని, సభ్యుల హాజరు శాతం గణనీయంగా పెరిగిందని, సభ్యులు క్రమశిక్షణగా వ్యవరిస్తున్నారని ఆయన వివరించారు.ప్రతి అంశం చర్చకు వచ్చేలా సభ్యులు అడిగిన ఏ ప్రశ్నకైనా ప్రభుత్వం సమాధానం ఇచ్చేలా ప్రజా సమస్యలను ≫2


సోమవారం కరీంనగర్‌లో ఐటి టవర్‌కు శంకుస్థాపన చేస్తున్న మంత్రి కెటిఆర్

కరీంనగర్‌కు మరో ఐటి టవర్


-మంత్రి కెటిఆర్

కరీంనగర్, జనవరి 8, ప్రభాతవార్త ప్రతినిధి: కరీంనగర్‌కు మరో ఐటి టవర్ మంజూరు చేస్తామని ఐటి, పురపాలక మంత్రి కెటిఆర్ అన్నారు. సోమవారం ఉజ్వల పార్కు వద్ద 25 కోట్లతో మంజూరైన ఐటి పార్కుకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్‌లో ఐటి టవర్ శంకుస్థాపన మొదటి రోజే 1000 మందికి ఉద్యోగాలు కల్పించుటకు బీజం పడిందని, ఇంకను వివిధ సాఫ్ట్‌వేర్ కంపెనీలు ముందుకు వస్తున్నాయని తెలిపారు. అందుకే మరో 100 మందికి ఎక్కువ ఉద్యోగాలు కల్పించుటకు జిల్లాలో మరో ఐటి పార్కుకు స్థలం కేటాయిస్తే మంజూరు చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్ మాట్లాడుతూ... హైదరాబాద్ తరువాత కరీంనగర్ పెద్ద ఐటి కంపెనీలకు నిలయంగా కావాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపి వినోద్, సాంస్కృతిక సారథి రసమయి బాలకిషన్, ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ తుల ఉమ, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్, బాలు ప్రసాద్ రావు, ఐడిసి చైర్మన్ ఈద శంకర్ రెడ్డి, తదితరులున్నారు.

విద్యార్థులకు 'తలకిందులు నరకం'

జహీరాబాద్‌లో ఓ హాస్టల్ వార్డెన్ పైశాచికం

తల్లిదండ్రులకు దూరంగా ఉన్న విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి, ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని కడుపునిండా పెట్టాల్సిన హాస్టల్ వార్డెన్ విద్యార్థుల పట్ల పైశాచికంగా ప్రవర్తించి వారికి నరకం చూపించారు. జహీరాబాద్‌లోని ఎస్టీ బాలుర హాస్టల్‌లో ఈ అమానుష ఘటన సంభవించింది.


3లో

నెల నెలా వస్తాం.. 6 నెలల్లో పూర్తి చేస్తాం

87,500 ఎకరాల ఆయకట్టుకు నీరందిస్తాం
తమ్మిళ్ల లిఫ్ట్ కింద వచ్చే వానాకాలం నీటి సరఫరా
మల్లమ్మకుంట, పల్లూరు, జూలకల్లు రిజర్వాయర్లు మంజూరు: హరీష్‌రావు


సోమవారం తమ్మిళ్ల లిఫ్ట్ పనులను పరిశీలిస్తున్న మంత్రులు హరీష్, జూపల్లి, లక్ష్మారెడ్డి

హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త: తమ్మిళ్ల లిఫ్ట్ కింద వచ్చే వానాకాలం నీళ్లిస్తామని నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ప్రతి నెలా వస్తాను, ఆరు నెలల్లో పూర్తి చేస్తామని ఆయనన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ తమ్మిళ్ళ లిఫ్టును ప్రారంభిస్తారని చెప్పారు. రాజోలిబండ డైవర్షన్ స్కీం (ఆర్డీఎస్) ఆయకట్టుకు జీవం పోసే తమ్మిళ్ల ఎత్తిపోతల పథకానికి సోమవారం మంత్రి హరీశ్‌రావు శంకుస్థాపన చేశారు. ఈ సంర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రాజెక్టు అంటే పదేళ్ళు అనేది గత ప్రభుత్వాల మాట, ఇది టిఆర్ఎస్ ప్రభుత్వం, వేగంగా పనిచేస్తాం, ప్రాజెక్టు పనులను ఫాస్ట్‌ట్రాక్ కింద నడిపిస్తాం, ఆర్డీఎస్‌కు పూర్వ వైభవం తీసుకు వస్తాం, 87,500 ఎకరాలను సాగులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నిసు_న్నాం అని హరీశ్ రావు అన్నారు. ఆర్డీఎస్ కోసం 2002లో ఉద్యమ నాయకుడిగా కెసిఆర్ పాదయాత్ర చేశారని, నడిగడ్డ ప్రజలు, రైతుల కష్టాలు స్వయంగా చూసి చలించి పోయారని ఆ పాదయాత్రలో మే మందరం ఉన్నాం, ఇన్నేళ్ల తర్వాత తెలంగాణ వచ్చింది, ఉమ్మడి ఎపిలో తెలంగాణ ప్రాంతం తీవ్ర నిర్లక్ష్యానికి గురైందనడానికి ఆర్డీఎస్ సాక్ష్యమని మంత్రి అన్నారు. 65 టిఎంసీల కేటాయింపులు ఉంటే ఆర్డీఎస్‌కు చివరికి 5 టిఎంసీలకు మించి నీరు రాలేదని తెలంగాణ రాకపోతే కెసిఆర్ సిఎం కాకుంటే తుమ్మిళ్ళ వచ్చేది కాదన్నారు. పాలమూరు జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులను పరుగెత్తిస్తున్నామని, కల్వకుర్తి ప్రాజెక్టు దగ్గరే ఒక రాత్రి పడుకునా ్నమని హరీశ్ రావు చెప్పారు. ఆపంచ అక్విడెక్ట్ దగ్గర ఆ గ్రామంలో నిద్రపోయామని, ఆపంచ అక్విడెక్ట్‌ను పూర్తి చేయించామని మంత్రి అన్నారు. మండుటెండల్లో పనిచేసి కాల్వల వెంట తిరిగామన్నారు. కాంగ్రెస్ హాయంలో 95 శాతం పలమూరు ప్రాజెక్టుల పనులు పూర్తయినట్లు కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ప్రకటనుల బూటకమని, 95 శాతం కల్వకుర్తి పూర్తయితే కేవలం 13 వేల ఎకరాలకు సాగునీరు ఎందుకిచ్చారని ఆయన ప్రశ్నించారు. తమ ప్రభుత్వం వెంటబడి భూసేకరణ, స్ట్రక్చర్స్ నిర్మాణం, ఇతర అన్ని పనులను వేగవంతం చేసి కల్వకుర్తి నుంచి 2016లో రెండున్నర లక్షల ఎకరాలకు నీరిచ్చినట్లు వెల్లడించారు. హెలికాప్టర నుండి కిందికి చూస్తే పాలమూరు జిల్లా పచ్చగా కన్పిస్తున్నదన్నారు. పాలమూరులో కొత్తగా 4.50 లక్షల ఎకరాలకు సాగునీరిచ్చినట్లు తెలిపారు. ఇదంతా ముఖ్యమంత్రి కెసిఆర్ దూరదృష్టి ఫలితమన్నారు. మిషన్ కాకతీయతో చెరువులను పునరుద్ధరిస్తామన్నారు. గద్వాల, ఆలంపూర్ నియోజకవర్గాల రైతాంగం కోసం రిజర్వాయర్లు కావాలని ఎంపి జితేందర్ రెడ్డి , మాజీ ఎంపి జగన్నాథం, నిరంజన్ రెడ్డి గట్టిగా పట్టుబట్టడంతో మల్లమ్మకుంట, వల్లూరు, జూలకల్లు రిజర్వాయర్లను మంజూరు చేసినట్లు తెలిపారు. ఆలంపూర్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉన్నా తమకు ప్రజలు ముఖ్యమని ప్రజల ప్రయోజనాలే ప్రాధాన్యమని అన్నారు. కొల్లాపూర్, గద్వాల, ఆలంపూర్ లలో ఉల్లిగడ్డ ధరలు పూర్తిగా తగ్గిపోయినపుడు నేరుగా రైతుల దగ్గరకే వెళ్లి ప్రభుత్వం కొని రైతులను ఆదుకుందన్నారు. మార్కెటింగ్ గోడౌన్ల సామర్థ్యాన్ని పెంచామని, రూ.18 కోట్లు ఖర్చు చేసి 30 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గద్వాల ప్రాంతంలో గోడౌన్ల నిర్మించినట్లు తెలిపారు. తుంగభద్రలో తెలంగాణకు కేటాయించిన నీటిని తమకు ఇవ్వాలని, తమకు నీటి కొరత ఉందని కర్నాటక కోరిందని, అయితే ఆర్డీఎస్ ≫2

పంట పెట్టుబడి నేరుగా రైతులకే

వ్యవసాయ మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త: ప్రభుత్వం ఇచ్చే పంట పెట్టుబడి పథకం ద్వారా నేరుగా రైతులకు నగదు చేరాలన్నదే తమ లక్ష్యమని వ్యవసాయ శాఖ మంత్రి పి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. పంట పెట్టుబడి సాయంపై సచివాలయంలో సోమవారం మంత్రి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన క్యాబినెట్ సబ్ కమిటి సమావేశం జరిగింది. ప్రభుత్వం ప్రకటించినట్లుగా రాష్ట్ర రైతాంగానికి ముందస్తు పెట్టుబడిగా ప్రతీ సీజనుకు ఎకరానికి నాలుగు వేల రూపాయలను ఎటువంటి ఇబ్బంది లేకుండా రైతులకు చేర్చాలనే అంశంపై విధివిధానాలను రూపొందించడంపై ఈ సమావేశంలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ దేశమంతా తెలంగాణ వైపు చూస్తోందన్నారు. రెవిన్యూ రికార్డుల ప్రక్షాళన తర్వాత కేటగిరి ఎ క్రింద రాష్ట్రంలో 71 లక్షల 75 వేల మంది రైతు ఖాతాలు ఉన్నట్లు లెక్క తేలిందని చెప్పారు. ఈ మొదటి సమావేశంలో అందరి అభిప్రాయాలను తీసుకున్నట్లు ఆయన వివరించారు. అంతేకాకుండా కమిటీ సభ్యులందరూ గ్రామాల్లో సభలు, సమావేశాల ద్వారా రైతులు, ప్రజా ప్రతినిధుల అభిప్రాయాలను తెలుసుకుంటున్నామన్నారు. జనవరి 10వ తేదీన మరోసారి సమావేశమవుతామని ఆయన వెల్లడించారు. ప్రస్తుతం రైతులకు ఉన్న బ్యాంకు ఖాతాల్లోనే ఈ నగదును జమ చేసినట్లయితే పాత బకాయిల కింద జమకడతారని రైతులు అనుమానం వ్యక్తం చేయడం సహజమన్నారు. దీనికై రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ అభిప్రాయాన్ని అడిగామని, మరుసటి సమావేశంలో చెబుతామని తెలిపినట్లు మంత్రి చెప్పారు. అందరి అభిప్రాయాలు, సలహాలను పరిగణలోకి తీసుకుని అందరికి ఆమోదయోగ్యమైన నిర్ణయాన్ని తీసుకుంటామని తెలిపారు. కాగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం బకాయిలు ఉంటే బ్యాంకులు ఈ పెట్టుబడి నగదును వాటికి జమ చేసుకుంటాయని, ఈ పరిస్థితిలో వ్యవసాయ పెట్టుబడులకు రైతులకు నగదు అందకపోవడంతో కష్టాలు తప్పవని ఈ సమావేశంలో మంత్రులు భావించారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని పంట పెట్టుబడి సొమ్మును బ్యారర్ చెక్కు ద్వారాను, నగదు రూపేణా రైతులకు ఇచ్చే సాధ్యాసాధ్యాలపై చర్చించారు. నగదు మొత్తాన్ని నేరుగా రైతులకు ఇవ్వడం సాధ్యంకాని పరిస్థితుల్లో ఏం చేయాలనేదానిపై ఎటువంటి నిర్ణయాన్ని తీసుకోలేదు. అయితే బ్యాంకులు వ్యవహరిస్తున్న తీరుపట్ల మంత్రి హరీష్‌రావు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసినట్లు తెలిసింది. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను లబ్దిదారులకు అందించే ≫2

350 డిగ్రీ కాలేజీలకు కోత?

వచ్చే విద్యాసంవత్సరం నుంచి తగ్గించేయత్నం
వర్సిటీల్లో 161 లెక్చరర్ పోస్టుల భర్తీకి త్వరలో నోటిఫికేషన్: పాపిరెడ్డి
2లో

పంచాయతీల పటిష్టతకు కొత్తచట్టం

గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాకారం చేస్తాం
పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి మంత్రి జూపల్లికృష్ణారావు
కొత్త పంచాయతీరాజ్ చట్టం రూపకల్పనపై సబ్ కమిటీ భేటీ

హైదరాబాద్, జనవరి 8 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పంచాయితీలను బలోపేతం చేయడమే లక్ష్యంగా కొత్త పంచాయితీరాజ్ చట్టం ఉండబోతుందని పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం ఎంసిహెచ్‌ఆర్‌డిలో కొత్త పంచాయితీరాజ్ చట్టం రూపకల్పనపై మంత్రి జూపల్లి కృష్ణారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన మంత్రుల సబ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కె.తారకరామారావు, తుమ్మల నాగేశ్వరరావు, ఈటెల రాజేందర్, హరీష్‌రావు, ఇంద్రకరణ్‌రెడ్డితో పాటు అధికారులు నర్సింగరావు, వికాస్‌రాజ్, స్మితసభర్వాల్, నీతు కుమారి, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి చెల్లప్ప, న్యాయశాఖ కార్యదర్శి నిరంజన్‌రావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్త తయారుచేయాలనుకుంటున్న పంచాయితీరాజ్ చట్టం ఏవిధంగా ఉండాలన్న అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. గ్రామాలు అభివృద్ధి, సర్పంచ్‌ల విధులు అధికారాలు, గ్రామ స్వరాజ్యం కోసం తీసుకోవాల్సిన అంశాలు, నిధులు తదితర వాటిపై చర్చించారు. అనంతరం ≫2


సోమవారం హైదరాబాద్‌లో పంచాయతీరాజ్ సబ్‌కమిటీ భేటీ దృశ్యం

ఇసుక మాఫియాకు సర్కార్ వత్తాసు!

సాయిలు విఆర్ఎ కాదని కెటిఆర్ అనడం సిగ్గుచేటు

బాధితులకు నష్టపరిహారం చెల్లించేంతవరకు పోరాటం

కన్నీటి పర్యంతమైన సాయిలు భార్య సాయవ్వ



సోమవారం హైదరాబాద్‌లో మీడియాతో సాయిలు కుటుంబసభ్యులు

చిక్కడపల్లి, జనవరి 8 ప్రభాతవార్త: రాష్ట్రంలో ఇసుక మాఫియాకు ప్రభుత్వం వత్తాసుపలుకుతోందని, మున్మూర్తికి సాయిలును హత్య చేసింది మాఫియానే అని తెలంగాణ సామాజిక ప్రజాసంఘాల ఐక్యవేదిక(టి-మాస్ ఫోరం) రాష్ట్ర కమిటీ ఆరోపించింది. అక్రమ ఇసుక రవాణాను వ్యతిరేకించిన వారిపై దాడులు చేస్తోందన్నారు. నేరెళ్ల ఘటన మరవక ముందే తాజాగా కామారెడ్డి జిల్లా పిట్లం మండలం కారేగాం గ్రామంలో వీఆర్ఏ సాయిలును ఇసుక మాఫియానే ట్రాక్టర్‌తో తొక్కించి హత్య చేసిందని ఆరోపించింది. దీనికి నిరసనగా బాధిత కుటుంబీకులతో కలిసి టి-మాస్ ఫోరం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సోమవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మీడియా ప్రతినిధుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాగాయకుడు గద్దర్, ఫోరం రాష్ట్ర కన్వీనర్ జాన్ వెస్లీ మాట్లాడుతూ సాయిలును హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మంత్రి కెటిఆర్ వీఆర్ఏ కాదని అనే పదాలు చేయడం సిగ్గుచేటన్నారు. సాయిలును వీఆర్ఏ అని మృతి చెందిన రోజు స్థానిక ఎస్ఐ విచారణలో ప్రకటించారని తెలిపారు. ఆయన వీఆర్ఏ కాకుంటే తక్షణమే అక్కడి మండల తహశీల్దార్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. మృతుడి భార్యకు ఉద్యోగం, కుటుంబానికి రూ.25లక్షల నష్టపరిహారంతో పాటు, మూడె కరాల సాగుభూమి, డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు ఇప్పించాలని, లేని పక్షంలో టిమాస్, ఇతర ఉద్యోగ, కార్మిక, ప్రజాసంఘాలతో కలిసి పెద్దఎత్తున పోరాటం చేస్తామన్నారు. మానవహక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. మృతుడి భార్య సాయవ్వ మాట్లాడుతూ తన భర్త విధి నిర్వహణలో హత్య చేయబడ్డారని కన్నీటిపర్యంతమయ్యారు. ప్రతి బుధవారం మండల కార్యాలయానికి వెళ్లి విధులను నిర్వహిస్తారని, తరచూ విధులకు వెళ్లి హత్యకు గురయ్యారన్నారు. సిఐటియు జాతీయ కార్యదర్శి ఆర్.సుధాభాస్కర్ మాట్లాడుతూ 8 నెలలుగా సాయిలు వీఆర్ఏగా పనిచేస్తున్నారని, హత్య చేయబడిన రోజు కూడా ఆయన విధుల్లో ఉన్నట్లు ఆయన మెడలో వేసుకున్న రెవెన్యూ గుర్తింపు బిళ్లనే సాక్ష్యమన్నారు.

6 నెలల్లో పూర్తి చేస్తాం

≫ గురించి వారిని నిలదీసినట్లు మంత్రి చెప్పారు. ఆర్ఏస్ ఆధునీకరణ పనులను పూర్తి చేసేందుకు సహకరిస్తామని కర్నాటక మంత్రి పాటిల్ తెలంగాణకు హామీనిచ్చారన్నారు. ఆలంపూర్‌లో శెనగలకు మద్దతు ధర లభించేందుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. వచ్చే ఖరీఫ్ నుంచి పంట పెట్టుబడుల కోసం ప్రతి ఎకరానికి 8 వేల రూపాయలు ఎలా ఇవ్వాలి, చెక్కు లేదా నగదు ఇవ్వాలని మెజారిటీ రైతులు అభిప్రాయపడుతున్నారని, రైతులు కోరినట్లు ఇస్తామని, రైతులకు మేలు చేయడం మా లక్ష్యమమని, తమది రైతు సంక్షేమ ప్రభుత్వమని అన్నారు. గతంలో లంచాలు ఇవ్వనిదే ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు అయ్యేవి కాదని, కొత్త వ్యవసాయ కనెక్షన్ల కోసం లంచం ఇవ్వవలసి వచ్చేదని ఎద్దేవా చేశారు.

350 డిగ్రీ కాలేజీలకు కోత?

వచ్చే విద్యా సంవత్సరం నుంచి తగ్గించేయత్నం: పాపిరెడ్డి

హైదరాబాద్, జనవరి 8 ప్రభాతవార్త: వచ్చే విద్యా సంవత్సరంలో 350 డిగ్రీ కాలేజీలను తగ్గించే యోచన ఉన్నట్లు తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ టి. పాపిరెడ్డి తెలిపారు. త్వరలో రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో 161 లెక్చరర్ల పోస్టులభర్తీకి నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు చెప్పారు. విద్యా సంస్కరణల్లో భాగంగా కొన్ని చోట్ల పెద్దగా అడ్మిషన్లు లేని కొన్ని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీలను గుర్తించి అందులో 350 వరకు రద్దు చేయనున్నట్టు పాపిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఉన్నత విద్యా పాలక మండలి సమావేశం జరిగింది. అనంతరం ఇందులో చర్చించిన అంశాలను ఆయన వెల్లడించారు. తొందరలోనే డిగ్రీకాలేజీల ప్రిన్సిపాళ్లు, ప్రైవేటు యాజమాన్యాలతో తొలగించనున్న డిగ్రీ కాలేజీల గురించి చర్చించనున్నట్లు పాపిరెడ్డి స్పష్టం చేశారు. అనంతరం ఎస్ఏ కాలేజీలను రద్దు చేయాలనేది విస్తృతంగా నిర్ణయిస్తామని ఆయన తెలిపారు. గత విద్యా సంవత్సరంలో కొన్ని డిగ్రీ కాలేజీల్లో అతి తక్కువ అడ్మిషన్లు జరిగాయన్నారు. అలాంటి వాటిని కొనసాగించవద్దని భావిస్తున్నామని ఛైర్మన్‌పాపిరెడ్డి పేర్కొన్నారు.రాష్ట్రంలోని వర్సిటీల్లో ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, నాన్ టీచింగ్ సిబ్బంది నియామకానికి కూడా సన్నాహాలు చేస్తున్నామని ఆయన వివరించారు.

రహదారులు రక్తసిక్తం

≫ విధులు ముగించుకున్న తరువాత అందరు ఒక బొలెరో వాహనంలో స్వగ్రామానికి పయనమయ్యారు. వీరు ప్రయాణిస్తున్న వాహనం పారెడ్డే వద్ద ఒక్కసారిగా అదుపు తప్పి రోడ్డుపై బోల్తా పడింది. ఈ ఘటనలో బొలెరోలో వున్న చిన్నపాడు గ్రామానికి చెందిన కోట్ల వెంకన్న, కమ్మరి లోహిత్, కమ్మరి గీతమ్మ, ఎమునపల్లి గ్రామానికి చెందిన అరుణమ్మలు అక్కడికక్కడే మరణించారు. వీరితో పాటు వున్నవారు గాయపడగా అందరిని గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఇందులో కొందరి పరిస్థితి ఆందోళనగా వుంది. ఘటనా స్థలానికి జిల్లా ఎస్పీ విజయ్ కుమార్ ఇతర అధికారులు సందర్శించారు.

చక్రాల కింద నలిగిపోయిన పాల వ్యాపారి

తాండూరు టౌన్, ప్రభాతవార్త: తాండూరులో సోమవారం తెల్లవారుజామున ఒలారీ ఘోర బీభత్సం సృష్టించింది. లారీ అతివేగంతో రోడ్డు పక్కన పాలవ్యాపారం చేసుకుంటున్న ఓ వ్యక్తిని ఢీకొట్టింది. అదేవేగంతో లాడ్జి ముందు పార్క్ చేసిన కారును ఢీకొడుతూ లాడ్జి సెల్లార్‌లో దూసుకు పోయింది. ప్రమాదంలో రోడ్డు పక్కల పాల వ్యాపారం చేసుకుంటున్న వ్యక్తి దుర్మరణం చెందాడు. లారీ చక్రాల కింద నలిగిపోయాడు. ఈ విషాద సంఘటన తాండూరులో తీవ్ర కలకలం సృష్టించింది. ఇందుకు సంబంధించి స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు.. తాండూరు పట్టణంలోని గుమాస్తానగర్‌కు చెందిన శ్రీశైలం పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న బాలాజీ డీలక్స్ లాడ్జ్ ముందు ఉదయం పూట పాల పాకెట్లను విక్రయిస్తుంటాడు. రోజు మాదిరిగానే సోమవారం పాలను విక్రయిస్తున్నాడు. అయితే, కోడంగల్ రోడ్డు మార్గం ఫ్లైఓవర్‌పై నుంచి ఇందిరాచౌక్ వైపు బొగ్గు లోడ్‌తో వెళ్తున్న లారీ (ఎంహెచ్23, యు1528) వేగంగా దూసుకువచ్చింది. అతివేగంతో వచ్చిన లారీ బాలాజీ లాడ్జ్ ముందు పాల వ్యాపారం చేసుకునే శ్రీశైలంను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శ్రీశైలం లారీ చక్రాల కింద నలిగి నుజ్జునుజ్జు అయిపోయాడు. అదేవేగంతో లారీ లాడ్జిముందు పార్కింగ్ చేసి ఉంచిన కారును ఢీకొట్టింది. కారుతో పాటు లారీలాడ్జి సెల్లార్‌లోకి దూసుకుపోయింది. కారు పూర్తిగా ధ్వంసమైంది. ప్రమాదం జరిగిన వెంటనే లారీ డ్రైవర్ అక్కడినుంచి పారిపోయారు. విషయం తెలుసుకున్న పట్టణ సిఐ ప్రతాపలింగం, ఎస్ఐ సురేందర్‌రెడ్డి సిబ్బందితో వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. లారీ చక్రాల కింద నలిగిపోయిన శ్రీశైలం మృతదేహాన్ని పట్టణంలోని జిల్లా ఆసుపత్రికి తరలించారు. లారీలో బొగ్గులోడ్ ఉండటంతో పోలీసులు జెసిబి, ట్రాక్టర్ల సహాయంతో లారీలో ఉన్న లోడ్‌ను ఖాళీ చేయించారు. అనంతరం అక్కడి నుంచి లారీని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మరోవైపు విషయం తెలుసుకున్న ప్రజాప్రతినిధులు, స్థానికులు పెద్దఎత్తున సంఘటన స్థలానికి చేరుకున్నారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ సునితాసంపత్, డిసిసిబి మాజీ ఛైర్మన్ లక్ష్మారెడ్డి, నాయకులు డాక్టర్ సంపత్, టిడిపి ఫ్లోర్‌లీడర్ సుమిత్‌గౌడ్ తదితరులు సంఘటన స్థలానికి చేరుకొని లారీ బీభత్సంపై ఆరాతీశారు. అదేవిదంగా మృతుని కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు పోలీసులు వెల్లడించారు.

పంచాయతీల పటిష్టతకు కొత్తచట్టం

≫ వివరాలను మంత్రి జూపల్లి కృష్ణారావు మీడియాకు వెల్లడించారు. గ్రామాల రూపు రేఖలు పూర్తిగా మార్చేలా, గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాకారం చేసేలా చట్టం రూపకల్పన చేస్తున్నామని తెలిపారు. పంచాయితీలను బలోపేతం చేయడమే లక్ష్యంగా కొత్త చట్టం ఉండబోతుందన్నారు. సర్పంచ్‌లకు విస్తృతమైన అధికారాలు, పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం ద్వారా స్థానిక సంస్థలను మరింత పటిష్టం చేయనున్నట్లు తెలిపారు. ఎవరైనా ప్రజలకు సరైన సేవ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే మాత్రం చర్యలు తీసుకునేలా చట్టం ఉండబోతుందన్నారు. కొత్త పంచాయితీలఏర్పాటు, తాండాలనుపంచాయితీలుగా మార్చే అంశంపై చర్చించనున్నట్లు తెలిపారు. ఖర్చుతగ్గించేలా ఎన్నికల ప్రక్రియను త్వరగా పూర్తిచేసే అంశాన్నిపరిశీలించాలని సబ్‌కమిటీ అధికారు లకు సూచించిందని తెలిపారు.కాగా మంగళవారం కూడా మరోసారిసమావేశం కావాలనినిర్ణయంతీసుకుంటున్నట్లు తెలిపారు.

పంట పెట్టుబడి నేరుగా రైతులకే

≫ విషయమై బ్యాంకులు నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్యాంకులు సకాలంలో లక్ష్యాల మేరకు ఋణాలు చేయక ఆయా పథకాలను నీరుగార్చుతున్నాయని విమర్శించారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రులు టి నాగేశ్వరావు, ఈ రాజేందర్, కెటిఆర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక సలహాదారు రాజీవ్ శర్మ, వ్యవసాయ శాఖ కార్యదర్శి సి పార్థసారధి, వ్యవసాయ శాఖ కమిషనర్ డాక్టర్ ఎం జగన్మోహన్, ఆర్థిక శాఖ కార్యదర్శి రామకృష్ణ, టిఎస్‌సిఎస్‌బి ఛైర్మన్ కె రవీందర్‌రావు, రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ ప్రతినిధులు, పోస్టల్ శాఖ సిజిఎం, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

వార్తాఫలం

మేషం: ఇంటికోసం రుణాలు చేస్తారు. కొన్ని కుటుంబ సమస్యలకు అవకాశం. మనోవ్యధలకు అవకాశం. రుణాలు కొంతవరకు తీరుస్తారు.

వృషభం: కొన్నిశారీరక శ్రమలకు అవకాశం. భార్యాపుత్రులతో విరోధానికి అవకాశం. కొన్నిచోట్ల ధనహానికి అవకాశం.

మిథునం: వ్యాపారంలో రుణాలు చేస్తారు. పాతరుణాలను తీరుస్తారు. సామాన్య ధనలాభాలను పొందుతారు. వృత్తివ్యాపారాల్లో ధనలాభాలను పొందుతారు.

కర్కాటకం: రుణబాధలకు అవకాశం. కోర్టు వ్యవహారాలు ఇబ్బంది పెట్టే అవకాశం. కావున వాహనం నడిపేటప్పుడు తగిన జాగ్రత్తలను పాటించడం మంచిది.

సింహం: ధనలాభాలను పొందుతారు. ఉద్యోగంలో ప్రమోషన్స్‌కు అవకాశం. మానసిక ఆనందాన్ని పొందుతారు. ఆరోగ్యలోపం.

కన్య: ఉద్యోగస్తులకు ప్రమోషన్స్ పొందే అవకాశం. వృత్తవ్యాపారంలో ధన లాభాలను పొందుతారు. శత్రువుపై విజయాన్ని పొందుతారు.

తుల: పుణ్యకార్య విలాసములు, సుఖసౌఖ్యాలను పొందుతారు. ప్రమోషన్స్ పొందగలరు. దూరదేశప్రయాణాలు చేస్తారు.

వృశ్చికం: వృత్తియందు సామాన్యధనలాభాలను పొందుతారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ఉద్యోగప్రాప్తి. వ్యాపారం తగ్గును.

ధనుస్సు: వృత్తిలో ప్రమోషన్స్‌కు అవకాశం. సామాన్య ఫలాలను పొందుతారు. స్వల్పసౌఖ్యాలను అనుభవిస్తారు.

మకరం: సుఖహానికి అవకాశం. వస్తు వస్త్రభూషణలు కొనుగోలు చేస్తారు. కొన్ని సమస్యలకు అవకాశం. ధనలాభాలను పొందుతారు.

కుంభం: గృహమునందు శుభకార్యప్రాప్తి, చర్చలు చేస్తారు. ధనవ్యం చేస్తారు. శత్రువులపై విజయాన్ని పొందుతారు.

మీనం: స్త్రీలచే కొన్ని బాధలకు అవకాశం. శుభకార్యవ్యయాలు చేస్తారు. భార్యపుత్ర విరోధాలకు అవకాశం. బంధుదర్శనం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



సోమవారం తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎపి మంత్రి లోకేష్‌తో మర్యాద పూర్వకంగా కరచాలనం చేస్తున్న వార్త సిఎండి గిరీష్ సంఘీ

ఎపి మంత్రి లోకేష్‌తో గిరీష్‌సంఘీ భేటీ

తిరుపతి ఎయిర్‌పోర్టులో పలుకరింపు

రేణిగుంట, జనవరి 8, ప్రభాతవార్త: 'వార్త' జాతీయ దినపత్రిక సిఎండి గిరీష్‌సంఘీ తిరుపతి (రేణిగుంట) అంతర్జాతీయ విమానాశ్రయంలో సోమవారం ఎపి పంచాయతీరాజ్ మంత్రి లోకేష్‌ను కలుసుకుని మర్యాదపూర్వకంగా కరచాలనం చేశారు. శ్రీవారిదర్శనార్థం తిరుమలకు వచ్చిన గిరీష్‌సంఘీ దంపతులు దర్శనానంతరం తిరుగుప్రయాణంలో రేణిగుంట విమానాశ్రయం చేరుకున్నారు. నెల్లూరుజిల్లా కావలిలో జరిగే జన్మభూమి కార్యక్రమంలో పాల్గొనడానికి మంత్రి లోకేష్ రేణిగుంట వచ్చారు. విమానం ఎక్కడానికి వెళ్తున్న సంఘీకి లోకేష్ విమానందిగి వస్తూ ఎదురయ్యారు. ఒకరినొకరు చూసుకుని చిరునవ్వుతో పలకరించుకున్నారు. ఆతరువాత ఇరువురు అభిమానపూర్వకంగా కరచాలనం చేసుకున్నారు. గిరీష్‌సంఘీ సతీమణి అల్కాసంఘీని మంత్రి లోకేష్ బాగున్నారా అంటూ మర్యాదపూర్వకంగా పలకరించారు. అనంతరం సంఘీ దంపతులు విమానంలో హైదరాబాద్ బయల్దేరి వెళ్లారు.

దేశానికే ఆదర్శం

≫ చర్చించడానికి ఎన్ని రోజులైనా సభలు నడిపేలా తెలంగాణ ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తుందన్నారు. శీతాకాల సమావేశాలను 20రోజుల పాటు నడపడం ద్వారా తెలంగాణ చట్టసభలు దేశానికే స్ఫూర్తినిచ్చాయన్నారు. ఈ అంశాలన్నిటినీ ఉదయపూర్‌లో జరుగుతున్న ఆల్ ఇండియా విప్స్ సదస్సులో చర్చిస్తామన్నారు. చట్టసభలు సమర్థవంతంగా పనిచేసేందుకు అనుసరించాల్సిన విధానం అనే అంశంపై గొంగడి సునీత మహేందర్‌రెడ్డి ప్రసంగించారు. 18వ అఖిల భారత విప్‌ల సదస్సుకు రాజస్థాన్ ఆతిథ్యమివ్వడం సంతోషంగా ఉందన్నారు. సదస్సులో పాల్గొన్న కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి అనంత్ కుమార్, రాజస్థాన్ ముఖ్యమంత్రి వసుంధర రాజేలకు ఆమె ప్రత్యేక అభినందనలు తెలిపారు. పద్నాలుగేళ్లపాటు ప్రత్యేక రాష్ట్రం కోసం మహోద్యమం నడిపిన ఉద్యమ నేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు అని పేర్కొన్నారు. తన పోరాట పటిమతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్ అదే స్ఫూర్తితో బంగారు తెలంగాణ సాధనకు నడుం బిగించారన్నారు. 'తెలంగాణ చట్ట సభలు దేశానికి ఆదర్శంగా ఉండే విధంగా నడవాలని సభా నాయకుడిగా కెసిఆర్ చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నారు. అసెంబ్లీ,మండలిల్లో చర్చలు సమర్థవంతంగా జరగాలని ప్రజలు కోరుకుంటున్నారు. ప్రజల ఆశలు వమ్ముకాని రీతిలో తెలంగాణ సభలు నడుస్తున్నాయి. సభలను సమర్థవంతంగా నడిపించడం విప్‌లకు పెద్ద సవాలే.పార్టీల కతీతంగా అందరినీ చర్చల్లో భాగస్వామ్యం చేసేందుకు విప్‌లు నిరంతరం సంప్రదింపులు జరగాలి. సభా సమయం దర్వినియోగం కాకుండా విప్లఉ ఎప్పటికప్పుడు సభ్యులను సమన్వయం చేసే పద్ధతిలో సాగాలి. తెలంగాణచట్టసభలు సమర్థంగా నడవడానికి అన్నీ పార్టీలు సహకరిస్తున్నాయి. నేను మొదటిసారి శాసన సభకి ఎన్నికయ్యా, సీనియర్ల సలహాలు తీసుకుంటూ విప్ బాధ్యతను సమర్థంగా పోషించడానికి ప్రయత్నిస్తున్నా దేశంలో మిగతా సభలు కూడా అర్థవంతంగా జరిగితేనే ప్రజలకు చట్టసభలపై గౌరవం మరింత పెరుగుతుంది. విప్ పాత్రపై కేంద్ర పార్లమెంటరీ శాఖ మంత్రి అనంత్ కుమార్ చక్కగా చెప్పారు.మానిటరింగ్, మోడరేటింగ్, మోటివేటింగ్ ఈ మూడు ఇంగ్లీష్ ఎంతో మొదలయ్యే పదాలు విప్‌ల బాధ్యతలు సమర్థంగా నెరవేర్చడానికి గుర్తు చేస్తాయని అనంత్‌కుమార్ చెప్పింది అక్షర సత్యం. ఈ విప్‌ల సదస్సులో పాల్గొనే అవకాశం రావడం నా అదృష్టం, ఎన్నో విలువైన అనుభవాలు పంచుకునే అవకాశం ఈ సదస్సుతో కలిగింది.చట్టసభలు సమర్థంగా పని చేయడానికి ఈ సదస్సు కచ్చితంగా ఉపయోగపడుతుందని గట్టిగానమ్ముతున్నా' అని పేర్కొన్నారు. ఈ సదస్సుకు అసెంబ్లీ ప్రభుత్వ చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్ హాజరు కాలేదు. ఆయన అయ్యప్ప స్వామి దర్శనం కోసం శబరిమలకి వెళ్లారు.

వారం - వర్జ్యం

9-1-2018 మంగళవారం
హేవళంబి నామ సంవత్సరం
దక్షిణాయనం,పుష్యమాసం కృష్ణపక్షం
అష్టమి సా. 4.14
చిత్త తె. 3.05
రా. మ. 3.00-4.30
యమ. ఉ. 9.00-10.30
వ. ఉ. 10.12-11.53

SINGAM KUIL YELLOW MONDAY
Draw No:135 DrawDate on:08/01/18

SINGAM SERIES
1st Prize Rs.50000/- 619862
2nd Prize Rs.7000/- 37617
3rd Prize Rs.3500/-
06913 38673 43520 63178 76902
78511 80247 88547 93030 99929
4th Prize Rs.200/-
0985 2242 3705 4465 5475 5723 6305
7534 7759 8225
5th Prize Rs.100/-
1034 2299 2704 3508 3699 4725 5075
7551 8919 9811
6th Prize Rs.50/-
0053 1092 2461 4206 6165 7241 9013
0077 1115 2491 4652 6266 7274 9139
0120 1264 2561 4700 6269 7289 9155
0142 1296 2675 4761 6297 7355 9358
0162 1416 2687 4886 6354 7376 9449
0169 1474 3115 4907 6678 7581 9480
0347 1505 3280 5156 6687 7647 9557
0438 1593 3365 5208 6742 7710 9760
0519 1675 3427 5231 6960 7814 9851
0555 1776 3480 5385 7004 7987 9987
0614 1923 3617 5617 7117 8167
0643 1935 3900 5710 7128 8224
0710 2001 3957 5746 7155 8445
0817 2061 4131 6021 7195 8628
1065 2313 4193 6123 7207 8752

KUIL SERIES
1st Prize Rs.50000/- 565213
2nd Prize Rs.7000/- 46225
3rd Prize Rs.3500/-
07455 13454 15955 29793 49395
56114 59207 73625 90334 91032
4th Prize Rs.200/-
0282 2707 2796 2877 5806 8100 8183
9137 9184 9812
5th Prize Rs.100/-
0427 2943 4803 4853 5377 7999 9018
9563 9935 9973
6th Prize Rs.50/-
0227 1626 3044 4762 6740 8043 9226
0322 1786 3075 5197 6793 8057 9442
0422 1841 3177 5215 6841 8147 9484
0521 2017 3179 5388 6867 8245 9530
0566 2066 3224 5550 6976 8298 9683
0642 2239 3535 5826 7026 8307 9716
0674 2248 3778 5996 7130 8375 9792
0773 2307 3813 6048 7141 8448 9814
0815 2363 4135 6300 7184 8476 9817
0848 2384 4248 6459 7429 8588 9843
0874 2466 4336 6553 7430 8685
0876 2550 4421 6607 7652 8746
1112 2643 4497 6698 7889 8930
1372 2660 4537 6732 7956 9098
1428 2674 4690 6738 7988 9134

ROSA DEER ROYAL MONDAY
Draw No:135 DrawDate on:08/01/18

ROSA SERIES
1st Prize Rs.50000/- 868331
2nd Prize Rs.7000/- 38786
3rd Prize Rs.3500/-
00296 24418 42881 53663 55077
58695 63740 65793 71341 83115
4th Prize Rs.200/-
0545 1660 1760 2593 2878 4570 4819
6988 7369 9209
5th Prize Rs.100/-
1880 1938 4317 4409 4748 5380 6124
6577 7324 8970
6th Prize Rs.50/-
0144 1531 2388 4242 5894 7255 8738
0310 1614 2425 4378 5927 7325 9152
0358 1632 2460 4486 6065 7426 9203
0407 1838 2507 4511 6080 7702 9224
0644 1906 2589 4571 6258 7836 9430
0728 1930 2782 4649 6382 7839 9493
0778 2023 2830 5031 6400 7972 9544
0814 2044 2965 5082 6436 8141 9698
0897 2053 3072 5097 6482 8315 9783
1055 2075 3148 5360 6743 8404 9941
1082 2177 3199 5372 6968 8427
1093 2275 3215 5395 7020 8431
1244 2295 3550 5552 7073 8521
1364 2344 3875 5656 7110 8634
1400 2352 4218 5837 7209 8729

DEER SERIES
1st Prize Rs.50000/- 767866
2nd Prize Rs.7000/- 23401
3rd Prize Rs.3500/-
00898 01795 08962 18210 30437
37875 38393 54885 61161 98606
4th Prize Rs.200/-
0327 2645 2760 3037 4078 4868 5177
7864 7901 8076
5th Prize Rs.100/-
1145 2387 2497 2597 3184 3249 4320
5703 6776 8116
6th Prize Rs.50/-
0034 1598 3288 5105 6591 7877 9227
0328 1714 3322 5155 6628 7995 9262
0340 1743 3363 5171 6660 8005 9264
0526 1924 3398 5258 6661 8129 9270
0536 2150 3767 5337 6734 8222 9611
0596 2157 3828 5440 6739 8230 9720
0694 2347 3904 5459 6763 8248 9730
0841 2525 3929 5505 6995 8296 9788
0953 2583 4173 5641 7150 8603 9820
1029 2706 4325 5706 7261 8726 9950
1036 2720 4348 5773 7500 8818
1062 3011 4407 5817 7755 8845
1242 3042 4522 6175 7781 8959
1387 3048 4608 6387 7809 8978
1391 3109 5018 6561 7873 9024

SINGAM KUIL ORANGE FRIDAY
Draw No:134 DrawDate on:05/01/18

SINGAM SERIES
1st Prize Rs.50000/- 681543
2nd Prize Rs.7000/- 44556
3rd Prize Rs.3500/-
00387 25318 33298 43328 45490
53941 56164 84594 87380 92601
4th Prize Rs.200/-
1415 1672 1700 2415 3080 4513 4633
7142 7509 8819
5th Prize Rs.100/-
0780 0827 2176 3219 3486 7171 8695
8840 9080 9877
6th Prize Rs.50/-
0010 1661 3133 4460 6187 7801 9052
0078 1854 3170 4544 6254 7869 9170
0350 1970 3178 4718 6437 7918 9207
0367 2011 3332 4945 6492 8018 9361
0530 2070 3345 5000 6614 8079 9392
0685 2097 3419 5148 6774 8196 9473
1023 2348 3688 5287 6856 8270 9561
1096 2439 3713 5418 6952 8316 9585
1134 2541 3874 5556 6963 8321 9949
1143 2852 3881 5606 7042 8540 9974
1201 2935 3971 5638 7115 8780
1304 3007 4027 5669 7354 8823
1334 3020 4280 5724 7391 8966
1639 3083 4284 5907 7412 8975
1660 3090 4382 6084 7561 9036

KUIL SERIES
1st Prize Rs.50000/- 291786
2nd Prize Rs.7000/- 60475
3rd Prize Rs.3500/-
00452 16884 28952 32447 34312
36463 54930 66420 94110 96913
4th Prize Rs.200/-
0532 0550 1459 2986 5150 5568 6181
7000 8035 8693
5th Prize Rs.100/-
1519 1679 1715 2495 2554 3364 3661
7420 8396 9673
6th Prize Rs.50/-
0008 1888 3511 4720 6076 7805 9273
0131 2049 3518 4753 6173 7844 9317
0250 2106 3548 4765 6223 8059 9394
0264 2169 3598 4776 6783 8318 9402
0524 2245 3657 4893 6833 8330 9514
0578 2367 3742 4896 7077 8622 9570
0702 2441 3963 5019 7144 8694 9670
0905 2463 4305 5060 7177 8755 9746
0986 2617 4350 5072 7189 8757 9804
1161 2692 4367 5161 7300 8760 9907
1267 2759 4391 5243 7446 8829
1341 3174 4449 5456 7563 8852
1456 3221 4489 5693 7574 8859
1683 3446 4495 5798 7666 9023
1840 3473 4592 5887 7709 9108

ROSA DEER GOLD FRIDAY
Draw No:134 DrawDate on:05/01/18

ROSA SERIES
1st Prize Rs.50000/- 371016
2nd Prize Rs.7000/- 85850
3rd Prize Rs.3500/-
08437 13164 30675 35128 43251
47088 50224 58850 60635 89034
4th Prize Rs.200/-
1136 1373 2458 3539 4943 5833 6688
8226 9076 9191
5th Prize Rs.100/-
0393 0749 1741 2666 3255 3771 4099
4526 7302 9163
6th Prize Rs.50/-
0037 1758 3448 4970 6189 7527 8792
0071 1862 3452 4975 6317 7597 8824
0249 1883 3678 5015 6332 7605 8836
0453 1900 3776 5025 6444 7642 8954
0466 1978 3808 5239 6478 7827 9027
0931 2380 4011 5565 6505 7936 9208
0937 2698 4230 5673 6518 7959 9550
1024 2869 4271 5676 6671 8082 9555
1385 2882 4308 5698 6843 8278 9774
1451 2892 4445 5843 7061 8288 9946
1525 3123 4579 5875 7137 8297
1553 3152 4739 5942 7182 8496
1612 3267 4774 6020 7224 8547
1643 3269 4793 6032 7349 8583
1676 3372 4885 6102 7484 8643

DEER SERIES
1st Prize Rs.50000/- 295271
2nd Prize Rs.7000/- 10492
3rd Prize Rs.3500/-
02404 03296 06320 15925 33005
42301 43093 46950 58453 84168
4th Prize Rs.200/-
2688 3989 4065 5321 8121 8364 8501
9359 9813 9891
5th Prize Rs.100/-
1610 1857 2780 3000 4700 5055 5119
6359 6653 7194
6th Prize Rs.50/-
0026 1791 3376 5309 6207 7904 9096
0049 1813 3383 5335 6458 8037 9131
0266 1834 3421 5536 6620 8052 9160
0286 1944 3509 5646 6635 8164 9173
0309 2116 3514 5672 6798 8214 9318
0385 2229 3600 5715 7049 8272 9324
0435 2238 3918 5740 7050 8345 9506
0479 2514 4084 5743 7161 8424 9525
0617 2595 4141 5745 7362 8577 9685
0721 2806 4256 5750 7411 8699 9802
0748 2858 4375 5824 7460 8910
1150 2995 4686 5832 7504 8950
1154 3042 4729 5986 7571 9044
1222 3162 4733 6064 7686 9048
1615 3207 4905 6137 7837 9063

THANGAM NALLANERAM LUCK MONDAY
Draw No:135 DrawDate on:08/01/18

THANGAM SERIES
1st Prize Rs.50000/- 288788
2nd Prize Rs.7000/- 86488
3rd Prize Rs.3500/-
00231 13877 14750 27085 52376
63011 71101 90800 96650 98596
4th Prize Rs.200/-
0977 2942 4862 5895 5906 6468 8314
9330 9651 9856
5th Prize Rs.100/-
0679 0982 1419 2154 3498 3897 4045
8869 9579 9646
6th Prize Rs.50/-
0054 1787 3176 4289 5676 6700 8776
0125 2035 3294 4462 5840 6741 8861
0136 2175 3351 4501 5856 7202 9006
0175 2189 3521 4668 5871 7302 9266
0271 2202 3527 4676 5911 7336 9319
0604 2226 3574 5030 6046 7388 9320
0661 2274 3596 5038 6128 7428 9515
0711 2354 3669 5081 6130 7491 9522
1126 2403 3817 5281 6182 7535 9596
1201 2715 3937 5344 6378 7552 9997
1342 2771 3969 5351 6424 7859
1518 2800 4093 5379 6439 7951
1620 2907 4196 5435 6493 8107
1622 2988 4241 5607 6615 8239
1624 3111 4268 5630 6668 8352

NALLANERAM SERIES
1st prize Rs.10.000/- N 287698
2nd Prize Rs.7.000/- 53770
3rd Prize Rs.3.500/-
11493 13051 18916 22937 29837
43799 49328 59275 66923 73708
4th Prize Rs.200/-
0717 1676 2544 3134 3227 3524 3638
4613 6558 9090
5th Prize Rs.100/-
1817 4718 4768 5123 5149 5531 6959
7653 7736 7742
6th Prize Rs.50/-
0009 1271 3136 4777 6009 6929 8593
0030 1442 3209 4856 6026 7163 8769
0192 1447 3216 4966 6039 7176 9260
0306 1475 3548 5172 6053 7190 9444
0379 1557 3561 5190 6156 7244 9685
0396 1712 3642 5201 6178 7379 9709
0497 1853 3855 5262 6328 7737 9718
0503 1942 3926 5398 6376 7846 9748
0722 2000 3931 5489 6433 7984 9839
0845 2207 4140 5519 6749 8095 9874
0908 2564 4264 5615 6784 8187
1042 2619 4431 5627 6807 8203
1175 2623 4639 5662 6824 8255
1180 2940 4759 5769 6885 8324
1243 3012 4775 5859 6921 8552

KUMARAN VISHNU SUN MONDAY
Draw No:135 DrawDate on:08/01/18

KUMARAN SERIES
1st prize Rs.10.000/- K 095511
2nd Prize Rs.7.000/- 06837
3rd Prize Rs.3.500/-
05177 54675 65089 66438 69387
74643 87754 90413 93065 96344
4th Prize Rs.200/-
1348 4094 4216 4814 5394 5836 6219
6495 9132 9229
5th Prize Rs.100/-
0944 1025 1530 3463 5040 5402 5534
8507 8831 8932
6th Prize Rs.50/-
0015 1198 2341 3143 4835 6474 8381
0060 1224 2423 3164 4986 6541 8432
0331 1353 2477 3368 5017 6911 8481
0357 1354 2536 3387 5041 6947 8908
0361 1378 2735 3595 5076 7068 8917
0483 1455 2747 3605 5170 7132 9268
0522 1504 2790 3621 5292 7149 9621
0564 1804 2833 3646 5356 7371 9909
0645 1822 2854 3683 5577 7511 9912
0647 1993 2859 3763 5704 7513 9951
0770 2148 2895 4130 5810 7747
0870 2152 2948 4262 6095 7762
1064 2164 2956 4390 6163 7802
1114 2213 2998 4760 6218 7896
1143 2314 3102 4812 6427 8213

VISHNU SERIES
1st prize Rs.10.000/- V 167806
2nd Prize Rs.7.000/- 72745
3rd Prize Rs.3.500/-
05448 07389 28814 33334 35652
69224 76115 81456 87708 94254
4th Prize Rs.200/-
0244 1965 2397 4648 5218 6038 6454
7512 7887 9353
5th Prize Rs.100/-
3232 3287 3405 4588 5827 7108 7641
8162 9631 9982
6th Prize Rs.50/-
0064 1723 3582 5188 6371 7712 9010
0139 1899 3835 5368 6496 7947 9117
0174 2264 3840 5480 6508 8031 9172
0304 2350 4380 5572 6525 8042 9228
0417 2470 4388 5580 6531 8051 9267
0523 2567 4485 5623 6616 8143 9374
0525 2603 4692 5725 6664 8144 9454
0554 2693 4833 5789 6671 8161 9459
0570 2781 5007 5898 6720 8197 9571
0684 2816 5023 5961 6896 8344 9616
0921 3121 5044 6004 6987 8365
0973 3246 5085 6019 7010 8566
1285 3289 5102 6117 7032 8665
1513 3317 5106 6233 7059 8778
1655 3391 5180 6288 7508 8844

THANGAM NALLANERAM CHARM FRIDAY
Draw No:134 DrawDate on:05/01/18

THANGAM SERIES
1st Prize Rs.50000/- 496147
2nd Prize Rs.7000/- 35040
3rd Prize Rs.3500/-
16957 31568 49804 53564 55444
56471 66155 80286 85010 90565
4th Prize Rs.200/-
1748 2146 2472 2900 2914 2979 5522
6865 7890 9068
5th Prize Rs.100/-
0638 2820 3807 3966 4314 5152 6551
8275 8366 9087
6th Prize Rs.50/-
0083 1287 2758 4082 5973 7276 8530
0086 1295 2762 4213 6079 7387 8795
0125 1423 2883 4259 6237 7394 8927
0189 1498 2885 4543 6330 7480 9110
0195 1539 3078 4895 6346 7545 9224
0212 1863 3140 4909 6461 7688 9686
0354 2067 3209 4927 6562 7701 9700
0397 2139 3357 4969 6629 7854 9733
0398 2161 3387 4979 6647 7922 9815
0677 2200 3417 5051 6649 7937 9973
0680 2251 3451 5124 6802 7992
0697 2396 3694 5280 6907 8075
0985 2427 3795 5678 6955 8092
1121 2535 3924 5834 7151 8108
1214 2638 4072 5835 7269 8118

NALLANERAM SERIES
1st prize Rs.10.000/- N 486732
2nd Prize Rs.7.000/- 62899
3rd Prize Rs.3.500/-
00554 01147 08713 32678 39630
57796 66898 69055 70024 86483
4th Prize Rs.200/-
0755 0892 1582 2505 3442 4903 5374
6579 6670 8271
5th Prize Rs.100/-
0040 0848 1104 1113 1164 2945 4165
6895 7280 7303
6th Prize Rs.50/-
0020 1323 2705 3890 5272 6381 8626
0042 1358 2713 3915 5296 6442 8751
0097 1386 2870 4064 5405 6935 8826
0156 1586 2996 4080 5453 7012 8842
0239 1633 3079 4137 5626 7190 9234
0805 1725 3105 4143 5936 7287 9277
0823 1913 3356 4158 5972 7360 9476
0860 2104 3413 4265 6006 7458 9564
0980 2263 3534 4437 6086 7572 9613
1047 2271 3611 4680 6145 7665 9978
1094 2323 3644 4848 6146 7684
1165 2364 3749 4947 6179 7855
1209 2471 3769 4994 6268 7862
1257 2492 3786 5211 6280 8036
1266 2557 3869 5226 6360 8602

KUMARAN VISHNU STORM FRIDAY
Draw No:134 DrawDate on:05/01/18

KUMARAN SERIES
1st prize Rs.10.000/- K 080440
2nd Prize Rs.7.000/- 43263
3rd Prize Rs.3.500/-
00784 02876 09986 19217 23964
44752 45366 48274 64551 93190
4th Prize Rs.200/-
1457 1969 2288 3320 4911 6419 6761
6945 7891 8724
5th Prize Rs.100/-
0159 1098 2673 4004 4659 4836 5042
6070 8149 9989
6th Prize Rs.50/-
0093 1056 2652 3975 6449 7687 9009
0148 1259 2729 4152 6500 7795 9099
0247 1382 2826 4153 6595 7857 9294
0255 1601 2910 4354 6718 7913 9391
0335 1697 2913 4450 6721 7968 9460
0337 1710 3153 4902 6789 8040 9516
0487 1737 3166 5041 6862 8047 9769
0586 1766 3337 5333 6937 8057 9878
0664 2041 3474 5539 7040 8157 9930
0832 2054 3684 5612 7066 8190 9961
0863 2129 3777 5642 7136 8373
0884 2234 3794 6082 7203 8483
0904 2331 3877 6210 7334 8573
0966 2401 3958 6213 7533 8865
1028 2524 3974 6267 7608 8889

VISHNU SERIES
1st prize Rs.10.000/- V 591957
2nd Prize Rs.7.000/- 30550
3rd Prize Rs.3.500/-
07349 23908 29920 36370 40780
46187 48257 85286 87650 90189
4th Prize Rs.200/-
0091 1242 1534 3338 3901 4542 5979
7717 8668 9020
5th Prize Rs.100/-
0041 1169 1497 1727 3245 4201 4957
5963 9243 9385
6th Prize Rs.50/-
0068 2031 2942 4335 6093 7309 8721
0087 2087 2965 4468 6094 7318 8817
0739 2119 3244 4900 6177 7477 8866
0991 2174 3291 4912 6238 7506 8998
1035 2253 3308 4931 6292 7557 9488
1125 2266 3411 4976 6415 7638 9680
1131 2278 3546 5033 6532 7767 9787
1315 2356 3588 5133 6663 7789 9799
1431 2368 3668 5457 6800 8152 9932
1668 2386 3710 5557 6828 8349 9983
1736 2459 3767 5729 6932 8409
1783 2600 3781 5802 6936 8591
1870 2627 3824 5809 6977 8595
1882 2676 3930 5878 7017 8607
2010 2787 4211 5948 7094 8680

విద్యార్థులపట్ల హాస్టల్ వార్డెన్ పైశాచికం

- తలకిందులుగా నిల్చోబెట్టి నరకం చూపిన వైనం
- జహీరాబాద్ ఎస్టీ హాస్టల్‌లో వెలుగుచూసిన సంఘటన

జహీరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త: తల్లిదండ్రులకు దూరంగా ఉన్న విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి, ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని కడుపునిండా పెట్టాల్సిన హాస్టల్ వార్డెన్ విద్యార్థులపట్ల పైశాచికంగా ప్రవర్తించి, వారికి నరకం చూపించారు. హాస్టల్‌లో ఉండి చదువుతున్న విద్యార్థులు అల్లరిచేస్తూ చెప్పినట్టు వినడం లేదని హాస్టల్ వార్డెన్ ఇద్దరు విద్యార్థులను తలకిందులుచేసి నిలబెట్టి నరకం చూపించినవైనం జహీరాబాద్ ఎస్టీ బాలుర హాస్టల్‌లో జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న బాలల హక్కుల సంఘం సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. జహీరాబాద్ ఎస్టీ బాలుర హాస్టల్‌లో 4వ తరగతి చదువుతున్న పరమేశ్వర్, 6వ తరగతి చదువుతున్న సతీష్ వరుసకు అన్నదమ్ములు. తరచుగా చిన్నచిన్న విషయాలపై వారు ఇరువురూ గొడవపడేవారు. సాయంత్రం హాస్టల్‌లో నిర్వహించే ప్రార్థనకుకూడా వారు అంతరాయం కలిగించేవారు. ఈ విషయాన్ని గమనించిన హాస్టల్ వార్డెన్ యాదయ్య పలుమార్లు వారిని హెచ్చరించినప్పటికీ వారిలో మార్పురాలేదు. ఆదివారం యథావిధిగా ఆ ఇరువురు విద్యార్థులు గొడవపడి ఇతర విద్యార్థులకు కూడా ఇబ్బంది కలిగిస్తున్న క్రమంలో వార్డెన్ వారిని మందలించాడు. అయినా వారు వినకపోవడంతో గోడకు ఆనుకుని తలకిందులచేసి నిల్చోవాలని వారికి శిక్ష విధించాడు. పూర్వకాలంలో ప్రైవేట్ పాఠశాలలో చదివే విద్యార్థులకు అప్పటి ఉపాధ్యాయులు కోదండం, గోడకుర్చీ, తలకిందుల చేసి గోడకు నిల్చోబెట్టడం లాంటి అనాగరిక చర్యలు చేసేవారు. అప్పటి దానిని తలపించేవిధంగా వార్డెన్ విద్యార్థులకు కఠిన శిక్ష విధించడంపట్ల పలువురు విస్మయం వ్యక్తం చేశారు. మానవతా విలువలను మంటకలిపేవిధంగా చిన్నారులపై వార్డెన్ విశ్వరూపం ప్రదర్శించడం ఏమిటని వారు ప్రశ్నించారు. బడుగుబలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకుని మంచిస్థాయికి ఎదగాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం అన్ని వసతులూ కల్పించి ఏర్పాటుచేసిన హాస్టల్‌కు వార్డెన్‌గా ఉండి విద్యార్థులపట్ల ఈవిధంగా వ్యవహరించడం సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. చిన్నారులపట్ల కర్కషంగా వ్యవహరించిన వార్డెన్ పనితీరుపై పలువురు మండిపడుతున్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు ఇలాంటి శిక్షలు విధించరని, ప్రభుత్వం ఇచ్చే వేలాది రూపాయల వేతనాన్ని పొందుతూ విద్యార్థులను తన బిడ్డలుగా చూడాల్సిన హాస్టల్ వార్డెన్ వారిపై రాక్షసత్వం ప్రదర్శించి నరకం చూపించాడు. ఈ విషయమై బాలల హక్కుల సంఘం ఫిర్యాదు చేయడంతో సంఘటన వెలుగులోకి వచ్చింది. సోమవారం విచారణకోసం హాస్టల్‌కు వెళ్లగా వార్డెన్ అందుబాటులో లేకపోవడంతో అక్కడ ఉన్న సిబ్బంది నుంచి పోలీసులు వివరాలను సేకరించారు.



జహీరాబాద్ ఎస్టీ హాస్టల్‌లో తలకిందులుగా నిలుచున్న విద్యార్థులు

ఆర్డీవో స్పందన

హాస్టల్ విద్యార్థులపట్ల వార్డెన్ వ్యవహరించిన తీరుపై జహీరాబాద్ ఆర్డీవో అబ్దుల్ హమీద్ స్పందించి ఈ సంఘటనపై పూర్తి వివరాలు అందించాలని స్థానిక తహసీల్దార్‌ను ఆదేశించారు.

వార్డెన్ వివరణ

ఈ విషయమై హాస్టల్ వార్డెన్ యాదయ్యను వివరణ కోరగా.. ఇరువురు విద్యార్థులూ హాస్టల్‌లో గొడవ చేయవద్దని పలుమార్లు నచ్చచెప్పినప్పటికీ మార్పు రాలేదన్నారు. ఆదివారం కూడా ప్రార్థన సమయంలో గొడవకు దిగడంతో వారిలో భయంకలిగి మంచిమార్గంలో నడిపించాలన్న ఉద్దేశంతోనే అలా వ్యవహరించానన్నారు.

కౌన్సెలింగ్‌కు హాజరైన యాంకర్ ప్రదీప్



సోమవారం గోషామహల్‌లోని ట్రాఫిక్ పోలీసు శిక్షణ కేంద్రంలో తండ్రితో కలిసి కౌన్సెలింగ్‌కు హాజరైన యాంకర్ ప్రదీప్

హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త: డ్రంకన్ డ్రైవ్ కేసులో డిసెంబర్ 31 రాత్రి పట్టుబడ్డ యాంకర్ ప్రదీప్ సోమవారం మధ్యాహన్నం గోషామహల్ లోని ట్రాఫిక్ పోలీసు శిక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన కౌన్సెలింగ్‌కు ప్రదీప్ తన తండ్రితో కలిసి హాజరయ్యాడు. కౌన్సెలింగ్‌అనంతరం ప్రదీప్ మీడియాతో మాట్లాడుతూ ఇన్ని రోజులు తానకు బిజీ షెడ్యూల్ ఉన్నందునే కౌన్సెలింగ్‌కు హాజరుకాలేకపోయానని ఆయన తెలిపారు. పోలీసులు ఇచ్చిన తేదీ ప్రకారమే తాను కౌన్సెలింగ్‌కు హాజరయ్యానని, తాను కౌన్సెలింగ్‌కు రాకపోవడం ఏమీలేదని ప్రదీప్ తెలిపారు. అంతకుముందు గత మూడు రోజులుగా ట్రాఫిక్ పోలీసులు అయనకు నోటిసులు ఇచ్చేందుకు, కెపిహెచ్‌బిలోని ఆయన కార్యాలయంతోపాటు మణికొండలోని నివాసంలో నోటీసులు అందించేందుకు యత్నించి అందుబాటులో లేకపోవడంతో వెనక్కి వచ్చిన విషయం తెలిసిందే. నిభంధనల ప్రకారం కౌన్సెలింగ్‌కు తల్లి లేదా భార్యను తీసుకురావాల్సి ఉంటుంది. అయితే ప్రదీప్ తన తండ్రితో కలిసి కౌన్సెలింగ్‌కు హాజరయ్యాడు. పోలీసుల కౌన్సెలింగ్‌లో చాలా విషయాలు తెలుసుకున్నాను. కౌన్సెలింగ్ చాలా కీలకమైంది. డ్రంక్ అండ్ డ్రైవ్‌వల్ల ఎలాంటి పరిణామాలు తలెత్తుతాయన్నది, తాగి నడపడంవల్ల శరీరంలో ఎలాంటి మార్పులు వస్తాయి, ఎందుకు తాగి నడపకూడదన్నది కౌన్సెలింగ్‌లో క్షుణ్ణంగా వివరించారు. నేను చేసింది తప్పేనని, దయచేసి ఇంకేవరూ ఇలా చేయకండని ఆయన ప్రజలను కోరాడు.

భద్రత, సమయ పాలన మెరుగుదలే ప్రథమలక్ష్యం: దక్షిణ మధ్య రైల్వే జిఎం

హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త: రైల్వేలో భద్రత, సమయపాలనలో మెరుగుదలే ప్రథమ ప్రాధాన్యతలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ వినోద్‌కుమార్ యాదవ్ తెలిపారు. రైళ్ల ఆలస్యానికి కారణమవుతున్న వ్యవస్థ గత వైఫల్యాల తగ్గించేండుకు కృషి చేయా లని వివిధ విభాగాల అధికారులనున ఆదేశించారు. వెల్డింగ్ వైఫల్యాలు, రైలు పట్టాలు తప్పడం, లెవెల్ క్రాసింగ్‌ల వద్ద సంభవించే ప్రమాదాలపై అధికారులు అన్ని కోణాలలో స్వయంగా పర్యవేక్షించాలని జీఎం సూచించారు. సి కింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో భద్రత, సమయపాలన, ఎగుమతుల మెరుగుదల తదితర అంశాలపై సోమవారం జీఎం వినోద్‌కుమార్ యాదవ్ సమీక్ష నిర్వహించారు. అన్ని విభాగాల అధికారులతో పాటు జోన్ పరిధిలోని సి కింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంటకల్, గుంటూరు, నాందేడ్ డివిజ న్ల రైల్వే మేనేజర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం వినోద్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ డివిజనల్ రైల్వే మేనేజర్లు క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించి ట్రాక్ నిర్వాహకులు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించాలన్నారు. డివిజనల్ రైల్వే మేనేజర్ల సదుపాయాల మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తెరచిన గేట్ల వద్ద జరిగే ప్రమాదాలను తగ్గించడానికి, భద్రతా సిబ్బందికి సరైన సలహాలిచ్చి ఖచ్చితంగా అమలు చేసేలా మార్గదర్శనం చేయాలన్నారు. దీనివల్ల రైళ్ల రాకపోకలు సాఫీగా అధికారులు దృష్టిని కేంద్రీకరించాలని కోరారు. సరుకు రవాణా ఎగుమతులు, సమయపాలనతో పాటు, వేగ నియంత్రణ నిలయాలు, ట్రాఫిక్ బ్లాక్‌లు, డిమాండ్లకు సరిపడ వ్యాగన్ల సరఫరా మొదలైన విషయాలపై జనరల్ మేనేజర్ సవివరమైన సమీక్ష జరిపారు. ఈ సమస్యలపై డీఆర్ఎంలు తరుచుగా ప ర్యవేక్షించి ఆశించిన ఎగుమతుల లక్ష్యాల సాధన, సమయ పాలన కోసం తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రయాణీకుల సౌకర్యాల కల్పనపై చర్చిస్తూ జనరల్ మేనేజర్ పే, యూజ్ సంబంధిత టెండర్లను త్వరగా ఖ రారు చేసే విషయంపై దృష్టి సారించాలని సూచించారు. కాపలా లేని లెవెల్ క్రాసింగుల తొలగింపు పనులను సమీక్షించి తత్సంబంధిత పనులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి ప్రస్తుత సంవత్సరంలోగా పూర్తి చేయడానికి కావాల్సిన చర్యలను తీసుకోవాలని జీఎం సూచించారు. అంతకు ముందు అంకితభావంతో పనిచేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండి సమయస్ఫూర్తిని ప్రదర్శించిన ఏడుగురు సిబ్బందికి మ్యాన్ ఆఫ్ ద మంత్ అవార్డుల ను బహుకరించారు. సమావేశంలో జోన్ పరిధిలోని వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

గస్తీ బృందంతో కలిసి రైల్వేబోర్డు చైర్మన్ పహారా

హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త: రైల్వే వ్యవస్థలోని లోపాలను తెలుసుకునేందుకు రైల్వేబోర్డు చైర్మన్ అశ్వనీ లోహాని క్షే త్రస్థాయిలో పర్యటించారు. గస్తీ బృందంతో కలిసి రెండు రోజుల పాటు అర్ధరాత్రి సమయాల్లో పహారా కాశారు. వణికించే చలిలో కూడా చై ర్మన్ శని, ఆదివారాల్లో ఢిల్లీలో ఈ పాదయాత్ర చేశారు. ఢిల్లీ -రేవారి సెక్షన్‌లో పాదచారిగా గస్తీ బృందంతో కలిసి పహారాలో పాల్గొన్నారు. ఒక సంస్థకు అత్యున్నత అధికారిగా ఉన్న రైల్వేబోర్డు చైర్మన్ ప్రత్యక్షానుభవంతో రైల్వే సిబ్బంది, సంక్షేమం, వారి కార్యకలాపాల పరిస్థితులకు సంబంధించిన ఎన్నో ప్రధాన నిర్ణయాలను ఈ సందర్భంగా ప్రకటించారు. గడగడలాడించే చలికాలంలో రైలు పట్టాలపై విధులను నిర్వహించే గస్తీ దళాల దుస్థితిని చైర్మన్ ప్రత్యక్షంగా చూసి చలించిపోయారు. వారితో కలిసి రెండు కిలోమీటర్ల దూరం కాలినడకన సాగారు. ఈ సందర్భంగా పహారా సిబ్బందితో, పర్యవేక్షణలతో మాట్లాడారు. వారికిచ్చిన భద్రతా పరికరాలు, రక్షణ దుస్తులు, బూట్లు, ప్రకాశించే జాకెట్లను పరిశీలించారు. అనంతరం గస్తీ బృందం యూనిఫారాల్లో పలు మార్పులు చేయాలని సంకల్పించారు. ఇందులో ప్రధానంగా ప్రస్తుతం మూడేళ్ళకోసారి రైల్వే సరఫరా చేస్తున్న ఓవర్ కోట్లకు బదులుగా ఉత్తమ నాణ్యత గల జాకెట్లను ఏడాదికోసారి ఇవ్వాలన్నారు. మంచి నాణ్యత గల కంపెనీ బూట్లను సరఫరా చేయడం, యూనిఫారం అలవెన్స్‌లను ఇవ్వాలన్నారు. అత్యంత కాంతినిచ్చే రీ ఛార్జబుల్ టార్చిలను సరఫరా చేయాలని సూ చించారు. కిరోసిన్ ఆధారిత ల్యాంపుల స్టానంలో ఎల్ఈడీ రకం హెచ్ఎస్ ల్యాంపులను ప్రవేశపెట్టాలని చైర్మన్ నిర్ణయించారు.

త్వరలోనే ఐరిస్‌తో రేషన్ పంపిణీకి ఏర్పాట్లు

- వేలిముద్రలతో తలెత్తే ఇబ్బందులకు పరిష్కారం - తెలంగాణ వ్యాప్తంగా ఇ పాస్ అమలుతో ప్రారంభం

హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త: ప్రజా పంపిణీ వ్యవస్థలో అక్రమాలను అరికట్టడం, అర్హులకే రేషన్ అందేలా ప్రజా పంపిణీ వ్యవస్థలో ఈ పాస్ విధానాన్ని ప్రవేశపెట్టిన రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా ఐరిస్‌తో రేషన్ పంపిణీకి ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే 19 జిల్లాల్లో ఈ పాస్ విధానం అమలు జరుగుతుండగా త్వరలోనే మరో 12 జిల్లాల్లో అమలు పరిచేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఈ పాస్ అమలు లోకి వస్తుంది. అదే సందర్భంగా ఐరిస్‌తో రేషన్ పంపిణీ చేసే ఏరాట్లు కూడా అధికారులు చేపట్టనున్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఈ పాస్ విధానంలో కుటుంబ సభ్యుల వేలి ముద్రలు తీసుకోవడం ద్వారా రేషన్ పంపిణీ చేస్తున్నారు. అయితే వేలి ముద్రలు మ్యాచ్ కాకపోవడంతో అనేక సందర్భాల్లో చాలా చోట్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వేలి ముద్రలు మ్యాచ్ అయితేనే డీలర్లు రేషన్ ఇవ్వాల్సి ఉంటుంది. తరచూ వేలి ముద్రల సమస్య తలెత్తుతుండడంతో రేషన్ పంపిణీకి ఐరిస్ విధానం అమలు చేయాలని అధికారులు నిర్ణయించారు. వేలి ముద్రలు అరిగి పోవడం ఇతర కారణాల చేత్త ఉత్పన్నమయ్యే ఆటంకాలు ఐరిష్‌తో పరిష్కారం కానున్నాయని అధికారులు అంటున్నారు. ప్రారంభంలో ఈ పాస్ విధానం ప్రవేశపెట్టిన జిల్లాల్లో బయోమెట్రిక్ యంత్రాల్లో ఐరిష్ ద్వారా రేషన్ తీసుకునే వెసులు బాటు లేదు. కేవలం వేలి ముద్రల ద్వారానే రేషన్ తీసుకునే ఏర్పాట్లు బయోమెట్రిక్ మిషన్లలో ఉన్నాయి. అయితే ఆ తర్వాత దశల్లో ఈ పాస్ అమలు చేస్తున్న జిల్లాల్లో బయోమెట్రిక్ యంత్రాల్లో ఐరిష్ ద్వారా రేషన్ తీసుకునేలా మార్పులు చేశారు. కాగా త్వరలోనే ఈ పాస్ విధానం ప్రారంభించనున్న మిగితా జిల్లాల్లోనూ ఐరిష్ ద్వారా రేషన్ తీసుకునేలా బయోమెట్రిక్ మిషన్లను సిద్ధం చేస్తున్నారు. దీని వల్ల రాష్ట్ర వ్యాప్తంగా ఈ పాస్ విధానం అమలుతో పాటు వేలి ముద్రల వల్ల తరచూ వస్తున్న సమస్యలు దూరం కానున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఈ పాస్ విధానం అమలు వల్ల రేషన్ లబ్దిదారులకు మరో ప్రయోజనం కూడా ఉంది. ప్రస్తుతం కేటాయించిన రేషన్ షాపులోనే రేషన్ తీసుకోవాల్సి ఉంటుంది. ఈ పాస్ విధానం అమలు జరుగుతున్న జిల్లాల్లో మాత్రం పోర్టబిలిటీ అమలులో ఉంది. దీని ద్వారా జిల్లాలో ఏ రేషన్ షాపు నుంచైనా రేషన్ తీసుకునే ఏర్పాట్లు చేశారు. ఈ విధానానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోంది. పోర్టబిలిటీ లావాదేవీలు బాగా పెరిగి పోయాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఈ పాస్ విధానం అమలులోకి వచ్చిన తర్వాత పోర్టబిలిటీని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసేందుకు అదికారులు సన్నాహాలు చేస్తున్నారు. దీని వల్ల ఆహార భద్రతా కార్డు ఏ రేషన్ షాపు పరిధిలో ఉన్నా లబ్దిదారుడు రాష్ట్రంలో ఏ రేషన్ షాపు నుంచైనా సరుకులు తీసుకునే వెసులు బాటు కల్గుతుంది. అంటే గ్రామీణ ప్రాంతాల్లో రేషన్ కార్డు కలిగి ఉండి ఉపాధి నిమిత్తం పట్టణాలకు వలస వచ్చిన వారికి పోర్టబిలిటి ద్వారా ఎంతగానో లబ్ది చేకూరనుంది. తమ స్వగ్రామాలకు వెళ్ళి రేషన్ తీసుకోవాల్సిన అవసరం ఉండదు. పనిచేస్తున్న చోటే ఏ రేషన్ షాపు పుంచైనా రేషన్ తీసుకోవచ్చు. ప్రస్తుతం జిల్లా పరిధిలో మాత్రమే ఈ వెసులు బాటు ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా ఈ పాస్ విధానం అమలులోకి వచ్చిన తర్వాత పోర్టబిలిటీ కూడా రాష్ట్ర వ్యాప్తంగా అమలులోకి వస్తుంది. అంటే ఒక జిల్లాకు చెందిన కార్డు హోల్డర్లు మరో జిల్లాలోని రేషన్ దుకాణాల్లోనూ రేషన్ తీసుకోవచు . తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 86 లక్షల ఆహార భద్రతా కార్డులు ఉన్నాయి. ఈ పాస్ విధానం వల్ల అక్రమాలకు చెక్ పెట్టడంతో పాటు ప్రభుత్వ సబ్సిడీని అర్హులకు అందేలా చర్యలు తీసుకోవచ్చని అధికారులు భావిస్తున్నారు.

18న దేశం నలుమూలలా ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలు: భువనేశ్వరి

హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త: గత రెండేళ్లుగా స్వర్గీయ ఎన్‌టిఆర్ 23వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ ట్రస్ట్ వారు లెజండరీ బ్లడ్ డోనేషన్ డ్రైవ్‌ను ఎపి, తెలంగాణ రాష్ట్రాల్లోని వివిధ నియోకవర్గాల్లో జనవరి 18న నిర్వహిస్తున్నామని ఎన్టీఆర్ ట్రస్టు ట్రస్టీ నారా భువనేశ్వరి తెలిపారు. ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ, ఎపిల్లోనేకాక ప్రపంచంలో ఉన్న తెలుగువారి హృదయాల్లో చెరగని ముద్రవేసిన వ్యక్తి ఎన్టీఆర్ అని ఆయన మహోన్నత వ్యక్తిత్వాన్ని, సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని మరింత సేవచేయాలనే ఉద్దేశంతో గత రెండేళ్లుగా 18 జనవరి వర్ధంతినాడు ఇరు తెలుగు రాష్ట్రాల్లో 145 చోట్ల లెజెండరీ బ్లడ్ డోనేషన్ డ్రైవ్ విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ఏడాది కూడా స్వచ్ఛంద కార్యక్రమానికి స్ఫూర్తినిస్తూ ఎన్టీఆర్ ట్రస్టు తలపెట్టిన ఈ లెజెండరీ బ్లడ్ డోనేషన్ డ్రైవ్ దేశవ్యాప్తంగా నిర్వహించడానికి ఎన్టీఆర్ ట్రస్టు సన్నాహమవుతున్నట్లు ఆమె తెలిపారు. ఎన్టీఆర్ 23వ వర్ధంతి సందర్భంగా దేశం నలుమూలాలా చేయబోయే కార్యక్రమాలపై జనవరి 9న ఎన్టీఆర్ ట్రస్టుభవన్‌లో 4 గంటలకు మరిన్ని వివరాలు తెలియజేస్తామని భువనేశ్వరి తెలిపారు.

పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లల్లో అదనపు కోచ్‌ల ఏర్పాటు

హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త: సంక్రాంతి పండుగ నేపథ్యంలో వెయిలింగ్ చాటడంత తయారవుతోంది. వెయింటింగ్ లిస్టును తగ్గించి పండుగ వేళ ప్రయాణికుల తమ స్వగ్రామాలకు వెళ్లేందుకు దక్షిణ మధ్య రైల్వే చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లల్లో అదనపు కోచ్‌లను ఏర్పాటు చేయాలని దక్షిన మధ్య రైల్వే అధికారులు నిర్ణయించారు. తాత్కలిక పద్ధతిలో ఏర్పాటు చేసిన ఈ అదనపు కోచ్‌ల ఏర్పాటు ఈ నెలంతా కొనసాగుతాయని తెలిపారు. వీటికి సంబం ధించిన వివరాలను అధికారులు సోమవారం విడుదల చేశారు.- విజయవాడ - రాయగడ (57271) ప్యాసింజర్ రైలులో ఈ నెల 9 నుంచి 19వ తేదీ వరకు రెండు జనరల్ సెకండ్ కోచ్‌లను ఏర్పాటు చేస్తున్నారు. - రాయగడ - విజయవాడ (57272) ప్యాసింజర్ రైలు ఈ నెల 10 నుంచి 20వ తేదీ వరకు రెండు జనరల్ సెకండ్ కోచ్‌లను ఏర్పాటు - హైదరాబాద్ - నర్సాపూర్ (17256) ఎక్స్‌ప్రెస్ రైలులో ఈ నెల 9 నుంచి 19వ తేదీ వరకు ఒక ఏసీ టు టయర్ కోచ్‌ను అదనంగా ఏర్పాటు చేస్తున్నారు.- నర్సాపూర్ - హైదరాబాద్ (17255) ఎక్స్‌ప్రెస్ రైలులో ఈ నెల 10 నుంచి 20వ తేదీ వరకు ఒక ఏసీ టు టయర్ కోచ్‌ను ఏర్పాటు చేస్తున్నారు.

మంద కృష్ణకు ఒక్కరోజు బెయిలు - జైలు నుంచి విడుదల



సోమవారం ఇంటరిమ్ బెయిలుపై చంచల్‌గూడ జైలు నుంచి బయటకువస్తున్న మంద కృష్ణ

సైదాబాద్, జనవరి 8, ప్రభాతవార్త: చంచల్‌గూడ జైలులో ఉన్న ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ సోమవారం ఇంటరిమ్ బెయిలుపై విడుదలయ్యారు. ఎస్‌సి వర్గీకరణను డిమాండ్ చేస్తూ పార్సీగుట్టలోని ఎంఆర్‌పిఎస్ కార్యాలయంలో ఉపవాస దీక్షకు దిగిన మంద కృష్ణను పోలీసులు అరెస్టు చేసి జైలుకు తరలించిన విషయం తెలిసిందే. మంద కృష్ణ బావ చనిపోవడంతో ఆయన అంత్యక్రియలకు హాజరుకావడానికి సికింద్రాబాద్ న్యాయస్థానం ఆయనకు కండిషన్స్‌తో కూడిన ఇంటరిమ్ బెయిలును మంజూరుచేసింది. దీంతో సోమవారం మధ్యాహ్నాం ఆయన జైలునుంచి విడుదలయ్యారు. మంగళవారం ఉదయం తిరిగి మందకృష్ణ సికింద్రాబాద్ కోర్టులో లొంగిపోవాల్సి ఉంటుంది.

సికింద్రాబాద్ ప్లాట్‌ఫామ్ టికెట్ల ధర పెంచిన రైల్వే

హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త: సంక్రాంతి పండుగలో జనం తాకిడి, రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్లాట్‌ఫామ్ టికెట్ల ధరలను విపరీతంగా పెంచారు. ప్రస్తుతం పది రూపాయలుగా ఉన్న ప్లాట్‌ఫామ్ టికెట్‌ను 20 రూపాయలకు పెంచారు. ఈ మేరకు దక్షిణ మధ్య రైల్వే అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఈ విషయాన్ని రైల్వే సీపీఆర్ఓ సోమవారం ఒక ప్రకటనను విడుదల చేశారు. వంద శాతం మేరక పుంచిన ఈ ధరలు ఈ నెల 11 నుంచి 17వ తేదీ వరకు అమలులో ఉంటాయని తెలిపారు. పండుగ వేళ ప్రయాణీకుల కంటే వారితో పాటు వచ్చే వారే అత్యధికంగా ఉంటున్నారు. దీంతో రైల్వే స్టేషన్ పూర్తిగా జనంతో కిక్కిరిసిపోతుంది. ఈ నేపథ్యంలో ప్రయాణీకులు కానీ వారిని దృష్టిలో ఉంచుకొని ధరలను పెంచినట్లు చెప్పారు. ప్రయాణీకుల ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ధరలను పెంచినట్లు చెప్పారు.

విద్యార్థులపట్ల హాస్టల్ వార్డెన్ పైశాచికం

- తలకిందులుగా నిల్చోబెట్టి నరకం చూపిన వైనం
- జహీరాబాద్ ఎస్టీ హాస్టల్‌లో వెలుగుచూసిన సంఘటన

జహీరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త: తల్లిదండ్రులకు దూరంగా ఉన్న విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పించి, ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని కడుపునిండా పెట్టాల్సిన హాస్టల్ వార్డెన్ విద్యార్థులపట్ల పైశాచికంగా ప్రవర్తించి, వారికి నరకం చూపించారు. హాస్టల్‌లో ఉండి చదువుతున్న విద్యార్థులు అల్లరిచేస్తూ చెప్పినట్టు వినడం లేదని హాస్టల్ వార్డెన్ ఇద్దరు విద్యార్థులను తలకిందులుచేసి నిలబెట్టి నరకం చూపించినవైనం జహీరాబాద్ ఎస్టీ బాలుర హాస్టల్‌లో జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న బాలల హక్కుల సంఘం సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. జహీరాబాద్ ఎస్టీ బాలుర హాస్టల్‌లో 4వ తరగతి చదువుతున్న పరమేశ్వర్, 6వ తరగతి చదువుతున్న సతీష్ వరుసకు అన్నదమ్ములు. తరచుగా చిన్నచిన్న విషయాలపై వారు ఇరువురూ గొడవపడేవారు. సాయంత్రం హాస్టల్‌లో నిర్వహించే ప్రార్థనకుకూడా వారు అంతరాయం కలిగించేవారు. ఈ విషయాన్ని గమనించిన హాస్టల్ వార్డెన్ యాదయ్య పలుమార్లు వారిని హెచ్చరించినప్పటికీ వారిలో మార్పురాలేదు. ఆదివారం యథావిధిగా ఆ ఇరువురు విద్యార్థులు గొడవపడి ఇతర విద్యార్థులకు కూడా ఇబ్బంది కలిగిస్తున్న క్రమంలో వార్డెన్ వారిని మందలించాడు. అయినా వారు వినకపోవడంతో గోడకు ఆనుకుని తలకిందులచేసి నిల్చోవాలని వారికి శిక్ష విధించాడు. పూర్వకాలంలో ప్రైవేట్ పాఠశాలలో చదివే విద్యార్థులకు అప్పటి ఉపాధ్యాయులు కోదండం, గోడకుర్చీ, తలకిందుల చేసి గోడకు నిల్చోబెట్టడం లాంటి అనాగరిక చర్యలు చేసేవారు. అప్పటి దానిని తలపించేవిధంగా వార్డెన్ విద్యార్థులకు కఠిన శిక్ష విధించడంపట్ల పలువురు విస్మయం వ్యక్తం చేశారు. మానవతా విలువలను మంటకలిపేవిధంగా చిన్నారులపై వార్డెన్ విశ్వరూపం ప్రదర్శించడం ఏమిటని వారు ప్రశ్నించారు. బడుగుబలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకుని మంచిస్థాయికి ఎదగాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం అన్ని వసతులూ కల్పించి ఏర్పాటుచేసిన హాస్టల్‌కు వార్డెన్‌గా ఉండి విద్యార్థులపట్ల ఈవిధంగా వ్యవహరించడం సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. చిన్నారులపట్ల కర్కషంగా వ్యవహరించిన వార్డెన్ పనితీరుపై పలువురు మండిపడుతున్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు ఇలాంటి శిక్షలు విధించరని, ప్రభుత్వం ఇచ్చే వేలాది రూపాయల వేతనాన్ని పొందుతూ విద్యార్థులను తన బిడ్డలుగా చూడాల్సిన హాస్టల్ వార్డెన్ వారిపై రాక్షసత్వం ప్రదర్శించి నరకం చూపించాడు. ఈ విషయమై బాలల హక్కుల సంఘం ఫిర్యాదు చేయడంతో సంఘటన వెలుగులోకి వచ్చింది. సోమవారం విచారణకోసం హాస్టల్‌కు వెళ్లగా వార్డెన్ అందుబాటులో లేకపోవడంతో అక్కడ ఉన్న సిబ్బంది నుంచి పోలీసులు వివరాలను సేకరించారు.



జహీరాబాద్ ఎస్టీ హాస్టల్‌లో తలకిందులుగా నిలుచున్న విద్యార్థులు

ఆర్డీవో స్పందన

హాస్టల్ విద్యార్థులపట్ల వార్డెన్ వ్యవహరించిన తీరుపై జహీరాబాద్ ఆర్డీవో అబ్దుల్ హమీద్ స్పందించి ఈ సంఘటనపై పూర్తి వివరాలు అందించాలని స్థానిక తహసీల్దార్‌ను ఆదేశించారు.

వార్డెన్ వివరణ

ఈ విషయమై హాస్టల్ వార్డెన్ యాదయ్యను వివరణ కోరగా.. ఇరువురు విద్యార్థులూ హాస్టల్‌లో గొడవ చేయవద్దని పలుమార్లు నచ్చచెప్పినప్పటికీ మార్పు రాలేదన్నారు. ఆదివారం కూడా ప్రార్థన సమయంలో గొడవకు దిగడంతో వారిలో భయంకలిగి మంచిమార్గంలో నడిపించాలన్న ఉద్దేశంతోనే అలా వ్యవహరించానన్నారు.

కౌన్సెలింగ్‌కు హాజరైన యాంకర్ ప్రదీప్



సోమవారం గోషామహల్‌లోని ట్రాఫిక్ పోలీసు శిక్షణ కేంద్రంలో తండ్రితో కలిసి కౌన్సెలింగ్‌కు హాజరైన యాంకర్ ప్రదీప్

హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త: డ్రంకన్ డ్రైవ్ కేసులో డిసెంబర్ 31 రాత్రి పట్టుబడ్డ యాంకర్ ప్రదీప్ సోమవారం మధ్యాహ్నం గోషామహల్‌లోని ట్రాఫిక్ పోలీసు శిక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన కౌన్సెలింగ్‌కు ప్రదీప్ తన తండ్రితో కలిసి హాజరయ్యాడు. కౌన్సెలింగ్‌అనంతరం ప్రదీప్ మీడియాతో మాట్లాడుతూ ఇన్ని రోజులు తానకు బిజీ షెడ్యూల్ ఉన్నందునే కౌన్సెలింగ్‌కు హాజరుకాలేకపోయానని ఆయన తెలిపారు. పోలీసులు ఇచ్చిన తేదీ ప్రకారమే తాను కౌన్సెలింగ్‌కు హాజరయ్యానని, తాను కౌన్సెలింగ్‌కు రాకపోవడం ఏమీలేదని ప్రదీప్ తెలిపారు. అంతకుముందు గత మూడు రోజులుగా ట్రాపిక్ పోలీసులు అయనకు నోటిసులు ఇచ్చేందుకు, కెపిహెచ్‌బిలోని ఆయన కార్యాలయంతోపాటు మణికొండలోని నివాసంలో నోటీసులు అందించేందుకు యత్నించి అందుబాటులో లేకపోవడంతో వెనక్కి వచ్చిన విషయం తెలిసిందే. నిభందనల ప్రకారం కౌన్సెలింగ్‌కు తల్లి లేదా భార్యను తీసుకురావాల్సి ఉంటుంది. అయితే ప్రదీప్ తన తండ్రితో కలిసి కౌన్సెలింగ్‌కు హాజరయ్యాడు. పోలీసుల కౌన్సెలింగ్‌లో చాలా విషయాలు తెలుసుకున్నాను. కౌన్సెలింగ్ చాలా కీలకమైంది. డ్రంక్ అండ్ డ్రైవ్‌వల్ల ఎలాంటి పరిణామాలు తలెత్తుతాయన్నది, తాగి నడపడంవల్ల శరీరంలో ఎలాంటి మార్పులు వస్తాయి, ఎందుకు తాగి నడపకూడదన్నది కౌన్సెలింగ్‌లో క్షుణ్ణంగా వివరించారు. నేను చేసింది తప్పేనని, దయచేసి ఇంకేవరూ ఇలా చేయకండని ఆయన ప్రజలను కోరాడు.

భద్రత, సమయ పాలన మెరుగుదలే ప్రథమలక్ష్యం: దక్షిణ మధ్య రైల్వే జీఎం

హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త: రైల్వేలో భద్రత, సమయపాలనలో మెరుగుదలే ప్రథమ ప్రాధాన్యతలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ వినోద్‌కుమార్ యాదవ్ తెలిపారు. రైళ్ల ఆలస్యానికి కారణమవుతున్న వ్యవస్థ గత వైఫల్యాల తగ్గించేందుకు కృషి చేయా లని వివిధ విభాగాల అధికారులనున ఆదేశించారు. వెల్డింగ్ వైఫల్యాలు, రైలు పట్టాలు తప్పడం, లెవెల్ క్రాసింగ్‌ల వద్ద సంభవించే ప్రమాదాలపై అధికారులు అన్ని కోణాలలో స్వయంగా పర్యవేక్షించాలని జీఎం సూచించారు. సి కింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో భద్రత, సమయపాలన, ఎగుమతుల మెరుగుదల తదితర అంశాలపై సోమవారం జీఎం వినోద్‌కుమార్ యాదవ్ సమీక్ష నిర్వహించారు. అన్ని విభాగాల అధికారులతో పాటు జోన్ పరిధిలోని సి కింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంటకల్, గుంటూరు, నాందేడ్ డివిజ న్ల రైల్వే మేనేజర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం వినోద్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ డివిజనల్ రైల్వే మేనేజర్లు క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించి ట్రాక్ నిర్వాహకులు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించాలన్నారు. డివిజనల్ రైల్వే మేనేజర్ల సదుపాయాల మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తెరచిన గేట్ల వద్ద జరిగే ప్రమాదాలను తగ్గించడానికి, భద్రతా సిబ్బందికి సరైన సలహాలిచ్చి ఖచ్చితంగా అమలు చేసేలా మార్గదర్శనం చేయాలన్నారు. దీనివల్ల రైళ్ల రాకపోకలు సాఫీగా అధికారులు దృష్టిని కేంద్రికరించాలని కోరారు. సరుకు రవాణా ఎగుమతులు, సమయపాలనతో పాటు, వేగ నియంత్రణ నిలయాలు, ట్రాఫిక్ బ్లాక్‌లు, డిమాండ్లకు సరిపడ వ్యాగన్ల సరఫరా మొదలైన విషయాలపై జనరల్ మేనేజర్ సవివరమైన సమీక్ష జరిపారు. ఈ సమస్యలపై డీఆర్‌ఎంలు తరుచుగా ప ర్యవేక్షించి ఆశించిన ఎగుమతుల లక్ష్యాల సాధన, సమయ పాలన కోసం తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రయా ణీకుల సౌకర్యాల కల్పనపై చర్చిస్తూ జనరల్ మేనేజర్ పే, యూజ్ సంబంధిత టెండర్లను త్వరగా ఖ రారు చేసే విషయంపై దృష్టి సారించాలని సూచించారు. కాపలా లేని లెవెల్ క్రాసింగుల తొలగింపు పనులను సమీక్షించి తత్సంబంధిత పనులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి ప్రస్తుత సంవత్సరంలోగా పూర్తి చేయడానికి కావాల్సిన చర్యలను తీసుకోవాలని జీఎం సూచించారు. అంతకు ముందు అంకితభావంతో పనిచేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండి సమయస్ఫూర్తిని ప్రదర్శించిన ఏడుగురు సిబ్బందికి మ్యాన్ ఆఫ్ ద మంత్ అవార్డుల ను బహుకరించారు. సమావేశంలో జోన్ పరిధిలోని వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

గస్తీ బృందంతో కలిసి రైల్వేబోర్డు చైర్మన్ పహారా

హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త: రైల్వే వ్యవస్థలోని లోపాలను తెలుసుకునేందుకు రైల్వేబోర్డు ఛైర్మన్ అశ్వనీ లోహాని క్షే త్రస్థాయిలో పర్యటించారు. గస్తీ బృందంతో కలిసి రెండు రోజుల పాటు అర్ధరాత్రి సమయాల్లో పహారా కాశారు. వణికించే చలిలో కూడా ఛై ర్మన్ శని, ఆదివారాల్లో ఢిల్లీలో ఈ పాదయాత్ర చేశారు. ఢిల్లీ -రేవారి సెక్షన్‌లో పాదచారిగా గస్తీ బృందంతో కలిసి పహారాలో పాల్గొన్నారు. ఒక సంస్థకు అత్యున్నత అధికారిగా ఉన్న రైల్వేబోర్డు ఛైర్మన్ ప్రత్యక్షానుభవంతో రైల్వే సిబ్బంది, సంక్షేమం, వారి కార్యకలాపాల పరిస్థితులకు సంబంధించిన ఎన్నో ప్రధాన నిర్ణయాలను ఈ సందర్భంగా ప్రకటించారు. గడగడలాడించే చలికాలంలో రైలు పట్టాలపై విధులను నిర్వహించే గస్తీ దళాల దుస్థితిని ఛైర్మన్ ప్రత్యక్షంగా చూసి చలించిపోయారు. వారితో కలిసి రెండు కిలోమీటర్ల దూరం కాలినడకన సాగారు. ఈ సందర్భంగా పహారా సిబ్బందితో, పర్యవేక్షణలతో మాట్లాడారు. వారికిచ్చిన భద్రతా పరికరాలు, రక్షణ దుస్తులు, బూట్లు, ప్రకాశించే జాకెట్లను పరిశీలించారు. అనంతరం గస్తీ బృందం యూనిఫారాల్లో పలు మార్పులు చేయాలని సంకల్పించారు. ఇందులో ప్రధానంగా ప్రస్తుతం మూడేళ్ళకోసారి రైల్వే సరఫరా చేస్తున్న ఓవర్ కోట్లకు బదులుగా ఉత్తమ నాణ్యత గల జాకెట్లను ఏడాదికోసారి ఇవ్వాలన్నారు. మంచి నాణ్యత గల కంపెనీ బూట్లను సరఫరా చేయడం, యూనిఫారం అలవెన్స్‌లను ఇవ్వాలన్నారు. అత్యంత కాంతినిచ్చే రీ ఛార్జబుల్ టార్చిలను సరఫరా చేయాలని సూ చించారు. కిరోసిన్ ఆధారిత ల్యాంపుల స్టానంలో ఎల్ఈడీ రకం హెచ్ఎస్ ల్యాంపులను ప్రవేశపెట్టాలని ఛైర్మన్ నిర్ణయించారు.

త్వరలోనే ఐరిస్‌తో రేషన్ పంపిణీకి ఏర్పాట్లు

- వేలిముద్రలతో తలెత్తే ఇబ్బందులకు పరిష్కారం - తెలంగాణ వ్యాప్తంగా ఇ పాస్ అమలుతో ప్రారంభం

హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త: ప్రజా పంపిణీ వ్యవస్థలో అక్రమాలను అరికట్టడం, అర్హులకే రేషన్ అందేలా ప్రజా పంపిణీ వ్యవస్థలో ఈ పాస్ విధానాన్ని ప్రవేశపెట్టిన రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా ఐరిస్‌తో రేషన్ పంపిణీకి ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే 19 జిల్లాల్లో ఈ పాస్ విధానం అమలు జరుగుతుండగా త్వరలోనే మరో 12 జిల్లాల్లో అమలు పరిచేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఈ పాస్ అమలు లోకి వస్తుంది. అదే సందర్భంగా ఐరిస్‌తో రేషన్ పంపిణీ చేసే ఏరా ్పట్లు కూడా అధికారులు చేపట్టనున్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఈ పాస్ విధానంలో కుటుంబ సభ్యుల వేలి ముద్రలు తీసుకోవడం ద్వారా రేషన్ పం పిణీ చేస్తున్నారు. అయితే వేలి ముద్రలు మ్యాచ్ కాకపోవడంతో అనేక సంద ర్భాల్లో చాలా చోట్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వేలి ముద్రలు మ్యాచ్ అయితేనే డీలర్లు రేషన్ ఇవ్వాల్సి ఉంటుంది. తరచూ వేలి ముద్రల సమస్య తలెత్తుతుండడంతో రేషన్ పంపిణీకి ఐరిస్ విధానం అమలు చేయాలని అధికారులు నిర్ణయించారు. వేలి ముద్రలు అరిగి పోవడం ఇతర కారణాల చేత్త ఉత్పన్నమయ్యే ఆటంకాలు ఐరిస్‌తో పరిష్కారం కానున్నాయని అధికా రులు అంటున్నారు. ప్రారంభంలో ఈ పాస్ విధానం ప్రవేశపెట్టిన జిల్లాల్లో బయోమెట్రిక్ యంత్రాల్లో ఐరీష్ ద్వారా రేషన్ తీసుకునే వెసులు బాటు లేదు. కేవలం వేలి ముద్రల ద్వారానే రేషన్ తీసుకునే ఏర్పాట్లు బయోమెట్రిక్ మిషన్లలో ఉన్నాయి. అయితే ఆ తర్వాత దశల్లో ఈ పాస్ అమలు చేస్తున్న జిల్లాల్లో బయోమెట్రిక్ యంత్రాల్లో ఐరీష్ ద్వారా రేషన్ తీసుకునేలా మార్పులు చేశారు. కాగా త్వరలోనే ఈ పాస్ విధానం ప్రారంభించనున్న మిగితా జిల్లాల్లోనూ ఐరీష్ ద్వారా రేషన్ తీసుకునేలా బయోమెట్రిక్ మిషన్లను సిద్ధం చేస్తున్నారు. దీని వల్ల రాష్ట్ర వ్యాప్తంగా ఈ పాస్ విధానం అమలుతో పాటు వేలి ముద్రల వల్ల తరచూ వస్తున్న సమస్యలు దూరం కానున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఈ పాస్ విధానం అమలు వల్ల రేషన్ లబ్దిదారులకు మరో ప్రయోజనం కూడా ఉంది. ప్రస్తుతం కేటాయించిన రేషన్ షాపులోనే రేషన్ తీసుకోవాల్సి ఉంటుంది. ఈ పాస్ విధానం అమలు జరుగుతున్న జిల్లాల్లో మాత్రం పోర్టబిలిటీ అమలులో ఉంది. దీని ద్వారా జిల్లాలో ఏ రేషన్ షాపు నుంచైనా రేషన్ తీసుకునే ఏర్పాట్లు చేశారు. ఈ విధానానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోంది. పోర్టబిలిటీ లావాదేవీలు బాగా పెరిగి పోయాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఈ పాస్ విధానం అమలులోకి వచ్చిన తర్వాత పోర్టబిలిటీని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసేందుకు అదికారులు సన్నాహాలు చేస్తున్నారు. దీని వల్ల ఆహార భద్రతా కార్డు ఏ రేషన్ షాపు పరిధిలో ఉన్నా లబ్దిదారుడు రాష్ట్రంలో ఏ రేషన్ షాపు నుంచైనా సరుకులు తీసుకునే వెసులు బాటు కల్గుతుంది. అంటే గ్రామీణ ప్రాంతాల్లో రేషన్ కార్డు కలిగి ఉండి ఉపాధి నిమిత్తం పట్టణాలకు వలస వచ్చిన వారికి పోర్టబిలిటి ద్వారా ఎంతగానో లబ్ది చేకూరనుంది. తమ స్వగ్రామాలకు వెళ్ళి రేషన్ తీసుకోవాల్సిన అవసరం ఉండదు. పనిచేస్తున్న చోటే ఏ రేషన్ షాపు పుంచైనా రేషన్ తీసుకోవచ్చు. ప్రస్తుతం జిల్లా పరిధిలో మాత్రమే ఈ వెసులు బాటు ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా ఈ పాస్ విధానం అమలులోకి వచ్చిన తర్వాత పోర్టబిలిటీ కూడా రాష్ట్ర వ్యాప్తంగా అమలులోకి వస్తుంది. అంటే ఒక జిల్లాకు చెందిన కార్డు హోల్డర్లు మరో జిల్లాలోని రేషన్ దుకాణాల్లోనూ రేషన్ తీసుకోవచ్చు.

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 86 లక్షల ఆహార భద్రతా కార్డులు ఉన్నాయి. ఈ పాస్ విధానం వల్ల అక్రమాలకు చెక్ పెట్టడంతో పాటు ప్రభుత్వ సబ్సిడీని అర్హులకు అందేలా చర్యలు తీసుకోవచ్చని అధికారులు భావిస్తున్నారు.

18న దేశం నలుమూలలా ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలు: భువనేశ్వరి

హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త: గత రెండేళ్లుగా స్వర్గీయ ఎన్‌టిఆర్ 23వ వర్ధంతి సందర్భంగా ఎన్టీ ఆర్ ట్రస్ట్ వారు లెజండరీ బ్లడ్ డోనేషన్ డ్రైవ్‌ను ఎపి, తెలంగాణ రాష్ట్రాల్లోని వివిధ నియోకవర్గాల్లో జనవరి 18న నిర్వహిస్తున్నామని ఎన్టీఆర్ ట్రస్టు ట్రస్టీ నారా భువనేశ్వరి తెలిపారు. ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ, ఎపిల్లోనేకాక ప్రపంచంలో ఉన్న తెలుగువారి హృదయాల్లో చెరగని ముద్రవేసిన వ్యక్తి ఎన్టీఆర్ అని ఆయన మహోన్నత వ్యక్తిత్వాన్ని, సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని మరింత సేవచేయాలనే ఉద్దేశంతో గత రెండేళ్లుగా 18 జనవరి వర్ధంతినాడు ఇరు తెలుగు రాష్ట్రాల్లో 145 చోట్ల లెజెండరీ బ్లడ్ డోనేషన్ డ్రైవ్ విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ఏడాది కూడా స్వచ్ఛంద కార్యక్రమానికి స్ఫూర్తినిస్తూ ఎన్టీఆర్ ట్రస్టు తలపెట్టిన ఈ లెజెండరీ బ్లడ్ డోనేషన్ డ్రైవ్ దేశవ్యాప్తంగా నిర్వహించడానికి ఎన్టీఆర్ ట్రస్టు సన్నాహమవుతున్నట్లు ఆమె తెలిపారు. ఎన్టీఆర్ 23వ వర్ధంతి సందర్భంగా దేశం నలుమూలాలా చేయబోయే కార్యక్రమాలపై జనవరి 9న ఎన్టీఆర్ ట్రస్టుభవన్‌లో 4 గంటలకు మరిన్ని వివరాలు తెలియజేస్తామని భువనేశ్వరి తెలిపారు.

మంద కృష్ణకు ఒక్కరోజు బెయిలు - జైలు నుంచి విడుదల



సోమవారం ఇంటరిమ్ బెయిలుపై చంచల్‌గూడ జైలు నుంచి బయటకువస్తున్న మంద కృష్ణ

సైదాబాద్, జనవరి 8, ప్రభాతవార్త: చంచల్‌గూడ జైలులో ఉన్న ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ సోమవారం ఇంటరిమ్ బెయిలుపై విడుదలయ్యారు. ఎస్‌సి వర్గీకరణను డిమాండ్ చేస్తూ పార్సీగుట్టలోని ఎంఆర్‌పిఎస్ కార్యాలయంలో ఉపవాస దీక్షకు దిగిన మంద కృష్ణను పోలీసులు అరెస్టు చేసి జైలుకు తరలించిన విషయం తెలిసిందే. మంద కృష్ణ బావ చనిపోవడంతో ఆయన అంత్యక్రియలకు హాజరు కావడానికి సికింద్రాబాద్ న్యాయస్థానం ఆయనకు కండిషన్స్‌తో కూడిన ఇంటరిమ్ బెయిలును మంజూరుచేసింది. దీంతో సోమవారం మధ్యాహ్నం ఆయన జైలునుంచి విడుదలయ్యారు. మంగళవారం ఉదయం తిరిగి మందకృష్ణ సికింద్రాబాద్ కోర్టులో లొంగిపోవాల్సి ఉంటుంది.

పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లల్లో అదనపు కోచ్‌ల ఏర్పాటు

హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త: సంక్రాంతి పండుగ నేపథ్యంలో వెయిలింగ్ చాటడంత తయారవుతోంది. వెయింటింగ్ లిస్టును తగ్గించి పండుగ వేళ ప్రయాణికుల తమ స్వగ్రామాలకు వెళ్లేందుకు దక్షిణ మధ్య రైల్వే చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లల్లో అదనపు కోచ్‌లను ఏర్పాటు చేయాలని దక్షిన మధ్య రైల్వే అధికారులు నిర్ణయించారు. తాత్కలిక పద్ధతిలో ఏర్పాటు చేసిన ఈ అదనపు కోచ్‌ల ఏర్పాటు ఈ నెలంతా కొనసాగుతాయని తెలిపారు. వీటికి సంబం ధించిన వివరాలను అధికారులు సోమవారం విడుదల చేశారు.- విజయవాడ - రాయగడ (57271) ప్యాసింజర్ రైలులో ఈ నెల 9 నుంచి 19వ తేదీ వరకు రెండు జనరల్ సెకండ్ కోచ్‌లను ఏర్పాటు చేస్తున్నారు. - రాయగడ - విజయవాడ (57272) ప్యాసింజర్ రైలు ఈ నెల 10 నుంచి 20వ తేదీ వరకు రెండు జనరల్ సెకండ్ కోచ్‌లను ఏర్పాటు - హైదరాబాద్ - నర్సాపూర్ (17256) ఎక్స్‌ప్రెస్ రైలులో ఈ నెల 9 నుంచి 19వ తేదీ వరకు ఒక ఎసీ టు టయర్ కోచ్‌ను అదనంగా ఏర్పాటు చేస్తున్నారు.- నర్సాపూర్ - హైదరాబాద్ (17255) ఎక్స్‌ప్రెస్ రైలులో ఈ నెల 10 నుంచి 20వ తేదీ వరకు ఒక ఎసీ టు టయర్ కోచ్‌ను ఏర్పాటు చేస్తున్నారు.

సికింద్రాబాద్ ప్లాట్‌ఫామ్ టికెట్ల ధర పెంచిన రైల్వే

హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త: సంక్రాంతి పండుగలో జనం తాకిడి, రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్లాట్‌ఫామ్ టికెట్ల ధరలను విపరీతంగా పెంచారు. ప్రస్తుతం పది రూపాయలుగా ఉన్న ప్లాట్‌ఫామ్ టికెట్‌ను 20 రూపాయలకు పెంచారు. ఈ మేరకు దక్షిణ మధ్య రైల్వే అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఈ విషయాన్ని రైల్వే సీపీఆర్ఓ సోమవారం ఒక ప్రకటనను విడుదల చేశారు. వంద శాతం మేరక పుంచిన ఈ ధరలు ఈ నెల 11 నుంచి 17వ తేదీ వరకు అమలులో ఉంటాయని తె లిపారు. పండుగ వేళ ప్రయాణీకుల కంటే వారితో పాటు వచ్చే వారే అత్యధికంగా ఉంటున్నారు. దీంతో రైల్వే స్టేషన్ పూర్తిగా జనంతో కిక్కిరిసిపోతుంది. ఈ నేపథ్యంలో ప్రయాణీకులు కానీ వారిని దృష్టిలో ఉంచుకొని ధరలను పెంచినట్లు చెప్పారు. ప్రయాణీకుల ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ధరలను పెంచినట్లు చెప్పారు.

వార్త

జేబులు డబ్బుతో బరువెక్కే కొద్దీ గుండె పల్చబడుతుంది.

-గోల్డ్‌స్మిత్

'పంచాయతి'ని పటిష్టం చేయాలి

గ్రామస్వరాజ్యం అన్న మాట పదేపదే వల్లించే మన నేతలు స్థానిక సంస్థలను పటిష్టంగా తీర్చిదిద్దేందుకు మాత్రం త్రికరణ శుద్ధిగా కృషిచేయడం లేదనిచెప్పొచ్చు. యాభైమూడో రాజ్యాంగ సవరణ ప్రకారం స్థానిక సంస్థలకు అధికారాలు బదలాయించడంలో దశాబ్దాలతరబడి జరుగుతున్న జాప్యాన్ని ఇందుకు నిదర్శనంగా పేర్కొనవచ్చు. ఈ పార్టీ ఆ పార్టీ అనికాదు. ఎవరు అధికారంలో ఉన్నా స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నం చేశారేమోననిపిస్తున్నది. ఇప్పుడు తాజాగా తెలంగాణ ప్రభుత్వం నూతన పంచాయితీరాజ్ చట్టాన్ని తీసుకువచ్చేందుకు శ్రీకారం చుట్టింది. ఇందుకోసం మంత్రివర్గ ఉపసంఘాన్ని కూడా ఏర్పాటు చేసింది. ఈసారి సర్పంచులకుప్రత్యక్ష ఎన్నికలు కాకుండా పరోక్ష ఎన్నికలు నిర్వహించేందుకు సమాయత్తం అవుతున్నట్లు కూడా సమాచారం. గ్రామాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని నిధులు పక్కదారి పట్టకుండా అవకతవకలకు ఆస్కారం లేని విధంగా సర్పంచులకు పరిమితులతో కూడిన అధికారాలు ఇవ్వాలని కూడా ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. ఉపసంఘం అన్ని కోణాల్లో అధ్యయనం చేసి నివేదిక సమర్పించిన తర్వాత పటిష్టమైన నూతన పంచాయితీరాజ్ చట్టానికి రూపకల్పన చేయాలని ప్రభుత్వం తలపెట్టినట్లు చెప్తున్నారు. వాస్తవంగా పరిశీలిస్తే పంచాయితీ రాజ్ వ్యవస్థను పార్టీలు మారినప్పుడే కాదు ముఖ్యమంత్రులు మారినప్పుడు కూడా వారివారి అభిష్టాలమేరకు మార్పులు చేర్పులు చేశారు. మూడంచెల విధానంలో ఉన్న పంచాయితీరాజ్ చట్టాన్ని ఐదంచెలకు చేశారు. ఇప్పటికే సర్పంచులు దిష్టిబొమ్మలుగా తయారయ్యారు. స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోలేని పరిస్థితుల్లో ఉన్నారు. అంతేకాదు విద్యా కమిటీలు, సాగునీటి సంఘాలు వనరక్షణ సమితులు ఇలా ఇష్టానుసారంగా గ్రామస్థాయిలోసర్పంచులు సమాంతరంగా వ్యవస్థను సృష్టించిగ్రామపాలనలో సంక్షోభం సృష్టించారు. గ్రామాభివృద్ధికి ప్రవేశపెట్టిన అనేక పథకాల్లో భాగస్వామ్యం లేకుండా చేశారు. ప్రజాస్వామ్యానికి పునాదులు అయిన పంచాయితీరాజ్ సర్పంచులకు గ్రామాల్లోనే గతంలో ఉన్న గౌరవప్రతిష్టలు లేకుండా ఉత్సవ విగ్రహాలుగా తయారయ్యారు. భారతదేశంలో స్థానిక సంస్థలకు రెండువేల సంవత్సరాలకుపైగా చరిత్రఉంది. చంద్ర గుప్తుడికంటే ముందుగానే గ్రామీణవ్యవస్థ ఏదో ఒకరూపంలో కొనసాగుతూనే ఉంది. 1882లో ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధి లార్డ్‌రిప్పన్ స్థానిక సంస్థలకు ప్రతిపత్తిని కల్పించారు. మహాత్ముడు ప్రవచించిన గ్రామస్వరాజ్య లక్ష్యంలో స్థానిక సంస్థల పటిష్టత ఒకముఖ్యాంశం. భారత రాజ్యాంగంలోని నలభైవ ఆదేశిక సూత్రంలో సమర్థవంతంగా పని చేసే స్వపరిపాలన సంస్థనుస్థాపించి పోషించాలని నిర్దేశించారు. 1952లో మొదటిపంచవర్షప్రణాళికలో కేంద్ర ప్రభుత్వం కమ్యూనిటీ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించింది. దాదాపు వంద గ్రామాలను ఒక యూనిట్‌గా ఏర్పాటు చేసి సామాజిక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టా రు. అయితే ఇవి ఏమాత్రం లక్ష్యసాధనలో ఉపయోగపడు తున్నాయి? మరేమైనా మార్పులు కావాలా? తదితర అంశా లపై అధ్యయనం చేసేందుకు బల్వంతరాయ్ మెహతా అధ్యక్షతన ఒక కమిటీని నియమించారు. అనేక ప్రాంతాల్లో పర్యటించిన ఆ కమిటీ 1958లో ఒక నివేదికను సమర్పించింది. గ్రామీణాభివృద్ధికి నిర్ణయాలు తీసుకునే అధికారం స్థానిక సంస్థలకే ఉండాలని స్పష్టంగా పేర్కొన్నది. తర్వాత 1964లో ఎంపిసాయ్ కమిటీ 78లో అశోక్‌మెహతా కమిటీ ఇలా ఎన్నో కమిటీలు అధ్యయనాలు చేసి నిర్మాణాత్మకమైన నిర్దిష్టమైన సూచనలు చేశాయి. 1981లో నియమించిన నర్సింహ్మన్ కమిటీ కూడా ఈ విషయాలను సమగ్రంగా పరిశీలించి స్థానిక సంస్థల అవసరాల మేరకు నిధులు, వనరులు, అధికారాలు లేకపోవడం వల్లనే అవి నామమాత్రంగా మిగిలి లక్ష్యానికి దూరమవుతున్నాయని, వాటిని పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని స్పష్టమైన సిఫార్సులతో నివేదిక ఇచ్చింది. ఆ సూచనల మేరకే అప్పటి వరకు ఉన్న సమితులను రద్దు చేసి 1986లో మండల ప్రజాపరిషత్‌లు, జిల్లా పరిషత్‌లు ఏర్పాటు అయ్యాయి. దేశవ్యాప్తంగా ఒకేతరహా పంచాయితీరాజ్ వ్యవస్థ అమలులో ఉండాలనే ఉద్దేశ్యంతో 73వ రాజ్యాంగసవరణ బిల్లును పార్లమెంటు ఆమోదించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1994 మే ముప్పై నుంచి ఆ శాసనం అమలులోకి వచ్చింది. మూడంచెల విధానం పోయి ఐదంచెల విధానాన్ని ప్రవేశపెట్టారు. ఎంపిటీసీలు, జెడ్పీటీసీలు అంటూ కొత్త పదవులు సృష్టించారు. కానీ వారికి విధులు, నిధులు స్పష్టంగా నిర్దేశించడంలో మాత్రం విఫలమయ్యారనే చెప్పొచ్చు. ఇక ఎన్నికల విధానం కూడా ఇష్టానుసారంగా మార్చేశారు. ఒక్కోసారి నిబంధనలకు విరుద్ధంగా పదేళ్ల వరకు ఎన్నికలు జరపని పెద్దలు కూడా ఉన్నారు. ఒకసారి ప్రత్యక్ష ఎన్నికలు అంటారు. మరొకసారి పరోక్ష ఎన్నికలు అంటారు. నిర్దిష్టమైన విధానం లేకుండాపోయింది. అన్నిటికంటే మించి అధికార వికేంద్రీకరణలో మాత్రం అధికారంలో ఉన్న పెద్దలు మొదటి నుంచి జాగ్రత్తలు తీసుకుంటూనే ఉన్నారు. స్థానిక సంస్థలకు అధికారాలు కట్టబెడితే తమ పీఠాలకు ముప్పు వస్తుందనే కొందరు ప్రజాప్రతినిధులే మోకాలడ్డుతుండడం వల్ల ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. రాజ్యాంగపరంగా తమకు సంక్రమించిన నిధులు, విధులు అధికారం కోసం సర్పంచులు రోడ్లెక్కిన సందర్భాలు కూడా ఉన్నాయి. కొత్త చట్టం తెచ్చినా, మరే నిబంధనలు మార్చినా గ్రామస్వపరిపాలన విధానాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నం చేయడం ఏమాత్రం సమంజసం కాదు. రాష్ట్రాల కు మరిన్ని అధికారాలు కావాలని కేంద్రం ముందు గావుకేకలు పెడుతున్న రాష్ట్రనాయకులు స్థానిక సంస్థలకు అధికారాలు ఇవ్వడానికి వెనుకాడడం న్యాయంకాదు.



జీవన ప్రదాతగా, వ్యక్తిత్వ నిర్మాతగా విద్య ఉండాలి. మహిళలకు సాధికారత కల్పించేందుకు విద్య అత్యుత్తమ మార్గం.


- వెంకయ్యనాయుడు
ఉపరాష్ట్రపతి



ప్రభుత్వరంగాలన్నీ రాజ్యాంగానికి కట్టుబడి పనిచేయాలి. కానీ ప్రస్తుత దీనికి భిన్నమైన వాతావరణం కేంద్రంలో నెలకొంది. 2019 ఎన్నికలు ముఖ్యమైనవి. ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలి.

- శరద్‌యాదవ్
కేంద్ర మాజీ మంత్రి

ప్రజావాక్కు



విద్యార్థులపై సిలబస్ భారం

పదవ తరగతి పరీక్షా ఫలితాలను గణనీయంగా పెంచడానికి విద్యాశాఖాధికారులు కొద్ది సంవత్సరాలుగా ఉపాధ్యాయులపై తీవ్ర ఒత్తిడి తీసుకువస్తున్నారు. ఉదయం, సాయంత్రం తరగతులంటూ ఉపాధ్యాయులను, విద్యార్థులను ఇబ్బందికి గురిచేస్తున్నారు. పరీక్షా ఫలితాలు బాగా రావాలంటే ఇలా ఒకేసారి ఒత్తిడి తీసుకురావడానికి బదులు విద్యాసంవత్సరం ఆరంభం నుండే చర్యలు తీసుకుంటె బావుండు. పదవ తరగతి సిలబస్ భారీగా ఉంది. ఆ సిలబసంతా చిత్తశుద్ధిగా పూర్తికావాలంటే పాఠశాల పని దినాలను జూన్ నుంచే పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలి. మన పరీక్షలు కేవలం విద్యార్థుల జ్ఞాపకశక్తిని పరీక్షిస్తున్నాయి తప్ప తరగతి గదిలో నేర్చుకున్నది నిజజీవితంలో ఎలా ఉపయోగపడుతుందో పరీక్షించడం లేదు.

-జి. అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

కరవైన రైల్వేబోర్డు స్పందన

విశాఖ రైల్వే స్టేషన్ అభివృద్ధికోసం స్థానిక ప్రజాప్రతినిధులు ఎంత కృషి చేస్తున్నా రైల్వే బోర్డు స్పందించకపోవడం బాధాకరం. వృద్ధులు, నడవలేనివారు, అత్యవసర పరిస్థితులలో ప్రయాణం చేసే వారికోసం విశాఖ రైల్వేస్టేషన్‌లో ఎస్కలేటర్లు, లిఫ్టుల ఏర్పాటు, అన్ని ఫ్లాట్‌ఫారాలపై సరసమైన ధరలలో ఆహారపదార్థాలను విక్రయించేందుకు ఫుడ్ కోర్టులు, ప్రాధాన్యతాక్రమంలో మరిన్ని పాసింజర్ రైళ్లు నడిపేందుకు మూడు అదనపు ఫ్లాట్‌ఫారమ్‌లు, స్టేషన్ ప్రాంగణంలో కనీసం రెండు ఎటియంల ఏర్పాటువంటి మౌలిక వసతుల రూపకల్పనపై గత మూడేళ్లుగా పార్టీలకు అతీతంగా కృషి జరుగుతున్నా రైల్వే శాఖ స్పందించకపోవడం బాధాకరం.

-సి.ప్రతాప్, శ్రీకాకుళం

నియంత్రణ వ్యవస్థ

ఇటీవల యుపిలోని గుర్‌గాంవ్‌లో ఒక మల్టీస్పెషాలిటీ ఆస్పత్రి డెంగ్యూ వ్యాధి చికిత్సకు 18లక్షలు వసూలు చేసిన ఉదంతం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అదే ప్రాంతంలో మరొక ఆస్పత్రి పదేళ్ల బాలుడి గుండె శస్త్రచికిత్స కోసం పదిలక్షలు వసూలు చేయడంపై లోక్‌సభలో పెద్ద చర్చ జరిగింది. ప్రైవేట్ ఆస్పత్రులలో జరిగే దారుణాలు, అవినీతి, అక్రమాలను అరికట్టేందుకు ప్రభుత్వపరంగా ఒక నియంత్రణ వ్యవస్థను నెలకొల్పాలని విపక్షాలు డిమాండ్ చేయడం సముచితంగా ఉంది.

-ఎం.కనకదుర్గ,తెనాలి, గుంటూరుజిల్లా

హీరోలు రాజకీయాల్లో నెగ్గేనా?

1980వ దశకంలో తమిళనాడు శాసనసభకు జరిగిన ఎన్నికల్లో ఎఐడిఎమ్‌కె తరపున ఎమ్.జి.ఆర్ ప్రచారం చేయలేదు. ప్రజల మధ్యకొచ్చి తిరగలేదు. అసలా సమయంలో ఆయన ఇండియాలోనే లేరు. అనారోగ్యంతో బాధపడుతు అమెరికాలో చికిత్స పొందుతున్నారు. అయినా కూడా ఆ ఎన్నికలలో గెలిచి ముఖ్యమంత్రి అయ్యాడు. ప్రజలను ఉద్ధరిస్తామంటూ టాలీవుడ్ నుంచి గతంలోకొందరు హీరోలు రాజకీయాల్లోకి వచ్చారు. కానీ వారు ఎమ్.జి.ఆర్‌లా సుదీర్ఘకాలం రాష్ట్రాన్ని పాలించలేకపోయారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

ఆధార్‌తో అనుసంధానం

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలుచేయడానికి, ఇళ్లు వ్యవసాయ భూములు, బ్యాంకు అకౌంట్లు,వంటగ్యాస్ కనెక్షన్లు, పోస్టాఫీసు అకౌంట్లు ఇలా మరికొన్ని విషయాలకు ఆధార్ కార్డుతో అనుసంధానం చేయించారు. ఇక్కడ విషయం ఏమిటంటే ఓటరు కార్డును ఆధార్ కార్డుతో అనుసంధానం చేయలేదు. ఒక్కొక్కరు రెండుమూడు ఓటరు కార్డులు కలిగిఉన్నారు. ఇప్పటికైనా ఓటరు కార్డును ఆధార్ కార్డుతో అనుసంధానంచేస్తే ఎన్నికల్లోఎలాంటి అవతవతకలుండవు.

-యస్. ఉద్ధవరెడ్డి, గుంతకల్లు, అనంతపురం జిల్లా

పాదచారులకు సహాయం చేయాలి

మహానగరాలలో ట్రాఫిక్ సిగ్నల్స్ వద్దపాదచారులు రోడ్లు దాటడానికి చుక్కలు కనిపిస్తున్నాయి. ఒక్కోసారి ప్రమాదాల బారినపడి ప్రాణాలను కోల్పోతున్నారు. అందుకే ప్రతి ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద నాలుగువైపుల వాహనాలను ఆపిపాదచారులు రోడ్డు దాటడానికి కొంతసమయంకేటాయించాలి. లేదా అండర్‌పాస్‌లద్వారా పాదచారులు రోడ్డుదాటేందుకు వీలుగా వాటిని నిర్మించాలి.

-సరికొండ శ్రీనివాసరాజు, వనస్థలిపురం

ప్రవాస భారతీయులను గుర్తించాలి

ప్రపంచంలోని అనేక దేశాలలో ప్రవాస భారతీయులు ఉన్నారు. ముఖ్యంగా అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, సింగపూర్ తదితర దేశాలలో అధికంగా ఉన్నారు. వీరు అన్ని రంగాలలో రాణిస్తున్నారు. ఆయా దేశాలలో వీరు దసరా, బతుకమ్మ, సంక్రాంతి దీపావళి వంటి పండుగలను సైతం జరుపుకుంటున్నారు. మనదేశం అన్ని రంగాల్లో మరింతగా అభివృద్ధి చెందాలంటే ప్రవాస భారతీయులు మరింత చేయూతను అందించాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, పరకాల, వరంగల్‌జిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

సుఫలాక్రాంతి సంక్రాంతి



ఎర్రప్రగడ రామమూర్తి

ఇవి ప్రకృతి ప్రసాదించే ఫలాలు రాశులు పోసుకునే రోజులు. తొలకరికి చిగురించిన ఆశలు మోసుకొచ్చిన ఉత్సాహంతో ఉరకలెత్తిన రైతుల శ్రమ ఫలించే రోజులు. మబ్బులమాటున హాలికుల ముఖాలలో మెరిసేసంతృప్తి రేఖలు చూసి పుడమితల్లి పులకించే రోజులు. ప్రభాకరుడు ప్రసన్నుడై ఉండే రోజులు. అరుణకిరణధారలకు పదునుపెట్టుకుంటూ ధనూరాశి నుంచి మకరరాశిలోకి ప్రవేశించిన భాస్కరుని అహస్సులు ఎంతపురాతమైనవో అంత అధునాతనమైనవి. ఏటా జరుపుకునే ఉత్సవాలే అయినా ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం నిత్యనూతనమై అపూర్వమై ప్రకాశించే పొద్దులివి. ఇంతటి మహత్తరమైన కాలాంతర కళలను మనసున్న మనిషి చూస్తూ వదిలేస్తాడా? ఆ ఆనందాన్ని పదిమందితో కలిసి వ్యక్తపరచడానికి కొన్ని పనులు చిరకాలం గుర్తుండిపోయేలా చేసి చూపిస్తాడు. ఒకరోజు ఎంచుకుని అదే పండుగలకు పండుగ సంక్రాంతి, మన సంస్కృతి సంప్రదాయాలను కళ్లకు కట్టే కాంతి పుంజం.

సూర్యోదయానికి ముందు ఉదయాద్రి నవ్వులు చిందినట్లు ధనుర్మాసంలోనే ప్రతి వాకిలి ముత్యాల ముగ్గులతో కళకళలాడుతుంది. సంక్రాంతి పండుగ కోసం ఎదురుచూస్తూ పల్లెలు కొత్త కొత్తగా ముస్తాబు చేసుకుంటాయి. సూర్యోదయం, పూర్ణచంద్రోదయం అందాలు కనువిందు కావాలంటే సాగరతీరాన్నే వేదికగా చేసుకోవాలి. అలాగే సంక్రాంతి కాంతులతో మనసు మెరిసి మురిసిపోవాలంటే పల్లెపట్టులే దీటైన రంగస్థలాలు. ఎంతచేసినా నగరజీవనానికి సహజత్వం అబ్బదు. గ్రామ జీవనం- ప్రకృతి ఒడిలో, జీవచైతన్యంలో తారాడుతూ నెయ్యమూ తియ్యమూ కలబోసుకున్న ఒయ్యారాలు ఒలకబోస్తూ సాగిపోతుంది. అసలైన సంక్రాంతి వైభోగాలు చూసి తరించాలంటే 'పల్లెకు పోదాం పండుగ చూద్దాం' అని పాడుకుంటూ గ్రామాలలో వాలిపోవాలి. ప్రస్తుతం నగరీకరణ ప్రభావం మారుమూలల్ని సైతం చుట్టేస్తోంది. సంక్రాంతి పండుగ గత వైభవం అక్షరాల్లోనే నిక్షిప్తమై ఉంది. ఎందరో కవులు ఆయా దృశ్యాలను వర్ణించి కనువిందు చేశారు. వాటిని స్మరించుకుంటే గుండె పండుగలో పండుగవుతుంది. నాదస్వరంతో పాటు తిరుప్పావై పాశురాల సుస్వరాలు మేళవించుకుని ఆలయ ఘంటానాదం పల్లెచెవులలో మారుమోగుతుంది. వీధివీధి తిరుగుతూ మేలకొలుపులు పాడే వైతాళికుల సుప్రభాత సేవకు పల్లె పులకిస్తుంది.


గోమయంతో కలాపి చల్లి తడితడిగా ఆరీఆరని నేలపై పల్లెపడుచులు పెట్టే ముత్యాలముగ్గులు మామూలు ముగ్గులా? తమ ముగ్ధమనోహర భావాలను అంతరంగాలలో రంగరించి రచించిన రంగవల్లికలు. గొబ్బెమ్మల సిగలో వికసించే బంతుల పరిమళాల జల్లులు. 'హరిలో రంగా' అంటూ తంబురమీటుతూ ఆ ముగ్గుల్లో చిందేసే సాతానిజియ్యరు కాలిగజ్జెల గలగలలు- ఎన్ని ఊసులు చెబుతాయో, ఎన్ని గుసగుసల సొగసులుపోతాయో వినితీరాలి. దేవాలయానికి వెళ్లి చేమంతులలో చేమంతి బంతిగా దర్శనమిచ్చే దేవునికి మనసారా మొక్కి, పులిహోర, దద్దోజన ప్రసాదాల్ని ఆరగించి అలా పొలాలవైపు నాలుగడుగులు వేస్తే.. సకాలంలో పనులు పూర్తయి ఫలసాయం ఒబ్బిడి చేసుకోవాలని తొందరపడుతూ, కూలీలను తొందరపెట్టే రైతులహెచ్చరికలు గిరిశిఖరాలను తలపించే వరికుప్పలు-ఇంకా ముందుకు సాగిచూస్తే వరినూర్పిళ్లు జరుగుతున్న కళ్లాలు, ధాన్యపురాశులు, స్వేచ్ఛగా కడుపారా ఆరగించమని వాటి మీదకువదిలిన వెండి కొండల్లాంటి వృషభ రాజాలు-చేటతో ధాన్యం తీసుకుని రాశి చుట్టూ తిరుగుతూ దిక్కులు పిక్కటిల్లేలా పొలిగాడు పెట్టే గీతికల కేకలు- అదో నవలోకం! వ్యవసాయ ప్రపంచం! వెండితెర మీద చూసేవికావు. జీవచైతన్యం తొణికిసలే ఆ సుందర దృశ్యాలు. కొంచెం ముందుకు వెళితే కనుచూపుమేర పరుచుకుని ఉన్న జనచేపలు. పూతకు వచ్చి పైరగాలి కెరటాలలో ఉయ్యాలలూగుతుంటాయి. ఆకుపచ్చని ఇసుక తిన్నెల మీద పసుపుపచ్చల అలలు...కళ్లను తిప్పుకోనీయవు. ఇంకోవైపు మిరపతోటల్లో గుత్తులు గుత్తులుగా కెంపుల్లా మెరిసిపోయే మిరపపళ్లు. చెంతనే గట్లవార గుమ్మడితీగలు- తెల్లగుమ్మడి, తియ్యగుమ్మడి, మోయలేనంత పెద్ద పెద్ద కాయలతో ఆశ్చర్యపరుస్తాయి. ఇటు, అటు, ఎటు తిరిగి చూసినా సంక్రాంతి లక్ష్మి నృత్యం చేసే రంగస్థలాలే! అక్కడక్కడ తెల్లని వెన్నులతో మాధుర్యశోభకు ప్రతీకలుగా చెరకు తోటలు దర్శనమిస్తాయి. చెరకులాడే కర్రగానుగుల కిర్రుకిర్రు సవ్వడులు చెరకురసం



తాగక ముందే నోరు తీపిచేస్తాయి. ఆ వాతావరణమే వేరు. చెరకు రసాలు, చెరకు పానకాలు, బెల్లపుండలు, చేయెత్తున పేర్చిన బెల్లపచ్చుల దొంతర్లు, వాటిని ఎలా ఆస్వాదించాలో తెలియక తికమకపడిపోతాం. పీల్చేగాలి సైతం మధురంగా మారిపోతుంది. అక్కడ పనిచేసే రైతుల పలకరింపులు-దశాబ్దాలు గడిచినా తలపునకు వచ్చినప్పుడల్లా ఒళ్లు పులకరిస్తుంది. ప్రకృతిలో మమేకమై రైతు సృష్టించే సంక్రాంతి నేపథ్యం ఇదంతా!

మన పండుగలు తెలుగు నెలలననుసరించి వస్తాయి. ఫలానా నెల ఫలానా తేదీన ఈ పండుగ వస్తుందని ఇంగ్లీషు నెలలు తేదీలు చెప్పలేం. కానీ ఒక్క సంక్రాంతి పండుగ మాత్రం కచ్చితంగా ఏటా ఇంగ్లీషు క్యాలెండరు ప్రకారం వస్తుంది. జనవరి 15, పుష్యమాసం బహుళచతుర్దశి ఒకే రోజున వస్తాయి. ఎప్పుడో చాలా సంవత్సరాల కోసారి ఇందులో చిన్న మార్పు ఉంటుంది. సూర్యగమనాల్ని ఆధారంగా చేసుకొనే ఈ సంక్రాంతి పండుగకు గల విశేషం.. నెల రోజులు ముందే సంక్రాంతి వేడుకలు ప్రారంభం అవుతాయి. ముఖ్యంగా మూడు రోజులు ఘనంగా చేసుకుంటారు. నాలుగో రోజు ముక్కనుమనాడు బొమ్మలనోము పెడతారు. ఇది కన్యలకు ప్రత్యేకం. పుష్యబహుళ త్రయోదశి జనవరి 14భోగిపండుగ. ఇది చలికాలానికి వీడ్కోలు పలకాలని కోరుకునే రోజు. ప్రతి వీధి మొదట భోగిమంటల వేడుక జరుపుకుంటారు. దీనికోసం యువకులు ధనుర్మాస ఆరంభం నుంచి ఎండు కట్టెలు, పెద్దపెద్ద కొయ్య దుంగలు సేకరించడం ప్రారంభిస్తారు. చిన్న పిల్లలు గోమయంతో భోగిపిడకలు తయారు చేయడం మొదలుపెడతారు. పూజలు పూర్తయిన తరువాత గొబ్బెమ్మలను సైతం ఏ రోజుకు ఆ రోజు భోగి పిడకలుగా చేసి ఎండబెడతారు. వీటిని దండలుగా గుచ్చి భద్రపరుస్తారు. భోగిమంటలు వేయడానికి సేకరించిన కొయ్యల్ని ఒక పద్ధతి ప్రకారం పేరుస్తారు. భోగిరోజున తెల్లవారు జామున వీటిని వెలిగిస్తారు. అప్పటికే స్నానాదులు పూర్తి చేసుకొని పిల్లలు భోగిపిడకల దండలు పట్టుకొచ్చి భోగిమంటలో వేసి అగ్ని జ్వాలలకు నమస్కరిస్తారు. ఇంట్లో పనికిరాని పాత సామానులు సైతం తెచ్చి ఈ మంటల్లో వేస్తారు. ఇదోరకమైన స్వచ్ఛతా కార్యక్రమం. ఈ మంటలు వేయడంలో యువకులు వీధివీధినా పరస్పరం పోటీ పడతారు. పండుగ మూడు రోజులూ ఇవి చల్లారవు. ఈ రోజు సాయంత్రం చిన్న పిల్ల ల కోసం ఇంకో వేడుక ఉంది. దీన్ని భోగిపళ్ల పేరంటం' అంటారు. బాలబాలికలు, శిశువులు ఉన్న ప్రతి ఇంటిలోను దీన్ని జరుపుకుంటారు. పేరంటం ప్రారంభంకాగానే అలంకరించిన కుర్చీలో బాలిక/బాలుడు ముసిముసి నవ్వులు చిందిస్తూ కూర్చుంటారు. పేరంటాండ్రు దోసిళ్లతో రేగుపళ్లు, చిల్లర నాణేలు కలిపి పిల్లల శిరస్సున పోస్తారు. ప్రధాన పండుగ సంక్రాంతి. దినకరుని మకర సంక్రమణ మహోత్సవం. హరిదాసుల పాటలు,వారి చిడతలు, గజ్జెల సవ్వడులు-శివారాధకుల ఘంటా శంఖనాదాలు భాస్కరుని స్వాగతిస్తాయి. ఇది ఉత్తరాయణ పుణ్యకాలానికి తొలిరోజు. ఈ రోజే పితృదేవతలకు పూజలు చేస్తారు. దీన్నే పెద్దలకు పెట్టుకోవడం అంటారు. తమకు మంచి జీవితాన్ని మహత్తరమైన సంస్కృతి సంప్రదాయ సంపదను అందచేసిన తమ తాతముత్తాతలను తలచుకొని దానధర్మాలు చేస్తారు. భూమి మీద ఒక సంవత్సరం పితృదేవతలకు ఒక రోజు అవుతుంది. వారికి దక్షిణాయణం రాత్రి, ఉత్తరాయణం పగలు. ఇదే రోజు వ్యవసాయ సాధనాలకు రైతులు పూజలు చేస్తారు. ఎడ్లను ప్రత్యేకంగా అలంకరించి పూజిస్తారు. అవి లాగే బండ్లను ఊరేగిస్తారు. గంగిరెద్దుల విన్యాసాలు సరేసరి. ఇంక పిండివంటలు భోజనాలు, అరిసెలు,జంతికలు, చక్కిలాలు, ఒకటా రెండా అన్నీ కొత్త పంటలతో తయారు చేసినవే. పొంగలి, పాయ సం భోగికి ప్రత్యేకం. దానికి లేగటిపాలు ప్రశస్తం. ముఖ్యంగా దప్పళానికి (పులుసు) ఓ ప్రత్యేకత ఉంది. తియ్య గుమ్మడికి కొత్త బెల్లం తోడికోడలట. ఆ రెండింటి కలయికతో అది తయారవు తుంది. భోజన ప్రియులు లొట్టలేసుకుంటూ అరగిస్తారు. మళ్లీ పండుగ దాకా ఆ రుచి నాలుకమీదే ఉంటుంది. మూడో రోజు కనుమ పండుగ. కనుమనాడు మినుము తింటే ఇనుములా ఉంటా రు అనేది నానుడి. అందుకే ఆ రోజుల్లో మినపగా రెలు తేనెపానకం తప్పనిసరి. మధ్యాహ్నం ప్రభలతీర్థాలు. ఇవి రుద్రభూమికి దగ్గర లో నిర్వహించడం సంప్రదాయం. ఆబాలగోపాలం ఆ తిరునాళ్లలో పాల్గొంటారు. ఎన్నని స్మరించుకోవాలి? ఎన్ని చెప్పుకున్నా కొన్ని మిగిలిపోతూనే ఉంటాయి. ప్రతి వేడుకలోను సామాజిక స్పృహ ఉంది. ఒక మానవబంధం ఉంది. ఒక ఆరోగ్య సూత్రం ఉంది. కాలం మారింది. ఆధునిక సాంకేతిక సౌకర్యాలు పెరిగాయి. కొన్ని వేడుకల స్వరూప స్వభావాలు మారిపోతున్నా యి. 'గతకాలము మేలువచ్చు కాలము కంటెన్'.. అలనాటి సహజ సుందరహృదయం నేడు స్వప్న కథావశేషంగా మిగిలిపోతోంది. అయినా ఈ పండుగను మరచిపోకుండా ఉన్నందుకు మనం ధన్యు లం. భావితరాలు ఈ వేడుకల్ని ఇంతకంటే ఘనంగా జరుపుకోవాలని ఆశిద్దాం.

రాజకీయాల్లోకి రజనీ కాంతం



జోస్యుల వేణుగోపాల్

పదవీ వ్యామోహమో, ఫ్యాషన్ సంస్కృతో, లేక ఆర్థిక వెన్నుదన్నుకోసమో తెలియదుకానీ, కాస్త సమాజంలో పేరుప్రతిష్టలు సంపాదించిన ప్రతివాళ్లూ రాజకీయాల మీద కన్నేస్తున్నారు. సమసమాజ స్థాపన, సమకాలీన రాజకీయం, విలువలకు పట్టంకట్టడం అనేది రాజకీయ అక్షయపాత్ర చిల్లులోంచి ఎప్పుడో కారిపోయి కాల గర్భంలో కలిసిజనానికి కాలుష్యాన్ని మిగిల్చింది. సంక్షోభాలను అవకాశాలుగా మలచుకొని రెట్టింపు కృషితో అభివృద్ధికి బాటలు వేయాలనే పెద్దల సూత్రాన్ని వక్రీకరించి, రాజకీయ నాయకులు గాని, ప్రజలు గాని ఏదైనా సంక్షోభాన్ని కూడా రాజకీయాలు చేసి లబ్ధిపొంది రాజకీయాలను రోగగ్రస్థం చేసి నయంకాని అంటువ్యాధితో అంటకాగుతున్నారు. అయినా అందరికీ రాజకీయాలంటే మక్కువ ఎందుకో తెలియదు. ఆర్థిక అసమానతలతో కృంగిపోతున్న పట్టణ, గ్రామీణ ప్రజల గురించి కానీ, నాడు దేశాన్ని రాష్ట్రాలను పంటలతో 'అన్నపూర్ణ'గా కీర్తికెక్కించి నేడు ఆకలికేకలు వేస్తున్న రైతాంగం గురించి కాని, దేశవ్యాప్తంగా వయసు తారతమ్యం లేకుండా ఇండ్లల్లోనూ వీధుల్లోను ఉద్యోగ విధుల్లోనూ, భద్రత అనేదే కరువై అత్యాచారాలకు గురవుతున్న మహిళాలోకం గురించికాని, భవిష్యత్తులో ఏదో సాధిద్దామని కలలుగని తల్లిదండ్రుల ఒత్తిడితో తలభారమైన విద్యను బుర్రలోకి ఎక్కించుకొని పట్టాలు పుచ్చుకొని ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా కోట్లాది మంది నిరుద్యోగులు తయారై ఉపాధి కోసం ఎదురుచూస్తున్న నిర్భాగ్యుల గురించి నిధులు కేటాయించక, కేటాయించిన నిధులను నిర్లక్ష్యంతో ఖర్చుపెట్టక నిర్దేశిత లక్ష్యాలను కాగితాలకు పరిమితం చేస్తూ, విద్య,వైద్యం మొదలగు రంగాలను భ్రష్టు పట్టించిన వ్యవస్థల గురించి, సంస్కరణల పేరుతో ఆర్థికరంగాన్ని నడివీధిలో నడ్డి విరిచిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల కుదేలై మూతపడ్డ సంస్థల్లో ఉద్యోగాలు కోల్పోయిన నిరుద్యోగుల గురించి ప్రభుత్వ ఉద్యోగాల్లోని కొంతమంది పాముల్లాంటి అధికారగణం కోట్లకు పడగలెత్తుతున్న వైనం గురించి ఎవ్వరూ తీవ్రంగా ఆలోచించడం లేదు. ఇవేవి సమస్యలే కానట్లు కూడగట్టుకున్న కొద్ది మంది లబ్ధిదారులైన కోటరీకి తాళాలిచ్చి భజన చేయించుకుంటూ అంతా బాగుందనే భ్రమల్లో జనాన్ని ఉంచుతున్న ఈ వ్యవస్థల్లో ఏ నటులైనా, రాజకీయ నాయకులైనా ప్రవేశించి కడిగిన ముత్యాల్లా పనిచేస్తారని ప్రజలు భావించడం లేదు. మానవతా విలువలన్నీ ఆర్థిక సంబంధాల చుట్టూ చక్కర్లు కొడుతూ దానవత్వాన్ని సంతరించుకుంటున్నాయి. ఓట్ల కోసం, సీట్ల కోసం, కులమత వర్గ విభేదాలకు ఆజ్యం పోసి అధికారం వచ్చిన తర్వాత అందరినీ దూరంగా పెట్టి ఆనందంగా అధికారం అనుభవించే సంస్కృతిలోకి మరికొంతమంది కొత్త నాయకులు వచ్చి ఊసరవెల్లిలా ఆ రంగుల్లో కలిసి మనకు ఈస్టమన్ రంగులుచూపిస్తున్నారు. అధికారమే పరమావధిగా తమిళనాడులో అనిశ్చిత పరిస్థితులను సృష్టిస్తున్న కొన్ని రాజకీయ శక్తుల మధ్య కొత్తగా వచ్చి తలదూర్చినేను ప్రత్యేకం. ప్రశ్నించడానికి వచ్చానన్న తర్వాత విధానాలు ప్రకటించకుండా మౌనం పాటిస్తే ప్రయోజనం లేదు. అన్ని ప్రభుత్వాల నోళ్లలోనానుతున్న అభివృద్ధి అనేదానికోసం కళ్లలో వత్తులు వేసుకొని కాగడాలు పట్టుకొని వెతుకుతున్న జనం కోసం వెలుగు దివ్వెగా నిలబడగలిగే వారిని స్వాగతించాల్సిందే. కొత్తగా వచ్చిన వాళ్లుకొత్తదనం చూపించి ప్రజల మేలుకోసం ఏమైనా చేయగలరేమో నని ఎదురు చూడాల్సిందే. కానీ 70 వసంతాలు దాటుకున్న స్వతంత్ర్య భారతావనిలో ఇంకాయాభై శాతం ప్రజలు దారిద్ర్యరేఖకు దిగువన అట్టడుగు జీవితాన్ని గడుపుతున్న వాస్తవం ఎరి పాపమో తెలియదు. కొత్తగావచ్చి ఏవోఅద్భుతాలు చేస్తామని చెప్పిన అనేక రాజకీయపార్టీలు పాతపార్టీల మాస్కులనే ఉపయోగిస్తున్నాయి. అర్థంకాని అనేక ప్రశ్నల కు సమాధానాలను, సమాజాన్ని పట్టి పీడిస్తున్న అనేకరుగ్మతలను ఆకళింపు చేసుకొని మంచి మార్గంవైపు అడుగులు వేస్తే అందరికీ సంతోషం. విలువలకు తిలోదకాలిచ్చి,సిద్ధాంతాలను గాలికొదిలి చట్టం,న్యాయం, ధర్మం, రాజకీయం, నీతి,అవినీతి అన్నీఒకే తాను ముక్కలుగా కలగాపులగంగా చేస్తూ సామాన్యుడికి అందుబాటులో లేకుండాపోతున్న వైనాన్ని ప్రశ్నించే కొత్తరాజకీయ వ్యవస్థను ప్రజలు కోరుకుంటున్నారని తెలుసుకొని ఆ దిశగా ఆలోచించే ఏ నటుడైనా, రాజకీయ నాయకుడైనా దేవుడు శాసించే విధానాలు కాకుండా ప్రజలు ఆశించే విధానాలు పాటిస్తే ప్రజలు వారిలో ఆ దేవుణ్ణే చూస్తారు.

ఆనకట్టలు నిర్మించగానే బాధ్యత తీరదు

కె.వై.రెడ్డి

కొన్ని వేలకోట్ల రూపాయలతో భారీఎత్తున ఆనకట్టలు నిర్మించితే బాధ్యత తీరినట్టుకాదు. ఆ ప్రాజెక్టుల నుంచి పొలాలకు సవ్యంగా నీరు అందించగలిగితేనే లక్షల ఎకరాల్లోని పంటలు బతుకుతాయి. దేశంలో 4900 భారీ ఆనకట్టలు నిర్మాణమయ్యాయి. ఇవేకాక వేలసంఖ్యలో చిన్నపాటి డ్యాములున్నాయి. అయినా ఏం లాభం? దేశంలో 14 కోట్ల 20లక్షల హెక్టార్ల వ్యవసాయ భూముల్లో ఇప్పటికే 65శాతానికిపైగా నీటి సరఫరాకాక ఏ పంటలు పండక వృధా అవుతున్నాయి. ఈ భూములను సస్యశ్యామలం చేసుకుంటే ప్రస్తుతం ఉన్న ఆనకట్టలను సక్రమంగా నిర్వహించుకుంటే కొత్తగా ఆనకట్టలు నిర్మించాల్సిన అగత్యం ఏర్పడదు. కానీ నిర్వహణకు ఏ మాత్రం నిధులు ఖర్చుపెట్టక నిర్లక్ష్యం వహించడం వల్లనే ఈ దుస్థితి కొనసాగుతోంది. ఆనకట్టల రిజర్వాయర్లలో పేరుకుపోయిన పూడికను ఎప్పటికప్పుడు తొలగించడం లేదు. పూడిక పెరిగి నీటి నిల్వ సామర్థ్యం బాగా కుదించుకుపోవడంతో అనేక సమస్యలకు దారితీసి వ్యవసాయంసంక్షోభంగా మారుతోంది. నదీపరివాహక ప్రాంతాల నుంచి మట్టి,రాళ్లు, ఇతర వ్యర్థాలు కొట్టుకు వచ్చి పెద్దఎత్తున జలాశయాల్లో పూడిక పేరుకుపోవడం సహజమే. కానీ ఆ పూడికను తొలగించడానికి తగినశ్రద్ధ చూపకపోవడం వ్యవసాయరం గానికి ద్రోహం చేస్తున్నట్టే. ఫరక్కా బ్యారేజిలో ఏటా 20లక్షల టన్నుల మేర పూడిక ఏర్పడుతుంది. ఇది ఎంతవరకు పరిణమించిందంటే గంగానదీ ప్రవాహగమనమే మారిపోయింది. వరదలుతరచుగా సంభవించడానికి కారణమవుతోంది. రాజ్‌కోట్ వద్ద మచూనదిపై గల ఆనకట్టను సక్రమంగా నిర్వహించకపోవడం వల్లనే 1979ఆగస్టులో కుప్పకూలింది. గుజరాత్‌లోని కైలా, తమిళనాడులోని కొడగ్నార్, పంజాబ్‌లోని నానక్‌సాగర్ ఆనకట్టల పరిస్థితి కూడా ఇదేవిధంగా ఉంటోంది. రిజర్వాయర్లలో కనీసం నాలుగో వంతయినా నీరు నిలిచి ఉండలేని దుస్థితిని ఎదుర్కొంటున్న ఆనకట్టల జాబితా చాలా పెద్దదే. మహారాష్ట్రలోని కొయేనా రిజర్వాయర్ సామర్థ్యం 26 శాతానికి పడిపోయింది. అలాంటి భారీ ప్రాజెక్టు హిరాకుడ్ రిజర్వాయర్ సామర్థ్యం 27శాతానికి దిగజారింది. 2011లో కేంద్ర జలసంఘం ఈ వాస్తవపరిస్థితిని అప్పటి యుపిఏ ప్రభుత్వానికి వివరించి అప్రమత్తం చేసింది. కేరళ,తమిళనాడు, మధ్యప్రదేశ్,ఒడిశాలోని 225భారీ ఆనకట్టల అభివృద్ధికి ప్రపంచ బ్యాంకు రుణం రూ.2100 కోట్లు వెచ్చించడానికి 2012లో అంకురార్పణ జరిగింది. అదే విధంగా కర్ణాటక, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో 3100 కోట్ల రూపాయలతో 250 ఆనకట్టల పనులు చేపట్టినా పనులు చురుకుగా సాగలేదు. తెలుగు రాష్ట్రాల్లో 300ఆనకట్టలున్నాయి. వరదలు ముంచుకొచ్చిన సమయాల్లో గేట్లుతెరుచుకోలేని సంఘటనలు ఉన్నాయంటే ఆనకట్టల నిర్వహణ ఏ తీరులో ఉందో స్పష్టమవుతుంది. ఈ ఆనకట్టల నీటి సామర్థ్యం భారీస్థాయిలో పెంచగలిగితే పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాల మట్టాలు పెరుగుతాయి. ప్రజలకు సాగునీటితోపాటు తాగునీళ్లు కూడా అందుతాయి. అయితే ఈ జలాశయాల సామర్థ్యాన్ని పెంచడానికి విదేశాల్లో కొత్తసాంకేతిక విధానాలు అవలంభిస్తున్నారు. ఈ సాంకేతిక పరిజ్ఞానం తోనే అమెరికా లోని కొలరాడో నదిపై ఇంపీరియల్ డ్యామ్‌లో ఎప్పటికప్పుడు పూడిక తొలగించ గలుగుతున్నారు. అదేవిధంగా తైవాన్ లోని ఝంగ్వా, మింగ్‌టాన్, షెంగ్‌ఉన్ డ్యాములు, ఇటలీలోని సింగిన్ డ్యామ్‌లను సాంకేతిక విజ్ఞాన ప్రక్రియలను ఉపయోగించి సక్రమంగా నిర్వహించగలుగుతున్నారు. అదేరీతిలో మనదేశంలోనూ డ్యామ్‌ల నిర్వహణ సక్రమంగా జరిగితే కానీ కోట్ల జనాభాకు కావలసిన ఆహార భద్రత సమకూరదు. ప్రస్తుతం దేశంలో పంట భూమి విస్తీర్ణం 14.5కోట్ల హెక్టార్లవరకు ఉంది. పెరుగుతున్న జనాభాకు తగ్గట్టు 2050 నాటికి 16 కోట్ల హెక్టార్లవరకు విస్తీర్ణం పెంచాల్సిన అవసరంఉంది. దాదాపు 165 కోట్ల జనాభా కోసం ఏటా 45 కోట్ల టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి జరిగితేనే కానీ సంక్షోభం సమసిపోదు.

ఇవన్నీ ఆలోచించి దూరదృష్టితో ప్రతి సేద్యభూమికి కచ్చితంగా సాగునీటిని సరఫరా చేయాలన్న లక్ష్యంతో 2015 జూలైలో 'కృషి సించాయి యోజన' పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. ఇది పథకం అనడంకన్నా సస్యవిప్లవాత్మక చర్యగానే పేర్కొనాలి. ఈ పథకం పక్కాగా నిర్వహించడానికి జలాశయాల్లో ప్రతినీటి చుక్క సద్వినియోగం కావడానికి ఆ మేరకు జలాశయాల్లో నీటిని నిల్వ చేయడానికి, నిర్వహించడానికి కేంద్ర,రాష్ట్రజిల్లాస్థాయిల్లో పర్యవేక్షణ సంఘాలను ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ సంకల్పం. వ్యవసాయానికి నీటిని వినియోగించే ప్రక్రియలో 60శాతం వరకు అలాగే నగరాలకు నీటి సరఫరాలో 50 శాతం వరకు నీరు వృధాగా పోతున్నట్టు ఐక్యరాజ్యసమితి పర్యావరణ నివేదిక వెల్లడిస్తోంది. ఇదే విధంగా జలాశయాల్లోని నీటిలో కొంతశాతం ఆవిరిగా మారిపోతోంది. వర్షాల వల్ల కురిసే నీరు వృధాకాకుండా నేల పొరల్లో చేరేలా నిర్వహణ ఏర్పాట్లు జరగాలి. ప్రాజెక్టుల నిర్వహణ సరిగ్గాలేకపోతే అవాంఛనీయ దుర్భిక్షం తప్పదు. ఇటీవల తమిళనాడులో ఎదురైన దుర్భిక్ష పరిస్థితులు, సేద్యానికి చుక్కనీరు దక్కక ఢిల్లీ రోడ్లెక్కిన అన్నదాతల ఆందోళనలు దేశం మొత్తం మీద చర్చనీయాంశం అవుతున్నాయి. గత 140ఏళ్లలో ఎన్నడూ కనీవినీ ఎరుగని కరవుకాటకాలు ఇప్పుడు పీడిస్తున్నాయంటే వ్యవసాయంపై పాలకవర్గాలు ఏమాత్రంశ్రద్ధ చూపి స్తున్నాయో స్పష్టమవుతుంది. ఇప్పుడు జలవనరుల్లో నీటిని సంరక్షించుకో వడానికి ఏం చేద్దామా? అని అధికార యంత్రాంగం మంత్రివర్గం తర్జనభర్జన పడుతోంది. కర్ణాటక నుంచి కావేరీ కటాక్షం లభించడం లేదు. మరి ప్రత్యామ్నాయ మార్గాలేమిటి?అన్నది ప్రశ్నార్థకమవుతోంది. ఇళ్లు కాలుతున్నప్పుడు బావులు తవ్వుతున్నట్టు ఇప్పుడు ఏదో ప్రయోగాలు చేసే దిశలో అధికారులు కసరత్తు చేస్తున్నారు. దీనికి ఉదాహరణగా వైగైడ్యామ్‌లోని నీరు ఆవిరిద్వారా వ్యర్థంగా హరించుకుపోతోంది. రోజూ1.2ఎంసిఎఫ్‌టి(మిలియన్ క్యూబిక్‌ఫీట్లు) నీరు ఆవిరైపోతోంది. ఇలా జరగకుండా అరికట్టడానికి జలాశయాల్లో థర్మాకోల్ షీట్లనుపరిచి ప్రయోగాలతో ప్రయాసపడుతున్నా ప్రయోజనం కనిపించడం లేదు. ఈడ్యామ్‌లో ప్రస్తుతం నీటినిల్వ 10-12 హెక్టార్ల వరకు విస్తరించి ఉంది. జలాశయం మధ్యలో థెర్మాకోల్ షీట్లను పరచడానికి ఒకవైపు ప్రయత్నిస్తుంటే మరోవైపు అవి ఒడ్డుకు కొట్టు కువస్తున్నాయి. ఈ పద్ధతి కొత్తదేంకాదు. కొన్నేళ్ల క్రితంరాజస్థాన్ వ్యవ సాయ విశ్వవిద్యాలయం వారు ధాన్యంఊక, రంపంపొట్టు, థర్మా కోల్ బోర్డులతో నీటిని కప్పిఉంచి ఆవిరికాకుండా కాపాడగలిగారు. 1980లో చెన్నైలోని పూండి,చోళవరం,రిజర్వాయర్‌లో రసాయన లేపనాలద్వారా నీటిఆవిరిని తగ్గించడానికి ప్రయత్నించారు. అయితే ఈప్రయోగాలు చిన్నపాటి చెరువులకే తప్పఆనకట్టలు వంటి భారీప్రాజెక్టుల రిజర్వాయర్లకుపనికిరావని శాస్త్రవేత్తలుచెబుతున్నారు.

పవిత్ర యజ్ఞం జన్మభూమి

సంపద ఎంత ముఖ్యమో సఖ్యత కూడా అంతే ముఖ్యం..

పండుగ దృష్ట్యా నిత్యావసరాల ధరలకు కళ్లెం వేయాలి..

19వ తేదీన జన్మభూమి రాష్ట్రస్థాయి సత్కారసభ..

సిఎం చంద్రబాబునాయుడు



అమరావతి, జనవరి8 ప్రభాతవార్త: సంపద ఎంత ముఖ్యమో సమాజంలో సఖ్యత కూడా అంతే ముఖ్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. సోమవారం తన నివాసం నుంచి జన్మభూమి-మా ఊరు, నీరు-ప్రగతి కార్యక్రమాలపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. సఖ్యతతో సమిష్టిగా కృషి చేస్తే సాధించలేనిది లేదని ఆయన అన్నారు.

మిగిలిన 3రోజులూ ఇదే స్ఫూర్తితో జన్మభూమిని విజయవంతం చేయాలి..

సమాజంలో సమూల మార్పులు తెచ్చే పవిత్ర యజ్ఞం జన్మభూమిగా చంద్రబాబు పేర్కొన్నారు. 7రోజుల జన్మభూమి గ్రామసభలు ఉత్సాహంగా జరిగాయంటూ, మిగిలిన 3రోజులూ ఇదే స్ఫూర్తితో జన్మభూమిని విజయవంతం చేయాలని కోరారు

పాడి పరిశ్రమ ద్వారా రాబడి రూ.లక్ష కోట్లకు పెరగాలి...

పాడి పరిశ్రమ ద్వారా రాబడి ప్రస్తుతం ఉన్న రూ.60వేల కోట్ల నుంచి 2022నాటికి రూ.లక్ష కోట్లకు పెంచాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. అంతర్జాతీయంగా తలసరి పాల లభ్యత 168గ్రాములు ఉంటే, మన దేశంలో 352గ్రాములు ఉందని, అదే మన రాష్ట్రంలో 522గ్రాములు ఉందని తెలిపారు. జిఎస్‌డిపిలో పాడి పరిశ్రమ వాటా 12శాతం నుంచి 20శాతంకు పెరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. డిమాండ్ ఆధారంగా పంటలను సాగుచేయాలని, అంతర్జాతీయ స్థాయి ఉత్పాదకత సాధించాలి. పండ్లతోటల సాగు విస్తీర్ణం పెరగాలి, ఉద్యాన రంగం ద్వారా రాబడి 18శాతం నుంచి 30శాతం పెంచాలని ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

పండుగ దృష్ట్యా నిత్యావసరాల ధరలకు కళ్లెం వేయాలి...

ఉల్లి, నిత్యావసర వస్తువుల ధరలకు కళ్లెం వేయాలి, దళారుల బెడదను అడ్డుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ధరల పెరుగుదలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయంత్రంలోపు సమీక్షించి తనకు వివరాలు తెలియజేయాలని కోరారు. సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకుని రైతుబజార్లలో అన్ని సరుకులు చౌకధరకు లభించేలా చూడాలని కోరారు. అటు రైతులకు, ఇటు వినియోగదారులకు ప్రయోజనం కలిగించేందుకే రైతుబజార్ల వ్యవస్థను తెచ్చిన విషయం గుర్తు చేశారు.

-19వ తేదీన జన్మభూమి రాష్ట్రస్థాయి సత్కార సభ...

జన్మభూమిలో ఉత్తమ పనితీరు కనబరిచినవారికి 19న రాష్ట్రస్థాయిలో సత్కరించినట్లుగా ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. 11,12తేదీలలో మండల, జిల్లాస్థాయిలో జరుగుతుందన్నారు. 11వ తేదీన జరిగే బ్యాంకు లింకేజి కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు ఇప్పటినుంచే శ్రద్ధ పెట్టాలన్నారు. జన్మభూమి ఫిర్యాదులను శాఖలవారీగా విశ్లేషించాలని, వాటిని బట్టే ఆయా శాఖలకు రాబోయే బడ్జెట్‌లో కేటాయింపులు పెంచాలని సూచించారు.

నేడు సిపిఎస్ రద్దుకు మహా ధర్నా

ఎన్నవర్గ కన్వీనర్ విద్యాసాగర్

హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు అమలు చేస్తున్న నూతన పెన్షన్ విధానం సిపిఎస్‌ను రద్దు చేయాలని దేశ వ్యాప్త ఆందోళనలో భాగంగా ఈనెల 9వ తేదీన విజయవాడలో ధర్నా చౌక్ వద్ద మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పెన్షన్ సాధన సమితి కన్వీనర్ ఎ విద్యాసాగర్ తెలిపారు. ఈ మహా ధర్నా కార్యక్రమంలో సిపిఎస్ ఉద్యోగులతోపాటు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ప్రతి ఒక్కరూ పాల్గొనాలని సోమవారం ఆయన ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. నూతన పెన్షన్ విధానం కారణంగా రాష్ట్రంలో 1.66 లక్షల మంది ఉద్యోగుల భవిష్యత్తు అగమ్య గోచరంగా తయారయ్యే దన్నారు. దీన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ సంఘాల జాక్ టో, ఫ్యాప్ టో, యుటిఎఫ్ జాక్టో, ఎపియుటిఎఫ్, పిఆర్‌టియు, ఎపిటిఎఫ్,ఎస్‌టియు సిపిఎస్ ఉద్యోగులు, ఇతర ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పడిన పెన్షన్ సాధన సమితి ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. ఇందులోభాగంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో ఉద్యోగులు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఆర్థిక సంస్కరణల్లో భాగంగా ప్రవేశపెట్టిన సిపిఎస్ పథకం అమలులోకి వచ్చి దాదాపు 13 సంవత్సరాలు పూర్తయ్యిందన్నారు. సిపిఎస్ పథకం అమల్లోకి వచ్చి దాని పర్యవసానంతో ఉద్యోగుల్లో ఆందోళన వ్యక్తమవుతోందని చెప్పారు. ఉద్యోగుల జీతాల నుండి 10 శాతం వాటాతో ప్రభుత్వ వాటా 10 శాతం జత చేసి స్టాక్ మార్కెట్‌లో ఇన్వెస్ట్‌మెంట్ చేయడ వల్ల ఉద్యోగికి మినిమం గ్యారంటీ కూడా లేదన్నారు. సిపిఎస్ విధానంతో దేశవ్యాప్తంగా 56 లక్షల మంది ఉద్యోగులు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆయన వెల్లడించారు. ఈ విధానాన్ని రద్దు చేసి న్యాయం చేయాలని ఇప్పటి వరకు ఛలో పార్లమెంటుతోపాటు, దేశ వ్యాప్తంగా పలు ర్యాలీలు,ఆందోళనలు,సభలు, సమావేశాలను నిర్వహించి నూతన పెన్షన్ విధానం వల్ల కలిగే నష్టాలను ప్రజల్లోకితీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. ఈ మహా ధర్నాలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని విద్యాసాగర్ పిలుపునిచ్చారు.

జన్మభూమి సమస్యల పరిష్కార మహాయజ్ఞం

పంచాయతీరాజ్ మంత్రి లోకేష్



శ్రీకాళహస్తిలో పంచాయతీరాజ్‌శాఖ మంత్రి లోకేష్‌కు స్వాగతం

శ్రీకాళహస్తి, జనవరి 8 ప్రభాతవార్త: నవ్యాంధ్ర ప్రదేశ్‌ను స్వచ్ఛాంధ్ర ప్రదేశ్‌గా తీర్చిదిద్దుటకు ఓ మహా యజ్ఞం 'జన్మభూమి' మా ఊరు కార్యక్రమాలని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి నారాలోకేష్ బాబు అన్నారు.సోమవారం మంత్రి పొట్టి శ్రీరాములునెల్లూరుజిల్లాలో జన్మభూమి కార్యక్రమాల్లో పాల్గొనటానికి వెళుతుండగా చిత్తూరుజిల్లా శ్రీకాళహస్తిలో శాసనసభ్యుడు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి తనయుడు చిత్తూరుజిల్లా ఒలింపిక్స్ సంఘాధ్యక్షుడు బొజ్జల సుధీర్‌రెడ్డి ఘనస్వాగతం ఏర్పాటు చేశారు. సుమారు గంటకు పైగా సీడ్స్ కార్పొరేషన్ సర్కిల్ వద్ద మంత్రికి ఘనస్వాగతం ఏర్పాటు చేశారు. కార్యకర్తలు అమితోత్సాహంతో ఆయనకు స్వాగతం పలికారు. పార్టీలోని అన్ని వర్గాలు ఎవరికి వారు తాము యువనాయకుడు మంత్రి కంట పడాలని పోటీలుపడి తోసులాడుకున్నారు. ఆయనను మాటాడించాలని బహిరంగ సభావేదిక ఏర్పాటు చేసినా సమయాభావంతో ఆయన సున్నితంగా తిరస్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రాన్ని రాజకీయ ఎత్తుగడలతో కాంగ్రెస్ ప్రభుత్వం విభజించిందన్నారు. అయితే నవ్యాంధ్రప్రదేశ్‌కు అన్యాయం చేశారన్నారు. ఆర్థిక వనరులు లేక లోటు బడ్జెట్‌లో ఉన్న రాష్ట్రంలో రెండంకెల అభివృద్ధి సాధించటం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరిపాలనా దక్షతకు నిదర్శనం అన్నారు. నిత్యం రాష్ట్రాభివృద్ధికి కృషి చేసే సిఎం జన్మభూమి రూపకర్త అన్నారు. అధికారుల వద్దకు ప్రజలు కాకుండా అధికారులే ప్రజల వద్దకు వెళ్ళాలని వారి వద్ద పని చేయించాల్సిన బాధ్యత తమకు అధికారం కట్టబెట్టిన ప్రజలకు న్యాయం చేయాల్సి ఉందన్నారు.అందుకే అధికారులు, ప్రజా ప్రతినిధులను జనం వద్దకు పంపే వినూత్న కార్యక్రమం జన్మభూమి అన్నారు. గతంలో కన్నా విన్నూత్నంగా ఈ సారి జన్మభూమి సభలను రూపకల్పన చేశారన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ప్రతి గ్రామసభకు ప్రజా ప్రతినిధులు హాజరై అధికారులకు దిశ దేశ నిర్ధేశం చేయాలని సూచించారు. మన మీద జనం నమ్మకం పెట్టుకున్నారు.

ఘన స్వాగతం:

రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి నారాలోకేష్ రాక సందర్భంగా ఘనస్వాగతం ఏర్పాటు చేశారు. మహిళలు దిష్టితీసి స్వాగతం పలకగా కార్యకర్తలు ఉత్సాహంగా గజపూల మాలలతో స్వాగతం పలికారు.భారీ ఎత్తున బాణా సంచాను కాలుస్తూ ఆహ్వానించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ ఇన్‌చార్జి చైర్మెన్ ముత్యాలపార్థసారధి, మాజీశాసన సభ్యుని తనయుడు ఎస్‌సివి దిలీప్, గురవయ్యానాయుడు, తదితరులుపాల్గొన్నారు.



ఎంజిపురంలో సంక్రాంతి కానుకలు అందచేస్తున్న మేడా మల్లికార్జునరెడ్డి

పేదలు పండుగ చేసుకునేందుకే రూ.1100కోట్లతో కానుకలు

ప్రభుత్వ విప్ మల్లికార్జునరెడ్డి

రాజంపేట, జనవరి8, ప్రభాతవార్త: సమాజంలో పేదలు, ధనికులు అనే తేడా లేకుండా ఆయా సామాజికవర్గాల ప్రజలు వారి ముఖ్యమైన పండుగలు సంతోషంతో జరుపుకునేందుకే రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి, క్రిస్మస్, రంజాన్ పండుగల్లో పేదలకు చంద్రన్న కానుకలు అందచేసేందుకు 1100కోట్లు రూపాయలు నిధులు ఖర్చు చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. కడపజిల్లా రాజంపేట మండలం ఎంజిపురంలో జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామ సభలో సోమవారం ఆయన మాట్లాడుతూ పేద ప్రజలు సంతోషంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల వారు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి అయ్యేలా సిఎం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. అందుకు ఉదాహరణగా రైతులకు రుణమాఫీ, డ్వాక్రా మహిళలకు డ్వాక్రా రుణమాఫీ, పేదలైనవారికి చంద్రన్న భీమా, మరుగుదొడ్లు లేని ప్రతి ఒక్కరికి మరుగుదొడ్ల నిర్మాణం చేపడుతున్నామన్నారు. పేదల కాలనీల్లో శాశ్వితంగా సిమెంట్ రోడ్ల నిర్మాణాన్ని చేపడుతున్నామన్నారు. ఎస్సి కాలనీల్లో ఇప్పటికే దాదాపు సిమెంట్ రోడ్డు నిర్మాణం పూర్తి కావచ్చిందన్నారు. అంతకు ముందు ఎంజిపురంలో ఆయన డిజిటల్ క్లాస్‌ను ప్రారంభించారు. జన్మభూమి-మాఊరు రాష్ట్ర పరిశీలకుడు ఆలం నరసానాయుడు మాట్లాడుతూ సర్పంచ్ మొదలుకొని ముఖ్యమంత్రి స్థాయి వరకు తెలుగుదేశం హయంలో గ్రామాల అభివృద్ధికి పాటుపడుతున్నామన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా అటు వ్యవసాయ రంగాన్ని, ఇటు నీటి పారుదల రంగానికి వేలకోట్లరూపాయల నిధులు ఖర్చు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా మహిళా కమిటీ అధ్యక్షురాలు మల్లెల శ్రీవాణి, మార్కెట్ కమిటీ చైర్మెన్ సి.సురేష్‌రాజు, తదితరులు పాల్గొన్నారు.

అధికారం కోసం జగన్ పాదయాత్రలు

రాష్ట్రంలో నీతివంతమైన పాలన

జన్మభూమి సభలో కేంద్రమంత్రి అశోక్



గరివిడి జన్మభూమి సభలో ప్రసంగిస్తున్న కేంద్రమంత్రి అశోక్

విజయనగరం జనవరి 8 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రజలు చాలా తెలివైనవారని అవినీతి నాయకులకు అందలం ఎక్కించరన్న విషయం తెలుసుకుని సుపరిపాలన అందించేందుకు ప్రతీ ఒక్కరూ పాలించాలని కేంద్ర, పౌర విమానయాన శాఖమంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు ఉద్ఘాటించారు. సోమవారం విజయనగరం జిల్లాలో గరివిడి మండలం వెదుళ్ళవలసలో జరిగిన జన్మభూమి-మావూరు కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజయ్యారు. తొలుత గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. అనంతరం మంత్రి అశోక్ మాట్లాడుతూ వేల కోట్ల రూపాయలు ప్రభుత్వ ధనాన్ని కొల్లగొట్టి అధికారం కోసం పాదయాత్రలు నిర్వహించినంత మాత్రాన ప్రజలు అందలం ఎక్కించరన్న విషయం ప్రతిపక్షనేత జగన్మోహన్‌రెడ్డి తెలుసుకోవాలని మంత్రి అశోక్ సూచించారు. ప్రజలకు నీతివంతమైన పాలన తెలుగుదేశంపార్టీ అందిస్తుందన్న విషయం మంత్రి గుర్తు చేశారు. పేద, బడుగు, బలహీన వర్గాలతో పాటు మహిళలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత తెలుగుదేశంపార్టీదేనన్నారు. 30 ఏళ్ళు పాటు ముఖ్యమంత్రిగా ఉంటానని నీతివంతమైన పాలన అందిస్తానని ప్రతిపక్షనేత ప్రకటించినంత మాత్రాన ప్రజలు అవినీతి పరులకు అందలం ఎక్కించరని పదేపదే మంత్రి అశోక్ వ్యాఖ్యానించడంతో సభలో ప్రజల నుంచి విశేషమైన స్పందన లభించింది. జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో చేస్తున్న ప్రకటనలు చూస్తే తనకి ఆశ్చర్యాన్ని కలిగిస్తుందన్నారు. కేంద్ర సహకారంతో పోలవరం పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల చర్యలు చేపడుతుందన్నారు. తెలుగుదేశంపార్టీ అధికారంలో ఉన్నప్పుడే ప్రాజెక్టులన్నీ పూర్తవుతున్నాయని గుర్తు చేశారు. ఉదాహరణకు 2003లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు తోటపల్లి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తే పదేళ్ళు పాలించిన కాంగ్రెస్ పార్టీ జలయజ్ఞాన్ని ధన యజ్ఞంగా మార్చిందని మంత్రి అశోక్ తీవ్రస్థాయిలో ఆరోపించారు. రాష్ట్రాన్ని విడదీసే సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆంధ్ర రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందన్నారు.

మత్స్యశాఖలో భారీ కుంభకోణం

అధికారుల తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం

నెల్లూరు, జనవరి 8 ప్రభాతవార్త: శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లా రాపూరు మండలంలోని కండలేరు జలాశయంలో సోమవారం జరిగిన 10లక్షల చేప పిల్లలను జలాశయంలోకి వదిలే ప్రక్రియలో జరిగిన భారి కుంభకోణాన్ని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ వెలికితీశారు. మత్స్యశాఖ ఆధ్వర్యంలో కండలేరు జలాశయంలో 10 లక్షల చేపపిల్లలను వదిలేందుకు జలాశయం లోతట్టు ప్రాంతానికి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ,మత్యశాఖ ఎడి కె లక్ష్మీనారయణ, రాపూరు ఏయంసీ మాజీ చైర్మన్ చెన్ను బాలకృష్ణారెడ్డిలు చేరుకున్నారు. తూర్పుగోదావరి జిల్లా కైకలూరు హేచరీ నుండి మొత్తం 10 లారీలలో ఒక్కో లారీలో 10 ట్యాంకులు చొప్పున మొత్తం 100 ట్యాంకులు ఇక్కడకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఒక్కో డ్రమ్ములో ఎన్ని చేపపిల్లలు వుంటాయని ఎమ్మెల్యే చేపపిల్లలను తీసుకువచ్చిన వారు ఒక్కో డ్రమ్ములో 10వేలు చొప్పున ఒక లారీలో ఒక లక్ష చేపపిల్లలు వుంటాయిని ఎమ్మెల్యేకు తెలిపారు. ఒక్కో డ్రమ్ములో 10వేల చేపపిల్లలకు గాను కేవలం మూడు నుండి 4 వేలు చేపపిల్లలు మాత్రమే వుండటంతో విస్తుపోయిన ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ సంబందిత నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

భారీగా విత్తనాలు సేకరించాలి

పిసిసిఎఫ్ మల్లికార్జునరావు

విజయవాడ సిటి, జనవరి 8, ప్రభాతవార్త: రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో భారీ ఎత్తున విత్తనాలు సేకరించి వాటిని నర్సరీల్లో పెంచి, ఒక ప్రత్యేక పద్ధతి ద్వారా విత్తన బంతులను తయారుచేసి వాటిని చెట్లు లేని ప్రాంతాల్లో వెదజల్లడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. గత ఏడాది 646 టన్నుల విత్తనాలు వెదజల్లాలని ప్రభుత్వం నిర్దేశించగా అటవీశాఖ 660 టన్నుల విత్తనాలు వెదజల్లడం జరిగింది. ఈ ఏడాది 3600 టన్నుల విత్తనాలు సేకరించి విత్తన బందులు తయారు చేసి పిసిసిఎఫ్ మల్లిఖార్జునరావు సోమవారం తెలిపారు. బంజర్ భూములు, ప్రభుత్వ స్థలాలు, చెరువు ఎగువ ప్రాంతాలు, చిన్న జాతి చెట్ల సమూహం వున్న ప్రాంతాల్లో ఈ విత్తనాలను వెదజల్లాలని అటవీశాఖ అన్ని జిల్లాల అటవీ శాఖాధికారులకు ఆదేశాలు జారీచేసిందని ఆయన పేర్కొన్నారు. విత్తన బంతి ప్రయోగం వలన అది పడినచోట మొలకెత్తుటకు సరైన పోషకాలు లేకపోయినా తట్టుకుని కొంచెం తేమ అందగానే మొలకెత్తడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. విత్తనాలు చల్లడానికి అవసరమైతే హెలీకాప్టర్‌లు కూడా వినియోగించుకోవాలని ప్రభుత్వం సూచించింది. ప్రభుత్వ ఆదేశాలకనుగుణంగా ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ అన్ని జిల్లాల అదికారులకు సమాచారం అందించారు.



విశాఖలోని క్రాఫ్ట్‌మేళా ముగింపు కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కేంద్ర కార్మిక, ఉపాధి కల్పనాశాఖాధి మంత్రి సంతోష్ గాంగ్వర్

సంస్కృతి సంప్రదాయాలను ప్రోత్సహించాలి

కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన మంత్రి సంతోష్ గాంగ్వర్

విశాఖపట్నం, జనవరి8, ప్రభాతవార్త: తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిభింబించే హస్తకళలను మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేంద్ర కార్మిక, ఉపాధి కల్పనాశాఖాధి మంత్రి సంతోష్ గాంగ్వర్ అన్నారు. ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్స్‌లో జరుగుతున్న క్రాఫ్ట్‌మేళా ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. హస్తకళలను మరింతగా ప్రజలకు చేరువ చేసేందుకు ఈ మేళాలను వేదికగా ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ పురాతన హస్తకళలు ప్రజలకు దూరం అవుతున్నాయని వీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ముఖ్యంగా కళాకారులు ఆర్థిక ఇబ్బందుల్లో సతమతమవుతున్నట్టు తెలుస్తోందని ప్రభుత్వం ఆర్థికసాయం అందించగలిగితే కనుమరుగవుతున్న ఈ హస్తకళలు భావితరాలకు ఉపయోగపడ తాయన్నారు. విశాఖ పార్లమెంట్ సభ్యుడు కంభంపాటి హరిబాబు మాట్లాడుతూ గ్రామీణ కళలను ప్రోత్సహించడమే ధ్యేయంగా ఈ మేళాను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బిజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళీ ధరరావు మాట్లాడుతూ పారిశ్రామిక రంగంలో పనిచేస్తున్న ప్రసూతి మహిళలకు ఇఎస్ఐ ద్వారా ఆరునెలల పాటు జీతాలు, మెటర్నటీ లీవ్‌లు కల్పించేలా కేంద్రం చట్టాలు రూపొంది స్తుందన్నా రు. కార్యక్రమంలో పాల్గొన్న విశాఖ నార్త్ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ వివిధ రంగాలకు చెందిన కళాకారులు తమ చేతి వృత్తులతో తయా రుచేసిన వస్తువులను రాష్ట్ర స్థాయి ప్రదర్శన కోసం తీసుకువచ్చారన్నారు. మూడు రోజుల పాటు జరిగిన ప్రదర్శనలో ఈ వస్తువులు ఎంతోమందిని ఆకట్టుకున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో హస్తకళ నిపుణులు నమిత, పోర్టు ట్రస్టు చైర్మన్ కృష్ణబాబు, బీజేపీ నేత నాగేందర్ పాల్గొన్నారు.

షార్‌లో మళ్లీ రాకెట్ ప్రయోగం

శ్రీహరికోట (తడ), జనవరి 8 ప్రభాతవార్త: ఈ నెల 12న పిఎస్ఎల్‌వి సి-40 రాకెట్‌ను ప్రయోగించడానికి ఇస్రో శాస్త్రవేత్తలు తుది ఏర్పాట్లు చేస్తున్నారు. శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి జరగనున్న ఈ రాకెట్ ప్రయోగం ద్వారా ఒకేసారి 31 ఉపగ్రహాలను అంతరిక్షంలోకి ప్రవేశపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. వీటిలో శక్తివంతమైన కార్టొశాట్ 2 సిరీస్ ఉపగ్రహంతో పాటు మరో 30 మైక్రో, నానో ఉపగ్రహాలు ఉన్నాయి. వీటిలో 28 విదేశీ ఉపగ్రహాలు ఉండటం విశేషం. పిఎస్ఎల్‌వి సి-40 ప్రయోగానికి సంబంధించి ఈ నెల 11న ఉదయం 5.28 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభిస్తున్నట్లు తెలిసింది. కౌంట్‌డౌన్ నిర్విఘ్నంగా కొనసాగితే రాకెట్‌ను 12న ఉదయం 9.28 గంటలకు ప్రయోగిస్తారు. ఇప్పటికే శ్రీహరికోటలో రాకెట్ అనుసంధానం పనులు పూర్తయ్యాయి. ఉపగ్రహాల అనుసంధానం పనులతో పాటు తుది ఏర్పాట్లను శాస్త్రవేత్తలు పర్యవేక్షిస్తున్నారు. పలువురు విదేశీ శాస్త్రవేత్తలు సైతం షార్‌లో సందడి చేస్తున్నారు.

సచివాలయంలో అచ్చ తెలుగు వంటకాలు

అమరావతి, జనవరి8 ప్రభాతవార్త: సంక్రాంతి పండుగ సందర్భంగా రాష్ట్ర పర్యాటకశాఖ ప్రత్యేక తెలుగు వంటకాల రుచులు అందిస్తున్న నేపథ్యంలో సచివాలయంలో ఉద్యోగుల సహకార సంఘ ఫలహారశాలలో భోజన సమయంలో అచ్చ తెలుగు వంటకాలు అందుబాటులో ఉంచుతున్నట్లు సంఘం అధ్యక్షుడు వంకాయల శ్రీనివాస్ సోమవారం ఒ ప్రకటనలో తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనల మేరకు ఈ వంటకాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 9వ తేదీ రాగి సంకటి, వేరుశనగ పచ్చడి, 10న దంపుడు బియ్యం పలావ్, 11న మెంతి కూర టమాటా అన్నం, 12న బెల్లం పొంగల్, మషాల వడ అందుబాటులో ఉంచుతామని ఆయన వివరించారు.

నవ్యాంధ్ర నిర్మాణంలో చిత్రకారులు భాగస్వాములు కావాలి

ప్రభుత్వ సలహాదారు పరకాల ప్రభాకర్

విజయవాడ, జనవరి8 ప్రభాతవార్త: నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణంలో చిత్రకారులందరూ భాగస్వాములు కావాలని, ప్రపంచం మొత్తం కీర్తించేలా నవ్యాంధ్ర శోభను ద్విగిణీకృతం చేయాలని ప్రభుత్వ కమ్యూనికేషన్ సలహాదారు పరకాల ప్రభాకర్ చిత్రకారులను కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి సంబంధించిన అంశంపై చిత్రాలు వసే కార్యక్రమాన్ని సోమవారం ఉదయం విజయవాడలోని బాపూ మ్యూజియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పరకాల ప్రభాకర్ మాట్లాడుతూ అన్యాయంగా, ఆశాస్త్రీయంగా విడగొట్టబడిన రాష్ట్రం అనేక ఒడిదుడుకుల మధ్య రెండు చేతులు కూడగట్టుకుని నిలబడిందని, ప్రభుత్వ నేడు మహాయజ్ఞం చేస్తుందన్నారు. మన ఆలోచనలకు మూలమే చిత్రాలని పేర్కొన్నారు. తెలుగుదేశం ప్రభుత్వరబాబు నేతృత్వంలో కళాకారులు, చిత్రకారులను రాష్ట్ర నిర్మాణంలో భాగస్వామ్యం చేయడం జరిగిందన్నారు. చిత్రకారుల భావాలు అభినాందనీయమని ప్రశంసించారు. చిత్రకారులు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. జన్మభూమి మా ఊరు నిర్వహణకు సంబంధించి చిత్రకారులు తమదైన శైలిలో అద్భుతమైన చిత్రాలు వేయాలని సూచించారు.

బాబు పాలనలో రైతు బతుకు నాశనం

పసుపు చొక్కాల లబ్ధికి ప్రత్యేక జిఒలు

ప్రజాసంకల్పయాత్రలో సిఎం చంద్రబాబుపై వైఎస్ జగన్ ధ్వజం

చిత్తూరు, జనవరి 8 ప్రభాతవార్త: నాలుగేళ్ళ తెలుగుదేశం ప్రభుత్వంలో రైతు బతుకు సర్వనాశనం అయ్యిందని జాతీయ వైకాపా అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా సోమవారం పూతలపట్టులో జరిగిన బహిరంగ సభలో వైఎస్ జగన్ పాల్గొన్నారు. ఈ సభలో వైఎస్ జగన్ సిఎం చంద్రబాబునాయుడు పాలనపై విరుచుకుపడ్డారు. చిత్తూరు జిల్లా రైతాంగానికి తలమానికంగా నిలిచిన విజయ సహకార డెయిరీలు, చిత్తూరు సహకార చక్కెర ఫ్యాక్టరీ, రేణిగుంట సహకార చక్కెర ఫ్యాక్టరీలు మూతపడ్డాయని వైఎస్ జగన్ ధ్వజమెత్తారు. చిత్తూరు జిల్లా పాడి రైతుల ఉపయోగార్థం ప్రారంభమై జాతీయ స్థాయి ఖ్యాతి గడించిన చిత్తూరు విజయ పాల డెయిరీని సిఎం చంద్రబాబు నాయుడు సొంత సంస్థ హెరిటేజ్ కోసం మూసి వేశారన్నారు. విజయ పాల డెయిరీ పాలకవర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తనకు అనుకూలమైన పాలకవర్గంను నియమించుకొని ఒక పథకం ప్రకారం విజయ డెయిరీని మూసి వేశారన్నారు. చిత్తూరు జిల్లాలో చెరకు రైతుల కోసం ఆరు చక్కెర ఫ్యాక్టరీలు వున్నాయని ఇందులో రెండు సహకార రంగంలో వున్నాయన్నారు. ప్రైవేటు చకె ్కర ఫ్యాక్టరీలు లాభాల బాటలో నడుస్తుంటే సహకార చక్కెర ఫ్యాక్టరీలు నష్టాల బాటలో పయనిస్తున్నాయని మూసి వేశారన్నారు. గతంలో 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పని చేసిన సమయంలో చంద్రబాబునాయుడు చిత్తూరు సహకార చక్కెర ఫ్యాక్టరీని వూసి వేస్తే తరువాత అధికారంలోకి వచ్చిన దివంగత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ఫ్యాక్టరీకి వున్న అప్పులు 52 కోట్ల రూపాయలు చెల్లించి పునఃప్రారంబించారన్నారు.

గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ విభాగంలోడిపార్ట్‌మెంటల్ ప్రమోషన్ కమిటీ ఏర్పాటు

హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త : గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగంలో సెకండ్ లెవల్ గెజిటెడ్ పోస్టులకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం డిపార్ట్‌మెంటల్ ప్రమోసన్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కమిటి రెండేళ్ల కొనసాగుతుంది. ఇంజనీర్ ఇన్ చీఫ్ / చీఫ్ ఇంజనీర్ (గిరిజన సంక్షేమం) కన్వీనర్‌గా ఉండే ఈ కమిటీలో గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్, డిప్యూటి/జాయింట్/ అదనపు కర్యాదర్శి సభ్యులుగా ఉంటారు.

బిజెపిని గద్దె దించడం రాజకీయ కర్తవ్యం

సురవరం సుధాకర రెడ్డి

విజయవాడ సిటి, జనవరి 8, ప్రభాతవార్త: దేశంలో ప్రజాస్వామ్యం, లౌకికవాదాన్ని కాపాడడానికి భారతీయ జనతా పార్టీని అధికారం నుండి గద్దె దించడమే తక్షణ రాజకీయ కర్తవ్యమని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకరరెడ్డి స్పష్టం చేశారు. విజయవాడ సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో సిపిఐ జాతీయ సమితి సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ సమావేశాల్లో ఆయన ప్రారంభోపన్యాసం చేస్తూ దీనికోసం రాజకీయ, రాజకీయేతర శకు_లతో కలిసి విశాల ఐక్యవేదిక ఏర్పాటు చేయాలని, దీనికోసం కమ్యూనిస్టు ఉభయ పార్టీలు బలోపేతం కావాల్సిన ఆవశ్యకత వుందన్నారు. బీజెపిలో అవినీతి బాగా పెరిగిపోయిందని ఆరోపించారు. విదేశాల్లో వున్న నల్లధనాన్ని వెనక్కి తెస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడంలో మోడీ విఫలమయ్యాడన్నారు. పనామా పేపర్లు, ప్యారడైజ్ ఎక్స్‌పోజర్స్ వల్ల వెల్లడైన జాబితాలో వున్న వారిపై విచారించి విదేశాల్లోని నల్లధనం వెనక్కి తెచ్చేందుకు బిజెపి సిద్దంగా లేదన్నారు. స్వయంగా బిజెపి జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా కుమారుడు జేషా అవినీతికి పాల్పడినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని దుయ్యబట్టారు. జర్నలిస్టులు, ప్రొఫెసర్లు, విద్యార్ధి నాయకులు, ఉద్యమాలు నిర్వహించే దళితులపై కేసులు నమోదు చేసి ఒత్తిళ్ళకు గురిచేస్తున్నారన్నారు. పాలనా వ్యవస్థను, న్యాయ వ్యవస్తను తమ గుప్పిట్లోకి తీసుకొని నియంత్రించేందుకు బిజెపి ప్రయత్ని స్తోందని ఆరోపించారు. హిందుత్వ శక్తుల పేరు తో జరుగుతున్న దాడులతో మైనారిటీల్లో అభద్ర తాభావం పెరిగిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు

2019లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

టిఆర్ఎస్ మునిగిపోయే నావ, త్వరలో కాంగ్రెస్ బస్సుయాత్ర

రోజుకు మూడు నియోజకవర్గాల్లో పర్యటనలు,ఈమాసాంతంలో రాహుల్ రాక

ఉత్తమ్‌ను కలిసిన కారేగావ్ బాధితులు,సాయిలు కుటుంబానికి రూ.25లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్



సోమవారం హైదరాబాద్‌లో మాట్లాడుతున్న పిసిసి చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి 8 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర సమితి మునిగిపోయే నావ అని, బరువెక్కువ అయి పెర్ఫామెన్స్ తక్కువైందని పిసిసి చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నిస్సందేహంగా రాబోయే 2019లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని స్పష్టం చేశారు. దీంతో కాంగ్రెస్ పార్టీలో చేరడానికి పెద్ద ఎత్తున ముందుకు వస్తున్నారని తెలిపారు. సంక్రాంతి తరువాత వివిధ పార్టీల నుంచి నేతలు కాంగ్రెస్‌లోకి వలసలు ఉంటాయని తెలిపారు. వచ్చే వారు ఎలాంటి హామీలు, షరతులు లేకుండా చేరుతున్నారని చెప్పారు. ఈనెలాఖరులో రాష్ట్రంలో రాహుల్‌గాంధీ పర్యటన ఉంటుందని తెలిపారు. మేడారం జాతరను దృష్టిలో ఉంచుకుని రాహుల్ యాత్ర ఉంటుందని, అయితే బహిరంగ సభ మేడారం జాతర తరువాత ఉండేలా రూపొందిస్తామని తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీలో రాహుల్‌సభ తలపెట్టాలని నిర్ణయించామని, అయితే ప్రభుత్వం అనుమతిస్తే చేపడతామన్నారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో త్వరలో 40రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా బస్సుయాత్ర చేపడుతున్నట్లు ఉత్తమ్ వెల్లడించారు. రోజుకు మూడు నియోజకవర్గాల చొప్పున రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో పర్యటన ఉంటుందని తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ కొత్త కమిటీ వేయనున్నట్లు చెప్పారు. ప్రచార కమిటీ, మెనిఫెస్టో కమిటీలు వేయడం జరుగుతుందని, వీటితో పాటు పాటు ఎఐసిసి పదవులు ఉంటాయని వివరించారు. ఇప్పటికే ఎఐసిసి పదవులపై ఫార్మల్‌గా పేర్లు పంపించడం జరిగిందన్నారు. ప్రతి జిల్లాకు 13మంది ఉపాధ్యక్షులు, ముగ్గురు ప్రధానకార్యదర్శులు, అదే విధంగా నియోజకవర్గానికి ఒక పిసిసి కార్యదర్శి ఇంచార్జీగా వ్యవహరిస్తారని వెల్లడించారు.

డీలిమిటేషన్ తీసుకురావాలని టిఆర్ఎస్ కేంద్రంపై ఒత్తిడి తెస్తుందని చెప్పారు. త్వరలో కాంగ్రెస్ పార్టీ సమిష్టి నిర్ణయం ప్రకటిస్తామని తెలిపారు. సర్పంచ్ ఎన్నికల విషయంలో నేరుగా సర్పంచ్‌ను ఎన్నుకునే విధానమే ఉండాలని, లేదంటే ప్రజాస్వామ్యం లేకుండా పోతుందన్నది తన అభిప్రాయమని చెప్పారు.

కారేగావ్ బాధితులను ఆదుకోవాలి:

ఇసుక మాఫియాపై హత్యకేసు నమోదు చేయాలి

కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని కారేగామ్‌కు చెందిన సాయిలు అనే గ్రామ సహాయకుడి(విఆర్ఎ) మరణంపై ప్రభుత్వం పోలీసులు, చివరకు గవర్నర్ వరకు తప్పుడు ప్రచారం చేస్తున్నారరి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం స్థానిక నేత మాజీ ఎమ్మెల్యే అరుణతార, పిసిసి ప్రధానకార్యదర్శి మహేష్‌కుమార్‌గౌడ్‌లతో కలిసి మృతుడు సాయిలు భార్య, కుమారుడు, తల్లిదండ్రులు గాంధీభవన్‌లో ఉత్తమ్‌ను కలిసారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ ఇసుక మాఫియాకు అండగా నిలువడం దారుణమన్నారు. సంఘటనను దుర్మార్గంగా నిజాన్ని కప్పిపుచ్చి దాచే ప్రయత్నం చేశారని సాయిలు విఆర్ఎ అన్నది ముమ్మాటికీ వాస్తమని తేల్చిచెప్పారు. తహసీల్దార్ విఆర్ఎ అని సంతకంతో సాయిలు వేతనం చెల్లిస్తున్నారని, పోలీసులు నిజాన్ని కప్పిపుచ్చుతున్నారని ఆరోపించారు. విధి నిర్వహణలో ఉన్న సాయిలు మృతికి పరిహారంగా ఆయన కుటుంబానికి 25లక్షల పరిహారం ఇవ్వాలని, ట్రాక్టర్ యజమాని, డ్రైవర్‌పై హత్యాయత్నం కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. నిజాలు బయటపడకుండా ఆ గ్రామాన్ని నిర్బంధించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. గతంలో నేరెళ్లలో సంఘటనలో ఎస్పీపై ఎఫ్ఐఆర్ ఫైల్ చేయలేదని విమర్శించారు. దళితులపై ఎస్పీ దాడి చేయడంతో పాటు కరెంటు షాక్‌లు ఇచ్చారని ఆరోపించినా బంగారు తెలంగాణలో దళితులకు, బలహీన వర్గాలకు కనీసం మానవహక్కులు ఉండవా బ్రతకడానికి కూడా అర్హత లేదా ఇసుక లారీల కింద పడి చావడమేనా అని ప్రశ్నించారు. మంత్రి సూటు బూటు వేసుకుని ఇవాంక ట్రంప్ చుట్టు తిరగడామా ఇదా బంగారు తెలంగాణ అని ప్రశ్నించారు. మీడియా బాధ్యతో వ్యవహరించి విషయాన్ని బయటపెట్టాలన్నారు. విఆర్ఎ వంతుల వారిగా ఉండడం అనేది తెలంగాణ వ్యాప్తంగా ఉందని చెప్పారు. పోలీసలు, మంత్రి, గవర్నర్ అబద్దాలు చెబుతున్నారని, వారు మాట్లాడే ప్రతి మాట అబద్దమని టిఆర్ఎస్ ప్రభుత్వంకు కొనసాగే అర్హత లేదని ఉత్తమ్ విమర్శించారు. మృతుడు సాయిలు భార్య సాయమ్మ, కుమారుడు విఠల్, తల్లిదండ్రులు ఈరవ్వ, శివయ్యలు ఉత్తమ్‌ను కలిసి తమ గోడు వెల్లబుచ్చుకున్నారు.

టిఆర్ఎస్ పాలనకు ముగింపు పలకాలి

కాంగ్రెస్ శ్రేణులకు కుంతియా పిలుపు



సోమవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలో మాట్లాడుతున్న రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి రామచంద్ర కుంతియా

కుల్కచర్ల, జనవరి 8,ప్రభాతవార్త: రాష్ట్రంలో టిఆర్ ఎస్ సర్కారుకు చరమగీతంపాడటానికి ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కలిసికట్టుగా ముందుకు రావాలని తెలంగాణరాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ రామచంద్ర కుంతియా పిలుపునిచ్చారు. సోమవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని శ్రీ పాంబండ దేవాలయ ప్రాంగణంలో మండలస్థాయి కాంగ్రెస్ కమిటీ సభ్యులతో ముఖాముఖి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల కలల సాకారం చేసినసోనియాగాంధీని ఎన్నడు కూడా తెలంగాణ ప్రజలు మరచిపోరని, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌పార్టీ గురించి ప్రజలలో లోతుగా తీసుకెళ్లలేక పోవడంతోనే తెలంగాణలో పార్టీ ఓటమిని చవిచూడాల్సిన పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. తెలంగాణలో మేధావులు, విద్యా వంతులు, ప్రజలకు కాంగ్రెస్‌పార్టీపైనే ఇప్పుడు నమ్మకం ఏర్పడిందని, ఇచ్చిన మాట నమ్ముచేయని పార్టీ అంటే అది కాంగ్రెస్‌పార్టీయేనని చెప్పారు. తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు తెలంగాణ ప్రజలను మోసం చేసి గద్దెనెక్కి తెలంగాణ ప్రజలకు చేసింది ఏమీ లేదని, మాయమాటలు చెప్పి తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. కెసిఆర్ హయాంలో దళితులపై దాడులు పెరిగిపోయాయని, దళితులపై దాడులుజరగనిరోజులేక పోయిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రాష్ట్రంలో ఇసుక మాఫియాను ఏర్పాటుచేసి కోట్లాది రూపాయలు దండు కుంటున్నారని విమర్శించారు. ఇసుక మాఫియా చేతుల్లో ఎందరో అమాయక ప్రజల ప్రాణాలు వదులుతున్నా ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని చెప్పారు. దేశంలో మతతత్వ పార్టీలకు నూకలు చెల్లుతున్నాయని, గత గుజరాత్ ఎన్నికలలో బిజెపి అంగబలం, అర్థబలం, ధనబలం, మతతత్వం చూపించినా ప్రజలు మాత్రం కాంగ్రెస్ పార్టీకి అత్యధిక కోట్ల ఓట్ల శాతంతోనే గద్దెనెక్కించారని విమర్శించారు. రాహుల్‌గాంధీ ఎఐసిసి అధ్యక్షుడిగా ఎన్నికైనప్పటి నుంచి దేశంలో ప్రతి పార్టీలో గుబులు ఏర్పడిందని పేర్కొన్నారు. రాహుల్‌గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. గ్రామస్థాయినుంచి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వంలో చేపట్టిన ప్రాజెక్టులకు గులాబిరంగు వేసి మేమే ప్రాజెక్టులు పూర్తిచేసినట్లు తెలంగాణ ప్రభుత్వం చెప్పుకుంటుందని ఎద్దేవా చేశారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టుల వల్లనే నేడుమిగులు విద్యుత్ఆదా అవుతుందని, ఎనిమిది రూపాయలు యూనిట్ ఉన్న కరెంటు ఈ రోజు ఓపెన్ మార్కెట్‌లో మూడు రూపాయలకు కొనగడం లేదని, ఇట్టి మిగులుకరెంటును 24 గంటలు రైతులకు కరెంటు ఇస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో ఏ ఒక్కరైతు 24 గంటలు పొలాలకు నీరు పారించే పరిస్థితి లేదని, ముఖ్యమంత్రి మాత్రం రైతులు వద్దన్నా 24 గంటల కరెంటు ఇచ్చి భూగర్భజలాలు అడుగంట డానికి చూస్తున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడినతర్వాత మూడు ప్రాజెక్టులు ప్రారంభించినా నేటికీ ఒక్క యూనిట్ కూడా ప్రారంభించలేదని ఎద్దేవా చేశారు. పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తీసుకురావడానికిప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని చెప్పారు. బూత్ స్థాయి కమిటీలు గ్రామాలలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషిచేయాలన్నారు. రాహుల్‌గాంధీ నేతృత్వంలోదేశంలో కాంగ్రెస్ పార్టీ మరింత పుంజుకుంటుందని దానికి నిదర్శన గత గుజ రాత్ ఎన్నికలేనని చెప్పారు. ఈ కార్య క్రమంలో డిసిసి ఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు భీంరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వెంకటయ్య, జిల్లా ఎస్‌సి సెల్ ప్రధాన కార్యదర్శి భరత్‌కుమార్, మాజీ ఎంపిపి అంజిలయ్యగౌడ్, మాజీ వైస్ ఎంపిపి వీర సింహారెడ్డి, రవినాయక్, కాంగ్రెస్ కార్యకర్తలు కృష్ణారెడ్డి, శివరాం, లాలు, సాయి, స్వామి, సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

9న 'యువత-ఉపాధి అవకాశాలు' అంశంపై జెపి ప్రసంగం

హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త: యువత - ఉపాధి అవకాశాలు అనే అంశంపై జనవరి 9న హైదరాబాద్ సిటి సెంట్రల్ లైబ్రరీలో జరిగే కార్యక్రమంలో లోక్ సత్తా వ్యవస్థాపకుడు డా.జయప్రకాష్ నారాయణ్ విద్యార్థుల నుద్దేశించి ప్రసంగించను న్నారు. తెలుగు రాష్ట్రాల్లోనూ, దేశవ్యాప్తంగానూ నిరుద్యోగం పెనుసవాలుగా మారుతున్న నేపథ్యంలో జనాభాలో అత్యధికులుగా ఉన్న యువతకు ఉపాధి పరిష్కారాలపై యూత్ ఫర్ బెటర్ ఇండియా అనే సంస్థ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది.

రాష్ట్రంలో రాక్షస పాలన: కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



మీడియాతో మాట్లాడుతున్న కోమటిరెడ్డి

హైదరాబాద్ (సైదాబాద్), జనవరి 8, ప్రభాతవార్త: దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. చంచల్‌గూడ జైలులో ఉన్న మ ందకృష్ణ మాదిగను పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ గత 23 సంవత్సరాలుగా ఎస్‌సి వర్గీకరణ కోసం ఉద్యమం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుందని, మందకృష్ణ మాదిగ అరెస్టే దీనికి నిదర్శనమన్నారు. రెండవ సారి మందకృష్ణను అరెస్టు చేయడమే గాకుండా బెయిలు రాకుండా అడ్డుకోవడం దుర్మార్గమని అన్నారు. ప్రజాస్వామ్య పరిపాలనలో ఉన్నామా లేక డిక్టేటర్ షిప్‌లో ఉన్నామా అని ఆయన ప్రశ్నించారు. మందకృష్ణ బావ చనిపోతే అక్కడికి వెళ్లకుండా బెయిల్‌ను ప్రభుత్వం వ్యతిరేకించడం సరికాదన్నారు. భారతి చనిపోయిన తర్వాత రెండు రోజుల్లో అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకుపోతానని చెప్పిన ముఖ్యమంత్రి మాట తప్పడమే గాకుండా అక్రమ కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అక్రమ కేసులతో ఉద్యమం ఆగదన్నారు. కెసిఆర్ నియంతృత్వ పాలనను ప్రజలు గమని స్తున్నారని అన్నారు. అక్రమ అరెస్టులు, అక్రమ కేసులు ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే వచ్చే ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెపుతారని అన్నారు. ఆంధ్రా పాలకులు కూడా ఇలాంటి అక్రమ కేసులు పెట్టలేదని అన్నారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో పాటు మాజీ మంత్రి రవీంద్రనాయక్, మాజీ ఎమ్మెల్యే చలమర్తి లింగయ్యలు మందకృష్ణను పరామర్శించారు.

ఫీజులు పెంచాలని తిరుపతిరావు ప్రతిపాదించడం అన్యాయం

నివేదికను బహిర్గతం చేయాలి: సిపిఎం కార్యదర్శి తమ్మినేని




హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త: ప్రైవేటు స్కూళ్లల్లో ఫీజాల నియంత్రణ కోసం ప్రభుత్వం నియమించిన ప్రొఫెసర్ తిరుపతిరావు కమిటీ ఫీజులు నియంత్రించకపోగా పెంచాలని ప్రతిపాదనలు చేయడం అన్యాయమని సీపీఎం ఆరోపించింది. ఈ నివేదికను తక్షణ మే బహిర్గతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సోమవారం ఒక ప్రకటనను విడుదల చేశారు. ఇప్పటికే తెలంగాణలో ప్రైవేటు స్కూళ్లల్లో ఫీ జులు అసాధారణంగా, అత్యధికంగా ఉన్నాయనే విషయం అందరికీ తెలిసిందే. అధికంగా ఉన్న ఫీజులను ఆరికట్టాలలనే తల్లిదండ్రుల కమిటీతో పాటు పలు సంఘాలు, సంస్థలకు ఉద్యమాలు చేపట్టాయి. దీనికి స్పందించిన ప్రభుత్వం ఆచార్య తిరుపతిరావు కమిటీని ఏర్పాటు చేసిందన్నారు. అయితే ఈ కమిటీ తన నివేదికను ఏప్రిల్‌లో ఇవ్వాల్సి ఉందన్నారు. కానీ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సహాయ నిరాకరణ వల్ల పది నెలలు ఆలస్యంగా కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి ఇచ్చినట్లు తెలిసిందన్నారు. కమిటీ నివేదికలో ఫీజుల భారం తగ్గకపోగా మరింత పెంచే సూచనలు చేసినట్లు దారుణమన్నారు. కార్పొరేట్ విద్యా వ్యాపారుల లాబీయింగ్‌తో ప్రభుత్వ ఒత్తిడి వల్ల ప్రజా వ్యతిరేక ప్రతిపాదనలు చేయడం చాలా తీవ్రమైన విషయమన్నారు. ఈ వివాదాస్పద ప్రతిపాదనలను పరిశీలించాల్సి ఉందన్నారు. రాష్ట్ర విద్యారంగాన్ని పట్టిపీడిస్తున్న ప్రైవేటు కార్పొరేట్ స్కూళ్ల ఫీజుల సమస్యపై చర్చించ డానికి అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని తమ్మినేని ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ప్రతీ గొర్రెకు బీమా: మంత్రి శ్రీనివాసయాదవ్

హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త: ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ప్రతీ గొర్రెకు బీమా సౌకర్యం ఉందని పశుసంవర్థక శాఖ మంత్రి టి శ్రీనివాస యాదవ్ అన్నారు. ఈ బీమాతోనే చనిపోయిన గొర్రెకు బదులు మరొక గొర్రెను కొనిస్తామని తెలిపారు. తాండూరులో సోమవారం మంత్రి గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటి వరకూ 37 లక్షల గొర్రెలను పంపిణీ చేశామన్నారు. గొర్రెల పంపిణీ ద్వారా రాష్ట్రంలోని 30 లక్షల మంది గొల్లకుర్మలకు మేలు జరుగుతుందని తెలిపారు. గొర్రెలకు సకాలంలో వైద్య సౌకర్యాలను అందించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. గొల్లకుర్మలను అన్ని విధాలుగాను అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుందని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేస్తున్న గొర్రెలకు సకాలంలో, సరైన వైద్య సౌకర్యాలను అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందులోభాగంగానే 104, 108 తరహాలో 1962 టోల్ ఫ్రీ నెంబరుతో సంచార పశు వైద్య శాలలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. కాగా గొర్రెలకు ఉన్న బుద్ధి కాంగ్రెస్ నేతలకు లేదని విమర్శించారు. గత పాలకులు అభివృద్ధి కోసం ఏనాడూ పరితపించలేదని ఆరోపించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మరో మంత్రి పి మహేందర్‌రెడ్డి, ఎంపి విశ్వేశ్వర్‌రెడ్డి, కలెక్టర్ ఉమర్ జలీల్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఢిల్లీకి మంత్రి లక్ష్మారెడ్డి



హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త: వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి మంగళవారం ఢిల్లీకి వెళ్లనున్నారు. ఢిల్లీలో జరిగే ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ అథారిటీ సమావేశంలో మంత్రి పాల్గొంటారు. ఈమేరకు మంగళవారం ఢిల్లీలోని ఎఫ్‌డీఏ భవన్‌లో జరుగనున్న ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా సమావేశంలో మంత్రి పాల్గొంటారు. దేశంలోని అన్ని రాష్ట్రాల వైద్య, ఆరోగ్య శాఖ మంత్రులు ఈ సమావేశంలో పాల్గొననున్నారు. ఈ సమావేశానికి కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా నేతృత్వం వహిస్తారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో ఫుడ్ సేఫ్టీపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, ప్రజలలో కలిగిస్తున్న అవ గాహన, తరచూ నిర్వ హిస్తున్న దాడులు, ఆహార పరీక్షలు వంటి అనేక అంశాలను సమావేశంలో మంత్రి లక్ష్మారెడ్డి వివరించనున్నారు. అనంతరం రాష్ట్రానికి కేంద్రం నుంచి రావలసిన ఎయిమ్స్‌తో పాటు వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖకు రావలసిన నిధులు వంటి పలు అంశాలను మంత్రి లక్ష్మారెడ్డి కేంద్ర మంత్రి నడ్డా దృష్టికి తీసుకు రానున్నారు.

శాసన మండలి ఉప సభాపతి నేతి తల్లి మృతిపై సంతాపం: ఇటీవల శాసనమండలి ఉప సభాపతి నేతి విద్యాసాగర్‌రావు తల్లి మృతి పట్ల మంత్రి లక్ష్మారెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈమేరకు ఆయన జారీ చేసిన ప్రకటనలో విద్యాసాగర్‌రావుకు మాతృవియోగం కలగడం విచారకరమని పేర్కొన్నారు.

భద్రాద్రి ఆలయ కేలండర్‌ను ఆవిష్కరించిన మంత్రి ఇంద్రకరణ్

హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త: తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన భద్రాద్రి సీతా రామచంద్ర స్వామి దేవస్థానం రూపొందించిన 2018 క్యాలెండర్‌ను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఎ.ఇంద్రకరణ్‌రెడ్డి ఆవిష్కరించారు. సోమవారం గచ్చిబౌలిలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ఈ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి ఆలయ ఈవో కె.ప్రభాకర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సోమవారం హైదరాబాద్‌లో భద్రాద్రి సీతారామచంద్రస్వామి కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



సోమవారం హైదరాబాద్‌లో మాట్లాడుతున్న మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి

రైతు ఆత్మహత్య రహిత తెలంగాణే

ప్రభుత్వ లక్ష్యం: మంత్రి పోచారం

కరెంటు, నీళ్లు, పెట్టుబడి రెడీ

ఎరువుల వాడకంలో రైతులకు తగిన శిక్షణ

ఈ బడ్జెట్ రైతువేదికల కోసం 450 కోట్లు

నెలాఖరులోగా 851మంది ఎఇఒల భర్తీ

హైదరాబాద్ (నాంపల్లి), జనవరి 8, ప్రభాతవార్త: రాష్ట్రంలోని రైతులకు పెట్టుబడి తగ్గాలి-దిగుబడి పెరగాలి, అప్పు తగ్గాలి-ఆదాయం పెరగాలి అన్న ఆశయంతో తెలంగాణ ప్రభుత్వం అకుంఠిత కృషి సల్పుతుందని, రైతు అప్పురహిత, ఆత్మహత్య రహిత తెలంగాణే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. తెలంగాణ వ్యవసాయ విస్తరణాధికారుల (టిఎఇఒ) కేంద్ర సంఘం ఆధ్వర్యంలో నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లోని ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో సోమవారం మధ్యాహ్నం 2018 నూతన సంవత్సర టిఎఇఒ డైరీ ఆవిష్కరణ సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పోచారం శ్రీనివాసరెడ్డి, గౌరవ అతిథులుగా వ్యవసాయశాఖ కమిషనర్ డా. ఎం.జగన్‌మోహన్, తెలంగాణ బేవరీజస్ కార్పొరేషన్ ఛైర్మన్ జి.దేవిప్రసాదరావు, టిఎన్జీఓస్ కేంద్ర సంఘ అధ్యక్ష కార్యదర్శులు కారం రవీందర్‌రెడ్డి, రాజేందర్, టిఎఇఒ సంఘం కార్యదర్శి ఎ.ప్రవీణ్ కుమార్, అసోసియేట్ అధ్యక్షుడు కె.సురేష్‌రెడ్డి, కోశాధికారం ఎస్.శ్రీని వాస్, ఉపాధ్యక్షుడు ఎం.వెంకన్న, కె.ప్రదీప్ కుమార్, జి.రాధమ్మ, సహాయ కార్యదర్శులు ఆర్.నాగన్న, వి.విజయ్ కుమార్ తదితరులు పాల్గొనగా సంఘం అధ్యక్షుడు డి.శ్రీనివాసగౌడ్ సభాధ్యక్షత వహిం చారు. ఈ సందర్భంగా మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రైతులకు వచ్చే సంవత్సరం నాటికి కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా పంటలకు నిరంతరం నీరందించడం, ఎకరానికి 4వేల చొప్పున సంవత్సరంలో రెండు పంటలకు ఎకరానికి 8వేల రూపాయల పెట్టుబడి అందించడం జరుగుతుం దని, మే 15నాటికి పెట్టుబడి డబ్బులు, మే 31నాటికి రిజర్వాయర్లు నీటితోనింపి పంటలకు అందుబాటులో ఉంచుతామన్నారు. ఈ నెల నుండి 24 గంటల నాణ్యమైన విద్యుత్‌ను అందివ్వడం ప్రారంభమైందని, ఇక రైతులకు కరెంటు, నీళ్లు, పెట్టుబడి సిద్ధంగా ఉన్నట్లేనని ఆనందాన్ని వ్యక్తం చేశారు. రసాయనిక ఎరువుల వాడకంలో రైతులకు జిల్లాలవారీగా తగిన శిక్షణ కూడా ఇస్తామన్నారు. రానున్న కాలంలో రైతులు అప్పులకోసం బ్యాంకుల వద్దకు వెళ్లడం కాకుండా బ్యాంకు అధికారులే రైతుల వద్దకు డిపాజిట్లకై వచ్చే పరిస్థితి నెలకొంటుందన్నారు. ఇక వ్యవసాయ విస్తరణాధి కారులు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని, మీరు ప్రస్తావించిన సమస్యల్లో ఆర్థిక సంబంధంలేని సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని పోచారం హామీనిచ్చారు. దేశంలోని ఏ రాష్ట్రంలోనూ ప్రభుత్వం ఒకేసారి ఇంతమంది ఎఇఒలను భర్తీచేసిన దాఖలాలు లేవన్నారు. అయిదువేల ఎకరాలకు ఒక ఎఇఒ కావాలని కోరుకున్నామని, ముఖ్యమంత్రితో సమావేశంలో కోటి ఎకరాలకు ఇప్పటికే ఉన్న 1,112 మందున్నారు, ఇంకో వెయిమందినిస్తే సరి పోతుందని అడగడం, వెంటనే ఆయన అంగీకరించడం, రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా భర్తీచేయడానికి సిఎం ఆదేశించడం జరిగిందన్నారు. అయితే మీరిచ్చిన రైతు సమగ్ర సర్వే తర్వాత ఒకకోటి 24లక్షల 500ఎకరాలుగా తెలిపారు. అనుకున్న దానికంటే పంట ఎకరాల సంఖ్య పెరగడంతో మరో 526మంది కావాలని లెక్కతేలడం, మళ్లీ సిఎంను కలిసి ఎకరాలు పెరగడంతో వెయ్యి తక్కువపడుతున్నాయి, ఇంకో 526మంది కావాలని చెప్పడం, దానికీ అంగీకరించడం జరిగిందన్నారు. దీంతో మొత్తంగా కొత్తగా అన్ని ఖాళీలను కలుపుకొని 851మందిని నెలాఖరులోగా భర్తీ చేస్తున్నామన్నారు. గ్రామస్థాయిలో ఎఇఒల సంఖ్య 2638మంది అవుతున్నారని అన్నారు. ఈ కొత్తవారిని భర్తీచేసే సమయంలోనే ఇప్పటికే పనిచేస్తున్న వారికి అనుకున్న స్థానానికి బదిలీచేసి ఏర్పడిన ఆయా ఖాళీ ప్రదేశాల్లో కొత్తవారిని నియ మించాలని కమిషనర్‌కు తెలిపారు. ఇక ప్రమోషన్లు తదితర ఆమోదయోగ్యమైన సమస్యలన్నింటినీ సామరస్యంతో పరిష్కరించుకొం దామని భరోసానిచ్చారు. గ్రామగ్రామీణ విస్తరణాధికారులు ఎంతో కష్టపడి పనిచేస్తున్నారని, మీ కృషితోనే శాఖకు మంచిపేరు వచ్చిందన్నారు. ఇకముందు పంటకు రెండు కోటియిచ్చే చేయి మీదన్నారు. ఈ బడ్జెట్‌లో రాష్ట్రవ్యాప్తంగా రైతు వేదికలు కట్టుకోవడం కోసం 2638 క్లత్ (హెడ్‌క్వాటర్) సెంటర్లలో 450 కోట్లు కేటాయిస్తున్నామని చెప్పారు. ఆ వేదికలోనే అన్నిసౌకర్యాలతో మీకు ఆఫీసును, అధికారుల ఆఫీసులను ఏర్పాటు చేస్తా మన్నారు. రైతులకు అప్పులిప్పించడం కాదు, ఏ ప్రభుత్వాలైనా, నాయకులైనా దిమాక్‌తో ఆలోచిం చుకొని అప్పులేనటువంటి వ్యవసాయం, మార్గం రైతుకు చూపించాలని చురకవేశారు. రైతులు ఎట్లా ఎక్కువ దిగుబడి సాధించుకోవాలి, దిగుబడిని ఎలా లాభసాటిగా అమ్ముకోవాలి అనేవి మనముందున్న సవాళ్లన్నారు. రైతలను అప్పులబారి నుండి బయటపడేసే అవకాశముందని, సకాలంలో సమయానుకూలంగా పంటలేసుకొంటే మంచి దిగుబడి సాధించడమే సరైన మార్గమన్నారు. వ్యవసాయశాఖలో పనిచేసే ఎఇఒలకు చూపించాల్సింది ఇజ్రాయిల్ కాదు, త్వరలో చూపించాల్సిన దేశం మరొకటుంది అది తప్పక చూపిస్తా, అదే తెలంగాణ రాష్ట్రమని లోపాయకారంగా పోచారం శ్రీనివాసరెడ్డి చమత్కరించి నవ్వులు పండించారు. ముందుగా సభకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డి.శ్రీనివాసగౌడ్ స్వాగతం పలుకుతూ తాము ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించారు.

ఎకరాకు రూ.4 వేలు రికవరీ చేయం

ప్రతిపక్షాల దుష్ప్రచారం, ఒకరైతుకు

ఎన్ని ఎకరాలున్నా ఇస్తాం: మంత్రి తలసాని స్పష్టీకరణ



తాండూరు, జనవరి 8, ప్రభాతవార్త: రానున్న ఖరీఫ్ సీజన్ నుంచి ప్రతి రైతుకు ఎకరాకు రూ.4 వేలు చెల్లి స్తామని మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ తెలిపారు. ఈ ఆర్థిక సహాయాన్ని తిరిగి చెల్లించాల్సి ఉండబోదని స్పష్టం చేశారు. ఇది కేవలం ప్రతి పక్షాలు చేస్తున్న దుష్ప్రచారమని కొట్టిపారేశారు. ఎలాంటి రికవరీ లేకుండా ప్రతి రైతుకు ఎన్ని ఎకరాలు ఉన్నా రూ.4 వేల చొప్పున రెండు పంటలకూ చెల్లిస్తామని వివరించారు. సోమవారం వికారాబాద్ జిల్లా తాండూరులో నిర్వహించిన గొర్రెల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి తలసాని సహచర మంత్రి పి.మహేందర్‌రెడ్డి, ఎంపి కొండా విశ్వేశ్వర రెడ్డి, కార్పొరేషన్ ఛైర్మన్లు పర్యాద కృష్ణమూర్తి, జి.నాగేందర్‌గౌడు, రాష్ట్ర కార్యదర్శి కరణం పురుషోత్తమరావుతో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తున్న ముఖ్యమంత్రి కేసిఆర్‌పై కాంగ్రెస్ నాయకులు లేనిపోని విమర్శలు చేస్తున్నారని అన్నారు. కోటి ఉద్యోగాలు ఇస్తామని ఏనాడూ హామీ ఇవ్వలేదని, అది ఎలా సాధ్యమని తలసాని ప్రశ్నించారు. 1.15 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పిన సిఎం ఇప్పటికే 35 వేల ఉద్యోగాలు భర్తీ చేశారని గుర్తు చేశారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా పారదర్శకంగా వ్యవహరిస్తూ నియామకాలు చేపట్టిన ఘనత ప్రభుత్వానికి దక్కుతుందని స్పష్టం చేశారు. గతంలో కేవలం 3.50 లక్షల ఉద్యోగాలే ఉండేవని, వాటిలో అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు పద్ధతిన నియామకాలు చేపట్టినట్లు తెలిపారు. పశు సంవర్ధకశాఖలో త్వరలో 542 పోస్టులను భర్తీ చేస్తామని వెల్లడించారు. ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉన్నందున కాస్త జాప్యం జరుగుతున్నదని తెలిపారు. ఇప్పటివరకు 160 పోస్టులు భర్తీ చేశామన్నారు. ప్రస్తుతం ప్రతిభ ఆధారంగా ఉద్యోగాలు ఇస్తుంటే ప్రతిపక్ష నేతలు ఓర్వలేకపోతున్నారని వ్యాఖ్యానించారు. యేటా 300 మంది మెరిట్ విద్యార్థులకు విదేశాలలో విద్యా వకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. ప్రతిఒక్కరికి రూ.20 లక్షల చొప్పున ఖర్చు చేస్తున్నామని కూడా ఆయన చెప్పారు. బ్యాంకులతో ప్రమేయం లేకుండా బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘతన కేసిఆర్‌కే దక్కుతుందని కొని యాడారు. ప్రభుత్వ పంపిణీ చేస్తున్న గొర్రెలను ఎవరూ విక్రయించరాదని మంత్రి స్పష్టం చేశారు. రీసైక్లింగ్ జరిగితే కఠిన చర్య తప్పదని కూడా హెచ్చరించారు. సరిహద్దు ప్రాంతాలలో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి గొర్రెల తరలింపుపై నిఘా పెట్టా మన్నారు. 103 బిసి కులాలకు సబ్‌ప్లాన్ అమలు చేసే ప్రక్రియ తుది మెరుగులు దిద్దుకుంటున్నదని వెల్లడించారు. సిఎం కేసిఆర్‌కు తుది నివేదిక అందజేస్తామని ఆయన తెలిపారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం చేసేందుకు దృష్టి సారించా మన్నారు. తాండూరు నియోజకవర్గంలో 40 బిసి కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నామని మంత్రి తలసాని వెల్లడించారు. ముదిరాజ్, గంగపుత్రులకు 50 కోట్ల చేపపిల్లల పెంపకం చేపట్టి ఆర్థికంగా చేయూతనిస్తామని తెలిపారు. అవి పెద్దయ్యాక విదేశాలకు ఎగుమతి చేసే అంశాన్ని పరిశీలిస్తున్నామని మంత్రి తలసాని వివరించారు.



నచ్చిన రంగు ఇంటికి హాంగు

రంగులు మన చుట్టూ అందాన్ని, ఆనందాన్ని సృష్టిస్తాయి. ఇంటి గోడలకు, అలంకరణలో మనసుకి నచ్చే రంగుల్ని ఎంపిక చేసుకుంటే ఆ ఆనందం మరింత పెరుగుతుంది. ప్రస్తుతం ఇంటీరియర్ డెకరేషన్‌లో ప్రాముఖ్యత సంతరించుకున్న రంగుల గురించి కొన్ని సూచనలు-

◆ ఎరుపురంగులో భిన్న షేడ్స్‌ని వాడవచ్చు. ఎరుపు రంగు ఎక్కువగా డైనింగ్ గదుల్లో, హాల్‌లో కనిపిస్తుంటుంది కానీ ఎరుపురంగుకి సంబంధించిన భిన్న షేడ్స్‌ని కిచెన్లలో, బెడ్‌రూముల్లో కూడా వాడవచ్చు.

◆ మంచి ఆరెంజ్ రంగు చూసేందుకు ఆకర్షణీయంగా ఉంటుంది. దీనిని చాలా వరకు ఇతర రంగులతో కలిపి వాడుతుంటారు. ఇప్పుడు ఈ రంగుని లివింగ్‌రూములకు వాడుతున్నారు.

◆ పసుపు కూడా ఆకర్షణీయంగానే ఉంటుంది అయితే దీని పలురకాల షేడ్‌లు పలువిధాలుగా ప్రభావాన్ని చూపిస్తాయి. బాగా గాఢంగా కనిపించే పసుపురంగు చూపుల్ని ఇట్టే ఆకర్షిస్తుంది. అలాగే లేత పసుపు రంగు ఉల్లాసపూరితమైన వాతావరణాన్ని సృష్టిస్తుంది.

◆ ఆకుపచ్చ, నీలం రంగులు ఉత్తేజితంగా కనిపిస్తాయి. ఈ రంగుల్ని కలిపి వాడటంలో జాగ్రత్త వహిస్తే చూడగానే 'ఓ! అద్భుతం' అనిపించేలా ఉంటాయి.

◆ లేత రంగులు చూపులకు హాయినిస్తాయి, ఇవి గదుల్ని విశాలంగా ఉన్నట్టు చూపిస్తాయి. గది పొడవు వెడల్పుల్ని బట్టి రంగుల్ని ఎంపిక చేసుకోవాలి. గోడలకు రంగులు వేసేందుకు రెండు, మూడు షేడ్స్‌ని ఎంపిక చేసుకోవచ్చు. అయితే ఒక పద్ధతి ప్రకారం వీటిని వాడాలి. లేకపోతే గజిబిజిగా ఉంటుంది. మరీ తక్కువ రంగులు వాడినా చూసేందుకు బాగుండదు.

◆ ఒకే రంగులో భిన్నషేడ్‌లను ఎంపిక చేసుకోవటం మంచిది. అలా చేసినపుడు గది అలంకరణ బాగా కొట్టొచ్చినట్టు కనబడుతుంది. ఒకే రంగులో భిన్నషేడ్‌లను కాకుండా పూర్తి విరుద్ధంగా ఉన్న రంగుల్ని ఎంపిక చేసుకుంటే గదిలోని అలంకరణ సౌందర్యం మరుగునపడుతుంది. నిండురంగులు ఎంపిక చేసుకుంటే మన్నిక కష్టమవుతుంది. ఇవి వేడిని లేతరంగుల కంటే ఎక్కువగా గ్రహిస్తాయి. అలాగే ఇవి పాడయినపుడు తిరిగి రంగులు వేసుకోవాలన్నా కష్టమవుతుంది. ❐

న్యుమోనియా రకాలు - జాగ్రత్తలు



డా॥కె. ఉమాదేవి, తిరుపతి

న్యూమోనియా రకాలు:
న్యూమోకాకల్ న్యూమోనియా: చలికి, వాతావరణ మార్పులు జరిగినపుడు, అధిక శ్రమ, ఉపవాసాలు, ఆల్కహాల్ ఎక్కువగా తీసుకున్న, శుష్కింపచేసే వ్యాధులతో బాధపడేవారికి, ఇమ్యూనిటీ తక్కువగా వున్నవారికి, మెనింజిస్‌మస్ వున్నవారికి, ఎపిడమిక్, స్పోరాడిక్‌గా న్యూమోనియా వ్యాపించినపుడు ఈ రకం న్యూమోనియా వస్తుంది. శ్వాసనాళాల ద్వారా వెళ్లే సూక్ష్మజీవులు శ్వసనాళాలలో ఉండే పల్చని రెస్పిరేటరీ ఎపిథీలియంను, అల్వియోలైలలోని జిగురు పొరల్ని దెబ్బతీయడం వల్ల దగ్గు, జ్వరం, కఫం, ఛాతీనొప్పి వంటి లక్షణాలు కలుగుతాయి. సాధారణంగా జలుబు తర్వాతనే న్యూమోనియా వస్తుంది.

లక్షణాలు: నడన్‌గా చలి, జ్వరం 103-104, ఛాతీనొప్పి, ఆయసం, దగ్గు, చెమటలు, నీరసం, పళ్లు నొప్పులుంటాయి. ఛాతీలో గురగురలు, శ్వాసక్రియ నొప్పి వున్న భాగంలో తక్కువగా వుంటుంది.

కాంప్లికేషన్స్: లింగ్స్, స్పాంటేనియస్ న్యూమోథొరాక్స్, లింగ్ అబ్సెస్, ఫ్లూరా, ఫ్లూరసీ, ఫ్లూరల్ ఎఫ్లూజన్, ఎంపైనూ.
గుండె-మయోకార్డైటిస్, పెరికార్డైటిస్, ఎండోకార్డైటిస్ నర్వస్ సిస్టమ్-మెనింజైటిస్, ఫెరిఫెరల్ న్యూరైటిస్.
గ్యాస్ట్రిక్-అక్యూట్ హెపటైటిస్, విరేచనాలు, పెరిటోనైటిస్. మిటిరిమోరిజమ్. కడుపు కండరాలు వదులుగా ఉండడం.
జాయింట్స్- ఆర్థరైటిస్. ఇవికాకుండా చెవినొప్పి, పరటైటిస్, ఆక్యుట్ నెఫ్రైటిస్ వంటి అనేక కాంప్లికేషన్స్ ఏర్పడతాయి.

స్టఫలోకాకస్ న్యూమోనియా: ఇది పిల్లల్లో, యుక్తవయస్కుల్లో ఎక్కువ. లంగ్ టిస్యూలో ఏదైనా వ్యాధి వున్నప్పుడు, లేదా శరీరంలో ఎక్కడైనా స్టఫలోకాకల్ సెప్టిసేమియా వున్నప్పుడు, మీజిల్స్, ఇన్‌ఫ్లుయెంజి సిస్టిక్ ఫైబ్రోసిస్ వున్న, చర్మంపై చీము గుల్లలు, సయోడెర్మా వున్న పోషకాహారలోపం, డయాబెటిస్, మాక్రోఫేజ్ డిస్‌ఫంక్షన్ వున్నప్పుడు వస్తుంది. వీరిలో బ్రాంకో అల్వియోలార్ డామేజ్ వుంటుంది. మైక్రోఅబ్సెస్ ఏర్పడతాయి. అనేక న్యూమటోసీల్స్ 3 వారాలు నెలలుండి తగ్గిపోయిన తర్వాత సిస్ట్‌లు, పురులెంట్ (చీముపట్టిన) పెరికార్డైటిస్, ఎంఫైమా అబ్సెస్ వంటి కాంప్లికేషన్స్ ఏర్పడతాయి. 4 మిలియన్ మంది ఎఫెక్ట్ అవుతే వారిలో 60,000 మంది చనిపోతారు.

బ్రాంకో న్యూమోనియా: ఊపిరితిత్తుల్లో అక్కడక్కడా మచ్చలుమచ్చలుగా ఇన్ఫెక్షన్ ఉన్నట్లయితే దాన్ని 'బ్రాంకో న్యూమోనియా' అంటారు. ఇది ఒక పక్క లేదా రెండు పక్కలా వుంటుంది. (బ్రాంకియో ట్యూబ్యుల్స్ ఎక్కువగా వ్యాధి గ్రస్తమవుతాయి. ఇది పిల్లల్లో, ముసలివారిలో ఎక్కువ. పోషకాహార లోపం, శుష్కించిపోయి వున్న పిల్లల్లో, రికెట్స్, మీజిల్స్, కోరింత దగ్గుతో బాధపడేవారిలో న్యూమోనియా వస్తుంది.

లక్షణాలు: జ్వరం 103-104 డిగ్రీతో తీవ్రజ్వరం వస్తుంది. జ్వరం ఎక్కువై మధ్యలో తగ్గడం, మళ్లీ రావడం, ఈ విధంగా 3-4 వారాలు ఉంటుంది. దీన్నే సా టూత్ వెరైటీ ఫీవర్ అని అంటారు. వాంతులు, ఫిట్స్, ముక్కు, గొంతునొప్పి, ట్రాకియైటిస్, బ్రాంకైటిస్ ఆయాసం, పొడిదగ్గు, ఛాతీనొప్పి, నీరసం, విరేచనాలు, నిద్రలేమి, డెలీరియం, మగత, కోమా, ఫిట్స్, ఖంగ్‌మని దగ్గడం ఛాతీలో గురగురలు, ఊపిరితిత్తుల వాపు, ఆకలి లేకపోవడం వంటి లక్షణాలుంటాయి.

లోబార్ న్యూమోనియా: దీన్నే న్యూమోనిటిస్, ల్యూకోసైటిక్ అల్వియోలైటిస్, క్రూపస్ న్యూమనైటిస్, ఫెబ్రినస్ లేదా నాన్‌సెగ్మెట్ న్యూమోనియా అంటారు. ఊపిరితిత్తుల్లోని లోబ్ ఎఫెక్ట్ ఆకవడంతో దీన్ని లోబార్ న్యూమోనియా అంటారు. రిలో ఒక లాబ్ వాచి గట్టిపడి శ్వాస నాళాల్లో చిక్కని శ్లేష్మం చేరుతుంది.

లక్షణాలు:



జ్వరంతో నోటిచుట్టు పొక్కులు ఛాతీ కదలికలు తగ్గుతాయి. వాస్కులార్ కంజేషన్

ప్రథమదశ: వీన్నే కంజేషన్ లేదా ఎన్‌గార్జిమెంటు దశ అంటారు. ఉన్నట్టుండి జ్వరం 103 డిగ్రీ నుండి 106 డిగ్రీ వరకు ఉంటుంది. చలి ఆయాసం సంది లక్షణాలు, వ్యాధిగ్రస్తమైన వైపు ఛాతీ కదలికలు తగ్గి, బరువుగా వుండి శ్వాసక్రియ అధికంగా వుంటుంది. ఇన్ఫెక్షన్ సోకిన మొదట 24 గంటలు ఇంట్రాఅల్వియోలాక్ ద్రవం దాంట్లో బాకీరియా ఎక్కువగా వుంటుంది.

రెండవదశ: దీన్నే రెడ్ హెపటైజేషన్ దశ అంటారు. ఛాతీనొప్పి తక్కువగా వుంటుంది. దగ్గు, వుంటుంది. ఈ దశ 2వ రోజు నుండి 5వ రోజు వరకు ఉంటుంది. కఫం చిక్కగా, తుప్పులాగా వుంటుంది.

మూడవదశ: దీన్నే 'గ్రే హెపటైజేషన్ దశ అంటారు. ఇవి 5వ రోజు నుంచి 7వ రోజు వరకు ఉంటుంది. ఎర్రరక్త కణాలు విచ్ఛిన్నమవుతాయి. నాడి వేగంగా వుంటుంది. అల్వియోలైలో శ్లేష్మం చేతి ఇబ్బందిగా వుంటుంది.

నాల్గవదశ: దీన్నే రిసల్యూషన్ దశ అంటారు. ఇది 8వ రోజు నుండి 12వ రోజు వరకు వుంటుంది. జ్వరం, పల్స్ తగ్గుతుంది. ఇది 3 వారాల దాకా వుంటుంది. అధిక చెమటలు, నీరసం వుంటుంది.

వ్యాధి నిర్ధారణ టెస్ట్: రక్తం, గళ్లపరీక్ష, ఎక్స్‌రే, సెన్సివిటిటెస్ట్ బ్రాంకోస్కోపీ, సిటిస్కాన్, రక్తం, గళ్లకల్చర్, పల్స్ ఆక్సియెట్రీ.

కాంప్లికేషన్స్: సెప్సిస్, లివర్ కిడ్నీ, హార్ట్, బ్రెయిన్ ప్రాబ్లమ్స్, న్యూమోథొరాక్స్, లంగ్ అబ్సెస్, అక్యూట్ న్యూరైటిస్, ఫ్లూరసీ, ఎంఫైమా, ఫ్లూరల్ ఎఫ్యూజన్, వీనస్ త్రాంబోసిస్, పెరిటోనైటిస్, ఎండోకార్డైటిస్ వంటి అనేక కాంప్లికేషన్స్ ఏర్పడతాయి.

జాగ్రత్తలు-చికిత్స:

☛ వ్యాధినిరోధక శక్తి తక్కువగా వున్నవారిలో ఎక్కువగా న్యూమోనియా వస్తుంది కాబట్టి మంచి పోషకాహారం, విశ్రాంతి అవసరం.

☛ వాతావరణంలో మార్పులు ఏర్పడినపుడు, చల్లగాలికి, వర్షానికి ఎక్కువగా తడవకుండా చూసుకోవాలి. ఇన్ఫెక్షన్ తీవ్రతని తగ్గించుకోవాలి.

☛ జలుబు వచ్చినపుడు ఆవిరిపట్టడం, జలుబు తీవ్రతను తగ్గించుకోవడం మంచిది.

☛ పిల్లలు డొక్కలెగరేయడం, ముక్కుపుటాలు అదిరినట్టుండడం, ఛాతీలో గురగుర శబ్దాలున్నట్లయితే న్యూమోనియాగా అనుమానించి వెంటనే డాక్టర్ని సంప్రదించాలి.

☛ బ్రీతింగ్ ఎక్సర్‌సైజ్‌లు, ప్రాణాయమం చేయడం మంచిది.

☛ జలుబు, దగ్గు, కఫం వచ్చిన ప్రతిసెరి అది న్యూమోనియాకి దారితీయకపోవచ్చు.

కానీ సరైన సమయంలో చలితో కూడిన జ్వరం, దగ్గు, కఫంతో ఛాతీనొప్పి వచ్చిందంటే న్యూమోనియాగా గుర్తించి, ఏ రకం ఇన్ఫెక్షన్ వల్ల వచ్చిందోనిరారించి ఆంటిబయాటిక్స్ వాడాల్సి వుంటుంది. వేడిగా పాలు, గంజి వంటి ద్రవపదార్థాలు తీసుకోవాలి. ఇడ్లీ, బార్లీ, బ్రెడ్‌వంటివి తీసుకోవచ్చు.

☛ న్యూమోనియా వచ్చిన తర్వాత రక్తహీనత లేకుండా చూసుకోవాలి.
ఇది మళీమళ్లీ వచ్చే అవకాశముంది.

☛ సరిపడని వాటికి, ఎలర్జీ వున్నవారు దూరంగా వుండాలి. వాక్సిన్స్ వేయించుకోవడం మంచిది. చేతులు పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత అవసరం. ❐

గత అనుభవాలే విజయ ప్రేరణ



మన విజయాలకి కీలకం మన ఇమేజి. ఇమేజి అంటే వ్యక్తిత్వం అన్నమాట. లోగడ మీరు పొందిన విజయాలు, మీరు పొందబోయే విజయాలకు దోహదం చేస్తాయి. గత వైభవమే మీ భావిజీవిత సంరంభానికి పునాది. గత అనుభవాలను ఉపయోగించి మీరు చేసే పనులలో విజయాలని సాధించాలి. అవి మీకు ఇన్స్పిరేషన్ ఇస్తాయి. అంతేగాని మీరు గతంలో పొందిన అపజయాలను మీరు చేసిన తప్పులను గుర్తు తెచ్చుకుంటే మీరు ఆదిలోనే ఆగిపోతారు. మనం తప్పక మారుతాం. మారగలం, మారడానికి ప్రయత్నం చేద్దాం. మారడం ఏమీ కష్టమయిన పనికాదు. మార్పు మనకో గొప్ప ఎసెట్. మనం ప్రపంచంలోకి వచ్చింది జీవితంలో విజయాలు సాధించడానికి గాని అపజయం పొందడానికి మాత్రం కాదు. మన జీవిత లక్ష్యం కేవలం జీవించడం కాదు. ఆనందమయ జీవితాన్ని గడపడం. ఇది ప్రతీవారు కోరుకునేదే. మనం మనలను గురించి అసహ్యించుకునేటప్పుడు గాని ఈ రకమైన భావన కలిగితే మన మీద మనకి అసహ్యం కలగదు. అంతేకాదు మన కర్తవ్యం మనకి గుర్తుకు వస్తుంది. మనలోని నెగెటివ్ ఆలోచనలు పటాపంచలయిపోతాయి.

నేనెవరిని అని ప్రశ్నించుకోండి:

గతంలో మీరు అపజయం పొందితే ఇప్పుడు కూడా అపజయం పొందాలనే లేదు కదా. మీరు జీవితంలో ఫెయిల్యూర్ అనే భావన మీకు కలుగకూడదు. మీరు జీవితంలో విజయం సాధిస్తారు. నాకు ఆ నమ్మకం ఉంది. నా నమ్మకం నన్ను మోసం చేయదు. తప్పులు చేయాలి వాటిని సరిదిద్దుకోవాలి. అదే జీవిత విజయ రహస్యం. ఏదో ఒకటి చేస్తేనే కదా తప్పో ఒప్పో తేలేది. ఏమీ చేయకుండా ఉంటే ఏమీ కాదు.

మీరెవరు? ఆత్మవిశ్వాసం కలవారా? ఆత్మవిశ్వాసం లేనివారా? లేక ఉండీ లేనివారా? అవును మీలో ఉన్న అంతరంగంలోని అద్దాన్ని అడిగి చూడండి. అది మీకు అబద్ధం చెప్పదు. ఉన్నది ఉన్నట్లుగానే చెబుతుంది. నిజానికి మీరు ఆత్మవిశ్వాసానికి, మనోవైకల్యానికి కూడా ప్రతీకలు. మీలో రెండూ ఉన్నాయి. మీ గురించి మీకే ఎక్స్‌రేలో వలె క్షుణ్ణంగా తెలియాలంటే మీలో ఉన్న అద్దంలోకి చూడండి. మీ నిజస్వరూపం మీకు కనబడుతుంది.

మీ లోపాలను గోరంత వాటిని కొండంత చేసుకోకండి. అది మీకే మంచిది కాదు. మీలోని మంచిని గుర్తించండి. మీ ప్రాముఖ్యతని మీరు గుర్తించండి. యదార్థాన్ని విస్మరించకండి. మిమ్మల్ని మీరు గౌరవించుకోండి. మీ ఆశయాలను ఆదరించుకోండి. ఆచరించండి. ఆనందించండి. సత్ఫలితాలను పొందండి. మీ బాధ్యతలను అవి ఎటువంటివైనా సరే విస్మరించకండి. ప్రతీ చిన్న విషయానికి బాధపడకండి.

మీ భావాలను, ఉద్దేశ్యాలను గౌరవించుకోండి. మీలోని వ్యతిరేక భావాలను పారద్రోలండి. మీకు ఉపకారం చేయని, అపకారం చేసే ఆలోచనలను దరికి రానివ్వకండి. మీ నెగెటివ్ భావాలను ఆహ్వానించకండి. అవి మీకు మేలుకన్నా కీడు ఎక్కువ చేస్తాయి. మీ ఆత్మఘోషను వినండి. ❐

ఇలా వండుదాం

విటమిన్లు, ఖనిజాలు ఇవన్నీ మనం వండుకునే కూరగాయల్లో ఉంటాయి సరే, అయితే అవి వండే వరకు ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది అవే ఇవి-

❂ కూరగాయల్ని శుభ్రంగా కడగాలి. అవకాశం ఉంటే ఫ్రిజ్‌లో లేదా తడిబట్టని కప్పి ఉంచాలి. ఇలా చేయటం వల్ల తరుగుతున్నపుడు విటమిన్లు కోల్పోయే అవకాశం ఉండదు. కూరగాయలు బాగా ముదురువి అయితే తప్ప వాటి తోలు తీయకూడదు. వేర్లకు కాచే కూరగాయల్లో చాలావరకు ఖనిజాలు వాటి తోలుకిందే ఉంటాయి. తోలు తీయటం వలన వీటిని కోల్పోవలసి వస్తుంది.

❂ కూరగాయల్లో ఉండే పోషక విలువలు, రుచి పోకుండా ఉండాలంటే వాటిని నానబెట్టకూడదు.


❂ ఒకవేళ కూరగాయల్ని వండేందుకు కొన్ని గంటల ముందే కోసుకుని సిద్ధం చేసుకుని ఉంటే వాటిని ప్లాస్టిక్ బ్యాగులో వేసి, ఫ్రిజ్‌లో ఉంచాలి.

❂ బంగాళదుంపలు చితిపిచేసే వంటలకోసం దుంపల్ని, సాస్‌కోసం యాపిల్స్‌ని ఉడికించాలంటే వాటిని తోలుతో సహా ఉడికించాలి.

❂ ఆహారం తయారు చేస్తున్నపుడు ముందు నుంచి తక్కువ సెగతో వండకూడదు. ఇలాచేయటం వల్ల విటమిన్లు పోతాయి. వండేటపుడు త్వరగా వేడి అందేలా చూడాలి. తక్కువ సమయంలో ఉడకటం మంచిది, ఎంత తక్కువ నీరు వాడగలిగితే అంత తక్కువగా వాడాలి. ❐



ముత్యాల ముగ్గు



టి.యమ్.దమయంతి
సనత్‌నగర
హైదరాబాద్

22 చుక్కలు
2 వరకు
సరిచుక్క






ఇందుసాయి,
సూళ్లూరుపేట
నెల్లూరు జిల్లా
13 చుక్కలు 7 వరకు
మధ్యచుక్క





పాపగారి లక్ష్మీప్రసన్న
నర్సాపూర్, మెదక్ జిల్లా
19 చుక్కలు
మధ్య చుక్క
10 వచ్చేవరకు




సాయిజయంతిరెడ్డి,
శ్రీపురం
వాకాడు మండలం
నెల్లూరు జిల్లా
15 చుక్కలు
3 వరుసలు
3 వచ్చేవరకు
సరిచుక్క

25వ పాశురం

ఒరుత్తి మగనాయ్ ప్పిఱన్దు ఓరిరవిల్
ఒరుత్తి మగనాయ్ ఒళిత్తు వళర
తరిక్కి లానాగి, త్తాన్ తీజ్గనినైన్ద
కరుత్తై పిళైపిత్తు, కజ్గన్ వయిఱ్జల్
నెరుప్పెన్న నిన్ఱ నెడుమాలే! ఉన్నై
అరుత్తిత్తువన్దోం, పఱై తరుదియాగిల్
తిరుత్తిక్క శెల్వముం శేవగముంయామ్పాడి
వరుత్తముం తీర్న్దు మగిఙ్ న్దేలో రెమ్బావాయ్!

ఇరవై ఐదవ పాట

ఒకామె (దేవకీ) గర్భాన జన్మించి నీవు నాడే,



తిరుప్పావై

ఒకామె(యశోద)వడిచేరి మురిపించినావు
గోపెమ్మ ఒడిలోన గోప్యముగ ఒదిగి
ముద్దుముద్దుగ దినదినము
పెరుగుచుండ
దుష్టకంసుడు పంప దూతలొచ్చి
నీచేత చచ్చె, కంసుని కడుపు కాలునట్లు,
శ్రీలక్ష్మి మెచ్చిన శౌర్య సంపద నీవు
ఆశ్రితుల రక్షించ అవతరించితివి
నీ దివ్యనామములు పాడిపాడి
సేదతీర నిన్ను సేవించ వచ్చితిమి
అలుపు తీరమమ్మ ఆదుకోనాథా!

నేడు నోచిన మానోము పంట పండ.

భావం: కృష్ణుడు దేవకి కుమారుడై పుట్టి అదేరాత్రి యశోదకు బిడ్డడై పెరిగినాడు. కంసుడు చెడు ఆలోచనతో నీకు కీడు తలపెట్టగా అతని ఆలోచనను వ్యర్థము చేసిన, నిన్ను ఆశ్రయించిన వానికి మేలు చేయువాడా నిన్ను కోరటానికి వచ్చినాము. 'పఱ'యను వాయిద్యమును మాకు ఇమ్ము. లక్ష్మీదేవికి పొందిన ఐశ్వర్యము. చరిత్ర పాటలుగా గానము చేసి శ్రమను తీర్చుకొని ఆనందిస్తున్నాము.

ఫలం: సత్ సంతాన ప్రాప్తి. ❐

లవర్స్‌కు మంచి ట్రీట్



న్యూఫొటో షూట్: దీక్షాపంత్



రామ్ ఎంటర్‌టైనర్స్ పతాకంపై తరుణ్, ఓనియా హీరో హీరోయిన్లుగా రూపొందుతున్న చిత్రం 'ఇది నా లవ్‌స్టోరీ'.. రమేష్‌గోపీ సంగీతం, ఎస్‌వి ప్రకాష్ నిర్మాత.. హీరో తరుణ్ పుట్టినరోజు సందర్భంగా, హీరో తరుణ్ ఈసినిమా ట్రైలర్‌ను సోమవారం విడుదల చేశారు.. నిర్మాత ప్రకాష్ మాట్లాడుతూ, హీరో తరుణ్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. సినిమా బాగా వచ్చిందని, ఫిబ్రవరి 14న సినిమాను విడుదల చేస్తున్నా మన్నారు. సంగీత దర్శకుడు శ్రీనాథ్ విజయ్ మాట్లాడుతూ, తెలుగులో ఇది తొలి చిత్రమన్నారు. సినిమాకు మంచి సంగీతం, రీ రికార్డింగ్ బాగా కుదిరిం దన్నారు. .దర్శకుడు మాట్లాడుతూ, తరుణ్ పుట్టినరోజు సందర్భంగా ఆయన చేతులమీదుగా ట్రైలర్‌ను విడుదల చేయటం ఆనందంగా ఉందన్నారు.. మనసున్న మనుషులందరికీ ఫిబ్రవరి 14న విడుదలయే ఈచిత్రం బాగా నచ్చుతుందన్నారు.. తరుణ్ గత చిత్రాల కంటే పెద్ద హిట్ అవుతుందన్న నమ్మకం ఉందన్నారు. తెలుగు సినిమాల్లో ఇదొక డిఫరెంట్ లవ్‌స్టోరీ అన్నారు.. లవర్స్‌కు మంచి ట్రీట్ అవుతుందని గర్వంగా చెప్పగలనని అన్నారు.. గోపి, హీరో తరుణ్ మాట్లాడారు.





భాగమతి అడ్డా

ఎవ్వడు పడితే వాడు రావటానికి ఎపుడు పడితే అపుడు పోవటానికి ఇదేమన్నా పశువుల గొడ్డా.భాగమతి అడ్డా.. లెక్కలు తేలాలి.. ఒక్కడ్ని పోన్నివ్వను.. అంటూ అనుష్క భాగమతి ట్రైలర్‌లో చెప్పిన హై పిచ్ డైలాగ్స్ సోషల్ మీడియాలో హాల్‌చల్ చేస్తున్నాయి..బాహుబలి చిత్రంలో ప్రపంచ వ్యాప్తంగా అభిమానుల్ని సంపాదించుకున్న అనుష్క నటించిన తాజా తెలుగు చిత్రం భాగమతి.. అరుంధతి, రుద్రమదేవి, బాహుబలి వంటి చిత్రాల్లో అనుష్క నటించిన తీరు అందరినీ అబ్బురపరచింది.. ఇదే తరహాలో భాగమతిగా అనుష్క తన ఫెర్ఫామెన్స్‌తో మెస్మరైజ్ చేయనుందని ట్రైలర్‌తో రుజువైంది.. ట్రైలర్ రిలీజైన కొద్దిగంటల్లోనే సోషల్ మీడియాలో హాల్‌చల్ చేస్తోంది. అనుష్క నటన, దర్శకుడు అశోక్ టేకింగ్, మధి కెమెరా వర్క్..అ బ్బురపరిచే రవీందర్ ఆర్ట్ వర్క్, ,తమన్ రీ రికార్డింగ్., యువి క్రియేషన్స్ నిర్మాణాత్మక విలువలు హైస్టాండర్డ్స్‌లో ఉన్నాయి.. అనుష్క గెటప్ అందరినీ ఆశ్చర్యపరిచంది.. ఎపుడెప్పుడు ఈసినిమా చూద్దామా అన్నంతగా క్రేజ్ సంపాదించుకుందీ ట్రైలర్.. ఈ క్రేజ్‌ను దృష్టిలోపెట్టుకుని గణతంత్ర దినోత్సవ కానుకగా జనవరి26న భాగమతి చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నట్టు నిర్మాతలు ప్రమోద్, వంశీ తెలిపారు.

భాగ్యనగరంలో 'సాహో'



ప్రభాస్ నటిస్తున్న భారీ బడ్జెట్ చిత్రం సాహో.. ముందుగా యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణ కోసం దుబాయిలోని , బుర్జ్ ఖలీఫా వద్ద చిత్రీకరణ జరపాలని చేసిన సంగతి తెలిసిందే.. కానీ అనుమతికి ఆలస్యమవుతున్న కారణంగా ఆ షెడ్యూల్‌ను పక్కనబెట్టి హైదరాబాద్ షెడ్యూల్‌కు సిద్ధమైంది టీం.. ఈ షెడ్యూల్ నేటి నుంచి మొదలు కానుంది. ప్రభాస్‌తోపాటు ముఖ్యతారాగణమంతా ఈషెడ్యూల్‌లో పాల్గొనున్నారు.. ఈనెలాఖరు వరకు ఈ షెడ్యూల్ జరుగుతుంది.. శ్రద్ధాకపూర హీరోయిన్‌గా నటిస్తున్నఈ చిత్రానికి బాలవుడ్ త్రయం శంకర్, ఈషాన్, లోయ్‌లు సంగీతం అందిస్తున్నారు.. సుజీత్ దర్శకత్వంలో యువి క్రియేషన్స్ బ్యానర్ నిర్మిస్తున్న ఈచిత్రాన్ని తెలుగుతోపాటు తమిళం, హిందీ భాషల్లో ఒకేసారి రూపొందిస్తున్నారు.

కల్యాణ్‌రామ్ మూవీ నా నువ్వే..



నందమూరి కళ్యాణ్‌రామ్ హీరోగా, ప్రఖ్యాత యాడ్ ఫిలిం మేకర్ జయేంద్ర దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రంలో అందాల భామ తమన్నా హీరోయిన్‌గా నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈచిత్రానికి 'నా నువ్వే' అనే టైటిల్‌ను సోమవారం చిత్రం యూనిట్ అధికారికంగా ప్రకటించింది.. కూల్ బ్రీజ్ సినిమాస్ నిర్మాణంలో, ఈస్ట్‌కోస్ట్ ప్రొడక్షన్స్ సమర్పణలో ఈచిత్రం షూటింగ్ జరుపుకుంటోంది.. ప్రఖ్యాత కెమెరామెన్ పిసి శ్రీరామ్ ఈచిత్రానికి అద్భుతమైన ఛాయాగ్రహణం అందిస్తున్నారు. ఒక టోటల్ ప్రెష్‌లుక్‌లో నందమూరి కళ్యాణ్‌రామ్ ఈచిత్రంలో కన్పిస్తారు.. ఈచిత్రానికి అవార్డు విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ షరెత్ సంగీతం అందిస్తున్నారు. జనవరి నెలాఖరుకి దాదాపుగా షూటింగ్ పూర్తవుతుందని, ఈచిత్రానికి నా నువ్వే అనే టైటిల్ చాలాఆప్ట్‌గా ఉంటుందన్నారు. ఒక నూతన కాన్సెప్ట్‌తో ప్రెష్ లుక్‌తో ఈచిత్రాన్ని దర్శకుడు జయేంద్ర తీర్చిదిద్దు తున్నారని తెలిపారు. కళ్యాణ్‌రామ్, తమన్నా కాంబినేషన్ ఈచిత్రానికే హైలైట్‌గా నిలుస్తుందని నిర్మాతల్లో ఒకరైన కిరణ్ ముప్పవరపు తెలిపారు. కార్యక్రమంలో సమర్పకులు మహేష్ కోనేరు తదితరులు మాట్లాడారు.

ఆచారి అమెరికా యాత్ర..



హీరో విష్ణు మంచు , దర్శకుడు జి.నాగేశ్వరరెడ్డిల కలయికలో వస్తున్న చిత్రం ఆచారి ఆమెరికా యాత్ర . విష్ణు సరసన ప్రజ్ఞజైస్వాల్ హీరో యిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రంలో బ్రహ్మానందం కీలకపాత్ర పోషిస్తున్నారు. ఈచిత్రాన్ని ఈనెల 26న విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. లమెరికా, మలేసియా , హైదరాబాద్ ప్రాంతాల్లో షూటింగ్ జరుపుకున్న ఈచిత్రాన్ని కీర్తిచౌదరి, కిట్టు పద్మజ పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మించగా, ఎంఎల్ కమార్ చౌదరి సమర్పిస్తున్నారు. ఎస్‌ఎస్ థమన్ ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు.. తనికెళ్ల భరణి, కోటి శ్రీనివాసరావు, పోసాని, పృధ్వీ, ప్రవీణ్, విద్యుల్లేఖ రామన్, ప్రభాస్ శ్రీను, ప్రదీప రానా, ఠాకూర్ అనూప్ సింగ్, సురేఖవాణి ప్రధాన తారాగణం.

నిఖిల్ సరసన బన్నీ భామ

వరుస విజయాలతో దూసుకుపోతున్న యంగ్ హీరో నిఖిల్ ప్రస్తుతం 'కిరిక్ పార్టీ' అనే సినిమాలో నటిస్తున్నారు.. కన్నడ సూపర్‌హిట్ సినిమా కిరిక్ పార్టీకి ఇది రీమేక్.. ఇది కాకుండా ఈనెల 19న ఆయన మరొక కొత్తసినిమాను లాంచ్ చేయనున్నా రు.. అది కూడ రీమేక్ కావటం విశేషం.. తమిళ హిట్ చిత్రం కనితన్ దీనికి మాతృక.. సినీవర్గాల్లో విన్పిస్తున్న కథనం ప్రకారం ఈచిత్రంలో నిఖిల్ సరసన యంగ్ బ్యూటీ , అల్లు అర్జున్‌తో ఇద్దర మ్మాయిలు,సరైనోడు వంటి సినిమాల్లో నటించి గుర్తింపు తెచ్చుకున్న కేథరిన్ థ్రెస్సా హీరోయిన్‌గా నటించే అవకాశ ముందని తెలుస్తోంది.. అయితే అధికారికరంగా ఏవిధమైన ప్రకటన వెలువడలేదు. అప్పటి వరకు వేచిచూడాల్సిందే. మరి.



'జువ్వ' మోషన్ పోస్టర్

రంజిత్, పాలక్ లల్వానీ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం 'జువ్వ'.. దిక్కులు చూడకు రామయ్య ఫేం త్రికోటి పేట దర్శకత్వం వహిస్తున్నారు. ఎన్‌వి రమణ సమర్ప ణలో సొమ్మి ఫిలింస్ ప్రై. డాక్టర్ భరత్ సోమి నిర్మిస్తున్నారు. ఎంఎం కీరవాణి సంగీతం సమకూర్చారు.ఈసినిమా రామాన యుడు స్టూడియోలో దర్శకుడు రాజమౌళి అండ్ ఫ్యామిలీ , నిర్మాత దిల్‌రాజు, వైకాపా నేత బొత్స సత్యనారాయణ చేతులమీదుగా ఇటీవల ప్రారంభమైంది.. ఇప్పటికేషూటింగ్ పూర్తి చేసుకుంది.. హైదరాబాద్‌లో కొన్ని సన్నివేశాలు, వైజాగ్‌లో ఒక పాట, మరికొన్నిసన్నివేశాలు చిత్రీకరించారు. అలాగే మలేసియాలో రెండు పాటలు, బెంగళూరులో కారు ఛేజింగ్ సన్నివేశాలు షూట్ చేశారు. అతి త్వరలోనే మెగాస్టార్ చిరంజీవి చేతులమీదుగా ఫస్ట్‌లుక్, పోస్టర్, టీజర్‌ను రిలీజ్ చేయనున్నట్టు యూనిట్ చెప్పింది.. అలాగే ఇదే నెల మూడోవారంలో ఆడియోను, ఫిబ్రవరిలో సినిమాను రిలీజ్ చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.. పోసాని, ఆలీ, సప్తగిరి, మురళీశర్మ, రఘుబాబు, ప్రభాకర్, విజయ్ చందర్, ఆనంద్, ఐనాక్స్ వెంకట్, సింగ్‌సాంగ్ సూర్య, ప్రధాన తారాగణం.

రాజశేఖర్ కూతురు ఎంట్రీ!



సీనియర్ హీరో రాజశేఖర్.. మాజీ హీరోయిన్ జీవితల కుమార్తె శివాని సినిమా ఎంట్రీ ఖాయమని ముందే తెలిసిపోయింది.. అమ్మడు సిని మాల్లో సత్తా చాటేందుకు ఫిక్స్ అవ్వగా.. ఇందుకు తల్లిదండ్రుల నుంచి సపోర్ట్ లభించింది.. రీసెంట్‌గా న్యూఇయర్ పార్టీ పెట్టి ప్రముఖులను ఆహ్వానించి మరీ ఏర్పాట్లను తుది దశకు చేర్చినట్టు చెప్పా రట రాజశేఖర్.. మెగాస్టార్ చిరంజీవి కూడ ఈ పార్టీకి వచ్చి శివానిని ఆశీర్వ దించిన సంగతి తెలిసిందే.. అయితే శివానీ ఎంట్రీ ఇవ్వబోయే సినిమా ఏదనే విషయంపై ఇపుడు క్లారిటీ వస్తోంది.. బాలీవుడ్ మూవీ 2 స్టేట్స్‌ను తెలుగులో రీమేక్ చేయనుండగా, ఏడాదిగా మంచి ప్రాజెక్టు కోసం ఎదురుచూస్తున్న రాజశేఖర్ టీం.. ఈ ప్రాజెకక్టుకు ఒప్పుకున్నారని, ఇప్పటికే శివానితో కూడ అగ్రిమెంట్స్ పూర్తయ్యాయని టాక్.. బాలీవుడ్ మూవీని తెలుగు ఆడియెన్స్‌కు తగ్గట్టుగా మార్చగా,, తెలుగు వెర్షన్‌లో హీరో తెలుగు అబ్బాయిగా కన్పించనున్నారట.. హీరోయిన్ శివాని నార్త్ ఇండియన్ భాగమగా కన్పించనుందని తెలుస్తోంది..



అందం చూడతరమా

మజ్ను సినిమాతో బాలీవుడ్‌కి ఎంట్రీ ఇచ్చిన హీరయిన్ అను ఇమ్మాన్యుయేల్. ప్రస్తుతం ఈ పేరు సౌత్‌లో మార్మోగి పోతోంది.. మొన్నటి వరకు చిన్న హీరో లతో నటించిన ఈ బ్యూటీ ఇపుడు పవన్‌కల్యాణ్ తో తెరపై కన్పించ నుంది.. ఎప్పుడైతే అమ్మడు అజ్ఞాతవాసి సినిమాకు సెలక్ట్ అయ్యిందో అప్పటి నుంచి అందరి చూపు ఆమె వైపు మళ్లిం ది.. ప్రస్తుతం మరో మంచి ఆఫర్స్‌ను కూడ అందుకుంటోంది.. అయితే అజ్ఞాతవాసి షూటింగ్‌లో పాల్గొన్నప్పటి నుంచి అను అను చాలా మారిపోయిం దని అంటున్నారు. అందంలో చాలా మార్పులని చేసిందని, అంటున్నారు. రీసెంట్‌గా కెమెరాలకే ఇచ్చిన కొన్ని స్టిల్స్ కూడ కుర్రాళ్ల మతిని పోగొట్టేస్తు న్నాయని అంటున్నారు.

రూ.100లోపు షేర్లు 10% పెరుగుదల

ముంబై, జనవరి 8: స్టాక్ మార్కెట్లలో బిఎస్ఇలో ఎగ్రూప్‌షేర్లలో రూ.100కు తక్కువ ఉన్న11 కంపెనీల షేర్లు 10శాతం సోమవారం పెరిగాయి. ఐడిఎఫ్‌సి బ్యాంకుషేర్లు 11.58శాతంపెరిగి రూ.65కు చేరింది. అంతకుముందు 8.76వద్ద సెటిల్ అయి 63.35గా నిలిచింది. ఇక మార్‌కసన్స్‌ఫార్మా ఆరుశాతం పెరిగి రూ.44.35కు చేరితే హెచ్‌సిఎల్ ఇన్ఫోసిస్టమ్స్ 5.71శాతం పెరిగి రూ.62.95వద్ద నిలిచాయి. వీడియోకాన్ ఇండస్ట్రీస్ 4.8 శాతం పెరిగి రూ.26వద్ద నిలిస్తే రిలయన్స్ పవర్ 4.52 శాతం పెరిగి రూ.61.3 రూపాయలకు చేరింది. సిజి పవర్ ఇండస్ట్రియల్ సొల్యూషన్స్ 3.7శాతం పెరిగి రూ.96.3లకు చేరింది. రిలయన్స్ నేవల్ అండ్ ఇంజినీరింగ్ 3.58శాతం పెరిగి 59.25కు చేరింది. జిఎంఆర్ ఇన్‌ఫ్రా 3.53శాతం పెరిగి రూ.22కి చేరింది. ఐడిఎఫ్‌సి3.34శాతం పెరిగి రూ.66.55 కి చేరింది. హిందూస్థాన్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ 3.34శాతంపెరిగి రూ.43.3కి చేరింది. సౌత్ ఇండియన్ బ్యాంకు 2.89శాతం పెరిగి రూ.33.85కి చేరినట్లు సెన్సెక్స్ గణాంకాలు చెపుతున్నాయి. ఇన్వెస్టర్లకు కార్పొరేట్ ఆర్థికఫలితాల సెంటిమెంట్‌బలంగా ఉంది. అక్టోబరు, డిసెంబరు త్రైమాసికంలో ఆర్థికరంగ కంపెనీలు, ఐటి కంపెనీల ఫలితాలపైనే ఎక్కువ ఇన్వెస్టర్లు గురిపెట్టారు. ఇక పారిశ్రామిక ఉత్పత్తి, ద్రవ్యోల్బణ గణాంకాలు కూడా కీలకం అవుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లధోరణులు, ముడిచమురు ధరలు విదేశీ నిధుల రాక దిశానిర్దేశం, డాలరుతో రూపాయి మారకం విలువలు వంటివి ఎక్కువ ప్రభావితం



చేస్తాయని అంచనా. టిసిఎస్, ఇన్ఫోసిస్‌లతోపాటు బజాజ్ కార్పొరేషన్, ఇండస్ ఇండ్‌బ్యాంకులు తమ మూడోత్రైమాసిక ఫలితాలను వెల్లడించనున్నాయి. సోమవారం ఎక్కువగా పెకరిగిన సూచీల్లో చూస్తే ఎన్ఎస్ఇ నిఫ్టీ నెక్స్ట్ 50, నిఫ్టీ మిడ్‌క్యాప్50, నిఫ్టీ మిడ్100 ఫ్రీ, నిఫ్టీఎస్ఎం100ఫ్రీ, నిఫ్టీ 100, నిఫ్టీ 200, నిఫ్టీ 500 సూచీలు 0.6శాతంనుంచి 1.5శాతానికి పెరిగాయి. ఇండియా విక్స్ అంటే అనిశ్చిత గేజింగ్ సూచి 5.43శాతం పెరిగింది. దీనితో మొత్తం 11 కంపెనీల షేర్లురూ.100కు లోపు ఉన్న కంపెనీలు సోమవారం ట్రేడింగ్‌లో 10 శాతానికిపైగా పెరిగినట్లునిపుణులు అంచనా వేసారు.

పాకిస్థాన్ చక్కెర దిగుమతి కట్టడికి సుంకం పెంపు!

న్యూఢిల్లీ, జనవరి 8: పాకిస్థాన్ నుంచి వచ్చే కారుచౌక చక్కెర దిగుమతిని కట్టడిచేసేందుకుగాను చక్కెర దిగుమతులపై సుంకం పెంచేందుకు ప్రభుత్వం హామీ ఇచ్చింది. ప్రస్తుతం 50శాతం నడుస్తున్న ఈ సుంకం మరింతగాపెంచితే దేశీయచక్కెర ధరలకు స్థిరత్వం కలుగుతుందని చక్కెర మిల్లుల సంఘం (ఇస్మా) వెల్లడించింది. పాకిస్తాన్ తన మిగులు చక్కెరను ఎగుమతిచేసేందుకు అనువుగా లేదు. సబ్సిడీని పెంచాలని కూడా చూస్తోంది. సింధ్ ప్రాంతంలో ఇప్పటికే సబ్సిడీ ఇస్తోంది. దీనివల్ల చౌక ధరలకే భారత్‌కు పాకిస్థాన్‌చక్కెర వస్తోంది. జాతీయ సహకార చక్కెర ఫ్యాక్టరీల సమాఖ్య, భారతీయ చక్కెర మిల్లుల సంఘం ప్రతినిధులతో ఆహార మంత్రిత్వశాఖ అధికారులు సమావేశం నిర్వహించారు. 2017-18 చక్కెరసీజన్‌లో 40 లక్షల టన్నులుగా ఉంటుందని అంచనా. ఎగుమతిసుంకంలో తగ్గింపు ఏమంతగా లాభదాయకంగా ఉండదని అంచనా. ఇస్మా తన వరకూ వచ్చేసీజన్‌లో చక్కెర ఉత్పత్తి 251 లక్షల టన్నులుగా అంచనావేసింది. 2017-18లో 203 లక్షల టన్నులుగా ఉంది. చక్కెర ఉత్పత్తిపై 2018-19లో అనిశ్చిత వాతావరణం ఉన్నట్లుమిల్లర్లు మిల్లర్లు సైతం అంగీకరిస్తున్నారు. ఇప్పటివరకూ 10-15శాతం చెరకుకూడా దిగుబడికి రాలేదని చక్కెరమిల్లుల సంఘం వెల్లడించింది. ఇక 2018 జూలై నుంచి మాత్రం మంచి వాతా



పశ్చిమ, దక్షిణ రాష్ట్రాల్లో మంచి రుతుపవనాలు ఉన్నప్పటికీ వచ్చేసీజన్ ఉత్పత్తి ఎంత ఉంటుందని ఇపుడిపుడే చెప్పలేమని అన్నారు. జూన్ నుంచి సెప్టెంబరు వరకూ రుతుపవనాలు ప్రతికూలం అయితే చక్కెర ఉత్పత్తి భారీగా దెబ్బతింటుంది. వరణం ఉంటుందని, 2018-19 ఉత్పత్తిపరంగా చెప్పగలమని ఇపుడిపుడే చెప్పలేమని ఇస్మా వెల్లడించింది. అయితే ఆహార మంత్రిత్వశాఖ అధికారులు మాత్రం వచ్చేసీజన్‌లో మిగులు చక్కెర ఉత్పత్తి ఉంటుందని, సార్క్‌దేశాలకు మిగులు చక్కెరను ఎగుమతిచేయడం జరుగుతుందని అధికారులు చెపుతున్నారు. ఇప్పటినుంచే ప్రభుత్వంతో సంప్రదింపులు, చర్చలు జరిపి మిగులు చక్కెర ఉంటే ఎగుమతి రాయితీలు మరింతగా ప్రోత్సహిస్తే సార్క్‌దేశాలకు ఎగుమతి సాధ్యం అవుతుందని అంచనా. ఈ ఏడాది నవంబరు నాటికి మిగులు చక్కెర సమస్య ఓ కొలిక్కి వస్తుందని ఇస్మా అంచనావేసింది. ఇక దిగుమతులను పూర్తిస్థాయిలో కట్టడిచేస్తే దేశీయ మార్కెట్‌లో చక్కెర ధరలు చుక్కలనంటుతాయని అంచనా. మిల్లర్లు సిండికేట్‌గా మారి అటు డీలర్లు, వ్యాపారులు కూడా కుమ్మక్కయి ధరలు పెంచుతారని అంచనా. ఇప్పటికే కిలో 39రూపాయల నుంచి 40 రూపాయల వరకూ విక్రయిస్తున్న ఈ చక్కెర గ్రేడింగ్ చక్కెర అయితే కిలో 50 రూపాయలు ధరలు కూడా పలుకుతున్నాయి. దేశీయ మార్కెట్‌ను కూడా ఆహారమంత్రిత్వశాఖ కట్టడిచేయాల్సిన అవసరం ఎంతో ఉందని వినియోగదారులు ఆక్రోశిస్తున్నారు. ప్రభుత్వం ఎగుమతి దిగుమతులతోపాటు మార్కెట్ వాతావరణాన్ని కూడా పరిగణనలోకి తీసుకుని చర్యలు చేపట్టాలని చూస్తోంది.

లాభాలు / నష్టాలు

రూ.లలో రూ.లలో

కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
బయోకాన్	554.75	2.50
జిందాల్‌స్టీల్	256.50	7.19
ఇన్ఫోసిస్	1035.65	2.33
ఇండిగో	1223.75	2.11
టెక్‌మహీంద్రా	534.15	1.98
ఎన్ఎండిసి	161.85	2.11
ఎల్అండ్‌టి	1338.10	1.80
టైటాన్	924.70	1.72
కోల్‌ఇండియా	287.85	3.26
ఫెడరల్‌బ్యాంకు	115.20	3.23
కోరమండల్	582.00	2.46

మార్కెట్ నష్టాలు (బిఎస్ఇ)

ఐడియా	109.50	-5.32
క్రిసిల్	1910.00	-0.60
జెట్‌ఎయిర్‌వేస్	865.40	-0.60
ప్రెస్టీజ్	333.70	-0.60
బాటాఇండియా	761.20	-0.39
హాత్‌వే	39.75	-0.38
హిండాల్కో	275.80	-0.38
ఒఎన్‌జిసి	197.15	-0.28
ఐడిబిఐ	63.20	-1.10
సిండికేట్‌బ్యాంకు	79.30	-0.44
జెట్‌ఎయిర్‌వేస్	865.40	-0.60

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు) (Rs. Per Kg)

ఫామ్‌గేట్	(Farmgate)	86
డ్రెస్డ్	(Dressed)	108
విత్ స్కిన్	(with skin)	157
స్కిన్‌లెస్	(Skinless)	178

గుడ్ల ధరలు

Ph:040-23234068

నెక్ రేట్లు (9 - 1 - 2018) NECC RATES

వందకు, రూ.లలో Rs.per 100 eggs

హైదరాబాద్	402	Hyderabad
(రిటైల్ ధర రూ.4.60)	(Retail Price Rs.4.60)	
విజయవాడ	400	Vijayawada
గోదావరి	400	Godavari
విశాఖపట్నం	400	Visakha
వరంగల్	404	Warangal
చిత్తూరు	398	Chittoor
చెన్నై	405	Chennai
ముంబయి	444	Mumbai
న్యూఢిల్లీ	443	New Delhi
కోల్‌కతా	440	Kolkata
బెంగళూరు	405	Bangalore
నమక్కల్	395	Namakkal

బులియన్ ధరలు

	8 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29960	30080
22 క్యారెట్లు (10గ్రా)99.5	28080	28200
వెండి .999 (కేజి)	41915	41928
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29950	30050
22 క్యారెట్లు (10గ్రా)99.5	28070	28170
వెండి .999 (కేజి)	41924	41915
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	29940	30070
22 క్యారెట్లు	28060	28190
వెండి బార్ (కేజి)	41912	41944
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	29990	30100
22 క్యారెట్లు (10గ్రా)	28110	28220
వెండి (కేజి)	41927	41956
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29940	30070
22 క్యారెట్లు (10గ్రా)99.5	28060	28190
వెండి .999 (కేజి)	41915	41928
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	29940	30070
22 క్యారెట్లు	28060	28190
వెండి బార్ (కేజి)	41915	41928

రిటైలర్స్‌పై ఎయిర్‌టెల్ వేటు!

న్యూఢిల్లీ, జనవరి 8: వివాదాల్లో ఇరుక్కున్న ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంకు మరో సంచలన నిర్ణయం తీసుకుంది. కస్టమర్లకు సైన్ అప్ చేస్తున్నప్పుడు సరైన ప్రక్రియను అనుసరించని రిటైలర్స్‌పై భారీ వేటు వేసింది. ఇ-కెవైసి లైసెన్స్ సస్పెండ్‌కు దారితీసిన లోపాలను గుర్తించేందుకు చేపట్టిన విచారణ అనంతరం ఈ చర్య వెలుగులోకివచ్చింది. స్పందించాల్సి ఉంది. కాగా, కస్టమర్ల అనుమతి లేకుండానే వంటగ్యాస్ సిలిండర్ల సబ్సిడీ ఎయిర్‌టెల్ పేమెంట్ బ్యాంకుకు మళ్లించిన వ్యవహారంలో భారతీఎయిర్‌టెల్ చిక్కుల్లో పడింది. ఈ నేపథ్యంలో యునిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (యుఐడిఎఐ) ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంకు ఆధార్ బేస్డ్ ఇకెవైసి లైసెన్సును రద్దుచే



తాజా నివేదికల ప్రకారం దాదాపు వెయ్యి మందికిపైగా రిటైలర్స్‌తో సంబంధాలను తెగదెంపులు చేసుకుంది. ఒక ఆంగ్లపత్రిక నివేదిక ప్రకారం నిర్వహించిన అంతర్గత విచారణ అనంతరం టెలికాం దిగ్గజం ఎయిర్‌టెల్ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మార్గదర్శకాలను ఉల్లంఘించిన పలు రిటైలర్లకు భారీ జరిమానా కూడా విధించి నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా మొదటిసారి తప్పు చేసిన వారికి తాము చెల్లించిన కమీషన్‌పై 50 రెట్లు ఎక్కువ జరిమానా విధించింది. అలాగే రిపీట్ నేరస్థులను తమ నెట్‌వర్క్ నుంచి తొలగించడంతో పాటు వాటిపై జరిమానా కూడా విధించింది. అయితే ఈ పరిణామాలపై ఎయిర్‌టెల్ ఇంకా సింది. మరోవైపు ఈ వివాదం కారణంగా ఎయిర్‌టెల్ పేమెంట్‌బ్యాంకు ఎండి, సిఇఒ శశి అరోరా తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే.

ఎల్అండ్‌టికి ఎపి నుంచి మెగా ప్రాజెక్టులు

న్యూఢిల్లీ, జనవరి 8: ప్రముఖ ఇంజినీరింగ్, నిర్మాణ సంస్థ లార్సన్ టుబ్రో భారీ ఆర్డర్‌ను సాధించింది. నగరంలో 6,7,10 జోన్లలో ఈ పనులు నిర్వహించనుంది. మూడు ఎపిసి ఆర్డర్లు జారీ చేశాయి అని ఆంధ్రప్రదేశ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అథారిటీ నుంచి రూ.2,265 కోట్ల కాంట్రాక్టును ఆర్జించింది. అమరావతి కేపిటల్ సిటీ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం, డిజైన్లు కల్వర్టు, నీటి సరఫరా, మురుగు నీరు, మురుగునీటి శుద్ధి కర్మాగారాలు, విద్యుత్తు యుటిలిటీ డక్ట్స్ తదితర నిర్మాణపనులు చేపట్టనున్నట్లు సోమవారం వెల్లడించింది. ఏపీ రాజధాని అమరావతి రీజియన్ డెవప్‌మెంట్ అథారిటీ నుంచి ఈ ఆర్డర్లు ఆర్జించినట్లు ఎల్అండ్‌టి బిఎస్ఇ ఫైలింగ్‌లో పేర్కొంది.



ముఖ్యంగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రవాణా వ్యవస్థ నీరు, నీటి పారుదల రంగాల నుంచి ఉమ్మడిగా మూడు ఈపిసి ఆర్డర్లను సాధించినట్లు తెలిపింది. రాజధాని ఇంజినీరింగ్‌అండ్‌కన్‌స్ట్రక్షన్ మేజర్‌బిఎస్ఇ ఫైలింగ్‌లో పేర్కొంది. దీంతో సోమవారం నాటి ట్రేడింగ్‌లో ఎల్ అండ్‌టి షేరు భారీ లాభాలను ఆర్జిస్తోంది.

క్యాష్‌బ్యాక్ ఆఫర్‌తో విమాన టికెట్ రూ.899..

న్యూఢిల్లీ, జనవరి 8: ఇండిగో విమానయాన సంస్థ న్యూ ఇయర్ విక్రయాలను ప్రకటించింది. సోమవారం నుంచి మూడు రోజుల పాటు ఈ సేల్ నిర్వహించనుంది. ఈ న్యూఇయర్ సేల్‌లో విమాన టికెట్లను ప్రారంభ ధర రూ.899గా ఉంటుందని ఇండిగో ప్రకటించింది. దీంతోపాటు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు క్రెడిట్ కార్డులతో చేసిన చెల్లింపులపై 10శాతం దాకా క్యాష్‌బ్యాక్ అందిస్తోంది. తద్వారా సుమారు రూ.600వరకు అదనపు ప్రయోజనం అలాగే మరో రూ.600వరకు అదనంగా రూ.600 వరకు ఇండిగో స్పెషల్ సర్వీసు ఓచర్లు కూడా అందుబాటులో ఉంటాయని తెలిపింది. అలాగే ఇలా బుక్ చేసుకున్న టికెట్లు ఫిబ్రవరి 1 నుంచి ఏప్రిల్ 15 మధ్య ప్రయాణాలకు చెల్లుబాటులో ఉంటాయి. ఇండిగో అధికారిక వెబ్‌సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యుడాట్‌గోఇండిగోడాట్‌ఇన్, సంస్థ యాప్‌తో పాటు ఇతర బుకింగ్ వెబ్‌సైట్లలో అందుబాటులో ఉంటాయి. ఈ ప్రయాణ కాలవ్యవధిలో రూ.899 నుంచి ధరలు ప్రారంభమవుతాయి. ఈ ఆఫర్‌లోబుక్ చేసుకున్న టికెట్లను కాన్సిల్ చేసుకుంటే



కేవలం చట్టపరమైనపన్నులు తిరిగి ఇవ్వబడతాయి. గ్రూప్‌బుకింగ్‌లకు ఆఆఫర్ వర్తించదు. ఎంపిక చేసిన విమానాల్లో పరిమిత సీట్లకు ఈ ఆఫర్ అందుబాటులో ఉంటుంది. పరిమితి ముగిసిన తరువాత రెగ్యులర్ ఛార్జీలువర్తిస్తాయి.దీనికి సంబంధించిన పూర్తివివరాలు ఇండిగో వెబ్‌సైట్‌లో లభ్యమవుతాయి.

భారత్‌లో లులూ గ్రూప్ 2 బిలియన్ డాలర్ల పెట్టుబడి

న్యూఢిల్లీ, జనవరి 8: విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల పరంగా భారత్ నిబంధనలు సడలించడంతో ప్రవాసభారతీయులకు పెట్టుబడులపరంగా భారత్ స్వర్గధామంగా నిలిచిందని, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్(యుఎఇ)కి చెందిన ప్రవాస భారతీయ బిజినెస్‌మెన్ యూసుఫ్ ఆలీ ఎంఎ వెల్లడించారు. అబూదాబి కేంద్రంగా ఉన్న లులు ఇంటర్నేషనల్‌గ్రూప్‌కు ఆయన ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రవాస్ భారతీయ దివస్ నిర్వహించిన సందర్భంగా సింగపూర్‌లో ఈనెల ఆరేడుతేదీల్లో జరిగిన సదస్సుల్లో ఆయన పాల్గొన్నారు. భారతప్రభుత్వం ఎన్ఆర్ఐల పెట్టుబడులను దేశీయపెట్టుబడుగులగానే భావిస్తున్నట్లు సడలింపులు ఇచ్చింది. దీనితో ఒక్కసారిగా పెట్టుబడులు పెరిగాయని ఆయన అన్నారు. ఈ సడలింపుల కారణంగానే భారత్‌లో మరో రెండు బిలియన్ డాలర్లు షాపింగ్ మాల్స్, ఆహారశుద్ధి రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు దోహదంచేసిందన్నారు. హోటల్‌వ్యాపారంలో కూడా లులు గ్రూప్ పెట్టుబడులు పెడుతోందన్నారు. 2017 నుంచి 2020 వరకూ తమపెట్టుబడులు కొనసాగుతాయని అన్నారు. మంచి నాణ్యతతో కూడిన ఆహారం, బ్రాండెడ్ ఉత్పత్తులతో కూడిన షాపింగ్‌మాల్స్ భారత్ యువతరం కోరుకుంటున్నట్లు లులూ గ్రూప్



చైర్మన్ వెల్లడించారు. రిటైల్ రంగంలో తమ గ్రూప్ మరింత పెరుగుతుందన్న ధీమా వ్యక్తంచేసారు. లులూ గ్రూప్ఇప్పటికే భారతీయ ఆహార ఉత్పత్తులు, పండ్లు, మసాలాలను మధ్యతూర్పు ప్రాంతం కోసం దిగుమతులు చేసుకుంటున్నది. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్టణంలో షాపింగ్‌మాల్ కన్వెన్షన్ హోటల్ హబ్ నిర్మాణానికి వచ్చేనెలలోనే శంకుస్థాపన చేస్తోంది. ఇప్పటికే లక్నోలో ఒక షాపింగ్ మాల్ నిర్మాణంలో ఉంది. మరోటి హైదరాబాద్‌లో నిర్మించాలని నిర్ణ యించింది. తెలంగాణలో ఆహారశుద్ధి ప్లాంట్ వస్తోంది. రిటైల్ ఔట్‌లెట్లు, షాపింగ్ మాల్స్‌ను యుఎఇల్లో ఏర్పాటు చేసింది. అంతేకాకుండా వచ్చే ఆరునెలల్లో లులూ బోల్గరీ షాపింగ్ కేంద్రాన్ని కొచ్చిన్‌లో ఏర్పాటుచేస్తోంది. దక్షిణాదిలో కొచ్చిన్‌కేంద్రం రెండవదిగా నిలుస్తుంది. లులూ షాపింగ్‌మాల్ కొచ్చిన్‌లో విజయవంతం కావడం నాలుగేళ్లుగా మంచి స్పందన కనిపించడంతో రిటైల్ సెంటర్లలో నాణ్యతను మరింతపెంచాలని నిర్ణయించారు. ఈ మాల్స్‌ద్వారానే భారతీయ కస్టమర్లకు లులూ గ్రూప్‌బ్రాండెడ్ ఉత్పత్తులను తీసుకు వస్తోంది.

ఆర్థికరంగం, ఐటి సూచీల మద్దతు

లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబై, జనవరి 8: వరుసగా రెండో ట్రేడింగ్ సెషన్‌లోనూ మార్కెట్లు సరికొత్త రికార్డులను నెలకొల్పాయి. ప్రామాణిక సూచి సెన్సెక్స్‌తోపాటు ఎన్ఎస్ఇ ప్రధాన సూచి నిఫ్టీ, మిడ్, క్యాప్స్ సైతం చారిత్రక గరిష్టాలను అందుకున్నాయి. సెన్సెక్స్ దాదాపు డబుల్ సెంచరీతో 34,353వద్ద నిలవగా, నిఫ్టీ 65పాయింట్లు పెరిగి 10,624వద్ద స్థిరపడింది. ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్లు బుల్‌ర్యాలీలో సాగుతుండటంతో దేశీయంగానూ ఇన్వెస్టర్లకు ప్రోత్సాహం లభిస్తున్నట్లు నిపుణులు పేర్కొన్నారు. అమెరికా స్టాక్ సూచీలు డౌజోన్స్, ఎస్అండ్‌పి, నాస్‌డాక్ సైతం సరికొత్త గరిష్ట రికార్డులను నెలకొల్పిన సంగతి తెలిసిందే. ఎన్ఎస్ఇలో ఫార్మా, ఐటిరంగాలు 1.25శాతం స్థాయిలో పుంజుకోగా, ప్రభుత్వ బ్యాంకులు నామమాత్రంగా వెనకడుగు వేశాయి. రియల్టీ, మెటల్, ఎఫ్ఎంసిజి దాదాపు ఒక శాతం చొప్పున బలపడ్డాయి. నిఫ్టీ దిగ్గజాలలో కోల్ ఇండియా, లూపిన్, ఇన్ఫోసిస్, సన్‌ఫార్మా, ఐబి హౌసింగ్, బిపిసిఎల్, హెచ్‌పిసిఎల్, టెక్ మహీంద్రా, ఎల్అండ్‌టి 3-1.5శాతం మధ్య జంప్‌చేయగా, భారతీ 4.5శాతం పతనమైంది. ఈ బాటలో ఒఎన్‌జిసి, హెచ్‌సిఎల్ టెక్, టాటాస్టీల్ మాత్రమే చెప్పుకోదగ్గ స్థాయిలో 0.7-0.3శాతం మధ్య నష్టపోయాయి. మార్కెట్ల బాటలో చిన్న షేర్లు సైతం లాభాలతో పురోగమించాయి. బిఎస్ఇ మిడ్, స్మాల్ క్యాప్ సూచీలు ఒక శాతం చొప్పున ఎగశాయి. ట్రేడయిన మొత్తం షేరలో 1768 లాభపడితే, 1171నష్టపోయాయి. నగదు విభాగంలో శుక్రవారం విదేశీ పోర్ట్‌పోలియో ఇన్వెస్టర్లు రూ.581కోట్లను ఇన్వెస్ట్‌చేయగా, దేశీయ ఫండ్స్ సైతం రూ.243 కోట్ల విలువైన స్టాక్స్ కొనుగోలు చేశాయి. గురువారం సైతం ఇదే విధంగా ఎఫ్‌పిఐలు రూ.212కోట్లు, దేశీయ ఫండ్స్ రూ.325కోట్ల చొప్పున ఇన్వెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఐటిరంగ స్టాక్స్ ఇన్ఫోసిస్ తన డిసెంబరు త్రైమాసిక ఫలితాలను శుక్రవారం ప్రకటించనుండటంతో ఈసూచీ 2.4శాతం పెరిగింది.



బిఎస్ఇలో విభాగసూచీల్లో ఐటి సూచి ఎక్కువ లాభపడింది. 1.4శాతంగా ఉంది. తదనంతరం కేపిటల్‌గూడ్స్ 1.22శాతం, హెల్త్‌కేర్ 1.2శాతం, రియాల్టీ 0.87శాతం చొప్పున పెరిగాయి. సెన్సెక్స్‌లోని టాప్ లాభాల ఐదు సంస్థల్లో కోల్ ఇండియా 3.26శాతం, ఇన్ఫోసిస్ 2.33శాతం, సన్‌ఫార్మా 2.28శాతం, ఎల్అండ్‌టి 1.8శాతం, హీరో మోటో కార్ప్ 1.37శాతంచొప్పున లాభపడ్డాయి. ఇక నష్టాల టాప్ సంస్థల్లో భారతి ఎయిర్‌టెల్ 4.43శాతం, ఒఎన్‌జిసి 0.28శాతం, భారతీయ స్టేట్ బ్యాంకు0.18శాతం, టాటాస్టీల్ 0.18శాతం, ఆదాని పోర్టులు 0.07శాతం చొప్పున పెరిగాయి. ఇక రూపాయి మారకం విలువలను పరిశీలిస్తే డాలరు వర్సెస్ రూపాయి 63.2450గా చెలామణి అయింది.ఏప్రిల్ తర్వాత ఇదే పటిష్టమైన వృద్ధిగా చెపుతున్నారు. శుక్రవారం 63.3750గా పెరిగింది. జిడిపి వృద్ధి అంచనాలు గతంలో వేసిన 7.5శాతం నుంచి 6.5శాతం మాత్రమే ఉంటుందని అర్థగణాంక శాఖ ముందస్తు అంచనాలు వేయడం, ఒకటవ తేదీనే బడ్జెట్ సమర్పిస్తుండటం వంటివి కొంతమేర కార్పొరేట్ రంగానికి ఊతం ఇచ్చాయి. అలాగే కార్పొరేట్ ఆర్థిక ఫలితాలు కూడా మరికొంత తోడాటునిచ్చాయని నిపుణుల అంచనా. ఆర్థికరంగషేర్లు, ఐటి స్టాక్స్ వెనువెంటనే పెరిగాయి. ఐసిఐసిఐబ్యాంకు సూచీలకు మద్దతుగా నిలిచింది. ఫార్మారంగ స్టాక్స్ ముందుకు కదిలాయి. నిఫ్టీ ఫార్మా సూచి2.5శాతంపెరిగింది. సన్‌ఫార్మా ఎక్కువ లాభపడింది. రియాల్టీ డెవలపర్ శోభా 14.8శాతం వరకూపెరిగింది. గడచిన తొమ్మిదేళ్లలో ఎన్నడూఇంతగా పెరిగిందిలేదు. ఆసియా మార్కెట్ల పరంగాచూస్తే వాల్‌స్ట్రీట్ ఆధారంగా నడిచాయి. ఎంఎస్‌సిఐ సూచి ఆసియాపసిఫిక్ బయటి ప్రాంతాల్లో 0.1శాతం పెరిగింది. గతవారం3.1శాతం పెరిగాయి. గడచిన ఆరేళ్లలో గరిష్టంగా పెరిగినట్లు చెపుతున్నారు.

రూ.12,600 కోట్ల ఎస్‌బిఐ బాండ్ల జారీ

న్యూఢిల్లీ, జనవరి 8: భారతీయ స్టేట్‌బ్యాంకు మార్కెట్లనుంచి రూ.12,600 కోట్ల నిధులను సమీకరించాలని నిర్ణయించింది. అమెరికా డాలర్ల కరెన్సీలో మార్పిడికి వీలయ్యే బాండ్లను జారీ చేసేందుకు నిర్ణయించింది. బ్యాంకు సెంట్రల్



బోర్డు కార్యనిర్వాహక కమిటీ దీర్ఘకాలిక నిధుల సమీకరణ ప్రణాళికను ఆమోదించింది. ఒకే మొత్తం లేదా బహుళ దశలవారీగా ఈ రెండు బిలియన్‌డాలర్ల బాండ్లను జారీచేస్తుంది. పబ్లిక్ ఆఫర్, ప్రైవేటు ప్లేస్‌మెంట్, లేదా సీనియర్ అరక్షిత నోట్లు, డాలర్ కరెన్సీలో ఉంటాయి. లేదా ఇతర మార్పిడిచేసుకునే కరెన్సీలో బాండ్లు జారీ అవుతాయి. 2017-18, 2018-19 ఆర్థిక సంవత్సరాల్లో వీటిని అవసరమైతే మార్పిడి చేసుకోవచ్చు. దీనితో ఎస్‌బిఐ షేర్లు0.40శాతం దిగజారాయి. 305.10చొప్పున ఎన్ఎస్ఇలో కొనసాగాయి. బ్యాంకు నిఫ్టీసూచి 0.45 శాతంగా నిలిచి 10,607.25 పాయింట్లకు చేరింది.

125శాతం పెరిగిన అదాని సిరులు!

ముంబై, జనవరి 8: మనదేశంలో అత్యంత సంపన్నుడు ఎవరంటే, వెంటనే గుర్తుకు వచ్చే పేరు ముఖేష్ అంబానీ. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సంపన్నుల్లో ఒకరైన అంబానీ సంపద 2017లో 77 శాతం పెరిగిందట. అయితే ఆయనకంటే వేగంగా, గతేడాది అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీ సంపద 125శాతం పెరిగింది. ఈ మేరకు బ్లూమ్‌బర్గ్ డేటా ద్వారా వెల్లడైంది. సంపద విలువలో ముఖేష్ అంబానీతో పోలిస్తే తక్కువే అయినప్పటికీ, వేగంగా ఆస్తులు పెరగడంతో అంబానీ కంటే అదానీ ముందున్నారు. 2017 జనవరిలో గౌతమ్ అదానీ సంపద 4.63 బిలియన్ డాలర్లు కాగా, గతేడాది డిసెంబరు 31 నాటికి ఆయన ఆస్తులు 10.4బిలియన్ డాలర్లకు పెరిగాయి. ఇక అదానీ తర్వాత డీ-మార్ట్ యజమాని రాధాకృష్ణ దమానీ రెండో స్థానంలో ఉన్నారు. గతేడాది ఆయన సంపద 80శాతం పెరిగింది. గతేడాది మార్చిలో దమానీ ఆస్తులు విలువ 3,88బిలియన్ డాలర్లు ఉండగా, డిసెంబరు చివరినాటికి ఆమొత్తం 6.96 బిలియన్‌డాలర్లకు పెరిగింది. ఇక ముఖేష్ అంబానీ ఆస్తులు 77శాతం పెరిగాయి. గతేడాది జనవరిలో అంబానీ సంపద 22.70బిలియన్ డాలర్లు కాగా, డిసెంబరు నాటికి ఆ విలువ 40.30 బిలియన్ డాలర్లకు పెరిగింది. ఇక కుమార బిర్లా, అజీమ్ ప్రేమ్‌జీ, ఉదయ్‌కొటక్, విక్రమ్ లాల్, లక్ష్మీ మిత్తల్ ల సంపద వరుసగా 50శాతం, 47శాతం, 45



శాతం, 44శాతం, 36శాతం పెరిగాయి. అంతర్జాతీయంగా ప్రపంచంలోనే అత్యంత సంపన్నుడైన జెఫ్ బిజోస్ సంపద 2017లో 52శాతం పెరిగింది. గతేడాది జనవరిలో ఆయన సంపద 65బిలియన్ డాలర్లు కాగా, డిసెంబరు 31నాటికి 99బిలియన్ డాలర్లకు పెరిగింది. ఇక బిల్‌గేట్స్, వారెన్ బఫెట్ ఆస్తులు 12శాతం, 17శాతం పెరిగాయి.

ఎన్ఎండిసిలో 1.5శాతం వాటాల విక్రయం

న్యూఢిల్లీ, జనవరి 8: ప్రభుత్వరంగంలోని ఎన్ఎండిసి నుంచి పెట్టుబడుల ఉపసంహరణద్వారా ప్రభుత్వం రూ.750 కోట్ల రూపాయలు రాబట్టేందుకు నిర్ణయించింది. జాతీయగనుల అభివృద్ధి సంస్థ(ఎన్ఎండిసి)లో 1.5శాతం వాటాలను విక్రయించాలని నిర్ణయించింది. ఆఫర్‌ఫర్‌సేల్ ద్వారా ఒక్కొక్క వాటాను రూ.153.50లకు విక్రయించేందుకు నిర్ణయించింది. అంతకుముందు జూలైనెలలోనే ఎన్ఎండిసి అధికారులు వ్యూహాత్మక ఉపసంహరణ ఎన్ఎబిడిసిలో 2.11శాతం ఉంటుందని, నాగర్నార్ స్టీల్ ప్లాంట్‌లో ఈ వాటాల విక్రయం జరుగుతుందని ప్రకటించింది. ఈ లావాదేవీలకు సలహాదారులు న్యాయసలహాదారులను, స్థిరాస్తి మదింపుదార్లను నియమిస్తున్నట్లు నాగర్నార్‌లోని ఎన్ఎండిసి స్టీల్ ప్లాంట్ వివరాలను వెల్లడించారు. దీపమ్ ఆధ్వర్యంలో ప్రభుత్వరంగ సంస్థల పెట్టుబడుల ఉపసంహరణను పోలిస్తే ఆర్థికవ్యవహారాల కేబినెట్ కమిటీ వ్యూహాత్మక పెట్టుబడుల ఉప



సంహరణకు నాందిపలికినట్లు వెల్లడించింది. దేశంలోనే ప్రభుత్వరంగంలో భారీ గనుల అన్వేషణ సంస్థ ఎన్ఎండిసి ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్‌జిల్లాలో ఉన్న నాగర్నార్‌లో 3 మిలియన్‌టన్నుల వార్షిక సామర్థ్యంఉన్న ఉక్కు ఫ్యాక్టరీని నిర్మిస్తోంది. ఎన్ఎండిసి ముడి ఇనుము వెలికితీత, మాగ్నసైట్, వజ్రాలను వెలికితీస్తుంది. ప్రస్తుతం ఉత్పత్తి తయారీ విక్రయం పరంగా ఛత్తీస్‌గఢ్, కర్ణాటకల్లో ఉన్న మూడు గనులనుంచి సాలీనా 35 మిలియన్ టన్నుల ఉత్పత్తి, అమ్మకాలున్నట్లు ప్రకటించింది.

ప్రపంచంలోనే మొట్టమొదటి ఎల్‌జి రోలింగ్ టివి

న్యూఢిల్లీ, జనవరి 8: ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా ఎల్‌జి కంపెనీ మడిచిపెట్టుకునే వ్యవస్థ ఉన్న ఓలెడ్ సిరీస్ టివిలను ఉత్పత్తిచేసింది. లాస్‌వెగాస్ టెక్నాలజీ సదస్సులో వీటినిప్రదర్శించింది. ప్రపంచంలోనే మొట్టమొదటి మడతపెట్టే టివిలను ఓలెడ్ డిస్‌ప్లేతోపాటు 4కె రిజొల్యూషన్ ఉన్న వాటిని ప్రదర్శించింది. ప్రొటోటైప్‌లో ఉన్న లెడ్ డిస్‌ప్లే టివిలను మడతపెట్టుకునే విధానాన్ని కూడా చూపించింది. 65 అంగుళాల డిస్‌ప్లే కూడా ఉంది. ఒక బాక్సు మాదిరిగా ఉండేటవి కావాలనుకున్నపుడు పైకి తీసుకోవడం లేదనుకుంటే అదే బాక్స్‌లోకి మడిచిపెట్టుకునే వెసులుబాటును కల్పించింది. అయితే ఇప్పటికిప్పుడు ధరలు వివరాలు మాత్రం వెల్లడించలేదు. ఎల్‌జి 2018లో కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ షోలో మొట్టమొదటిసారిగా 88 అంగుళాల 8కె ఓలెడ్ టివిని క్రిస్టల్ సౌండ్ ఓలెడ్ ఇండిగ్రేషన్ టెక్నాలజీలో విడుదలచేసింది. స్పీకర్ల అవసరంలేకుండానే ఇంటిగ్రేటెడ్ టెక్నాలజీ ఆధారంగా మంచి శబ్దాన్ని ఇస్తుంది.

సరిహద్దు సమావేశంతో ట్యూటింగ్ సమస్య పరిష్కారం

సైనికదళాల చీఫ్‌జనరల్ బిపిన్‌రావత్

న్యూఢిల్లీ, జనవరి 8: ఈశాన్యరాష్ట్రం అరుణాచల్ ప్రదేశ్‌సరిహద్దులోనికి చొచ్చుకుని వచ్చి 600 మీటర్లరోడ్డు నిర్మాణం చేపట్టినచైనాప్రక్రియను అడ్డుకున్నామని, అంతేకాకుండా భారత్‌చైనా వైపుగల నియంత్రణరేఖ మధ్యలో కలిసి సరిహద్దు సమావేశం (బిపిఎం) నిర్వహించినమన్నను పరిష్కరించినట్లు సైనిక దళాలప్రధాన అధికారి జనరల్‌బిపిన్‌రావత్ వెల్లడించారు. రక్షణదళాల్లో దేశీయ ఆయుధ సంపత్తి అన్న అంశంపై జరిగిన సదస్సులోమాట్లాడేందుకు వచ్చిన రావత్ మాట్లాడుతూ అరుణాచల్‌ప్రదేశ్‌లోని ట్యూటింగ్‌ప్రాంతంలోచైనా పౌరులు రోడ్డునిర్మించారని, గతనెల 28వ తేదీ జాయింట్‌టీమ్ ఈ ప్రాంతం సందర్శించిందని అన్నారు. ఇండో టిబెటన్ సరిహద్దుభద్రతా దళం వీరి నిర్మాణపనులను నిలిపివేసిందని వారిని వెంటనే వెనక్కు పంపించి వేసిందని రెండు ఎక్స్‌కవేటర్లు మాత్రం అక్కడే వదిలి వెళ్లిపోయారన్నారు. అయితే ఎలాంటి ఉద్రిక్తతలు చోటుచేసుకోలేదని బిపిన్‌రావత్ వెల్లడించారు.



బిపిన్ రావత్

వాస్తవాధీనరేఖ వెంబడిచైనాతో తరచూ బోర్డర్ పర్సనల్ మీటింగ్స్ ఏర్పాటుచేసేందుకు ఐదు కేంద్రాలున్నాయని ఆయన అన్నారు. అరుణాచల్ ప్రదేశ్‌లో బమలా, కిబితు కేంద్రాలున్నాయని, సిక్కింలో కదొంత్‌లేగ్ ఓల్డ్, ముషుల్‌ప్రాంతాలున్నాయని, సిక్కింలో నాథులా ప్రాంతంలో తరచూ ఇలాంటి బిపిఎంలు నిర్వహించి సమస్యలు సామరస్యంగా పరిష్కరిస్తున్నట్లు సైనికదళాల చీఫ్‌రావత్ వెల్లడించారు. అలాగే చైనా కూడా డోక్లామ్‌ట్రైజంక్షన్ వద్దనుంచి మరింతగా తమ దళాలను వెనక్కు పిలిపించుకుందని చుంబీ లోయలో మరికా వేసిన సైనికులను వెనక్కురావాలని కోరనున్నట్లుతెలిపింది. చైనామిలిటరీనితగ్గించుకోవడంలో ఇదొక భారీ తగ్గింపుగానే భావిస్తున్నట్లు జనరల్ రావత్ వెల్లడించారు. గత ఏడాది 73 రోజులపాటు డోక్లామ్ జంక్షన్ వద్ద భారతభూతాన చైనా మూడు దేశాల జంక్షన్‌వద్ద భారీఎత్తున సైనికులను మోహరింపచేసి ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. అంతేకాకుండా వివాదాస్పద ప్రాంతంలోచైనా రోడ్డునిర్మాణం ప్రారంభించేందుకు ముందుకురావడం కూడా భారత్‌కు నచ్చలేదు. వెంటనే దౌత్య సంప్రదింపుల ద్వారా రెండువక్షాలు కూడా ఆగస్టు 28వ తేదీ సైనికులను వెనక్కు పిలిపిస్తున్నట్లు తెలిపాయి. చైనా వాస్తవానికి సరిహద్దుల వెంబడి పెద్ద ఎత్తున సైనికులను మోహరింపచేయడం ఎప్పుడూ లేకపోయినా డోక్లామ్ వద్ద మాత్రం తనవైపు భారీగా సైనికులను మోహరింపచేసింది. చుంబీ లోయలో వార్షిక కసరత్తులుచేసేందుకు మాత్రమే తమదళాలున్నాయని చెపుతూ వచ్చింది. అయితే శీతాకాలం సమయాల్లో తమ దళాలకు అనుకూలంగా ఉండేందుకుతాత్కాలికరోడ్లు నిర్మిస్తుండటంతో భారత్ తీవ్ర అభ్యంతరాలను లేవదీసింది. సుదీర్ఘకాలం పాటు ఉద్రిక్తతలుచోటుచేసుకున్న ఈ డోక్లామ్ జంక్షన్‌నుంచి చైనా తన సైనికులను సాధ్యమైనంతగా తగ్గించడమంటే పరిణామంగా జనరల్‌రావత్ వెల్లడించారు.

బహ్రెయిన్‌లో రాహుల్‌కు సాదర స్వాగతం



సోమవారం రాహుల్ గాంధీ కింగ్‌డమ్ ఆఫ్ బహ్రెయిన్‌కు చేరుకున్న దృశ్యం

న్యూఢిల్లీ, జనవరి 8: కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీకి బహ్రెయిన్‌లో ఉత్సాహపూరిత స్వాగతం లభించింది. సోమవారం రాహుల్ తన పర్యటనలో భాగంగా కింగ్‌డమ్ ఆఫ్ బహ్రెయిన్‌కు చేరుకున్నారు. తమ అధినేతకు మొట్టమొదటి పర్యటనగా సాగిన బహ్రెయిన్‌లో సాదరస్వాగతం లభించిందని కాంగ్రెస్ పార్టీ తన ట్విట్టర్‌లో వెల్లడించింది. ఏఐసిసి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రాహుల్ తన మొదటి విదేశీ పర్యటనగా బహ్రెయిన్‌కు వెళ్లారు. భారతీయ సంతతికి చెందిన ప్రజలు స్థాపించిన గ్లోబల్ ఆర్గనైజేషన్ ఆఫ్ పీపుల్ ఆఫ్ ఇండియన్ ఆరిజన్ (గోపియో) కాంగ్రెస్ అధ్యక్షుడిని ఎయిర్‌పోర్టులో రిసీవ్ చేసుకున్నారని కాంగ్రెస్ పార్టీ వెల్లడించింది. అభిమానులు, శ్రేయోభిలాషులు ఎయిర్‌పోర్టుకు లెక్కలేనంత మంది వచ్చారని, సెక్యూరిటీ నిబంధనలుసైతం ఉల్లంఘించి తమ అధినేతను కలుసుకునేందుకు ఎగబడినట్లు పార్టీ వివరించింది. కొందరు రాహుల్‌తో కలిసి సెల్ఫీలు తీసుకునేందుకు ఉత్సాహం చూపించారు. బహ్రెయిన్‌లో జరిగే ప్రవాస భారతీయుల సదస్సులో రాహుల్ గాంధీ పాల్గొని ప్రసంగిస్తారు.

జార్ఖండ్ హైకోర్టులో లాలూ బెయిల్ పిటిషన్



పోలీసుల అదుపులో ఉన్న లాలూప్రసాద్

రాంచి, జనవరి 8: ఆర్‌జెడి అధినేత లాలూప్రసాద్ యాదవ్ బెయిల్ పిటిషన్‌ను జార్ఖండ్ హైకోర్టులో దాఖలు చేస్తామని శుక్రవారం, లేదా వచ్చే సోమవారం బెయిల్ పిటిషన్ దాఖలుచేస్తామని ఆయన తరపు న్యాయవాది ప్రభాత్‌కుమార్ వెల్లడించారు. అయితే ఆయన సోదరి మృతిచెందినందున పెరోల్‌కోసం దరఖాస్తు చేసే ఆలోచన ఏదీలేదని అన్నారు. ఈలోపు తీర్పుప్రతిని క్షుణ్ణంగా చదివి బెయిల్ పిటిషన్ దాఖలుకు పిటిషన్లు తయారు చేస్తామన్నారు. దేవ్‌ఘర్ ట్రెజరీ కార్యాలయం నుంచి రూ.89.27 లక్షలను అక్రమంగా డ్రాచేసినకేసుల్లో లాలూతోపాటు 15 మందికి శిక్ష పడిన సంగతి తెలిసిందే. కేంద్ర మాజీ మంత్రిపై దాణా కుంభకోణంపరంగా శిక్షపడిన కేసుల్లో ఇది రెండవది. సెప్టెంబరు 30వ తేదీ 2013లో ఆర్‌జెడినేత 37.7కోట్ల రూపాయలు చాయ్‌బాసా ట్రెజరీ నుంచి డ్రాచేయడంలో అప్పటి ఆర్‌జెడినేత ప్రమేయం ఉందని దాఖలైన కేసులో లలూజీకి ఐదేళ్ల జైలుశిక్షపడింది. అయితే సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. రెండున్నర నెలలపాటు జైలులో గడిపారు. లాలూప్రసాద్ మరో మూడు కేసుల్లో ప్రమేయం ఉందని సిబిఐ అప్పట్లో కేసులు నమోదుచేసింది. దుంకా ట్రెజరీనుంచి రూ.3.97 కోట్లు, చాయ్‌బాసా ట్రెజరీ నుంచి రూ.36 కోట్లు, దోరండా ట్రెజరీ నుంచి ర.184 కోట్లు అక్రమంగా డ్రా చేసారన్న అభియోగాలు లాలూపై నమోదయ్యాయి. వీటిపై కూడా కేసులు విచారణలో ఉన్నాయి. ప్రస్తుత కేసులో 6న లాలూతోపాటు 15 మందికి మూడున్నరేళ్ల జైలుశిక్ష విధించారు.

నారాయణ్‌దాస్ గుప్తా నామినేషన్‌ను అనుమతించిన ఎన్నికల సంఘం

న్యూఢిల్లీ, జనవరి 8: ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ అభ్యర్థి నారాయణ్‌దాస్ గుప్తా రాజ్యసభ అభ్యర్థిత్వంకోసం దాఖలుచేసిన నామినేషన్‌ను ఎన్నికల సంఘం ఆమోదించింది. కాంగ్రెస్ దాఖలుచేసిన అభ్యంతరాలు చెల్లనేరవని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎవల్లడించారు. ఢిల్లీ పిసిసి అధ్యక్షుడు అజయ్ మాకెన్ ఎన్‌డిగుప్తా అభ్యర్థిత్వం చెల్లనేరదని ఆయన నామినేషన్‌ను తిరస్కరించాలని అందుకు అన్ని ఆధారాలున్నాయని తన అభ్యంతరాలను వెల్లడించారు. నామినేషన్ల పరిశీలన రోజున మాకెన్ గుప్తాపై తన అభ్యంతరాలను దాఖలు చేసారు. ఎన్‌పిఎస్ ట్రస్ట్‌లో ఆడిట్‌కమిటీ ఛైర్మన్‌గా ఉన్నారని, ట్రస్టు సభ్యుడిగా కూడా కొనసాగారని అన్నారు. అయితే ఎన్నికల కమిషన్ నియమించిన డిప్యూటి కమిషనర్ నిధి శ్రీవాస్తవ మాకెన్ అభ్యంతరాలను కొట్టివేసారు. ఈ అంశాన్ని ఇక్కడితో ముగిస్తున్నామని, గుప్తా నామినేషన్ అనుమతించినట్లు శ్రీవాస్తవ వెల్లడించారు. అంతర్గత యాజమాన్యం ప్రకారం గుప్తా ట్రస్టు ఛైర్మన్‌గా వ్యవహరించారని, అయితే ఆయనేమీ స్వతంతత్ర సభ్యుడిగా కొనసాగలేదని అందువల్ల రాజ్యసభకు అర్హత ఉండదని, అయితే గుప్తా నామినేషన్‌కు ముందుగానే అన్ని పోస్టులకు రాజీనామా చేసారని జనవరి 4వ తేదీకి ముందే రాజీనామా చేసినట్లు ఆప్ తన వాదనను వివరించింది. కాంగ్రెస్ పార్టీ చౌకబారు రాజకీయాలతో ప్రచారం పొందాలని చూస్తోందని ట్రస్టీలు ఎన్నికల్లో పాల్గొన కూడదని ఎక్కడా లేదని అన్నారు. ఇక సోమవారం జరిగిన అంశాలను పరిశీలిస్తే గుప్తాతోపాటు మరో ఇద్దరు అభ్యర్థులు సంజయ్‌సింగ్, సుశీల్ గుప్తాలు ఢిల్లీ నుంచి రాజ్యసభ సభ్యులుగా ఎన్నిక ఏకగ్రీవమవుతుంది.



ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ అభ్యర్థి ఎన్‌డి గుప్తా

మణిపూర్ బోగస్ ఎన్‌కౌంటర్లపై సుప్రీం సీరియస్

ఇంఫాల్, జనవరి 8: మణిపూర్‌లో జరిగిన బోగస్ ఎన్‌కౌంటర్లపై కేవలం 11 ఎఫ్‌ఐఆర్‌లే ఎందుకు దాఖలయ్యాయని సుప్రీంకోర్టు సిట్, సిబిఐలపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈరెండు టీమ్‌లు కూడా మణిపూర్ బోగస్ ఎన్‌కౌంటర్ల కేసులను తీవ్రంగా పరిగణించడం లేదని మందలించింది. అంతేకాకుండా ఈ ఎన్‌కౌంటర్లలో కేవలం తక్కువ సంఖ్యలో మాత్రమే ఎఫ్‌ఐఆర్‌లు నమోదుకావడాన్ని తప్పుపట్టింది. కేవలం 11 ఎఫ్ఐఆర్‌లుమాత్రమే నమోదయ్యాయని, గడచిన ఆరునెలల్లో జరిగిన సంఘటనలు ఇవేనా అని ప్రశ్నించింది. సిబిఐ డిఐజి ఇన్‌ఛార్జి వీటి దర్యాప్తుచేస్తున్నందున కోర్టు వచ్చే వాయిదా విచారణకల్లా పూర్తి వివరాలు అందచేయాలని ఆదేశించింది. సుప్రీంకోర్టు ఈ బోగస్ ఎన్‌కౌంటర్లపై సిబిఐ దర్యాప్తుకు ఆదేశించడంతోపాటుప్రత్యేక దర్యాప్తు కమిటీ సిట్‌నుకూడా గడచిన దశాబ్దకాలంగా మణిపూర్‌లో జరిగిన బోగస్ ఎన్‌కౌంటర్లపై విచారణచేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. జస్టిస్ మదన్ బి లోకూర్, ఉదయ్ లలిత్ ఈ ఉత్తర్వులు జారీచేసారు. మణిపూర్‌కు చెందిన ఎక్స్‌ట్రా జుడిషియల్ ఎగ్జిక్యూషన్ విక్టిమ్ ఫ్యామిలీస్ అసోసియేషన్(ఇఇవిఎఫ్ఎం) దాఖలుచేసిన పిటిషన్‌పై సుప్రీంవిచారణ చేపట్టింది. మొత్తం 1528 మందిని బోగస్ ఎన్‌కౌంటర్లలో చంపివేసారని సిట్ వంటి అత్యున్నతస్థాయిసంస్థల దర్యాప్తుచేయాలని పిటిషన్‌లో అభ్యర్థించింది. అంతేకాకుండా సిబిఐఐ ఒక ఐదుగురు అధికారులున్నబృందాలను నియమించి అవసరమైన ఎఫ్‌ఐఆర్‌లను నమోదుచేసి 2017 డిసెంబరు 31వ తేదీకల్లా విచారణపూర్తిచేసి ఛార్జిషీట్లు దాఖలుచేయాలన ఇకోరింది. అంతకుముందు ఒక అంగ్ల ఛానల్ కరుడు గట్టిన ఎన్‌కౌంటర్ స్పెషలిస్టు హెడ్‌కానిస్టేబుల్ హీరోజిత్‌సింగ్‌ను ఇంటర్వ్యూచేసింది. తన ఉన్నతాధికారుల ఆదేశాలకు మాత్రమే ఈ ఎన్‌కౌంటర్లు చేసినట్లు తెలిపాడు. మణిపూర్‌లో 2003 నుంచి 2009 మధ్యజరిగిన ఎన్‌కౌంటర్లన్నీ ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు జరిగినవేనని అన్నారు. అంతేకాకుండా వీటన్నింటికి ప్రత్యక్ష సాక్షిని తానేనని అన్నారు. 2008-09 సంవత్సరంలో మణిపూర్‌లో అత్యధిక సంఖ్యలో బోగస్ ఎన్‌కౌంటర్లు జరిగాయని ఎన్‌హెచ్‌ఆర్‌సి గణాంకాలు సైతంచెపుతున్నాయి.

సైబర్ నేరాల కట్టడికి ఉమ్మడి వ్యూహం

డిజిపిల సమావేశంలో ప్రధాని మోడీ

తెకాన్‌పూర్(మధ్యప్రదేశ్),జనవరి 8: దేశవ్యాప్తంగా పోలీస్ శాఖలోని అత్యున్నత అధికార వ్యవస్థముందు సోషల్ మీడియా, సైబర్‌నేరాలను అరికట్టేందుకు దృష్టిపెట్టాలనిప్రధానినరేంద్రమోడీ పేర్కొన్నారు. అత్యంతప్రాధాన్యతాక్రమంలో రెచ్చిపోతున్న సైబర్ నేరాలను కట్టడిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రాల డిజిపిలు, ఐజిపిలతో బిఎస్‌ఎఫ్ అకాడమీలో జరిగిన సమావేశంలోప్రధాని పాల్గొని ప్రసంగించారు. ఈ రెండు విభాగాలో ్లనేరాలను కట్టడిచేయాలని అంతర్జాతీయంగా ఏకాభిప్రాయం వ్యక్తం అవుతోందని, అక్రమ ఆర్థిక లావాదేవీలు అన్నీ కూడా ఈ రెండు విభాగాలద్వారానే సాగుతున్నాయని, సోషల్ మీడియా, సైబర్‌నేరాలపరంగా కీలకపాత్ర పోషిస్తున్నాయని మోడీ అన్నారు. వీటిలో సైబర్ సెక్యూరిటపరంగా ఎదురవుతున్న సమస్యలను తక్షణమే పరిశీలించాలని, అత్యధికప్రాధాన్యతనిచ్చి వాటిపరంగా ఎదురవుతున్న నేరాలను కట్టడిచేయాలన్నారు. ఈ విభాగంలో సోషల్‌మీడియా ప్రాధాన్యతను గుర్తుంచుకోవాలన్నారు. సందేశాలు స్థానిక భాషల్లో కూడా పంపించేందుకు కృషిచేయాలని దీనివల్ల మరింత ప్రభావవంతంగా పనిచేయగలుగుతామన్నారు. అత్యాధునిక సాంకేతికపరిజ్ఞానం ఉపయోగించి పోలీస్ టాప్ బాస్‌లు యువతను విప్లవిద్యార్థి ఉద్యమాల్లోనికి లాగుతున్న కీలక కేంద్రాలను గుర్తించాలని సమస్యను ఎప్పటికప్పుడు పెరిగేందుకు ఆస్కారం లేకుండా కట్టడిచేయాలన్నారు. మొత్తం రాష్ట్రాలనుంచి పోలీస్ శాఖాపరంగా 250 మంది టాప్ అధికారులు మూడరోజుల సదస్సుకోసం వచ్చారు. అక్రమ ఆర్థిక లావాదేవీలపై ఇతర రాష్ట్రాలతో సమాచారం పంచుకోవాలని ఆయన కోరారు. ప్రపంచ వ్యాప్తంగా పారదర్శకతకు ఎక్కువ ప్రాధాన్యం లభిస్తోందని, ఇందుకు రాష్ట్రాలపరంగా కూడా మరింతగా రక్షణ అంశాలకు సంబంధించి పారదర్శకత, పరస్పర సహకారం పెరగాలన్నారు. ఇక నేరాల కట్టడి, అక్రమ ఆర్థిక లావాదేవీల కట్టడిపరంగా రాష్ట్రాలమధ్య పరస్పరం సంప్రదింపులు ఉంటే మరింతకట్టుదిట్టంగా అరికట్టగలుగుతామని అన్నారు. గడచినమూడు సమావేశాలు హైదరాబాద్, గౌహతి, కచ్‌లోని రణ్‌లలో జరిగాయి. 2014నుంచి ఈ సమావేశాలు జరుగుతున్న తీరు, మారుతున్న పరిధినికూడా ప్రధాని గుర్తుచేసారు. ప్రారంభంలో ఈ సమావేశాలు కేవలం ఢిల్లీకి మాత్రమే పరిమితయ్యాయన్నారు. దేశం ఎదుర్కొంటున్న సమస్యలు సవాళ్లను అధిగమించేందుకు ఇటువంటి సమావేశాలు ఎంతో ప్రయోజనకారి అవుతాయని మోడీ పేర్కొన్నారు.



డిజిపిలు,ఐజిపిల సమావేశంలో మాట్లాడుతున్న ప్రధాని మోడీ

నాకు ఎమ్మెల్యే, ఎంపి సీట్లు అక్కర్లేదు

రజనీకి గార్డుగా ఉంటే చాలు: లారెన్స్



రజనీకాంత్‌తో లారెన్స్

చెన్నై, జనవరి 8, ప్రభాతవార్త: తనకు ఎమ్మెల్యే, ఎంపీ సీట్లు వద్దని ప్రముఖ నటుడు లారెన్స్ అన్నారు. సొంతంగా పార్టీని స్థాపిస్తానని రజనీకాంత్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆయనకు లారెన్స్ మద్దతు కూడా తెలిపారు. తాజాగా మధురైలో ఏర్పాటు చేసిన రజనీ అభిమానుల సమావేశంలో లారెన్స్ పాల్గొన్నారు. రాజకీయాలపై తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. ఈ వేడుకకు నన్ను ఆహ్వానించినప్పుడు, నా తలైవా కోసం ఏదైనా చేస్తానని చెప్పాను. ఇదంతా రజనీ తన రాజకీయ ప్రవేశం గురించి ప్రకటించకముందు జరిగింది. ఇటీవల నేను రజనీకోసం 'వా తలైవా..' అనే పాటను విడుదల చేశా. మీ అందరిలాగే నేనూ టీవీ ముందు కూర్చొని తలైవా ఏం చెప్పబోతున్నారు? అని ఆతృతగా విన్నాను. ఆయన ఎంత అద్భుతంగా మాట్లాడారు'. 'రాజకీయాల్లోకి వచ్చే వయసు రజనీది కాదని కొందరు అంటున్నారు. మరి ఆ వయసు ఆయన మాటల్లో కనిపించిందా? రజనీ చెప్పిన ప్రతిమాట ఆయన హృదయం నుంచి వచ్చింది. మిగిలిన నాయకులు పేపర్ ముందు పెట్టుకుని మాట్లాడుతుంటారు. రజనీ రాజకీయల్లోకి వస్తున్నట్లు ప్రకటించిన తర్వాత నేను, నా కుటుంబం మొత్తం కలిసి డ్యాన్స్ చేశాం. అదే నేను నటుడ్ని కాకపోయి ఉంటే...ఈ వేడుకను వీధిలోకి వెళ్లి సెలబ్రేట్ చేసుకునేవాడ్ని. నేను మీకు గార్డ్‌గా ఉంటానని తలైవాతో అన్నాను. ఆయన సరే అన్నారు. ఇదంతా నేను నా స్వలాభం కోసం చేస్తున్నానని కొందరు అనుకుంటారు. నాకు ఎమ్మెల్యే, ఎంపీ సీట్లు వద్దు...ఎందుకంటే తలైవాకు గార్డ్‌గా ఉండటానికి మించిన పని మరొకటి లేదు' అని లారెన్స్ చెప్పారు.

దిగుమతిసుంకం పెంపుతో రైతులకు గిట్టుబాటు ధరలు

హైదరాబాద్, జనవరి 8: వంట నూనెలపై దిగుమతి సుంకాలను పెంచడంవల్ల దేశీయ వంట నూనెల ఉత్పత్తులకు మంచి డిమాండ్ పెరుగుతుందని, అంతేకాకుండా రైతులకు గిట్టుబాటు ధరలుసైతం లభిస్తాయని అఖిల భారత సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టర్స్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బివి మెహతా అన్నారు. గడచిన నవంబరు 17వ తేదీ నుంచి ధరలు పెరగలేదని, ప్రభుత్వం సుంకాలు పెంచిన తర్వాత కొంతమేర గిట్టుబాటు ధరలు లభించాయని మెహతా అన్నారు. సుంకాల పెంపునకు ముందు సోయాబీన్ క్వింటాలు రూ.3050 మద్దతు ధర ఉంటే మార్కెట్ ధరలుమాత్రం రూ.2400నుంచి రూ.2600కు మించిలేదని అన్నారు. అదేవిధంగా వేరుశెనగ ధరలు కూడా మద్దతు ధర రూ.4450లు ఉంటే రైతులు రూ.3200 నుంచి రూ.3500కే తెగనమ్ముకోవాల్సి వచ్చిందని మెహతా పేర్కొన్నారు. సోయాబీన్ ధరలు క్వింటాలుకు రూ.3050కి మించాయని, ప్రస్తుతం క్వింటాలుకు వేరుశెనగ రూ.4600గా ఉన్నాయని అన్నారు. కొన్ని దేశాల్లో పామాయిల్ ఎగుమతి సుంకం రద్దు చేయడ వల్ల దిగుమతి అయిన ముడిపామాయిల్ ధరల్లో భారీతేడా వస్తున్నదని, సుమారు టన్నుకు 36 డాలర్లుగా ఉందన్నారు. మలేసియా, ఇండోనేసియా దేశాలు భారత్‌లో దిగుమతి సుంకం పెంచడంవల్ల ఆ దేశాల్లో ఎగుమతి ధరలను మూడు నెలలపాటు రద్దుచేసాయి. ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులు జైట్లీ, రామ్‌విలాస్ పాశ్వాన్, రాధామోహన్‌సింగ్ మెహతా కృతజ్ఞతలు తెలిపారు.

ఆధార్ లీకేజీ వెలుగులోకి తెస్తే మీడియాపై కేసులా?

పాట్నా సాహిబ్ ఎంపి శత్రుఘ్నసిన్హా ఘాటు ప్రశ్నలు

పాట్నా, జనవరి 8: ఆధార్ గణాంకాలు లీకేజీ వ్యవహారంపై వార్తలు ప్రచురించినందుకు విలేకరిపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేస్తారా? అసలు మనం ప్రజాస్వామ్య దేశంలోనే నివసిస్తున్నామా? అంటూ బాలివుడ్ నటుడు రాజకీయ నాయకుడు ఎంపి శత్రుఘ్న సిన్హా మండిపడ్డారు. జరిగిన వాస్తవాన్ని బహిర్గతం చేసినందుకు విలేకరిపై కేసులుపెట్టడం హేయనీయమైన చర్య అని ఆయనఅన్నారు. కేంద్ర ప్రభుత్వం, బిజెపి నాయకత్వాన్ని గడచిన కొంతకాలంగా ఎంపి సిన్హా తన విమర్శలతో ఎండగడుతూనే ఉన్నారు. ఎడిటర్స్ గిల్డ్ ఇచ్చిన స్పందనకు ఆయన అభినందనలు తెలిపారు. అంతేకాకుండా ఈ సంఘటననపై ప్రభుత్వ శాఖలు సుప్రీంకోర్టుతో పాటుగా స్పందించి కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. జరిగిన అవకతవకలతు లోపాలపై విశ్లేషించిన జర్నలిస్టుపై ఆంక్షలు విధిస్తున్నారని, ఆధార్ దుర్వినియోగం, లోపభూయిష్టమైన సాంకేతిక పనితీరును వెలుగులోకి తెచ్చిన జర్నలిస్టులు అభినందనీయులని అన్నారు. పాట్నా సాహిబ్ ఎంపి అయిన శత్రుఘ్న సిన్హా పోలీసు కేసు నమోదు చేయడం ప్రభుత్వ ఘోరమైన వైఫల్యంగా పేర్కొన్నారు. యుఐఎడిఎ ఢిల్లీలో ఈ వార్త రాసిన విలేకరిపై ఫిర్యాదు చేయడంతో ఎఫ్‌ఐఆర్ నమోదు చేసారు. సుమారు వంద కోట్ల ఆధార్‌కార్డుల సమాచారం లీక్ అయిందని వెల్లడిస్తూ రాసిన విలేకరి, డెయిలీ యాజమాన్యంపై కేసులు నమోదు చేసారు. అయితే ఎడిటర్స్ గిల్డ్ తీవ్ర అభ్యంతరాలను వ్యక్తంచేస్తూ పత్రికా స్వేచ్ఛను ప్రస్తుత ప్రభుత్వం అణిచివేస్తోందని, పరిశోధనాత్మక జర్నలిజం ముందుకుసాగేందుకు ప్రభుత్వం స్వేచ్ఛను తొక్కిపెడుతున్నదని విమర్శించింది. ఎఫ్‌ఐఆర్‌లో విలేకరి పేరుతోపాటు ఆమె ఆధార్ డేటా కొనుగోలు చేసేందుకు కలుసుకున్న వ్యక్తులను కూడా చేర్చాల్సి ఉన్నప్పటికీ వారిని నిందితులుగా చేర్చలేదని పోలీసులు వెల్లడించారు.




శత్రుఘ్నసిన్హా

గాంధీజీ హత్యపై పునర్విచారణ జరిపించాలి

ముంబయి ఇంజినీర్ ప్రజా ప్రయోజన వ్యాజ్యం

న్యూఢిల్లీ, జనవరి 8: స్వాతంత్ర్య సంగ్రామంలో మహోన్నతపాత్ర పోషించి, భారతావనికోసం అసువులు బాసిన జాతిపిత మహాత్మా గాంధీ హత్యోదంతంపై పునర్విచారణ జరిపించాలని ముంబై కేంద్రంగా పనిచేస్తున్న ఇక ఇంజనీరు సుప్రీంకోర్టులో కేసును దాఖలుచేసారు. 80 ఏళ్లనాటి ఈ కేసులో విచారణ, దర్యాప్తు కేవలం కంటితుడుపుగా మాత్రమే జరిగాయని, సుప్రీంకోర్టుజోక్యం చేసుకుని తాజా దర్యాప్తు జరిపించాలని విజ్ఞప్తిచేశారు. సీనియర్ న్యాయవాది అమరేంద్ర శారన మాట్లాడుతూ హిందూ విప్లవవాది నాథూరామ్ గాడ్సే కాకుండా మరొకరు కూడా గాంధీని హత్య చేసారని చెప్పేందుకు ఆధారాలు లేవని చెపుతూ పునర్విచారణకు అవసరం లేదని ఆయన కోర్టుకు తెలిపారు. అయితే పిటిషనర్ పంకజ్ కుముద్ చంద్ర ఫడ్నిస్‌మాత్రం మహాత్మా హత్యలో నాథూరామ్ కాకుండా మరొక విదేశీయుని హస్తంకూడా ఉందన్న అనుమానం వ్యక్తం చేశారు. తాను సీనియర్ న్యాయవాది శారన్ నివేదిక చూడలేదని, పిటిషన్‌లో క్లెయిం చేసినట్లుగా ఆధారాలు లేవని చెప్పినట్లు తెలిసిందని అన్నారు. రెండురకాల సాక్ష్యాలు దృష్టిలో పెట్టుకోవాల్సి ఉందని, విచారణకు ఉపకరించే సాక్ష్యం మరొకటి ప్రాసిక్యూషన్ చేయగల సాక్ష్యం ఈ రెండూ కీలకమని ఈ కేసులో ఎమికస్ ఏ సాక్ష్యంపై కేంద్రీకరించారో తనకు తెలియడం లేదన్నారు. ఇంజనీరు ఎంబిఏ గ్రాడ్యుయేట్ అయిన ఫడ్నిస్ ముంబై అభినవ్ భారత్ ట్రస్టీగా పనిచేస్తున్నారు. హిందూ అతివాద సంస్థగా పనిచేస్తున్న సంగతి తెలిసిందే. అయితే అభినవ్ పూణె బ్రాంచ్ అభినవ్ భారత్‌కు దూరంగా ఉన్నారు. లెఫ్టినెంట్ కల్నల్ ప్రసాద్ శ్రీకాంత్ పురోహిత్ ఇప్పటికే మాలేగావ్ పేలుళ్ల కేసుల్లో విచారణ ఎదుర్కొంటున్నారు. వాస్తవానికి 1963లో వెలువడిన గాంధీని ఎవరు చంపారు అన్న పుస్తం ఈ సందేహాలను బైటపెట్టిందని, తన ఆరోపణలన్నీ కూడా ఈ పుస్తకంలో ఉన్నాయన్నారు. ఈ పుస్తకాన్ని అప్పట్లో నిషేధించారని, నిషేధం తొలగించాలని దాఖలుచేసిన తన పిటిషన్ బాంబే హైకోర్టులో పెండింగ్‌లో ఉందన్నారు. ఆర్‌ఎస్‌ఎస్‌సైతం తనపాత్ర ఉన్నదన్న భావనను నివృత్తి చేసుకోవాలని భావిస్తోందన్నారు. అయితే ఈ ఆరోపణలకు అర్థం లేదని, తాను 2004 నుంచి పిటిషన్లు దాఖలు చేస్తూనే ఉన్నానని ఫడ్నిస్ వెల్లడించారు. గాడ్సే మాత్రమే కాకుండా రెండో వ్యక్తి కూడా గాంధీ హత్యలో పాల్గొన్నట్లు అనుమానం వ్యక్తంచేసారు. మూడు కాదు నాలుగు షాట్లలో గాంధీని చంపారని ఫడ్నిస్ తన ప్రజాప్రయోజన వ్యాజ్యంలో వెల్లడించారు. ఈ స్వాతంత్ర్య సమరయోధుడు కేవలం మూడు బుల్లెట్లకే కాదని, నాలుగు బుల్లెట్ల కారణంగానే తీవ్ర గాయాలయి రక్తస్రావంతో చనిపోయారని, దిగువ కోర్టులు కీలకమైన సాక్ష్యాలనుసైతం విస్మరించాయని అన్నారు. అంతేకాకుండా వాస్తవ వ్యక్తులు ఎవరన్నది కూడా నిర్ధారణ కావాలని అన్నారు. ఈ సంఘటనలో ప్రత్యక్ష సాక్షులుగా ఉన్న జర్నలిస్టులుసైతం నాలుగు షాట్లు విన్నట్లు చెప్పేవారని అన్నారు. గాంధీపై కాల్పులు జరిపిన గాడ్సే పిస్టల్‌కు ఏడు బుల్లెట్ల ఛాంబర్ ఉందని, మూడుసార్లు కాల్పులు జరిగాయని, నాలుగు ఖర్చుకాని బుల్లెట్లు పోలీసులు రికవరీ చేసారని అన్నారు. గాడ్సే ఆయుధం నుంచి మరో బుల్లెట్ వచ్చిందనడానికి సాక్ష్యమే లేదని, రెండో హంతవకుడు గన్ నుంచే నాల్గవ బుల్లెట్ వచ్చిందని ఫడ్నిస్ వెల్లడించారు. హత్యా సమయంలో గాంధీజీ ధరించిన ధోతీ రక్తస్రావంతో నిండిపోయింది. ఈ ధోతిని పరిశీలించినా బుల్లెట్ గాయాలు ఎన్ని అన్నది తెలుస్తుందని అన్నారు. సోవియట్ యూనియన్‌కు దౌత్యవేత్తగా పనిచేసిన ప్రముఖులు 1948 ఫిబ్రవరిలో వ్యాఖ్యలు చేస్తూ బ్రిటిష్ పాలకులు గాంధీ హత్యకు కుట్ర చేశారని తెలిపినట్లు ఫడ్నిస్ తన పిటిషన్‌లో వివరించారు. అయితే అప్పటి విచారణ కేవలం కంటితుడుపు చర్యమాత్రమేనని బ్రిటిష్ ప్రభుత్వ అధీనంలోని ఒక కోర్టు ఆధ్వర్యంలో ఈ విచారణ జరిగిందని ఆయన అన్నారు. 1969లో కాపుర్ కమిషన్ నివేదిక ప్రకారం చూస్తే ఈ హత్యలకు సంబంధించి అనేక లోపాలున్నాయని వాస్తవ నిందితులను రాబట్టడంలో విఫలమైందని, అంతేకాకుండా సహేతుక కారణాలు కూడా అన్వేషించలేకపోయిందని తెలిపినట్లు ఫడ్నిస్ తన ప్రజా ప్రయోజన వ్యాజ్యంలో వివరించారు. అంతేకాకుండా గాంధీ పార్థివ దేహానికి ఎలాంటి పోస్టుమార్టం పరీక్షలు కూడా నిర్వహించ లేదని ఫడ్నిస్ చెపుతూ ఈ కారణాల దృష్ట్యానే తాను గాంధీజీ హత్యపై పునర్విచరణ దర్యాప్తు జరిపించాలని సుప్రీంకోర్టును అభ్యర్థించాల్సి వచ్చిందని వివరించారు.



జాతిపిత మహాత్మా గాంధీజీ

రూపాయి నాణేలను తిరస్కరిస్తున్న యాచకులు

రాంపూర్ (ఉత్తరప్రదేశ్) జనవరి 8: రూపాయి నాణేలు చిన్నసైజులో ఉండటంతో ఉత్తరప్రదేశ్‌లోని రాంపూర్‌లో యాచకులు ఈ నాణేలను తిరస్కరిస్తున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పెద్ద నోట్లు అయిన రూ. 500, రూ. 1000 కరెన్సీ నోట్లను రద్దుచేస్తే తాము ఒక రూపాయి నాణేన్ని ఎవరైనా తమకు దానంగా ఇస్తే.. తిరస్కరిస్తున్నామని నిష్కర్షగా చెపుతున్నారు. శుక్రమణి అనే యాచకుడు మాట్లాడుతూ షాప్‌కీపర్లు, రిక్షాపుల్లర్లు, ప్రతిఒక్కరూ కూడా రూపాయి నాణేలను తిరస్కరిస్తున్నారని, చిన్నపాటి సైజువల్లనే వీటిని తిరస్కరిస్తున్నట్లు వెల్లడించాడు. అయినా ఈ రోజుల్లో రూపాయి ఇస్తే ఏం వస్తుందని, ఎన్ని రూపాయలు సంపాదిస్తే తాము తిండికి సరిపడా సంపాదించుకోగలమని చెపుతూ ఇకపై చిన్నసైజు రూపాయి నాణేలను ఎవరు ఇచ్చినా తిరస్కరిస్తామని వారు తమ యాచకుల సంఘంలో తీర్మానించుకున్నట్లు తెలిపారు.



వన్‌రూపీ కాయిన్

రానున్న వేసవి మానవ జీవనానికి కొలిమి



గత ఏడాదికన్నా ఈ వేసవి బీభత్సంగా ఉంటుందని వాతావరణశాఖ గత రెండు నెలలుగా హెచ్చరిస్తోంది. రాజస్థాన్, మరాట్వాడా, తదితర రాష్ట్రాలతోపాటు తెలుగు రాష్ట్రాల్లోనూ వడగాల్పులు ఉధృతంగా ఉంటాయని చెబుతోంది. 2017 ఆగస్టులో రికార్డుస్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గత 136 సంవత్సరాల్లో ఎప్పుడు ఇలాంటి పరిస్థితి ఏర్పడలేదని అమెరికా అంతరిక్ష సంస్థ 'నాసా' ఉదహరించడం గమనార్హం. 1901 తరువాత అత్యంత ఉష్ణ సంవత్సరంగా 2016 రికార్డుకెక్కింది. 2017లో దేశంలో దాదాపు 700 మంది మండుటెండల కారణంగానే మాడి రాలిపోయారు. వీరిలో 400 మంది ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల వారే. ఈసారి పంజాబ్, ఉత్తరాఖండ్, ఢిల్లీ, హర్యానా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల కన్నా తెలుగు రాష్ట్రాలలోనే విపరీత పరిస్థితులు ఎదురవుతాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని దేశంలోని 14 రాష్ట్రాలు వడదెబ్బ నివారణకు ప్రత్యేక ప్రణాళికలను రూపొందించాలని జాతీయ విపత్తు నిర్వహణ అధీకృత సంస్థ (ఎన్‌డిఎంఎ) గత ఏడాదే సూచించింది. బొగ్గుపులుసు వాయువు గాఢత పెరగడం వల్లనే ప్రపంచంలో అనర్థాలు దాపురిస్తున్నాయని శాస్త్రవేత్తలు వివరిస్తున్నారు. 30 లక్షల సంవత్సరాల క్రితం నాటి పరిస్థితులు ఇప్పుడు వాతావరణంలో కనిపిస్తున్నాయనిఅంటున్నారు. లక్షా 15వేల ఏళ్ళ కంటే ముందుగానే భూమండలం వేడెక్కుతోందని, దీనివల్లనే వరదలు, తుపాన్లు, దుర్భిక్షాలు సంభవిస్తున్నాయని లాన్సెట్ నివేదిక వెల్లడించింది. ఇది ప్రజారోగ్యానికే పెద్ద ముప్పుగా పేర్కొంది. కొన్ని రాష్ట్రాలు నిప్పుల కుంపటిలా మారుతుండగా కొన్ని రాష్ట్రాలు వరదల ప్రళయాలకు స్వాగతం ఇస్తున్నాయి. ఈ భిన్నమైన వాతావరణం పసిపిల్లల మరణాలకు దారితీస్తోంది. పిల్లల మరణాల్లో 23 శాతం దీనివల్లనే, పర్యావరణం క్షీణించడం భారతదేశానికి 3.75 లక్షల కోట్లు ఏటా నష్టం సంభవిస్తోందని ప్రపంచ బ్యాంకు విశ్లేషణ వెల్లడిస్తోంది. పర్యావరణం పరిరక్షణ విడివిడిగా ఏ దేశానికి ఆ దేశం చేపట్టడం వల్ల సాధ్యంకాదు. దేశాల ఉమ్మడి పరస్పర సహకారంతో రూపొం దించిన ప్రణాళికల వల్లనే ఇది సాధ్యమవుతుంది. విచ్చలవిడిగా చెట్లునరికి వేయడం, అరణ్యాలను దహించివేయడం, కొండలను దొలిచివేసి నిర్మాణాలు చేపట్టడం,వాగులు, సెలయేర్లకు అడ్డుకట్టలు వేసి ప్రాజెక్టులు చిన్నవి పెద్దవి చేపట్టడం, పచ్చదనం మచ్చుకైనా కనపడకుండా మాయచేయడం ఇవన్నీ మానవ వికృత చేష్టలే. ఏ దేశానికి ఆ దేశంలోని పాలకులు, నేతలు తమ స్వార్థ ప్రయోజనా లకు వీలుగా ప్రకృతిని వికృతిగా మార్చేస్తున్నారు. వీటి పర్యవసా నమే పర్యావరణం దారుణంగా దెబ్బతింటోంది. నేల, గాలి, నీరు కలుషితమవుతున్నాయి. పర్యావరణ సమతూకం దెబ్బతింటోంది. మానవ మనుగడ క్లిష్టమవుతోంది. ఈ విపరీత పరిణామాలను వివరిస్తూ విద్యార్థి దశ నుంచే పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెరిగేలా పాఠ్యాంశాలు తయారు చేసి బోధించాలని 1991 నవంబరులో, 2003లో సుప్రీంకోర్టు ఆదేశించింది. అడవులు, నీటి వనరులు, ఖనిజసంపద, ఆహార, ఇంధన, భూవనరులు ఇవన్నీ సంరక్షించాలనివాయు, జల, ధ్వని కాలుష్యాల నివారణకు ప్రాధాన్యం ఇవ్వాలని సంకల్పించి విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘం ఆరునెలల సిలబస్ సిద్ధం చేసింది. అయినా ఆనాటి యుపిఎ ప్రభుత్వం పట్టించుకోలేదు. 2006 నుంచి ఏటా సగటున 19వేల హెక్టార్లకు పైగా అడవుల నరికివేత సాగినా ఎవరూ అడ్డుపెట్టలేకపోయారు.

మళ్లీ ఇప్పుడు ఈ అంశాలన్నీ తెరపైకి వస్తున్నాయి. మోడీ ప్రభుత్వం ఈ లోపాలను సవరించడానికి నడుం కట్టుకుని సామాజిక అటవీపెంపకాన్ని చేపట్టింది. హరితోద్యమానికి శ్రీకారం చుట్టింది. ఈ మేరకు ఏటా దాదాపు 600 కోట్ల రూపాయలు కేటాయించడానికి ప్రణాళిక రూపొందించింది. రైతుల నుంచి విద్యార్థుల వరకు ఈ ఉద్యమంలో భాగస్వాములను చేయాలన్నదే కేంద్ర ప్రభుత్వ ఆకాంక్ష. నార్వే, స్విడన్, దేశాలు ఇదే విధానాలను అవలంబిస్తూ స్వచ్ఛందసంస్థలు, సేవాసంస్థల సహకారంతో సత్ఫలితాలను సాధిస్తున్నాయి. అడవుల్లో పచ్చదనం విస్తరించేలా కాలుష్య నియంత్రణ పకడ్బందీగా సాగేలా ప్రజాజీవన స్రవంతిలో ఇవన్నీ నిత్య విధులుగా కొనసాగేలా చూడాలని కేంద్ర ప్రభుత్వం ఆశిస్తోంది. మరి ఈ ఉద్యమాలు, సంస్కరణలు ఎంత వరకు సాగుతాయో ఎంత వరకు ఫలితాలను అందిస్తాయో చూడాలి. దేశంలోని 700 మిలియన్ జనాభాకు ఈ శతాబ్దాంతానికి తట్టుకోలేని విధంగా సరాసరి ఉష్ణోగ్రతలు రెండు శాతం కన్నా ఎక్కువగా నమోదు కావచ్చని, మరో మూడు దశాబ్దాల తరువాత పగటి ఉష్ణోగ్రతలు 1 నుంచి 1.5 డిగ్రీల సెల్సియస్, అదే తీరులో రాత్రి ఉష్ణోగ్రతలు పెరుగుతాయని కౌన్సిల్ ఆఫ్ ఎనర్జీ, ఎన్విరాన్‌మెంట్ అండ్ వాటర్ (సిఇడబ్ల్యు), ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ గాంధీనగర్ సమిష్టి అధ్యయనంలో వెల్లడైంది. దీని ప్రకారం పగటి ఉష్ణోగ్రతలు ఇంతకు అంత రెట్టింపయితే కూలిపనులు చేసుకునే వారికి ఉపాధి పనుల కోసం వలసవచ్చే కూలీలకు కూడా దినదిన గండం అవుతుంది. అత్యధిక ఉష్ణోగ్రతలు ఒక డిగ్రీ పెరిగినా అనారోగ్య సమస్యలు ఎన్నో ఏర్పడతాయి. అత్యవసర వైద్య సేవలు తప్పనిసరి అవుతాయి. వడగాల్పులకు జనం పిట్టల్లా రాలిపోతుంటారు. 2015లో వడగాల్పుల కారణంగానే 2వేల మంది మృత్యువాతపడ్డారు. ఫ్రాన్సులో 2006లో వడగాల్పుల ముప్పును ఎదుర్కోడానికి ఆధునిక సాంకేతిక వైద్య విధానాలు అవలంబించి దాదాపు 4400 మందిని ప్రాణాపాయం నుంచి కాపాడగలిగారు. ఇదే దిశలో అహ్మదాబాద్, నాగపూర్ పట్టణాలు, ఒడిశా రాష్ట్రం వారు సమర్థంగాఅనర్థాలను నివారించగలిగారు. వాతావరణ మార్పులు, ఆరోగ్యంపై రెండేళ్లక్రితమే జాతీయ కార్యాచరణ ప్రణాళిక ప్రారంభమైంది. అత్యధిక ఉష్ణోగ్రతలతో సంక్రమించే అనారోగ్యాన్ని మృత్యుగండాన్ని నిరోధించడం ఈ ప్రణాళిక లక్ష్యం. వడగాల్పులకు గురైన పిల్లలకు, వృద్ధులకు తక్షణం వైద్యసాయం అందించే ఏర్పాట్లు చేయాలి. అలాగే డీ హైడ్రేషన్ ఏర్పడకుండా మంచి నీటిని ఎప్పటికప్పుడు అందించాలి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రత్యేక చికిత్సా విభాగాలు ఏర్పాటుచేయాలి. ప్రభుత్వవైద్య ఆరోగ్య, జల వనరులు, విద్యుత్ విభాగాలన్నీ సమన్వయంతో వ్యవహరిస్తేనే ఈ కష్టాల నుంచి జనం బయట పడగలుగుతారు. – (వార్త రీసెర్చ్ డెస్క్)

చంద్రబాబు మారలేదు...అబద్ధాలే అజెండా

ప్రపంచస్థాయి రాజధాని ఎక్కడ నిర్మించారో చెప్పాలి

సాగునీటిపై రూ.50వేల కోట్ల ఖర్చా? ఎక్కడ పెట్టారు?

ఇరిగేషన్ ప్రాజెక్టులపై శ్వేతపత్రం విడుదల చేయాలి: వైఎస్సార్సీ నేత బొత్స సత్యనారాయణ

హైదరాబాద్, జనవరి 8 ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నోరు తెరిస్తే అబద్ధాలేనని, సాగునీటి ప్రాజెక్టులపై రూ.50వేల కోట్లు ఖర్చు చేశానని అబద్ధాలు చెబుతున్నారని వైఎస్సార్సీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ అన్నారు. సోమవారం వైఎస్సార్సీ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రాజెక్టుల వాస్తవ పరిస్థితి చేసిన ఖర్చుపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కొత్త సంవత్సరంలోనైనా చంద్రబాబు వాస్తవాలు చెబుతారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ప్రాజెక్టులపై రూ.50వేల కోట్లు ఖర్చు చేశానని చెప్పడంపై బొత్స ఆశ్చర్యం వ్యక్తం చేశారు. కర్నూల్ సభలో చంద్రబాబు ఇరిగేషన్ ప్రాజెక్టులపై అబద్ధాలు మాట్లాడుతున్నారని, రూ.50వేల కోట్లు ఖర్చు చేశానని ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. ప్రాజెక్టులకు నాలుగు సంవత్సరంలో రూ.16వేల కోట్లు ఖర్చు చేశారంటే వ్యవసాయం మీద ఎంత చిత్తశుద్ధి ఉందో తెలిసిపోతుందన్నారు. గడిచిన నాలుగు సంవత్సరాలలో ప్రాజెక్టులపై రూ.27898 మాత్రమేనని, రూ.16186 కోట్లు మాత్రమే ప్రాజెక్టులపై ఖర్చు చేశారన్నారు. మిగిలిన అంచనాలు పెంచుకుని జిఓ నెంబర్.22 ద్వారా కాజేశారని ఆరోపించారు. ఈ సందర్భంగా ప్రతియేటా ఎంతెంత ఖర్చు చేశారో చెప్తూ శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. నాలుగ సంవత్సరాలలో రూ.1.20 లక్షల కోట్లు అప్పు చేశారని, రూ.లక్షల కోట్లు పక్కకు పెట్టినా, రూ.20వేల కోట్లు కూడా ప్రాజెక్టు ఖర్చు చేయలేకపోయారనాన్రు. రైతు రుణమాఫీ రూ.24వేల కోట్లు ఖర్చు చేశానని, చెబుతున్నారని, వాస్తవంగా రూ.12వేల కోట్లు కూడా ఖర్చు చేయ లేదన్నారు. ప్రపంచ స్థాయి రాజధాని కడతానని బీరలు పలికిన చంద్రబాబు అమరావతి శాశ్వతి రాజధానికి ఒక ఇటుక వేయలేనదన్నారు.

వైఎస్సార్సీ ఎంపి విజయసాయిరెడ్డి సభలో రాజధాని నిర్మాణానికి ఎన్ని నిధులు ఇచ్చారని, రాష్ట్ర ప్రభుత్వం ఎంత ఖర్చు చేసిందో వివరాలు అడిగితే రూ. 1583 కోట్లు ఖర్చు చేశామంటూ యుటిలైజేషన్ సర్టిఫికెట్ కేంద్రానికి ఇచ్చిందని కేంద్ర మంత్రి తెలిపారన్నారు. హైదరాబాద్ స్థాయి కాకుండా ప్రపంచ స్థాయి రాజధాని అన్నారు. ఏదేశం వెళ్లే ఆదేశ రాజధానిలా అమరావతి రూపుదిద్దుతానని చంద్రబాబు అన్నారు. రూ.1583కోట్లు ఖర్చు చేశారు. అసలు రాజధాని ఎక్కడ నిర్మించారో తెలుపాలన్నారు. రేషన్‌కార్డులు, పింఛన్లపై చంద్రబాబు చెబుతున్నవి అబద్ధాలన్నారు. వైఎస్సార్సీ నేత అంబటి రాంబాబు హౌజ్ అరెస్టు చేయడం ఎంత వరకు సమంజసం అన్నారు. జన్మభూమి కమిటీల పేరుతో నిజమైన లబ్ధిదారులకు పెన్షన్ అందడం లేదని రాంబాబు వాస్తవం చెప్పే, టిడిపి ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న అందరికి అందుతున్నాయంటూ పేర్కొనడం, సవాలు విసరడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో ఆయన్ను అరెస్టు చేయడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టుపై కేంద్రం మీద రాష్ట్రం, రాష్ట్రం మీద కేంద్రం చెప్పుకుంటున్నారన్నారు. చంద్రబాబుకు తన పాలనపై నమ్మకం లేక,క్షుద్రపూజలు, కోటల్లో తవ్వకాలు చేస్తున్నారని బొత్స ఎద్దేవా చేశారు. మంత్రి దేవినేని ఉమా మాటల గారడి చేస్తున్నారన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తే ప్రజాకోర్టులో శిక్షిస్తారన్నారు.

ప్రశ్నించే ధిక్కార కులాలను, గళాలను

హిందూ శక్తులు దారుణంగా హత్యలు చేస్తున్నాయి

విరసం నేత వరవరరావు



విరసం మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న విరసం నేత వరవరరావు

చిక్కడపల్లి, జనవరి 8 ప్రభాతవార్త: ప్రశ్నించే ధిక్కార కులాలను, గళాలను హిందూ బ్రాహ్మణీయ శక్తులు దారుణంగా హత్యలు చేస్తున్నాయని విరసం నేత వరవరరావు విమర్శించారు. సోమవారం బాగ్ లింగంపల్లి సుందరయ్య కళానిలయంలో విప్లవ రచయితల సంఘం మహాసభల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వరవరరావు మాట్లాడుతూ సంస్కృతి, బ్రాహ్మణీయ హిందూ ఫాసీజం పేట్రేగి ప్రజలు ఏం తినాలో, ఏమి చూడాలో, ఏం చదవాలో, ఎలా జీవించాలో శాసిస్తుందని ఆరోపిచారు. బ్రాహ్మణ సంస్కృతి తప్ప మరే సంస్కృతి, బావాలను పాలకులు సహించడం లేదన్నారు. అందులో భాగంగానే అనేక హత్యలు, దాడులు జరుగుతున్నాయని, బ్రాహ్మణీయ ఫాసిజం పన్సారే, దభోల్కర్, కల్బుర్గి, సీనియర్ జర్నలిస్టు గౌరీ లంకేష్‌లను హతమార్చిందన్నారు. ఈ పరంపరలోనే శాతవాహన విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ సూరేపల్లి సుజాతపై తప్పుడు ఆరోపణలతో దుష్ప్రచారం చేస్తూ దాడి చేశారన్నారు. విజయవాడలో కవి స్మైబాబపై కొంతమంది శక్తులు కవి సభను అడ్డుకున్నారని, ఇది భావ ప్రకటనపై దాడిగా తాము ఖండిస్తున్నామన్నారు. సాహిత్య, సాంస్కృతిక రంగాలలో నిషేదాలు, నిర్భందాలను పాలకులు మోపుతున్నారని, దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీతో బ్రాహ్మణీయ సంస్కృతిని నిల బెడుతున్న ఈ సంక్షోభకాలంలో 26వ విరసం మహాసభలు మహబూబ్‌నగర్‌లో జరుపుకుంటున్నామన్నారు. ప్రజాసాహిత్యాన్ని, సంస్కృతిని కాపాడుకుంటూ సుబ్బారావు పాణిగ్రహి వారసత్వంతో ఎత్తిపడుతూవిరసం కృషి చేస్తుందన్నారు. నల్లమల్ల అమరుల త్యాగాలను ఎత్తిపడుతూ మార్క్స్, లెనిన్, మావో ప్రాపంచిక వెలుగులో నక్సల్బరీ పంథాను ప్రచారంచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి మాట్లాడుతూ జనవరి 13,14 తేదీలలో జరిగే విరసం మహాసభలలో ప్రొఫెసర్ ఆనంద్ తేల్ తుంబ్డే, ప్రొఫెసర్ హరగోపాల్, వరలక్ష్మి, పాణి, ఉదయ్‌భాను, సుధాకర్, ప్రభాకర్, ప్రొఫెసర్ కాశీం వివిధ అంశాలపై ప్రసంగిస్తారన్నారు. దీంతో పాటు కొత్త పుస్తకాలను ఆవిష్కరించడంజరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విరసం కార్యవర్గసభ్యులు ప్రొఫెసర్ కాశీం, రాము, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

కృత్రిమ మేధస్సుతో 'కోతలు' తప్పవా?



మితిమీరిన టెక్నాలజీతో టెక్కీలకు తప్పని తిప్పలు

రోబోల ప్రవేశంతో మానవవాళికి ముంచుకొస్తున్న ముప్పు

ప్రత్యామ్నాయ మార్గాల వైపుకు వెళ్లాలని సూచిస్తున్న నిపుణులు

హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త: ప్రపంచం టెక్నాలజీతో దూసుకుపోతుందా? మితిమీరిన టెక్నాలజీతో మానవవాళికి ముప్పు తప్పదా? అంటే అవుననే అంటున్నాయి నిపుణుల వర్గాలు. రాళ్లను రాప్పాడించి అగ్గి పుట్టించడం దగ్గర నుంచి, రోబోలను సృష్టించడం వరకు ఏదైనా మానవునికే సాధ్యం. ఈ భూమి మీద మానవవాళికి సాధ్యంకానిది అంటూ ఏది లేదు. కాల క్రమేణా ఆధునిక పరిణామం, సాంకేతిక అభివృద్ధి పేరిట, మానవుడు తనను తాను నశింపజేసుకొనే పరిస్థితిని తీసుకొస్తున్నాడు. కాలంతో పాటు సమాజం కూడా ముందుకు వెళ్లాలి అంటారు పెద్దలు కానీ, ముందుకు వెళ్లే క్రమంలో ముందు చూపు కూడా ఉండాలంటున్నారు నిపుణులు. ప్రస్తుతం మానవుడు తాను చేసే పనిలో ఆలసిపోకుండా, తక్కువ సమయంలో ఎక్కువ పనిని చేసేందుకు, తన శక్తిని ధారపోసి, తనకంటే అతి ఎక్కువ పనిని చేసేందుకు మరమనిషి అనే నిర్జివ జీవిని సృష్టించాడు. ప్రస్తుతం అదే రోబో పేరిట హల్‌చల్ అవుతుంది. మొదట ఇది తయారు చేసిన తర్వాత దేశంలో నూతన ఒరవడులు సృష్టించబోతున్నాం అని వెల్లడించిన శాస్త్రవేత్తలు, కొన్ని రోజులు తర్వాత మానవజాతికి ఇది హాని చేసే ప్రమాదం ఉందని అభిప్రాయపడ్డారు. వాస్తవంగా రోబోలు సమాజంలో రావడం గర్వించదగ్గ విషయమే అయినప్పటికీ, అవి మితిమిరితే మానవవాళి మనుగడకు ముప్పు వాటిల్లే అవకాశం ఉంది. ఈ రోబోల ప్రభావంతో అనేక రంగాలు మీద ఆధారపడి పనిచేసే మానవుడికి తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉంది. ముఖ్యంగా ఐటీరంగంలో పనిచేసే నిపుణులకు వీటి ప్రభావం తీవ్రంగా పడే అవకాశం ఉంది. ఈ కృత్రిమ మేదస్సు(ఏఐ) పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే, కొత్త ఒరవడిలో భాగంగా కొంత తక్కువ ఉద్యోగాలు లభించినా, తర్వాత క్రమక్రమంగా పెరుగుతాయని విశ్లేషకులు చెబుతున్నారు. నిజానికి ఆటోమేషన్ విస్తరించే కొద్ది, సంస్థలు నైపుణ్యతను పరిగణలోకి తీసుకుంటాయి. అధిక నైపుణ్యం ఉన్న వారికే ప్రాధాన్యం ఇచ్చి, ఇపృటి వరకు ఉన్న కొలువు విధానాలకు స్వస్తి చేప్పాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. దాంతో ఈ మార్పులు వలన అనేక సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. వాస్తవంగా కృత్రిమ మేధస్సు అంటే మానవుడు ఆ మరమనిషి లేక పరికరంలో ఏదైతే నిక్షిప్తం చేసి ఉంటాడో, అంత వరకే ఆ పని పూర్తవుతుంది. తర్వాత ఆడిషనల్‌గా ఏదైనా పని చేయాలంటే, రోబోలతో సాధ్యం కాదు. కానీ దాదాపు 10 మంది చేసే పనిని ఈ కృత్రిమ మేధస్సు ఒకటి చేయగలదు. సర్వర్ అప్‌డేట్, క్లయింట్ కాల్స్, డేటా ఎంట్రీ, గ్రూప్ కమ్యూనికేషన్స్, మెయిల్స్ తదితరవన్నీ చేయాలంటే సుమారు ఐటీరంగంలో 7 నుంచి 10 మంది అవసరం అవుతుంది. కానీ ఒక రోబోలో ఈ వ్యవస్థని ఇమిడింప చేస్తే, అవి సక్రమంగా విధులు నిర్వర్తిస్తాయి. మనిషి చేసే సమయం కంటే 4 రెట్లు మందుగానే పనిని పూర్తి చేస్తాయి. దీంతో ఆ నిపుణులను తొలగించాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. వీటి పనితీరుకు పలురంగాల్లో ఉన్న సంస్థలకు లాభాదాయకమే అయినా, అప్పటి వరకు పనిచేసినా సిబ్బందికి మాత్రం ఒడి దుడుగులు తప్పవు. చాలా కంపెనీలు ఇప్పటికే ఈ ఉద్యోగులను తొలగించేశాయి. మరి కొన్ని కంపెనీలు తొలగించే పనిలో ఉన్నాయి. మరి కొన్ని కంపెనీలు నిపుణులను తొలగించే ప్రణాళికలను సిద్ధం చేసుకొంటాయి. కొలువు కోల్పోకుండా ఉండాలంటే ఐటీ నిపుణులు కొత్త సాంకేతికతను అప్‌డేటేడ్‌గా నేర్చుకొని ఉండాలని పలువురు సీనియర్ నిపుణులు చెబుతున్నారు. భవిష్యత్‌లో కృత్రిమ మేధో నిపుణులకు మాత్రం డిమాండ్ అధికంగా ఉంటుందని, అన్ని రంగాల్లో కృత్రిమ మేధ తప్పనిసరి అవుతోందని వారు పేర్కొంటున్నారు. ఇప్పటికే పలు కంపెనీలు ఈ సాంకేతికతో కూడిన పరికరాలను, కంప్యూటర్లను, తయారు చేసే పనిలో నిమగ్నమయ్యాయి. రాబోయే ఆటోమేషన్ కాలంలో గేమ్ ప్లేయింగ్, స్పీచ్ రికగ్నేషన్, లాంగ్వేజీ డిటెక్షన్, కంప్యూటర్ విజన్, రోబోటిక్స్, వంటి రంగాల్లో అవగాహన ఉన్న వారికి ఉద్యోగవకాశాలు అధిక స్థాయిలో ఉంటాయని పలువురు నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. ఇప్పటికే మన దేశంలో చాలా సంస్థలు ఆర్టిఫిషియల్ కోర్సులను అందుబాటులోకి ఉంచాయి. వాస్తవంగా 2050 నాటికి భారతీయుల జనాభా 167.6 కోట్లకు పెరుగుతుందని పాప్యులేషన్ రిఫరెన్స్ బ్యూరో అంచనా వేసింది. అధిక జనాభా వలన అనేక సమస్యలు ఏర్పడవచ్చు. ముఖ్యంగా యువతకి ఉపాధి కల్పించటం, వారిని వృత్తి నిపుణులుగా తీర్చిదిద్దడం పెద్ద సవాలుగా మారుతుంది. ఇప్పటికే ప్రతి సంవత్సరం దాదాపు 80 వేల మంది ఇంజనీరింగ్ కోర్సులు పూర్తి చేసుకొని, కొలువుల కోసం కొట్లాడుతున్నారు. వీరిలో సుమారు 80 శాతం మంది ఐటీ రంగంపైనే ఆసక్తి చూపుతున్నారు. ఇప్పటికే ఐటీసంస్థల్లో తొలగింపులు అధికమై, ఇబ్బందులు ఎదుర్కొంటున్న సీనియర్ నిపుణులకు, ఈ రోబోలతో ప్రవేశంతో సమస్య మరింత జఠిలమయ్యే అవకాశం ఉంది. ఈ ఐటీరంగంలోనే కాకుండ పారిశ్రామిక, రక్షణ, వాణిజ్య, వైద్య, వ్యవసాయ రంగాల్లో కూడా మనుషులు చేసే పనిని అతి తక్కువ సమయంలో చేయగలవు. ఇప్పటికే పలు దేశాల్లో ఈ రోబోల యుగం నడుస్తోంది. ఇక దేశమంతా రోబోలమయమైతే మానవుల అవసరాలు క్రమేపి తగ్గిపోతాయి. దాంతో చాలా మందికి ఉపాధివకాశాలు లేక సమస్యల వలయంలో కొట్టమిట్టాడుతుంటారు. కొలువు లేక కుమిలిపోతుంటారు. ఒక వేళ కొలువు దొరికిన చాలా స్వల్ప వేతనాలతో సరిపెట్టుకోవాల్సి వస్తుంది. వీటన్నింటి నుండి గట్టేక్కాలి అంటే, ముఖ్యంగా యువకుల్లో సామర్థ్యాన్ని పెంపొందించుకోలా తయారుచేయాలి. ఒక పక్క జనాభా అత్యధికంగా పెరిగి నిరుద్యోగ సమస్య ఉంటే, మళ్లీ ఈ రోబోల ప్రవేశంతో అది ఉహాకు అందని రీతిలో పెరిగే అవకాశం ఉంది. ఆటోమేషన్, యంత్రీకరణ విస్తరించి ఉద్యోగాల్లో కోతలు ఏర్పడే అవకాశం ఉంది. ఇక మన దేశంలో వ్యవసాయం, ఇతర చిన్న రంగాలు మీద దాదాపు 50 శాతం మంది ప్రజలు ఆధారపడి జీవనోపాధిని పోందుతున్నారు.

ఈ రోబోటిక్ యుగం వస్తే, వీటిపై జీవనోపాదిని పోందే వారికి తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం నెలకొని ఉంది. దాంతో యువత ఆధునికి కాలంకు అనుగుణంగా కోర్సులను నేర్చుకోవాలని సీనియర్ నిపుణులు సూచిస్తున్నారు.

దళితుల వ్యతిరేకి టిఆర్ఎస్ ప్రభుత్వం: జగ్గారెడ్డి



మీడియాతో మాట్లాడుతున్న జగ్గారెడ్డి

సైదాబాద్, జనవరి 8 ప్రభాతవార్త: టిఆర్ఎస్ ప్రభుత్వం దళిత వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని కాంగ్రెస్ పార్టీ మాజీ విప్ జగ్గారెడ్డి అన్నారు. చంచల్‌గైడ జైలులో ఉన్న ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగను పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మందకృష్ణ మాదిగను టిఆర్ఎస్ ప్రభుత్వం టార్గెట్ చేసిందన్నారు. ఎస్‌సి వర్గీకరణ కోసం న్యాయబద్ధంగా ఎన్నో ఏళ్లుగా ఉద్యమం చేస్తున్న మందకృష్ణ మాదిగను గతంలో ఏ ప్రభుత్వాలు కూడ ఇబ్బందులకు గురిచేయలేదన్నారు. అయితే టిఆర్ఎస్ ప్రభుత్వం మందకృష్ణపై నాన్‌బెయిలబుల్ కేసులు పెట్టి జైలుకు పంపించి మానసికంగా ఆయనను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. ప్రజాస్వామ్యయుతంగా ఎస్‌సి వర్గీకరణ కోసం ఉద్యమం చేస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులపై కేసులు పెట్టడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. అక్రమ కేసులతో ఎంఆర్‌పిఎస్ నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని అన్నారు. హక్కుల కోసం పోరాడే అవకాశాన్ని ఇవ్వకపోడం దుర్మార్గమన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం దళితులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుందన్నారు. దళితులను ముఖ్యమంత్రి చేయకుండా కెసిఆర్ ముఖ్యమంత్రి అయినప్పటి నుంచే దళితుల వ్యతిరేకత మొదలైందన్నారు. మాదిగలు అందరు ఐక్యంగా తమ బలాన్ని నిరూపించుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఎస్‌సి వర్గీకరణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు.

దేవాదాయ శాఖను ప్రక్షాళన చేయండి

ఎపి సిఎం చంద్రబాబుకు మాజీ సిఎస్ ఐవైఆర్ లేఖ

హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్‌లో దేవాదాయ శాఖను ప్రక్షాళన చేయాలని ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఐవైఆర్ కృష్ణారావు సీఎం చంద్రబాబు నాయుడుకు లేఖ రాశారు. రాష్ట్రంలోని దేవాలయాలను ఆదాయ వనరుగా చూడవద్దనీ, అలా చేయడం వలన సామాన్యులకు ఇబ్బంది కలుగుతోందని పేర్కొన్నారు. ఆలయాలలో నియామకాలకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. ఈమేరకు సోమవారం ఐవైఆర్ సీఎం చంద్రబాబుకు లేఖ రాశారు. విజయవాడలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో తాంత్రిక పూజల ఘటన వెలుగు చూసిన నేపథ్యంలో ఆయన స్పందించారు. గత కొంతకాలంగా రాష్ట్రంలోని దేవాలయాలలో రాజకీయ జోక్యం ఎక్కువైందనీ, ప్రభుత్వం నామినేట్ చేసిన దేవాలయాల పాలక మండలి సభ్యులు దేవాలయాల ప్రతిష్టను పెంచడానికి బదులు తమ పదవులను వ్యక్తిగత పనులకు వాడుకుంటున్నారని లేఖలో పేర్కొన్నారు. ఇటీవల టీటీడీ బోర్డు సభ్యుడు శేఖర్‌రెడ్డి అక్రమ ఆదాయం కలిగి ఉన్న కేసులో అరెస్టయ్యారనీ, ఆయనే కాకుండా గతంలో టీటీడీ బోర్డు చైర్మన్లుగా వ్యవహరించిన వారు సైతం అవినీతి ఆరోపణలలో ఇరుకున్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. 1987 దేవాదాయ శాఖ చట్టం సవరణకు ముందు రాష్ట్రంలోని చిన్న ఆదాయ వనరులుగా ఉన్న దేవాలయాల పాలనా వ్యవహారాలను ట్రస్టీలే చూసుకునే వారనీ, అయితే చట్ట సవరణ తరువాత ప్రభుత్వం నియమించిన పాలక మండళ్లు దేవాలయాలను రాజకీయ వేదికలుగా మారుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో దేవాలయాలకు పాలక మండళ్లను నియమించే విషయంలో అత్యంత జాగ్రత్తతో వ్యవహరించాలనీ, దీనిపై ప్రభుత్వం దృష్టి సారించాలని సూచించారు. ఇకపై ఏపీపీఎస్‌సీ వంటి ప్రభుత్వ సంస్థల ద్వారా దేవాలయాల పాలక మండళ్లను నియమించినట్లయితే ఈ పరిస్థితి తలెత్తే అవకాశం ఉండదన్నారు. గతంలో ప్రభుత్వం దేవాదాయ శాఖలో జోక్యం లేకపోవడం వల్ల ఇలాంటి పరిస్థితులు ఉండేవి కావనీ, ఈ పరిస్థితిని మార్చాల్సిన అవసరం ఉందని ఐవైఆర్ అభిప్రాయపడ్డారు.

జిడిపిలో 8 శాతం మౌలిక సదుపాయాల అభివృద్ధికి వెచ్చించాలి

తెలంగాణా ఐటి ప్రిన్సిపల్ సెక్రటరి జయేష్ రంజన్

హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త : జిడిపిలో 8 శాతం మౌలిక సదుపాయాల అభివృద్ధి పరుచడానికి వెచ్చించాల్సిన అవసరం ఉందని తెలంగాణ ఐటి ప్రిన్సిపల్ సెక్రటరి జయేష్ రంజన్ అన్నారు. మర్రిచెన్నారెడ్డి మానవవనరుల అభివృద్ధిసంస్థలో ఇండియన్ ఫారెస్టు సర్వీసెస్ అధికారుల శిక్షణా తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో జయేష్ రంజన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పబ్లిక్ ప్రైవేట్ పాట్నర్‌షిప్ (పిపిపి) లో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వ అటవీ, పర్యావరణ మంత్రిత్వ శాఖ స్పాన్సర్ చేస్తోంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పెట్టుబడులను ఆకర్శించడానికి పిపిపి మోడల్ అనువైనదని అన్నారు. ఈ తరహా విధానంలో సేవల్లో నాణ్యత పెరుగుతుందన్నారు. పిపిపి ప్రాజెక్టులు విజయవంతం కావడానికి కీ ఫ్యాక్టర్స్ గురించి మాట్లాడారు. పిపిపి ప్రాజెక్టు వల్ల ప్రభుత్వ రంగంలో సరైన నైపుణ్యత వల్ల ప్రాజెక్టుల అభివృద్ధి, నిర్వహణ, పారదర్శకత ఉంటుందన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు పిపిపి విధానంలో అనేక మెగా ప్రాజెక్టులను అమలు చేశాయన్నారు. అందుకు ఉదహారణగా హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఏర్‌పోర్ట్, హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు, హైటెక్ సిటీ, కన్వెన్షన్ సెంటర్ అండ్ ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్, మైండ్ స్పేస్ ఐటి పార్క్ ప్రాజెక్టు, హైదరాబాద్ మెట్రో రైల్ ను ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులు హైదరాబాద్‌కు గర్వకారణంగా నిలిచాయన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అటవీ , పర్యావరణ అభివృద్ధి కార్పొరేషన్ వైస్ చైర్మన్ చందన్ మిత్ర, ఎంసిఆర్ హెచ్‌ఆర్‌డి డీన్ ఆఫ్ స్టడీస్ డా. గౌతం పింగ్లె, ఎండిసి సోసియేట్ ప్రొఫెసర్ గోవింద్ రాజ్ ప్రభృతులు పాల్గొన్నారు.

కడియంను కలిసిన మైనారిటీ కమిషన్ వైస్ చైర్మన్

హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త : తెలంగాణ మైనారిటీ కమిషన్ వైస్ చైర్మన్‌గా నియమితులైన రాజారపు ప్రతాప్ సోమవారం నాడు ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరిని సచివాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయన మంత్రికి పుష్పగుచ్ఛం ఇచ్చారు. మర్యాదపూర్వకంగానే ఉప ముఖ్యమంత్రిని కలిసినట్లు ఆయన తెలిపారు. వైస్ చైర్మన్‌గా నియమితులైన ప్రతాప్‌కు కడియం శుభాకాంక్షలు తెలిపారు.

దేశ వ్యాప్తంగా ప్రతీ గంటకు ఓ విద్యార్థి ఆత్మహత్య


ఆందోళనకు గురిచేస్తున్న భావి పౌరుల బలవన్మరణాలు

2014-2016 మధ్య కాలంలో దేశంలో 26,466 మంది ఆత్మహత్య

కార్పొరేట్ చదువుల ఒత్తిళ్లు, వ్యక్తగత ఇబ్బందులు, మానసికంగా కృంగిపోవడం, డ్రగ్స్ వ్యవహారాలు, తోటి వారితో పోటీపడలేక పోవడం ప్రధాన కారణాలు విద్యార్థులకు చదువులతో పాటు క్రీడలు, వినోదం కలిగించే పర్యటనలు, యోగా వంటివి భాగం చేయాలంటున్న నిపుణులు

అత్యధిక ఆత్మహత్యలు మహారాష్ట్రలో, ద్వితీయ స్థానం పశ్చిమ బెంగాల్, మూడవ స్థాయిలో తమిళనాడు

హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త: నేటి విద్యార్థులే రేపటి పౌరులనేది అందరికి తెలిసిందే. విద్యార్థులు ఏ దేశానికి అయినా భవిష్యత్ వనరుగా చెబుతుంటారు. ఇలా విద్యార్థులను కాపాడుకునేందుకు అనేక దేశాలు అనేకానేక చట్టాలు చేయడంతో పాటు వారి కోసం ప్రత్యేకంగా కొన్ని హక్కులు కలి ్పంచి వాటిని కఠినంగా అమలు చేస్తున్నాయి కూడా. ఇక భారత్‌కు వచ్చే సరికి ఇదంతా హుష్ పటాక్...అన్నట్లుగా వుందని చెప్పాలి. ఇండియాలో భావి పౌరులుగా వున్న విద్యార్థులు గంటకు ఒకరు చొప్పున ఆత ్మహత్యలకు పాల్పడుతున్నారు. ఈ గణాంకాలు కేంద్ర హోం శాఖ స్వయానా వెల ్లడించడం అన్ని వర్గాలను ఆందోళనకు గురి చేయసాగింది. కార్పొరేట్ చదు వుల ఒత్తిళ్లు, వ్యక్తి గత ఇబ్బందులు, మానసికంగా కృంగి పోవడం, తోటి వారితో పోటీపడలేక పోవడం, డ్రగ్స్‌కు బానిసవలడం వంటి కారణాల వల్ల విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడుతున్నట్లు హోం శాఖ పరిశీలనలో తేలింది. విద్యార్థుల ఆత్మహత్యలను నివారించేందుకు వారికి చదువులతో పాటు క్రీడలు, వినోదం కలిగించే పర్యటనలు, యోగా వంటివి భాగం చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. మొత్తం మీద విద్యార్థుల ఆత్మహత్యలు మహారాష్ట్రలో ఎక్కువగా వుండగా పశ్చిమ బెంగాల్ ద్వి తీయ, తమిళనాడుతృతీయ స్థానంలో వున్నాయి. 2014 నుంచి 2016 వరకు దేశ వ్యాప్తంగా 26,466 మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారంటే భావి పౌరుల బలన్మరణాలు ఏ స్థాయిలో వుందో ఊహించుకోవచ్చు. తెలుగు రాష్ట్రాల్లో కూడా విద్యార్థుల బలవన్మరణాలు అధికంగానే వుండడం గమనార్హం. దేశంలో విద్యార్థుల ఆత్మహత్యలు ఇటీవల కాలంలో ఆందోళన కలిగించే స్థాయికి పెరగడం సాక్షాత్ కేంద్ర ప్రభుత్వానికే ఆందోళన గురి చేయసాగింది. దేశ వ్యాప్తం గా జరుగుతున్న అన్ని మఖ్యమైన నేరాలను పరిగణలోకి తీసుకుని వాటిని నివారించేందుకు తీసుకోవాల్సి న చర్యలపై కేంద్రం ఇటీవల జరిపిన పరిశీలనలో విద్యార్థుల బల వన్మరణాలు షాక్‌కు గురిచేశాయి. పదులు కాదు వంద ్లు కాదు ఏకంగా వేల సంఖ్యలో విద్యార్థులు ఒట్టి పుణ్యానికి తనువులు చాలిస్తున్న వైనం కేం ద్రంతో పాటు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను కలవరానికి గురి చేస్తోంది. విద్యార్థుల ఆత్మహత్యలు ఏ ఒక్క రాష్ట్రానికో మరేదైనా ప్రాంతానికో పరిమితం కాలేదు. దేశ వ్యాప్తంగా అన్ని రా ష్ట్రాలతో పాటు కేంద్ర పాలిత ప్రాంతాలలో కూడా ఈ తరహా ఘటనలు ప్రమాకర స్థాయికి చేరడం గమనార్హం. 2014 నుంచి 2016



మధ్య కాలంలో దేశ వ్యాప్తంగా 26.466 మంది విద్యార్థులు అనేక కారణాలతో ఆత ్మహత్యలకు పాల్పడ్డారు. ఇందులో మహారాష్ట్రలో అత్యధికంగా 3771 మంది, పశ ్చిమ బెంగాల్‌లో 2532, తమిళనాడులో 2789, మధ్యప్రదేశ్‌లో 2108, ఛత్తీస్‌గడ్‌లో 1779, ఇతర రాష్ట్రాలలో 13487 మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారు. 2016 ఏడాదిలో వెలుగు చూసిన ఘ టనలను పరిశీలిస్తే మహారాష్ట్రలో 1350, పశ్చిమ బెంగాల్‌లో 1147, తమిళనాడులో 981, మధ్యప్రదేశ్‌లో 838, ఛత్తీసగడ్‌లో 633, ఇతర రాష్ట్రాల్లో 4525 మం ది ఆత్మహత్యలకు పాల్పడ్డారు. విద్యార్థుల ఆత్మ హత్యల విషయంలో తెలుగు రాష్ట్రాలకు సంబ ంధించిన గణాంకాలు హోం శాఖ వెల్లడించనప ్పటికీ ఈ రెండు రాష్ట్రాల్లో కూడా ఏటా 500 మందికి పైగా విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్లు పోలీసులు చెబుతున్నారు. ఇటీవల కాలంలో కార్పొరేట్ కాలేజీల్లో తరచూ ఈ తరహా ఘటనలు జరుగుతుండడం సంచలనం రేకెత్తిస్తుండడం తెలిసిందే. ఇందులో జాతీయ స్థాయిలో పేరుగాంచిన విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులే అధికంగా ఆత ్మహత్య లకు పాల్పడుతుండడం విశేషం. కార్పొరేట్ చదువుల ఒత్తిళ్లు, వ్యక్తగత ఇబ్బ ందులు, మానసికంగా కృంగిపోవడం, డ్రగ్స్ వ్యవహారాలు తోటి వారితో పోటీపడలేక పోవడం ప్రధాన కారణాలు

ఇక విద్యార్థుల ఆత్మహత్యలకు గల కారణాలపై పోలీసుల పరిశీలనలో తేలిన అంశాలు ఏమిటంటే కార్పొరేట్ చదువుల ఒత్తిళ్లు ఎక్కువగా వుండడం మొదటిదిగా తేలింది. గడచిన కొన్నేళ్లుగా కార్పొరేట్ విద్యా సంస్థలు విద్యార్థులు ర్యాంకుల కోసం తరగతి గదుల్లో బంధిస్తుండడం, దీనిపై విద్యార్థుల నుంచి వ్యతిరేకతలు వస్తుండడం తెలిసిందే. ఈ క్రమంలోనే కార్పొరేట్ విద్యా సంస్థల్లో విద్యార్థుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయి. ఇక దీంతో పాటు వ్యక్తిగత ఇబ్బందులు, కుటుంబ నేపథ్యం, మాన సికంగా కృంగి పోవడం, డ్రగ్స్‌కు బానిసలుగా మారడం, తోటి వారితో పోటీపడలేక పోవడం వంటి కారణాలు కూడా విద్యార్థుల ఆత్మహత్యలకు ప్రధాన కారణాలుగా పోలీసుల పరిశీలనలో త ేలింది. గడచిన కొన్నేళ్లుగా మాదకద్రవ్యాలకు బాని సలుగా మారిన కొందరు విద్యార్థులు అవి దొరకని పక్షంలో ఆత ్మహత్యలకు పాల ్పడుతున్నారు. తోటి విద్యార్థులకు మంచి ర్యాంకులు వచ్చి తాము ఫెయిల్ అయిన ఇంకొందరు విద్యార్థులు కూడా త నువు చాలిస్తున్నారు. ఇంకొందరు విద్యార్థులు ఇటీ వల వచ్చిన బ్లూ వెల్ గేమ్ కారణంగా ఆత్మహ త్య లకు పాల్పడ్డారు. ఇలా అనేక కారణాల వల్ల విద్యా ర్థులు చిన్న వయస్సులోనే తనువు చాలిస్తూ కన్న వారికి కడుపుకోత మిగుల్చు తున్నారు. తమ బిడ్డల భవిష్యత్తు కోసం అహర్నిషలు శ్రమిస్తున్న తల్లి దండ్రులు తమ కళ్ల ముందే ఆత్మహత్యలు చేసుకుంటుండడంతో తల్లడిల్లి పోతున్నారు. విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు పటిష్ట కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలంటున్న మానసిక వైద్య నిపుణులు దేశవ్యాప్తంగా విద్యార్థుల వరుస ఆత్మహత్యలు అన్ని వర్గాలను కలవర పరుస్తున్న నేపథ్యంలో వీటి నివారణకు పటిష్టమైన కా ర్యాచరణ ప్రణాళికను అమలు చేయాల ని మా నసిక వైద్య నిపుణులు అంటున్నారు. విద్యార్థులకు చదువులతో పాటు క్రీడల్లో భాగస్వామ్యం చే యాలని, ఇదే సమయంలో వారికి వయస్సుకు తగిన వినోదం అందించేందుకు పర్యటనలు ఏర్పా టు చేయాలని, యోగా, క్రీడా విద్యలో ప్రావిణ్యం కల్పించాలని వారు చెబుతున్నారు. ఇదే సమ యంలో విద్యార్థులతో ఉపాధ్యాయులు, వారి తల్లి దండ్రులు ఒకే వేదికపై తరచూ సమావేశమవ్వాలని దీనివల్ల ఎవరైనా విద్యార్థి ఇబ్బందుల్లో వుంటే వాటిని గుర్తించి వెంటనే పరిష్కరించేందుకు ఆస్కారం వుంటుందని వారు తెలిపారు. ఒకప్పుడు పరీక్షలకు సంబంధించిన ఫలితాలు వెలువడిన సమయంలోనే విద్యార్థుల ఆత్మహత్యలు వుండేవని, నేడు అన్ని సమయాలలో ఇ ది నిత్యకృత్యంగా మారడం కచ్చితంగా ఆందోళన కలిగించే అంశమని మానసిక వైద్య నిపుణులు అంటున్నారు. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా నడుం బిగించి భావి పౌరుల బలవన్మరణాలను నిరోధించేందుకు సమిష్టిగా కృషి చేయాలని వారు సూచిస్తున్నారు. విద్యార్థుల ఆత్మహత్యలు ఆందోళన కలిగించే స్థాయికి చేరిన నేపథ్యంలో వెంటనే దీనిపై కదలకుంటే రాబోయే రోజుల్లో ఇది ప్రమాదకర స్థాయికి చేరే వీలుందని వారు హెచ్చరిస్తున్నారు.

24గంటల విద్యుత్‌తో భూగర్భజలాలు అడుగంటుతున్నాయి

సిఎల్పీ ఉపనేత కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి 8 ప్రభాతవార్త తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న 24గంటల విద్యుత్ వల్ల రాష్ట్రంలో భూగర్భజలాలు పడిపోతున్నాయని దీనిపై రైతాంగం ఆందోళనతోఉందని సిఎల్పీ ఉపనేత కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలోనే నల్గొండ జిల్లాలో ప్రయోగాత్మకంగా ప్రారంభించినపుడే గ్రామాల్లో రైతులు ఫిర్యాదులు ఇచ్చినట్లు చెప్పారు. కరెంటు సరఫరాతో 10 నుంచి 20 ఫీట్ల వరకు భూగర్భజలాలు తగ్గిపోయాయని వివరించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ దీనిపై రివ్యూ చేసి వివరాలు తెలుసుకోవాలన్నారు. రోజుకు 12గంటలు రెండు విడుతల్లో విద్యుత్ సరఫరా చేస్తే రైతులకు లాభం చేకూరుతుందన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం నిర్మాణం పూర్తయి భూగర్భజలాలు పెరిగితే సమస్య ఉండదన్నారు. నల్గొండజిల్లా మాడుగుల పల్లిలో మండలంలో రైతులు వ్యవసాయ పంపుసెట్ల సర్వీసు చార్జీలు చెల్లించలేదని, విద్యుత్ అధి కారులు పంపుసెట్ స్టాటర్‌లను తీసుకొని పో తున్నారని ఆరోపించారు. రైతులు యాసంగి పంట వేసుకునే సమయంలో విద్యుత్‌అధికారుల చర్యల వల్ల రైతాంగం ఇబ్బందులు పడుతున్నారని ఆరో పించారు. ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు మందకృష్ణ అరెస్టు చేయడం ప్రజాస్వామికమని విమర్శించారు. తెలంగాణ వచ్చాక ప్రజాస్వామ్యం లేకుండా పోయిందని, నియంత పాలన నడుస్తోందని ఆరోపించారు. భారతి మృతిపట్ల అసెంబ్లీలో ప్రకటన చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి అఖిలపక్షాన్ని ఢిల్లీ తీసుకొని వెళ్తానని చెప్పి విస్మరించారని అన్నారు. దళిత ముఖ్యమంత్రి దళితులకు మూడెకరాలు భూమి అంటూ దళితులను కెసిఆర్ మోసం చేస్తూ వస్తున్నారని విమర్శించారు. టిపిసిసి అధ్యక్షునిగా ఉత్తమ్ కుమార్‌రెడ్డిని కొనసాగింపుపై అడిగిన ప్రశ్నకు స్పందించిన కోమటిరెడ్డి పార్టీ అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంటామని తెలిపారు.

గతంలో తాను పిసిసి అధ్యక్ష పదవి ఆశించానని అది ఇప్పు డు గడిచిన విషయమని పేర్కొన్నారు. ప్రతి నేత 10మంది ఎమ్మెల్యేలను గెలిపించుకుని రాష్ట్రంలో అధికారంలోకి రావడమే లక్ష్యమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల త్యాగాలను గుర్తించి సోని యాగాంధీ రాష్ట్రాన్ని ఇచ్చిందని, అయితే దానికి భిన్నంగా నేడు ప్రభుత్వం నడుస్తోందన్నారు. గొర్లు, బర్లు, చేపల కోసం తెలంగాణ రాలే దన్నా రు. రాష్ట్రంలో పార్టీని గెలిపించు కోవడానికి తన వంతు కృషి చేస్తానని వెంకట్‌రెడ్డి స్పష్టం చేశారు.

రిపబ్లిక్ పెరేడ్‌కు ఎంపికైన ఎల్పీయు విద్యార్థి అంబికా మిశ్రా

న్యూఢిల్లీ, జనవరి 8, ప్రభాతవార్త: రిపబ్లిక్ పేరేడ్ కోసం ఎల్పీయు విద్యార్థులు ఎంపికయ్యారు. దేశ వ్యాప్తంగా ఉన్న లక్షలాదిగా ఉన్న ఎన్ఎస్ఎస్ విద్యార్థుల్లో అంబికా మిశ్రా ఎంపికయ్యారు. బిటెక్ ఈసీఈ రెండవ సంవత్స రం చదువుతున్న ఆమె ఎన్ఎస్ఎస్ వాలంటీర్‌గా ఎంపికయ్యారు. ఈ సందర్భంగాఆమెకు భారత రాష్ట్రపతి టెస్టిమోనియల్స్ ప్రధానం చేయనున్నారు. మిలిటరీ, నావీ, వైమానిక దళంతో పాటు పారా సైనిక దళాలతో కలిసి ఆమె పేరేడ్‌ను నిర్వహించనున్నారు. అదే విధంగా కథక్ ప్రదర్శన కూడా ఇవ్వనున్నారు. ఆమె కథక్ ప్రదర్శన కంటే ముందుగా ఎల్పీయు విద్యార్థులు డెబన్ష చౌహాన్, సంగీతల ధర్కర్, నిధి నాయన్, నెహాల్ అగర్వాల్, అంజ్లి భగత్ ఇప్పటికే పలు ఆర్‌డీ పరేడ్‌లో పా ల్గొన్నారు. ఎన్ఎస్ఎస్‌లో ఒకరు లిబలీ ప్రొఫెషనల్ యూ నివర్సిటీ, అంబికా మిశ్రా న్యూఢిల్లీలో ఇండియా గేట్లో జరుపుకునే జాతీయ రిపబ్లిక్ పరేడ్ - 2018 కోసం ఎంపిక చేశారు. బీటెక్ ఈసీఈ రెండవ సంవత్స రం చదువు తున్న ఎల్పీయు విద్యార్థులకు ఇదో గొప్ప జాతీయ గౌరవం. రాష్ట్రపతి, ప్రధా నమంత్రితో పాటు ఇతర జాతీయ, అంతర్జాతీయ ప్రముఖుల ముందు ఆమె గౌరవంగా పరేడ్‌లో పాల్గొంటుంది. దేశంలోని ఎన్ఎస్ఎస్‌కు చెందిన ఐ దు ప్రాంతాల నుంచి ఎల్పీయు విద్యార్థి అంబికాను కేంద్ర క్రీడల మంత్రిత్వశాఖ ఎంపిక చేసింది. పరే డ్, సాంస్కృతిక కార్యక్రమాలు, విభిన్న సాంఘిక అంశాలపై చర్చల పాల్గొంటున్న తీరుతో పాటు సంస్కృతి వివరించే సామర్థ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఎంపిక చేశారు. ఇండియన్ మిలిటరీ, నావీ, వైమానిక దలాలతో పరేడ్ పాల్గొనే అపేక్షత అవకాశం తనకు లభించడం గర్వంగా ఉందని పేర్కొన్నారు. ఏడు నార్త్ రాష్ట్రాలో నిర్వహించిన సెలక్షన్‌లో తాను ఎంపిక కావడం గర్వంగా ఉందన్నారు. ఉ న్నత విద్యకు ఎల్పీయును తాను ఒక గమ్య స్థా నంగా ఎంచుకున్నప్పుడు నా ఆకాంక్షలు నేర వేరుతాయని అనుకోలేదన్నారు.

తెలంగాణలో పరిశోధనలకు ప్రాధాన్యత ఇస్తాం

పరిశోధన కోసం, విద్యకు,సైన్స్ ఫెయిర్ నిర్వ వాణకు కేంద్రం నిధులు పెంచాలి

సౌత్ ఇండియా సైన్స్‌ఫెయిర్ 2018 ప్రారంభోత్సవంలో ఉప ముఖ్యమంత్రి కడియం

హైదరాబాద్,జనవరి 8 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో శాస్త్ర పరిశోధనను ప్రోత్సాహి స్తున్నామని ఉపముఖ్యమంత్రి,విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి పేర్కొన్నారు. సికింద్రాబాద్ సెయింట్ పాట్రిక్ స్కూల్‌లో సౌత్ ఇండియన్ సైన్స్ ఫెయిర్ 2018ని ఉప ముఖ్యమంత్రి ,రెవె న్యూశా ఖమంత్రి మహమూద్‌అలీ, హోంశాఖ మంత్రి నాయిని నర్సింహ్మారెడ్డి,సికింద్రాబాద్ ఎంపీ,మాజీ కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ, స్థానిక ఎమ్మెల్యే సాయన్నలతో కలిసి సోమవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్ర,సాంకేతిక ,పరిశోధనల పట్ల చిన్ననాటి నుంచే ఆసక్తి పెరుగుతుందన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం పరిశోధనలను ప్రోత్సా హించడానికే సైన్స్ పెయిర్లు నిర్వహించడానికి నిధులు ఎక్కువగా కేటాయించాలని కోరారు. శాస్త్ర విజ్ఞానాన్ని పెంపొందించకుండా దేశం ముందంజ వేయలేదని, ప్రపంచలో నెంబర్‌వన్ స్థానానికి రాలేమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ నాణ్యమైన విద్య అందించేందుకు పాటు పడు తున్నారని, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడక ముందు ఇక్కడ 296 గురుకులాలు ఉంటే తెలంగాణ వచ్చి న తరువాత మూడేళ్లలో 544 గురుకులాలను ఏర్పాటు చేసుకున్నామని చెప్పారు. వీటితోపాటు 475 కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, 194 మోడల్ స్కూళు ఉన్నాయని,వీటి ద్వారా రాష్ట్రంలో 8లక్షలమందికి నాణ్యమైన విద్య అందుతోందన్నారు. దేశంలో ఎక్కడ కూడా ఇన్ని గురుకులాలు లేవన్నారు. రాష్ట్రంలో 58లక్షల మంది విద్యార్థులుండగా 28లక్షలమంది ప్రభుత్వ విద్యాలయాల్లో,30లక్షలమంది ప్రైవేటు విద్యా లయాల్లో ఉన్నారని వివరించారు. రాష్ట్రసగటు ప్రతిలక్ష మందికి 59విద్యాలయాలు అందుబాటులో ఉండగా, దేశ సగటు ప్రతి లక్షమందికి 29విద్యాలయాలే అందుబాటులో ఉన్నాయయన్నారు. మొత్తానికి ప్రస్తుతం దేశంలో అత్యంత నాణ్యమైన విద్య తెలంగాణ ప్రభుత్వమే అందిస్తుందన్నారు. విద్యార్థులు కూడా తమ పరిశోధనల ద్వారా మానవాళి అభివృద్ధికి పాటు పడేలా కష్ట పడా లని, విద్యావకాశాలు,వసతులు ఎలా ఉన్న, గొప్ప స్థాయికి ఎదగాలన్నారు.



సైన్స్ ఫెయిర్ 2018లో ప్రసంగిస్తున్న ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, డిప్యూటీ సిఎం మహమూద్‌అలీ, హోంశాఖ మంత్రి నాయిని, ఆర్థిక మంత్రి ఈటల, కేంద్ర మాజీ మంత్రి దత్తాత్రేయ తదితరులు

వివిధ రాష్ట్రాలనుంచి వచ్చిన వి ద్యార్థులు ఈఐదురోజుల సైన్స్‌పెయిర్‌లో తమ ప్రతిభ చాటాలని నగరాన్ని ఆస్వాదించాలని,ఈనెల 11న అందరిని పురాతన కట్టడాలు చూపిస్తామని ప్రకటించారు. అదే విధంగా ఉపముఖ్యమంత్రి మహమూద్ అలీ ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇసు_న్నారని, పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి అభివృద్ధికి దారి చూపిస్తున్నారని పేర్కొన్నారు. మైనార్టీ, బిసి, ఎస్సీ, ఎస్టీల విద్యార్థులంతా చదువుకోవాలని ఎవరు ఊహించని విధంగా నియోజకవర్గానికో గురుకులం ఏర్పాటు చేసి పిల్లలంతా బడిలో ఉండే విధంగా చర్యలు తీసుకున్నారని ప్రసంసించారు. పరిశోధనలపై విద్యార్థులు మక్కువ చూపి దేశాభివృద్ధికి పాటు పడాలని సూచించారు. అనంతరం మాజీ కేం ద్ర మంత్రి బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ విద్యార్థులు చేసిన పరిశోధనలు ఎంతో చూడ ముచ్చటగా ఉన్నాయని,ఇదే తరహాలో మరిన్ని చేసి ప్రజలకు ఉపయోగపడే విధంగా చేయాలన్నారు. నగరంలో రీజినల్ సైన్స్ కేంద్రం ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానని, మానవ వనరుల అభివృద్ధిశాఖమంత్రి హార ్షవర్దన్‌తో మాట్లాడి నిధులు కేటాయించేలా చేస్తానని,అందుకు రాష్ట్రం ప్రభుత్వం నగరశివారు ప్రాంతంలో 20ఎకరాలు స్థలం కేటాయించాలని కోరారు.

ఈకార్యక్రమంలో విద్యాశాఖ ప్రత్యేక కార్య దర్శి రంజీవ్ ఆర్ ఆచార్య, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ కిషన్, ఎసీ ్ఎ ఈఆర్టీ డైరెక్టర్ శేషుకుమారి, మోడల్ స్కూల్ జాయింట్ డైరెక్టర్ లింగయ్య పాల్గొన్నారు

మండలి డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్‌కు మాతృవియోగం, మంత్రుల పరామర్శ

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధిహైదరాబాద్,జనవరి8: తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్‌రావు మాతృమూర్తి రాధమ్మ మృతి చెందారు. నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందు తూ మృతి చెందిన రాదమ్మ పార ్థివ దేహాన్ని విద్యాసాగర్‌రావు స్వగ్రామం నకేరేకల్ నియో జకవర్గ పరిధిలోని కేతేపల్లి మండలం చెరుకుపల్లికి తీసుకెళ్లారు. ఆమె మృతి పట్ల పలువురు మంత్రులు తీవ్ర సంతాపం తెలిపారు. శాసనమండలి చైర్మన్ స్వామిగౌడ్ విద్యాసాగరరావు తల్లి రాద మ్మ మృతికి సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. డి ప్యూటీ సిఎం కడియం శ్రీహరి, మంత్రి హారీష్‌రావు వేర్వేరు ప్రకట నలో సంతాపం తెలిపారు.

ఆమె ఆ త్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రా ర్థించా రు. రాదమ్మ భౌతికకాయంపై పూల మాల వేసి మంత్రి జగదీశ్వర్‌రెడ్డి నివాళులు అర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని సంతాప సందే శంలో కోరారు.

గుండు హన్మంతరావుకు రూ. 5 లక్షల ఆర్థిక సాయం

హైదరాబాద్,జనవరి 8, ప్రభాతవార్త : కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ప్రముఖ హాస్య నటుడు గుండు హన్మంతరావుకు తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని ప్రకటించింది. చికిత్స నిమిత్తం రూ. 5 లక్షలను ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి విడుదల చేసింది.

ఈ విషయాన్ని ట్వి ట్టర్‌లో పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ వెల్ల డించారు. గత కొంత కాలంగా హన్మంతరావు కిడ్నీ వ్యాధితో బాధపడుతూ అపోలో ఆసుపత్రిలో చికి త్స పొందుతున్నారు. వారానికి మూడుసార్లు డ యాలసిస్ చేయాల్సి ఉంటుందని వైద్యులు సూచించారు. అయితే, చికిత్సకు అవసరమైన ఆర్థిక స్థోమత ఆయనకు లేకపోవడంతో ఇంటిలోనే ఉండి చికిత్స తీసుకుంటున్నారు. ఈ విషయాన్ని గుర్తించిన మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ ఇటీవలే హన్మంతరావు ఆరోగ్య పరిస్థితిని సమీక్షించి సినీ పెద్దలకు విన్నవించింది.దీనికి స్పందించిన మెగాస్టార్ చిరంజీవి రూ. 2 లక్షల ఆర్థిక సాయాన్ని అందజేసి ఆదుకున్నారు.

జాతీయగీత ఆలాపన కొత్త నిబంధనలకై కమిటీ

-సుప్రీంలో అఫిడవిట్ దాఖలు చేసిన కేంద్రం

-ఇంటర్ మినిస్టీరియల్ కమిటీ ఏర్పాటు

-ఆరునెలల్లో తయారు కానున్న కమిటీ నివేదిక



న్యూఢిల్లీ,జనవరి8,ప్రభాతవార్త సినిమా థియే టర్లలోనూ బహిరంగ స్థళాలలోనూ జాతీయగీత ఆలాపన విషయంపై ఉన్న నిబంధనలు తెలపమంటూ గత యేడాది నవంబరు30న కేంద్రానికి సుప్రీం ఇచ్చిన ఆదేశాలకు సోమవారం కే ంద్రం పూర్తిస్థాయిలో స్పందించింది. సుప్రీంలో సోమవారం ఈ విషయంపై అఫిడవిట్ దాఖలు చేసింది. బహిరంగ స్థళాలలో జాతీయగీత ఆలాపన, ఆలపించే సమయంలో తప్పనిసరిగా పాటించవలసిన నియమాలు వంటి విషయాలపై మరింత స్పష్టమైన కొత్త నిబంధనలను తీసుకు వచ్చేందుకు బహుళ మ ంత్రిత్వ శాఖల కమెటీను (ఇంటర్ మినిస్టీరియల్ కమెటీ) ఏర్పాటు చేస్తున్నట్లు ఆ అఫిడవిట్‌లో పేర్కొంది. ఈ కొత్త కమెటీ ఆరునెలలలోపు అన్ని విషయాలను కూలంకషంగా పరిశీలించి విచారించి కొత్త నిబంధలను రూపొందిస్తుందని సుప్రీ ంకు తెలిపింది. సినిమాహాళ్లలో జాతీయగీతాలాపన తప్పనిసరి అని, గీతాన్ని ఆలపించే సమయంలో దేశభక్తికి గుర్తుగా అందరూ లేచినిలబడి ఉండటం తప్పనిసరి అని గత ఏడాడి నవంబరు30న సుప్రీం ఆదేశాలు ఇచ్చింది. అయితే ఈ తీర్పును సవాలు చేస్తూ...ఫిలిం సొసైటీ పిటిషన్‌ను దాఖలు చేసింది.దానిపై విచారణ చేపట్టిన సుప్రీం జాతీయగీత ఆలాపన విషలంలో ఉన్న పూర్తి స్థాయి నిబంధనలు తెలపమంటూ కేంద్రానికి ఆదేశాలు ఇచ్చింది. మంగళవారం అ కేసు ప్రధాన న్యాయమూర్తి దీపక్‌మిశ్రా కూడిన ధర్మాసనం ముందుకు విచారణకు రానున్న నేపథ్యంలో సోమవారం కేంద్రం అఫిడవిట్‌ను దాఖలు చేసింది. అయితే గత ఏడాది అక్టోబరులో ప్రధాన న్యాయమూర్తితో కూడిన త్రిసభ్య ధర్మాసనం తీర్పులో అవసరమైతే ప్రస్తుత నిబంధనలను సవరిస్తామని పరోక్షంగా పేర్కొంది. దేశభక్తికి గుర్తుగా అందరూ లేచినిలబడి ఉండటం తప్పనిసరి అని గతంలో ఇచ్చిన తీర్పుపై అప్పట్లో మిశ్రమ స్పందన వచ్చింది. దేశభక్తిని కొలిచే సాధనాలు లేదా తీరుపై సామాజిక మాధ్యమాలలో ప్రజల మధ్య పెద్ద చర్చ జరిగింది. ఇప్పుడు కేంద్రం కొత్త కమెటీ ఏలాంటి నిబంధనలను పిఫారసు చేసి రూపొందిస్తుందన్న దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

'డిప్యూటీ సిఎం కడియం నేతృత్వంలో సమావేశమైన హైలెవెల్ కమిటీ'

హైదరాబాద్, జనవరి 8 ప్రభాతవార్త రాష్ట్రపత్తి కొత్త ఉత్తర్వుల రూప కల్పనకు ప్రభుత్వం నియమించిన డిప్యూ టీ సిఎం, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి నేతృత్వంలోని హైలెవెల్ కమిటీ సోమవారం సాయంత్రం సచివాలయంలోని డి బ్లాకు సమావేశ మందిరంలో సమావేశమైంది. ఇందులో ప్రధానంగా రాష్ట్రంలో కొనసాగుతున్న జోనల్ వ్యవస్థను కొనసాగించలా?..వద్దా??అనే దానిపై చర్చించినట్లు సమాచారం. ఈ సమావేశంలో కడ ియంతోపాటు..మంత్రులు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఈటల రాజేందర్, హరీష్‌రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పాల్గొన్నారు. మొదటి సారి సమావేశమైన ఈ కమిటీ ప్రధామంగా ఉద్యోగ నియామకాల్లో జోనల్ వ్యవస్థ బాగుంటుందా?జిల్లా యూనిట్‌గా బాగుంటుందా?అనే అంశాలపై ప్రాథమికంగా చర్చించినట్లు సమాచారం. తదు పరి నిర్వహించే సమావేశాల్లో మరింత తోలుగా నిర్దేశిత అంశాలపై చర్చించాలని నిర్ణయించారు.

బిజెపికి కొమ్మూరి రాజీనామా

ప్రజాభిప్రాయం మేరకే నిర్ణయం తీసుకున్నా

పంజాగుట్ట, జనవరి 08 ప్రభాతవార్త: నియోజకవర్గ ప్రజల అభిప్రాయం మేరకే బిజెపికి రాజీనామా చేశానని మాజీ ఎంఎల్‌ఏ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు సోమవారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొన్ని వ ్యక్తిగత కారణాలతో పాటూ జిల్లా బీజేపీలో క్రమశిక్షణ లోపించిండం ఆవేదన కలిగించిందన్నారు. దీనిని సరిచేసిన ప్రయత్నాలు విఫలమయ్యానన్నారు. దీంతో భారతీయ జనతా పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశానని పేర్కొన్నారు. త్వరలో నియోజకవర్గంలో పర్యటించి ప్రజల అభి ్రపాయాన్ని తెలుసుకొని ఏ పార్టీలో చేరాలో నిర్ణయించుకుంటానని తెలిపారు. మంత్రి హరిష్‌రావును మర్యాదపూర్వకంగానే కలిశానని ఎలాంటి రాజకీయ అంశాలు లేవని చెప్పారు. తనతో పాటూ జనగామ జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు గంగం నర్సి రెడ్డి, సిద్దిపేట జిల్లా బిజేపీ ఉపాధ్యక్షుడు మల్లేషం, జనగామ నియోజకవర్గ కో-కన్వీనర్ కామిడి జీవన్‌రెడ్డి, నర్మెట్ట మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, జనగా జిల్లా కిసాన్ మోర్చా కోశాధికారి రావుల జనార్థన్, సిద్దిపేట జిల్లా మైనార్టీ మోర్చా కార్యదర్శి ఎండీ అజిమొద్దిన్ తదితరులు బిజేపికి రాజీనామా చేసినట్లు చెప్పారు. ఈ సమావేశంలో కొమ్మూరి యువసేన దాసరి క్రాంతి, సంతోష్‌రెడ్డి, వేణు, శ్రీను, సాయి, సల్మాన్, నరేష్, రజనీకాంత్, నాగరాజు, మధు తదితరులు పాల్గొన్నారు.

'రథసప్తమికి' నేడు శ్రీవారిసేవ స్లాట్ విడుదల

తిరుమల,జనవరి 8 ప్రభాతవార్తప్రతినిధి: అత్యంత పవిత్రమైన సూర్యజయంతి రథసప్తమి పర్వదినాన తిరుమలకు విశేషంగా విచ్చేసే భ ్తులకు సేవలం దించేందుకు శ్రీవారి సేవ "ప్రత్యేకసందర్భాల" స్లాట్ ను మంగళవారం టిట ీడి విడుదలచేస్తోంది. శ్రీవారి సేవకుల నుంచి విశేషస్పందన వస్తున్న తరుణంలో మొదటిబ్యాచ్‌లో వైకుంఠ ఏకాదశిన 300మంది ఈ స్లాట్‌ను బుక్‌చేసుకుని భక్తులకు మెరుగైన సేవం లందిచారన్నారు. డాక్టర్లు, సాఫ్ట్‌వేర్‌ఇంజనీర్లు, ప్రైవేటు ఉద్యోగులు ఈ సేవకు విచ్చేశారు.

కెప్టెన్ లక్ష్మీకాంతరావుకు ఉపరాష్ట్రపతి పరామర్శ

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధిహైదరాబాద్,జనవరి8: టిఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ వి. లక్ష్మీకాంతరావును భారత ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు సోమవారంనాడు ఫోన్‌లో పరా మ ర్శించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. డాక్ట ర్ వొడితెల విశ్వ నాథరావు మృతి విచారకరమని, తనకు బాధ కలిగి ంచిందని ఆయన పేర్కొన్నారు.

కెప్టెన్ లక్ష్మీ ్రకాంత రావు సోదరుడు డాక్టర్ వి. విశ్వనాథరావు ఇటీవల అమె రికాలో అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. వొడితెల కుటుంబ సభ్యులకు, విశ్వ నాథరావు కుటుంబ సభ్యులకు ఫోన్‌లో పరామ ర్శించారు. విశ్వనాథరావు మృతితో సమాజ సేవ కు అంకితమైన వైద్యున్ని కోల్పోయినట్లయిందని వెంకయ్యనాయుడు అన్నారు.

తిరుమల సుందరీకరణకు పూలమొక్కలు

తిరుపతి,జనవరి 8ప్రభాతవార్త: తిరుమలతోబాటు దేశవ్యాప్తంగా వున్న అన్ని టిటిడి సమాచాం కేంద్రాల్లోనూ సిసికెమెరాలు ఏర్పాటుచేయాలని టిటిడి ఇవో అనిల్‌కుమార్‌సింఘాల్ ఆదేశించారు. ఈ పనులు త్వరగా పూర్తిచేయాలని సూచించారు. తిరుమలకు వచ్చిన భక్తులు తీసుకున్న గదులను 24గంటలకంటే ముందుగానే ఖాళీచేస్తే తగిన నగదును రీఫండ్‌క్రింద చెల్లిస్తున్నామని, దీనిని భక్తుల ఆధార్‌కార్డులింకుతో బ్యాంకుఅకౌంట్‌లో డిపాజిట్‌చేసేందుకు వినియోగించాలని సూచించారు. సుందదీకరణకు కడియం నర్స రీనుంచి పూలమొక్కలను తీసుకురావాలని ఇవో సింఘాల్ ఆదేశించారు.

మహిళా నాయకత్వానికి పెద్దపీట

కలెక్టరేట్ల ముందు మహిళా సమస్యలపై ధర్నాలు

మహిళానేతలకు ఉత్తమ్ ఆదేశం


మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న పిసిసి చీఫ్ఉత్తమ్కుమార్రెడ్డి,

హైదరాబాద్, జనవరి 8 ప్రభాతవార్త: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా ఉత్తమ్కుమార్రెడ్డి తిరిగి నియామకం అయిన సందర్భంగా గాంధీభవన్కు వచ్చిన ఆయనకు పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన వందలాదిమంది కార్యకర్తలు ఉత్తమ్కు పుష్పగుచ్ఛాలు ఇచ్చి అభినందనలు తెలిపారు. పెద్దఎత్తున బాణసంచా కాల్చి డప్పుల వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జరిగిన మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఉత్తమ్కుమార్రెడ్డి, ఎఐసిసి ఇంచార్జీ రామచంద్రకుంతియా హాజరైయ్యారు. ఈ సందర్భంగా టిపిసిసి అధ్యక్షులు ఉత్తమ్కుమార్రెడ్డి మాట్లాడుతూ మహిళలకు రాబోయే రోజుల్లో రాజకీయంగా మంచి అవకాశాలు వస్తాయని తెలిపారు. రాజకీయాల్లో ఉన్నప్పుడు పదవులు ఆశించడం సహజమని, కష్టపడి పని చేసిన వారికి పదవులు కాయని చెప్పారు. ఎంతో మంది కార్యకర్తలు పార్టీ అభివృద్ధి కోసం పాటు పడ్డారని చెప్పారు.

దేశ చరిత్రలో మహిళామంత్రి లేదని కెబినెట్ తెలంగాణలోనే ఉందని ఉత్తమ్ విమర్శించారు. మహిళా సాధికారత ఉన్న తెలంగాణలో మహిళలకు మంత్రి పదవి ఇవ్వకపోవడం దురదృష్టకరమన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రమే మహిళకు ఎమ్మెల్సీ అవకాశం ఇచ్చిందన్నారు. మహిళలకు, అన్నిసామాజిక వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చే పార్టీ కాంగ్రెస్ ఒక్కటేనని స్పష్టం చేశారు. మహిళల కోసం సెల్ఫ్హెల్ప్ గ్రూపులను ఏర్పాటు చేసి ఆర్థికంగా పరిపుష్టం చేసి కాంగ్రెస్ కమిటీలు పూర్తి చేయాలన్నారు.

వారంలోగా అన్ని పెండింగ్లో ఉన్న కమిటీలు పూర్తి చేయాలని సూచించారు. కాంగ్రెస్లో మహిళలకు ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. త్వరలో మహిళా ఆత్మగౌరవయాత్రలు చేపట్టాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో మహిళా సమస్యలపై ఉద్యమాలు చేపట్టి కలెక్టరేట్ల ముందు ధర్నాలు చేపట్టి పోరాటాలకు సిద్ధం కావాలని మహిళాకాంగ్రెస్కు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ భట్టి విక్రమార్క, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నేరెళ్ల శారద తదితరులు పాల్గొన్నారు.

హజ్ యాత్రకు ఇకపై నౌకాయానం

తక్కువఖర్చుతో పవిత్ర హజ్యాత్రకు అవకాశం

రెండుదేశాల మధ్య ద్వైపాక్షిక ఒప్పందం

కేంద్రమంత్రిముక్తార్ అబ్బాస్ నక్వీ



న్యూఢిల్లీ,జనవరి 8: సౌదీ అరేబియాకు హజ్ యాత్రకు వెళ్లే భక్తులకోసం సముద్రమార్గంలో కూడా రవాణా సదుపాయాలు పెంపొందించేందుకు సౌదీ అరేబియా, భారత్ రెండుదేశాలు ముందుకువచ్చాయి. రెండుదేశాల అధికారులు పరస్పరం చర్చలుజరిపి ఇందుకు సంబంధించిన సాంకేతిక, పాలనా అంశాలను ఓ కొలిక్కితెస్తారని కేంద్ర మైనార్టీ వ్యవహారాల సంక్షేమ శాఖమంత్రి ముక్తార్ అబ్బాస్ నక్వీ వెల్లడించారు. రానున్న కాలంలో హజ్ యాత్రకు సముద్రమార్గంలోకూడా పంపించేందుకు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేస్తున్నట్లు కేంద్రమంత్రి వివరించారు. హజ్ యాత్రలకు వెళ్లే వారిలో 30శాతం మంది ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందినవారే ఎక్కువ మంది ఉన్నారు. హజ్ 2018 ద్వైపాక్షిక వార్షిక ఒప్పందం ముందురోజు జరిగింది. భారత్, సౌదీ అరేబియాలమధ్యజరిగిన ఈ ఒప్పందంపై సౌదీ కింగ్ డా. మహ్మద్ సలేహ్ బిన్ తాహెర్ బెంటెన్, కేంద్ర మంత్రి నక్వీల సమక్షంలో ఒప్పందంజరిగింది. నౌకాయానంద్వారా యాత్రీకులను హజ్ యాత్రకు పంపించడం వల్ల ప్రయాణ ఖర్చుకూడా తగ్గుతుందని అన్నారు. పేదలు సైతం ఈ యాత్రలకు వెళ్లే అవకాశం చిక్కుతుందన్నారు. 1995నుంచిముంబై-జెడ్డాలమధ్య సముద్రమార్గాలను నిలిపివేసారు. ఈ సమయంలో లభించే ఓడలు అత్యాధునిక యంత్రసామగ్రితో ఉంటాయని, నాలుగువేలనుంచి ఐదువేల మందిని తీసుకెళ్లే సామర్థ్యంతో ఉంటాయని నక్వీ వెల్లడించారు. ఈ ఓడలు ముంబై జెడ్డాలమధ్య ఉన్న 2300 నాటికల్ మైళ్లను కవర్చేస్తాయన్నారు. కేవలం మూడునాలుగురోజుల్లోనే జెడ్డాకు వెళ్లగలుగుతారని, పాత ఓడలు కనీసం 12నుంచి 15రోజులు వ్యవధిలో జెడ్డాకు చేరుకునేవని నక్వీ వెల్లడించారు. కేంద్రరవాణా మంత్రి నితిన్ గడ్కరితో గత ఏడాదే హజ్యాత్రకు నౌకాయానం అంశాన్ని ప్రస్తావించామని సౌదీ ప్రభుత్వం సుముఖత వ్యక్తంచేయడంతో భారత్, సౌదీ అరేబియా అధికారులు అన్ని అంశాలపై చర్చలు రుపుతారని అన్నారు. ఈసారి హజ్ యాత్రలకు వెళ్లే అన్ని వివరాలను డిజిటైజ్చేసామని, ఆన్లైన్లో నూరుశాతం రిజిష్టరుచేస్తున్నట్లు వివరించారు. భారత్ హజ్ విధానాన్ని సౌదీ ప్రభుత్వం కూడా ప్రశంసించిందని నక్వీగుర్తుచేసారు. మొదటిసారిగా పురుషుల తోడులేకుండా ముస్లిం మహిళలు భారత్నుంచి హజ్కు వెళుతున్నారని వీరికి ప్రత్యేక వసతి, రవాణా కూడా ఏర్పాట్లుచేస్తున్నట్లు వివరించారు. వీరికి సహాయం కోసం హజ్ అసిస్టెంట్లను సౌదీ ప్రభుత్వం నియమిస్తుందని అన్నారు. మెహ్రమ్లేకుండా హజ్కు వెళ్లేందుకు ఈసారి 1300 మందికిపైగా మహిళలు దరఖాస్తుచేసుకున్నారన్నారు. వీరికి లాటరీని కూడా మినహాయించామన్నారు. 45ఏళ్లకుపైబడిన మహిళలు హజ్కు వెళ్లే అవకాశం ఉంది. అయితే ఈ మహిళలందరూ నాలుగు లేదా అంతకుమించిన మహిళలు ఒక బృందంగా ఏర్పడి వెళ్లాల్సి ఉంటుంది. సౌదీలో అత్యంత పవిత్రమైన రెండు మసీదులకు వచ్చేయాత్రీకులపరంగా కస్టోడియన్గా వ్యవహరిస్తున్న సౌదీ అరేబియా రాజుకు భారత ప్రభుత్వం తరపున నక్వీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రపంచ శాంతి, సామరస్యం, ప్రగతి అంశాలపరంగా రెండుదేశాలు పరస్పరం సన్నిహితంగాఉన్నాయని, సంస్కృతి నాగరికత, ఆర్థిక, రాజకీయ అనుబంధాలపరంగా కూడా రెండుదేశాలమధ్యమంచి స్నేహపూరిత వాతావరణం నెలకొన్నదన్నారు. గత ఏడాది ఏప్రిల్లోప్రధాని నరేంద్రమోడీ సౌదీ పర్యటనతో మరింతగా కొత్త సంబంధాలు ఏర్పడ్డాయని అన్నారు. భారత్ సౌదీ సంబంధాలకు హజ్ యాత్రీకుల యాత్ర మూలస్తంభం వంటిదన్నారు హజ్: 2018 కోసం మొత్తం 3.59 లక్షల దరఖాస్తులు వచ్చాయని, మొదటిసారిగా తాము సౌదీ యాత్రికులకు మరొక మార్గం ఎంచుకోవాలనరిసూచించామన్నారు. దీనివల్ల ఆర్థికభారం కూడా హజ్యాత్రీకులకు తగ్గుతుందని, హజ్సబ్సిడీ లేకపోయినా వారంతా తక్కువఖర్చుతోనే వెళ్లగలుగుతారని అన్నారు. ఈచ నిర్ణయానికి హజ్ యాత్రీకులనుంచిమంచి స్పందనవచ్చిందని ముక్తార్ అబ్బాస్ నక్వీ అన్నారు.

15వ ఫైనాన్స్ కమిషన్ ద్వారా అత్యధిక నిధులు

ప్రతిపాదనలు ఆర్థిక శాఖకు సమర్పించండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్.పి.సింగ్

హైదరాబాద్, జనవరి 8 ప్రభాతవార్త: 15వ ఫైనాన్స్ కమిషన్ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి అత్యధిక నిధులు పొందేలా వివిధ శాఖల అధికారులు తమతమ శాఖకు సంబంధించిన వివరాలను ఆర్థిక శాఖకు సమర్పించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్.పి.సింగ్ ఆదేశించారు. సోమవారం సచివాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 15వ ఆర్థిక సంఘానికి సమర్పించాల్సిన నివేదిక, బడ్జెట్ ప్రతిపాదనలు, ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక నిధుల వ్యయం, గవర్నర్ ప్రసంగం వివిధ శాఖల సమాచారం తదితర అంశాలపై సమీక్షించారు. 15వ ఆర్థిక సంఘం ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక నిధులు పొందడంలో వివిధ శాఖల అధికారులు సమర్పించే నివేదికలు కీలకమని, రాష్ట్ర ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకుని తగు వివరాలు సమర్పించాలన్నారు. 15వ ఆర్థిక సంఘం అక్టోబర్ 30,2019 నాటికి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తుందని, దీని కోసమై ఏప్రిల్-2018 నుంచి వివిధ రాష్ట్రాలలో పర్యటిస్తుందన్నారు.

వివిధ శాఖలు ఫిబ్రవరి 7,2018 నాటికి తమ శాఖలకు సంబంధించి చేపడుతున్న పనులు వాటి ప్రగతి, లక్ష్యాలు తదితర వివరాలు సమర్పించాలన్నారు. కేంద్ర ఆర్థిక సంఘానికి నివేదిక సమర్పించే విషయమై అవగాహన కల్పించడానికి ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు ప్రధాన కార్యదర్శి తెలిపారు. మున్సిపల్, పంచాయితీరాజ్, విద్యుత్, ఆరోగ్యం, పరిశ్రమలు, ఇంజనీర్ విభాగాలాంటి ముఖ్యమైన శాఖలన్ని ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. ఆర్థిక శాఖసలహాదారు జిఆర్రెడ్డికి కేంద్ర ఆర్థిక సంఘానికి సమర్పించాల్సిన మెమోరండంలో పొందుపరచవలసిన అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతి శాఖ ఖచ్చితమైన సమాచారంతో నివేదిక ఇవ్వాలన్నారు. స్థానిక సంస్థలకు గ్రాంట్లు, టాక్స్ రీవాల్యుయేషన్ వివరాలు, జిల్లాల వారీగా అభివృద్ధి, వివిధ అంశాలలో సాధించిన ప్రగతి, స్ట్రాటజీ డెవలప్మెంట్ గోల్స్, ఆదాయ వ్యయాలు, పన్నుల వసూలు తదితర అంశాలపై చర్చించారు. ఆర్థిక శాఖలో ప్రత్యేక టీం, నోడల్ అధికారిని నియమించినట్లు తెలిపారు. కేంద్ర ఆర్థిక సంఘం మొదటి సారిగా రాష్ట్రాల పురోగతిని దృష్టిలో ఉంచుకుని ఇన్సెంటీవ్ బేసుడ్ గ్రాంట్స్ ఇవ్వనుందని, ఇందుకోసం కొన్ని అంశాలను ప్రాతిపదికగా తీసుకుంటుందన్నారు. ఈ అంశాలపై రాష్ట్రానికి సంబంధించి ప్రత్యేకంగా నివేదిక రూపొందించాలన్నారు. 2018-19 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ప్రతిపాదనలు ఈనెల 15వ తేది నాటికి సమర్పించాలని, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత శాఖల అధికారులను కోరారు. ప్రతి శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల వివరాలు సిజిజి పోర్టల్లో ఉంచామని, వాటిని సరిచూసుకుని ఏమైనా తేడాలుంటే తెలపాలన్నారు. వివిధ ఇంజనీరింగ్ శాఖలలో వర్క్ చార్టర్, డెయిలీ వేజ్, ఫుల్టైం, పార్ట్టైం, కాంటిన్జెంట్, అంగన్వాడీలు, హోంగార్డు, విఆర్ఏల వివరాలు సమర్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులు జమచేస్తున్న అకౌంట్ వివరాలు ప్రతిశాఖకు సమర్పించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధులపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్.పి.సింగ్ ప్రత్యేకంగా సమీక్షించారు. నిధుల వ్యయాన్ని వేగవంతం చేయాలని, గణతంత్రది నోత్సవం సంబంధించి గవర్నర్ సందేశానికి అవసరమైన వివరాలను సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ సలహాదారు జిఆర్రెడ్డి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అజయ్మిశ్రా, రాజేశ్వర్ తివారి, చిత్రారామ చంద్రన్, ముఖ్యకార్యదర్శులు రామకృష్ణారావు, అధర్సిన్హా, రజత్కుమార్, శాలినిమిశ్రా, సోమేష్ కుమార్, శశాంక్ గోయల్, రాజీవ్త్రివేది, వికాస్ రాజ్, జయేష్రంజన్, కార్యదర్శులు బి.వెంకటేశం, పార్థసారధి, దానకిషోర్, సందీప్సుల్తానియా, శివశంకర్, జగదీశ్వర్, బెనహల్ మహేష్ దత్తా ఎక్కా, సవ్యసాచి ఘోష్, ఆర్.వి.చంద్రవదన్, కమిషనర్ నీతు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

స్వలింగ సంపర్కం తీర్పుపై పునఃసమీక్ష : సుప్రీం

- -రాజ్యాంగ ధర్మాసనానికి నివేదించిన త్రిసభ్య ధర్మాసనం
- -అసహజ భాగస్వామితో లైంగిక స్వేచ్ఛ చట్టబద్ధతపై ప్రశ్న?
- -గతంలోని తీర్పుపై మరింత స్పష్టత అవసరమన్న సుప్రీం
- -ఆర్టికల్14,21 అమలులో పరస్పర విరుద్ధతపై విచారణ అవసరం



న్యూఢిల్లీ, జనవరి8, ప్రభాతవార్త: భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షను377పై గతంలో అత్యుత్తమ న్యాయస్థానం కుమార్ కౌశల్ వెర్సెస్ నాజ్ ఫౌండేషన్ కేసులో ఇచ్చిన ఇచ్చిన తీర్పుపై రాజ్యాంగ బద్ధతపై పునఃసమీక్షించాల్సిన అవసరం ఉందని.. ఇందుకుగాను కేసును రాజ్యాంగ ధర్మాసనానికి నివేదించాలని సోమవారం సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం పేర్కొంటూ ఆదేశాలను జారీచేసింది. మారిన సామాజిక సంస్కృతిలో ఒక వ్యక్తి తన లైంగిక భాగస్వామిని ఎంచుకొనే హక్కు రాజ్యాంగం కల్పిస్తోందని అందువల్ల స్వలింగ సంపర్కం ఐపిసి సెక్షన్ 377 పరిధిలోని నిర్వచనంలోకి రాదని పెర్కొంటూ 2104లో ఇదేకేసులో సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. ఆతీర్పుపై తిరిగి డివిజెన్ బెంచ్ను ఆశ్రయించిన నాజ్ ఫౌండేషన్ పిటిషన్ను సోమవారం త్రిసభ్య ధర్మాసనం విచారించింది. ప్రధాన న్యాయమూర్తి దీపక్మిశ్రా, న్యాయమూర్తులు డి.వై.చంద్రచూడ్, ఎయం.ఖల్విన్కర్లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారిస్తూ..రాజ్యాంగంలోని అధికరణ21 ప్రకారం వ్యక్తి స్వేచ్ఛను అడ్డుకోరాన్న మౌలిక హక్కు సూత్రాన్ని గుర్తిస్తూనే అధికరణ14 ప్రకారం వ్యక్తి స్వేచ్ఛను కాదనరాదు అన్న హక్కులను పరస్పరం కాపాడే విధానాన్ని గురి_ంచటంలో ద్విసభ్య ధర్మాసనం విఫలం చెందిందని వ్యాఖ్యానించింది. ప్రస్తుత పిటీషన్ ప్రకారం ఐపిసి సెక్షన్377 ప్రకారం అసహజ లైంగకవిధానం నేరమన్న చట్టానికి రాజ్యాంగ హక్కులను వర్తింపచేసే విధానంలో గతంలోని తీర్పుపై మరింత స్పష్టతను తీసుకు వచ్చేందుకు రాజ్యాంగ ధర్మాసనానికి నివేదించాలని నిర్ణయిస్తున్నట్లు ధర్మాసనం పేర్కొంది. సెక్షన్377ను ప్రకారం మ్యాన్ అన్న పదం పురుషుడికి స్త్రీకి కలిపివస్తుందని..లైంగిక భాగస్వామిని ఎంచుకొనే విషయంలో రాజ్యాంగంలోని అధికరణలు 21,14 లతో పోల్చిన నేపథ్యంలో వ్యక్తికి పూర్తి స్వేచ్ఛ పరోక్షంగా ఉందని అప్పటి తీర్పులో సుప్రీం గుర్తిస్తూ స్వలింగ సంపర్కం పరోక్షంగా చట్టబద్ధమేనని పేర్కొంది. ఇందుకు మారిన సామాజిక స్థితిని, సంస్కృతిని, ఇతర దేశాలలోని తీర్పుల తీరుని విశ్లేషిస్తూ అప్పటి ద్విసభ్య ధర్మాసనం తీర్పును ఇచ్చింది. అయితే రాజ్యాంగబద్ధత విషయంలో మరింత లోతైన అవసరమని.. అధికరణ14,21ల అమలు పరస్పర విరుద్ధంకాకుండా చూసేలా చట్టాలలోలని సెక్షన్లకు అవసరమైతే చట్టపరిధిలోనే పునర్నిర్వచించవలసిన అవసరం కనపడుతోందని సోమవారం నాజ్ ఫౌండేషన్ పిటిషన్ను విచారిస్తూ సుప్రీం త్రిసభ్య ధర్మాసనం అభిప్రాయపడింది. లైంగిక భాగస్వామి ఎంపికలో స్వేచ్ఛ విషయంలో అసహజలైంగిక భాగస్వామి ఎలా వస్తారని బెంచ్ ప్రశ్నించింది. ఈ విషంలోనే మరింత స్పష్టత అవసరమని.. ఇక్కడే రాజ్యాంగ అధికరణల అమలుపై మరింత స్పష్టత అవసరమని ధర్మాసనం అభిప్రాయపడింది.

ముఖం చూసి ఆరోగ్యం చెప్పేయచ్చు!

- -ఇక ఆరోగ్యానికి ముఖమే పెరామీటర్
- -కొంగ్రొత్త పరిశోధనలో కనుగొన్న వైనం
- -రంగు మారే ముఖం అన్నీ చెప్పేస్తుంది?



వార్త సైన్స్డెస్క్: ముఖ కవళికలు ఆలోచలనలను తెలుపుతాయి అంటారు. ఆలోచలనే కాదు ఆరోగ్యాన్ని కూడా తెలుపుతాయి అని అంటున్నారు స్వీడన్కు జీవ శాస్త్రవేత్తలు. జలుబు, తలనొప్పి, కడుపునెప్పి, జ్వరం.. బ్యాక్టీరియా దాడిచేసే ఇలాంటి వాటితో బాధపడేవారు లేదా ఇలాంటివి వచ్చే ముందు రోగి ముఖ కవళిలు మారిపోతాయట. దాదాపు ఆరోగ్యంగా ఉన్న 16 మందికి ఓ ఫ్లూ టైపు బ్యాక్టీరియాను ఇన్జెక్షన్ రూపంలో వారికి తెలీకుండా ఇచ్చి, కొద్దిసేపు తర్వాత ఫొటోలు తీసారట. కొంచెం అలసట, అనీజీనెస్ ముఖంలో కనబడుతూ... కళ్ల ఎర్రబటం, పెదవులు రంగు మారటం, చర్మం పొడిబారి కొద్దిగా రంగు మారటంతో పాటు.. ముఖ కవళికలలో ఆనందం ఛాయలు తగ్గాయట..ఇవన్నీ బాగా క్లోజ్ షాట్లో తీసిన ఫొటోలలో కనిపించాయట. కానీ మామూలుగా తీసిన ఫొటోలను చూసిన 60 మంది వారి అనారోగ్యపు ఛాయలను పట్టేసారట. 52 శాతం అనారోగ్యాన్ని ముఖంలో కనిబెడితే...70శాతం మంది హెల్దీ ఫీలింగ్ను పసిగట్టారట. అయితే ఈ పరిశోధనలను తప్పు పట్టేవారు ఉన్నారు. సోషల్గా మెలిగే వ్యక్తులకు సహజంగానే ముఖంలో ఫీలింగ్స్ పలుకుతాయి అలాంటివారి ఆరోగ్యాన్ని ముఖంచూసి చెప్పటం కష్టమని అంటున్నారు. ముఖంలో జీవకళ కనపడుతుందని కాబట్టి ఆనారోగ్యాన్ని కూడా పసిగట్టవచ్చని పరిశోధకులు ప్రాథమికంగా తేల్చారు. ముఖ నిర్మాణాన్ని బట్టి భవిష్యత్తు చెప్పే విధానం మన జ్యోతిష శాస్త్రంలోని అంగ సాముద్రికంలో ఉంది. ఈ పరిశోధన దానికి దగ్గరగా ఉంది.

గ్రామాల్లో చిచ్చు పెట్టటానికే సర్పంచ్ పదవికి పరోక్ష ఎన్నికలా?

ప్రత్యక్ష ఎన్నికలే మేలు, పరోక్ష ఎన్నికలు వద్దు

ప్రశాంతంగా ఉన్న గ్రామాలు వివక్షలు, కక్షలకు దారితీస్తాయి

కాంగ్రెస్ పార్టీ కిసాన్సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వేణుగోపాల్రెడ్డి

శామీర్పేట, జనవరి 8, ప్రభాతవార్త: గ్రామాల్లో సర్పంచు పదవికి పరోక్ష ఎన్నిక నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావించటం సరికాదని, ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో చిచ్చురేపటానికి, వివక్షలు, కక్ష్యలు, వివాదాలను ప్రోత్సహించటానికి తావిచ్చినట్లు అవుతుందని ఐదేళ్ల సమయం వాటికే సరిపోతుందని అభివృద్ధి కూడ కుంటుపడుతుందని కాంగ్రెస్ పార్టీ కిసాన్సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వేణుగోపాల్రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికల చట్టసవరణ చేయటానికి ఉపసంఘంను నియమించటం దారుణమని, అయితే ఉపసంఘంకు బదులు అఖిలపక్షం సమావేశం ముందుగా ఏర్పాటు చేస్తే గ్రామాల్లో వాస్తవాలు తెలుస్తాయని అన్నారు. పంచాయతీల్లో ప్రత్యక్ష ఎన్నికలకు బదులు పరోక్ష ఎన్నికలు నిర్వహించాలని భావిస్తే మాత్రం అదీ ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో చిచ్చుపెట్టటానికే అవుతుందని ఆయన స్పష్టం చేశారు. ..సోమవారం శామీర్పేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వేణుగోపాల్రెడ్డి మాట్లాడుతూ గ్రామ సర్పంచు పదవి విలువను దెబ్బతీసే విధంగా, వార్డు మెంబర్స్ ఎన్నిక పెట్టి మెజార్టీ ఆ మెంబర్లలో ఒకరిని సర్పంచుగా ఎన్నుకునే విధంగా పరోక్ష ఎన్నిక పద్ధతి గ్రామపంచాయతీ విలువలను దిగజారుడుతనానికి నిదర్శనంగా మారుతుందన్నారు. సర్పంచు ఎన్నికను ప్రత్యక్ష ఎన్నిలు నిర్వహిస్తేనే గ్రామస్వరాజ్యంలో విలువలు ఉంటాయని, పరోక్షంగా వార్డు సభ్యుల నుంచి సర్పంచుగా ఎన్నుకుంటే స్వార్థం పెరగటం, ధనవంతులకే పదవులు, క్యాంపు రాజకీయాలు జరగటం, అవకతవకలకు తావిచ్చినట్లు అవుతుందన్నారు. ప్రజాస్వామ్య విలువలు మంటకలిసే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం కుటిల రాజకీయాలు చేయటానికి గ్రామపంచాయతీల ఎన్నికల్లో పరోక్ష పద్ధతిన నిర్వహించటానికి యోచించటం శోచనీయమన్నారు. డబ్బు ఉన్నవారికే సర్పంచు పదవులు దక్కే విధంగా టిఆర్ఎస్ ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లుగా ఉందని అన్నారు. సర్పంచును ప్రజలు కాకుండా వార్డు సభ్యులు ఎన్నుకుంటే ఆయన కేవలం వార్డు చూసుకుంటూ తోటి వార్డుసభ్యుల క్షేమాన్ని చూసుకోవటానికి సరిపోతారని గ్రామాల అభివృద్ధి కుంటుపడుతుందని, గ్రామ పరిపాలన గాడి తప్పుతుందని విమర్శించారు. బంగారు తెలంగాణ అంటూ బాధల తెలంగాణ తెచ్చే ఆలోచనలు చేస్తుందని ఆయన ఆరోపించారు. పరోక్ష ఎన్నికలు పెడితే సర్పంచులకు, వార్డుసభ్యులకు మధ్య వివాదాలు చోటుచేసుకుంటాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపసంఘానికి ముందుగా అఖిలపక్షం సమావేశం ఏర్పాటు చేసి అందరి అభిప్రాయాలు తీసుకోవాలని ఆ తరువాతనే చట్టసవరణకు పోవాలని జి.వేణుగోపాల్రెడ్డి సూచించారు. పార్టీలకు అతీతంగా ఈ పరోక్ష ఎన్నికలను వ్యతిరేకించాల్సిన అవసరం అందరికి ఉందని, గ్రామ పంచాయతీ వ్యవస్థను నీరుగార్చవద్దని అన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం పరోక్ష ఎన్నికల వల్ల జరిగే నష్టాలను అధ్యయనం చేయాలని, గ్రామ సర్పంచు పదవికి ప్రత్యక్ష ఎన్నికలు ప్రజలు నేరుగా ఎన్నుకునే ప్రస్తుత విధానాన్నే అమలు చేయాలని ప్రభుత్వం పునరాలోచించాలని కాంగ్రెస్ పార్టీ కిసాన్సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వేణుగోపాల్రెడ్డి అన్నారు. ప్రభుత్వం ప్రత్యక్ష ఎన్నికలకు పోతే ప్రజా వ్యతిరేకతీరును ప్రజల్లోకి తీసుకవెళ్లటానికి పార్టీలకు అతీతంగా పోరాటాలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి సర్పంచు నీరుడి కృష్ణ, ఉపసర్పంచు దాసరి రాములు, మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ డైరక్టర్ మేడి మల్లేశ్, మేడ్చల్ జిల్లా పార్టీ నాయకులు డి.వెంకటేశ, రాజనర్సింహ్మా, ఎన్.మల్లేశ్, జి.రాజయ్య, ఆర్.మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

న్యూయార్క్ట్రంప్ టవర్లో అగ్ని ప్రమాదం

- -అఖరి అంతస్తుపైఉన్న కూలింగ్ టవర్లో ఫైర్
- -ఇద్దరికి స్వల్పంగా గాయాలు
- -ఎలక్ట్రిక్ ఫైర్ అన్న ఎరిక్ ట్రంప్


అమెరికా న్యూయార్క్ నగరంలోని అగ్ని ప్రమాదానికి గురైన ట్రంప్ టవర్ భవనం

న్యూయార్క్,జనవరి8,ప్రభాతవార్త: న్యూయార్క్లోని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాపార సంస్థ భవనం ట్రంప్ టవర్లో సోమవారం అగ్నిప్రమాదం జరిగింది. న్యూయార్క్ అగ్నిమాప దళం అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.... సోమవారం ఉదయం ఏడు గంటల ప్రాంతంలో న్యూయార్క్లోని మిడ్టౌన్ ఏరియాలోని ట్రంప్ టవర్ భవనంలోని చివరి అంతస్థుపైన ఉన్న కూలింగ్ టవర్ అగ్ని ప్రమాదానికి గురి అయినట్లు తెలిపారు. పరిస్థితి అదుపులో ఉన్నట్ల తెలిపారు. ఈ ఘటనలో ఇద్దరికి స్వల్పంగా గాయాలయ్యాయి. ఈ ప్రమాద కారణాలపై పూర్తి వివరాలు సేకరించాల్సి ఉందని స్థానిక పోలీసులు తెలిపారు. అయితే ఎలక్ట్రికల్ వైర్లు కాలిపోవటంతో ప్రమాదం సంభవించి ఉండవచ్చని ట్రంప్ కుమారుడు ఎరిక్ ట్రంప్ ట్విట్టర్లో ప్రమాదంపై వివరాలు ఇస్తూ ట్వీట్ చేసారు.

విద్యాబోధనలో కొత్త మెలకువలు తప్పనిసరి

మనదేశంలో ఒకసారి ఎవరైనా ఉపాధ్యాయులుగా నియామకం అయితే రిటైర్డ్ అయ్యేవరకు అలాగే తమ ఉద్యోగాన్ని నెట్టుకొస్తుంటారు తప్ప వృత్తిలో వచ్చే కొత్త వరవడులు, మెలకువలపై శిక్షణకు అంతగా చొరవ చూపించరు. ఇతర దేశాల్లో ఇటు వంటి పరిస్థితి లేకుండా కొత్త మెలకువలపై బోధన వరవడులపై ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తుంటారు. ఇక విద్యారంగానికి కేటాయి స్తున్న నిధుల సరళిని పరిశీలిస్తే అన్ని దేశాలకన్నా మనదేశమే వెనుకంజలో ఉంది.స్థూలదేశీయో త్పత్తిలో 16.5 శాతం దక్షిణ కొరియా, 19.2 శాతం బ్రెజిల్, 21.5 శాతం న్యూజిలాండ్ విద్యకు కేటా యిస్తుండగా మన భారతదేశం 1.5శాతం లోపే కేటాయించడం గమనించవలసిన విషయం. ఈ కేటాయింపు స్థాయి మరింత పెరగాలి. ఉపాధ్యాయుల బోధనపై ఎప్పటికప్పుడు సమీక్ష జరగాలి. చదువుల్లో ఉన్నత ప్రమాణాలు సాధించ దానికి ప్రయత్నిం చాలి. ఉపాధ్యాయులపై ఓటర్ల జాబితా తయారీ, జనాభా లెక్కల సేకరణ, తదితర అదనపు పనుల భారం లేకుండా బోధనపైనే వారు దృష్టి కేంద్రీకరించేలా ప్రోత్సహించాలి. ఇవన్నీ చక్కగా అమలయితేనే ప్రాథమిక విద్యారంగం వినూత్న ప్రతిభతో పరిమళిస్తుంది.

కాలానుగుణంగా విద్యారంగంలో అనేక మార్పులు వస్తు న్నాయి.నూతన ఆవిష్కరణలు చోటుచేసుకొంటున్నాయి. పాఠ్యాంశాల్లో వైజ్ఞానిక అంశాలకు ప్రాధాన్యం కల్పించాల్సిన అవసరం తప్పనిసరి అయింది. దానికి తగ్గట్టు విద్యార్థులకు బోధించే పద్ధతుల్లో కొత్త వరవడి కనిపిస్తోంది. ఆధునిక వైజ్ఞానిక పరిజ్ఞానాన్ని అధ్యయనం చేస్తేనే కాని విద్యార్థులకు బోధించడం అంత సులువుకాదు. ఆ మేరకు బోధకులు అర్హత కలిగి ఉన్నారా అన్న ప్రశ్నకు తగిన సమాధానం దొరకడం లేదు. దీనికి కారణం అర్హుల కన్నాఅనర్హులే బోధకుల్లో ఎక్కువ శాతం ఉన్నారని అధ్యయనాలు చెబుతున్నాయి. ప్రాథమిక స్థాయిలో 66.41 లక్షల మంది బోధకుల్లో 11 లక్షల మంది తగిన అర్హత, శిక్షణ లేని వారేనని అధ్యయనాల్లో తేలింది. 2015 మార్చి నెలాఖరుకు బోధకులంతా శిక్షణపొందాల్సిందేనని, తగిన ప్రామాణిక అర్హతలు సాధించాల్సిందేనని విద్యాహక్కు చట్టం ప్రకారం లక్ష్యంగా పెట్టుకున్నా అదింకా నెరవేరలేదు. 2019 మార్చి నాటికి బోధకు లంతా అర్హత సాధించాల్సిందేనని కేంద్ర ప్రభుత్వం సూచిస్తోంది. లక్ష్యాల సాధనకు గడువు నిర్ణయించడం బాగానే ఉన్నా బోధకులకు తగిన శిక్షణ, ప్రామాణిక అర్హతలు కల్పించడానికి కావలసిన వ్యవస్థ ఇంకా రూపు దిద్దుకోలేదు. ఇప్పటి ఆధునిక సాంకేతిక పరిస్థితులను బట్టి కొత్త కోర్సులు అందు బాటులోకి వస్తున్నాయి. అటువంటి కొత్త కోర్సులను బోధించే పరిజ్ఞానం బోధకులకు ఇనుమడింప చేయడం అటువంటి ఆన్‌లైన్ కోర్సులను ప్రారంభింపచేయడం ఎంతో అవసరం. ఇది కేవలం కంటి తుడుపులా కాకుండా నిర్మాణాత్మక వ్యవస్థగా రూపొందాలి. బోధనాంశాలలో ఎన్నో మెలకువలు నేర్పాలి.

ఈ ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన ప్రక్రియల్లో ఆరితేరిన బోధకులను నియమించి ప్రాథమిక విద్యను పటిష్టపర్చ గలగాలి. దేశంలో 15 లక్షలకుపైగా పాఠశాలలు, అనేక వేల శిక్షణ సంస్థలున్నాయి. కానీ చదువుల్లో నాణ్యత ఎంతవరకు అని పరిశీలిస్తే మనం ఎంత వెనుకబడి ఉన్నామో అవగతమవుతుంది. దేశం మొత్తం మీద ప్రతి అయిదుగురు ప్రాథమిక ఉపాధ్యాయుల్లో ఒకరు శిక్షణ లేని వారని అధికారిక అంచనావెల్లడి స్తోంది.పశ్చిమ బెంగాల్,బీహార్, ఝార్ఖండ్, చత్తీస్ గఢ్, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో ప్రతిముగ్గురు బోధన సిబ్బందిలో ఒకరు అర్హులు కారని అధ్యయ నాలు చెబుతున్నాయి. ఉపాధ్యాయ శిక్షణ పేరుతో మితిమీరిన ధనాశతో ఎక్కడబడితే అక్కడ బిఎడ్, డిఎడ్ కళాశాలలను ఏర్పాటు చేస్తున్నారు. కావల్సిన కోర్సులు అక్కడ ఉండవు. ఉన్నా వాటిలో శిక్షణ ఇప్పించే స్థాయి లేదు .మరి అలాంటి సంస్థల్లో శిక్షణపొందే వారికి ఎలాంటి అర్హత, ప్రమాణాలు లభిస్తాయి?ఈ శిక్షణకళాశాలల అవకతవకల కారణంగా ప్రాథమిక విద్య ఉనికి బాగా దెబ్బతింది. పేరుకే ప్రభుత్వ నియంత్రణ. ప్రస్తుతం బోధకులుగా ఉన్నవారికి శిక్షణ పొందడానికి కేంద్ర ప్రభుత్వం గడువు విధించింది. ఆ గడువులోగా వీరికి శిక్షణ ఇప్పించే వ్యవస్థ పకడ్బందీగా పనిచేస్తేనే కాని కేంద్ర ప్రభుత్వం లక్ష్యం నెర వేరదు.ఇంకా 9లక్షల ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ కాలేదు. ఇంత వరకు నియామకమయిన వారిలో నాలుగోవంతు మంది గైర్హాజరు అవుతున్నారన్న ఫిర్యాదులు ఉన్నాయి. వీలయినంత వరకు ఖాళీ లను భర్తీ చేయడంతో పాటు ఉన్నవారికి వెంటనే శిక్షణ ఇప్పించడం అవసరం. ఒకేఒక్క ఉపాధ్యాయునితోనే లక్షకుపైగా పాఠశాలలు పనిచేస్తున్నాయంటే ఇంతకన్నా శోచనీయం దాదాపు 40 ఏళ్ల క్రితం ఉపాధ్యాయులు పాఠశాలల్లో తప్ప ప్రయివేట్‌గా ఎవరికీ బోధనలు చేయడం ఉండేదికాదు. చదువుల్లో వెనుకబడిన పేద విద్యార్థులుంటే ఉచితంగా బోధించి వారిని మిగతా విద్యార్థులతో సమాన స్థాయిలో రాణిం చేలా కృషి చేసేవారు. ఆనాడు 'ఆచార్య దేవోభవ అన్న నానుడి సార్థకమయ్యేది. తల్లిదండ్రులు గురువులను ప్రత్యేకంగా గౌరవించే వారు. ఈనాడు బడి మాస్టారు అంటే సమాజం ఏవిధంగా చూస్తుందో తెలిసిందే. దీనికితోడు ఏ ఉద్యోగం రాకపోతే ఉపాధి కోసం ఉపాధ్యాయుని అవతారం ఎత్తిన వారెందరో ఉన్నారు. ఏ విషయం లోనూ చాలా మందికి పరిపూర్ణత ఉండడం లేదు. బోధనలో పేరు ప్రఖ్యాతులు సంపాదించుకుందామన్న తాపత్రయం చాలా మందిలో అసలే కనబడడం లేదు. కొందరు ఉపాధ్యాయులు రాజకీయ నాయకులనో పాలకవర్గాలనో ఆశ్రయించి పదవులు పొందడానికి తాపత్రయపడగా ఇది సుప్రీంకోర్టు దృష్టికి కూడా వెళ్లి గతంలో హెచ్చరించడం కూడా జరిగింది. ఇటువంటి వాతావరణం విస్తరిం చిన పరిస్థితుల్లో కేంద్రప్రభుత్వం ఉపాధ్యాయులకు తగిన అర్హత ప్రమాణాలు ఉండేలా శిక్షణఇప్పించడానికి ప్రయత్నించడం ఎంతయి నా ముదావహం. అత్యుత్తమ ఉపాధ్యాయ విద్యను అందించడానికి ఐఐటి, ఐఐఎమ్‌ల స్థాయిలో శిక్షణ సంస్థను ఏర్పాటు చేయాలని, విద్యాబోధనపై చిత్తశుద్ధి, ఆసక్తి కలిగిన వారినే ఉపాధ్యాయులుగా ఎంపిక చేయాలని ఇండియన్ పబ్లిక్ స్కూలు కాన్ఫరెన్స్ ఇటీవల సూచించింది. ఈ విషయంలో చైనా, హాంకాంగ్, జపాన్, దక్షిణ కొరియా,సింగపూర్, థాయ్‌లాండ్, అమెరికా దేశాలు అనుసరిస్తున్న విధానాలు ఆదర్శమవుతున్నాయి. ప్రాథమిక స్థాయి విద్యాబోధనే ఎవరికైనా ఉజ్జ్వల భవిష్యత్తుకు సోపానం వంటిదన్న యోచనతో ప్రాథమిక తరగతుల ఉపాధ్యాయులను ప్రోత్సహిస్తూ హెచ్చుస్థాయి లో వేతనాలు సమకూరుస్తున్నారు. సాదాసీదా వ్యక్తులను కాకుండా అపార ప్రజ్ఞావంతులను బోధకులుగా దక్షిణ కొరియా అవకాశం కల్పిస్తోంది.

-వార్త రీసెర్చ్ డెస్క్



> ప్రాథమిక స్థాయిలో 66.41 లక్షల మంది బోధకుల్లో 11 లక్షల మంది తగిన అర్హత, శిక్షణ లేని వారేనని అధ్యయనాల్లో తేలింది. 2015 మార్చి నెలాఖరుకు బోధకులంతా శిక్షణపొందాల్సిందేనని,తగిన ప్రామాణిక అర్హతలు సాధించాల్సిందేనని విద్యాహక్కు చట్టం ప్రకారం లక్ష్యంగా పెట్టుకున్నా అదింకా నెరవేరలేదు. 2019 మార్చి నాటికి బోధకు లంతా అర్హత సాధించాల్సిం దేనని కేంద్ర ప్రభుత్వం సూచిస్తోంది. లక్ష్యాల సాధనకు గడువు నిర్ణయించడం బాగానే ఉన్నా బోధకులకు తగిన శిక్షణ, ప్రామాణిక అర్హతలు కల్పించడానికి కావలసిన వ్యవస్థ ఇంకా రూపు దిద్దుకోలేదు.

మందకృష్ణ విడుదల కోరుతూ ఒయులో ఉపవాస దీక్ష చేపట్టిన విద్యార్థులు

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 8, ప్రభాతవార్త: సామాజిక ఉద్యమకారుడు, ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగను తక్షణమే విడుదల చేయాలంటూ సోమవారం వివిధ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద మండుటెండలో ఉపవాస దీక్షచేపట్టారు. మొదటగా ఆర్ట్స్ కళాశాల ముందు టెంట్‌వేయడానికి విద్యార్థులు ప్రయత్నించడంతో ఆర్ట్స్ కళాశాల ముందు ఎలాంటి దీక్షలకు, ధర్నాలకు, సభలకు పర్మిషన్ లేదని ఓయూ పోలీసులు సిఐ అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో అడ్డుకుని టెంట్‌సామానును వెనక్కుపంపారు. దీంతో విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు ఎండనుసైతం లెక్కచేయకుండా ఆర్ట్స్ కళాశాల వద్ద బైటాయించి నిరసన తెలిపారు. మద్యాహ్నం వరకు ఉన్న విద్యార్థులు ఆర్ట్స్ కళాశాల ముందు శాంతియుతపద్దతిలో దీక్ష సేస్తున్న విద్యార్థులను పోలీసులు అడ్డుకోవడాన్ని దీక్షకు పర్మిషన్ లేదని పోలీసులు తెలిపిన విషయాన్ని విసి, రిజిస్ట్రార్‌లకు వివరించారు. ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా న్యాయబద్దమైన వర్గికరణ సాదించేవరకు పోరు ఆగదన్నారు. తక్షణమే అరెస్టు చేసిన మందకృష్ణ మాదిగతోపాటు ఎంఆర్‌పిఎస్ నాయకులు, కార్యకర్తలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. విద్యార్థుల చేస్తున్న దీక్షకు డాక్టర్ కాశీం, ప్రొ.గాలి వినోద్‌కుమార్‌లు సంఘీభావం తెలిపి మాట్లాడారు. ప్రభుత్వం కుట్రపూరి తంగా మందకృష్ణపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేసి జైలో నిర్బందించడం ఉద్యమాలను అనచడమే నని తెలిపారు. ఎన్ని నిర్బందాలు విధించినాగా న్యాయం ఎప్పటికైనా గెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌ఎఫ్ ఓయూ అధ్యక్షులు శేకర్, ఇన్‌చార్జి సుధాకర్, టివియూవి రాష్ట్ర అధ్యక్షులు రమేష్ ముదిరాజ్, ఎస్‌ఎఫ్‌ఐ మూర్తి, టిఎస్‌యూ కృష్ణ మాదిగతో పాటు వివిధ విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.



ఓయూ ఆర్ట్స్ కళాశాల ముందు ఎండలో ఉపవాస దీక్షచేస్తున్న విద్యార్థులు

సహకార శాఖ డైరీ ఆవిష్కరణ

హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:తెలంగాణ సహకార శాఖ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం డైరీ 2018 ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. హైదరాబాద్‌లోని సహకార కమిషనర్ కార్యాలయంలో సోమవారం కమిషనర్ ఎం వీరబ్రహ్మయ్య డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సహకార సంఘాల పటిష్టతకు ముఖ్యంగా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని కొనియాడారు.

రాబోయే సహకార శాఖ ఎన్నికల్లో అధికారులందరూ ప్రభుత్వ ఆదేశాలను పాటించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు రిజిస్ట్రార్లు సురేందర్, సుమిత్ర, భాస్కరాచారి, శ్రీనివాసరవు, కార్యవర్గ సభ్యులు అశోక్‌రెడ్డి, మార్గం రాజేష్, నాం విట్టల్, నాగేశ్వరావు, చోళ ఓంప్రకాష్, ఆనందరావు, శ్రీనివాసరావు, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక రైళ్లు

హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:సంక్రాంతి పండుగ నేపథ్యంలో ప్రయాణీకుల రద్దీకి అనుగుణంగా దక్షిణ మధ్య రైల్వే పలు ప్రత్యేక రైళ్ల నిర్వహణను చర్యలు తీసుకుంది. ఇందులో ప్రధానంగా నర్సాపూర్ - సికింద్రాబాద్, కాకినాడ టౌన్ - సికింద్రాబాద్‌ల మధ్య ప్రత్యేక రైళ్లను నిర్వహిస్తున్నారు. వీటికి సంబంధించిన వివరాలను సోమవారం రైలేవ అధికారులు వెల్లడించారు

నర్సాపూర్ - సికింద్రాబాద్ (82711) సువిధ ప్రత్యేక రైలు ఈ నెల 17వ తేదీన నర్సాపూర్‌లో 21:10 గంటలకు బయలుదేరి తర్వాత రోజు 8:25 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఎసీ టుప టయర్, ఎసీ త్రి టయర్, స్లీపర్ క్లాస్, సెకండ్ సీటింగ్ ఛైర్ కార్ కోచ్‌లతో పాలకొల్లు, భీమవరం, బీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ,గుంటూరు, పిడుగురాళ్ల, మిర్యాల గూడ, నల్గొండ స్టేషన్ల మీదుగా బయలుదే రుతుంది.

కాకినాడ టౌన్ - సికింద్రాబాద్(07459) ప్రత్యేక రైలు ఈ నెల 18వ తేదీన కాకినాడ టౌన్‌లో 22:30 గంటలకు బయలుదేరి తర్వాత రోజు 9 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఎసీ టుప టయర్, ఎసీ త్రి టయర్, స్లీపర్ క్లాస్, సెకండ్ సీటింగ్ ఛైర్ కార్ కోచ్‌లతో సామర్లకోట, రాజమండ్రి, తాడేపల్లిగూడెం, ఏలూరు, విజయవాడ, ఖమ్మం, వరంగల్, ఖాజీపేట స్టేషన్ల మీదుగా బయలుదేరుతుంది.

తగ్గుతున్న క్యాంపస్ ప్లేస్‌మెంట్లు!

ఆందోళనలో పట్టభద్రులు

హైదరాబాద్, జనవరి8 ప్రభాతవార్త:సాఫ్ట్‌వేర్ రంగం ఈ మధ్య కుదేలవడంతో కళాశాలల్లో కాంపస్ రిక్రూట్‌మెంట్లు జరిగే పరిస్థితిలేదు. ఎంఎన్‌సి కంపెనీలు కాంపస్ నియామకాలు చేపట్టడానికి సుముఖత చూపట్లేదు. ఉన్న ఉద్యోగుల్నే బలవంతంగా బయటికి నెట్టివేస్తున్న పరిస్థితి ఉంది. రెండు రోజుల క్రితం ఓ కంపెనీ ఉద్యోగుల్ని బలవంతంగా రాజీనామా చేయించి బౌన్సర్లను పెట్టి ఇంటికి తరిమేయించిన విషయం తెలిసిందే. లక్షలకు లక్షలు ఫీజులు పోసి మంచి కాలేజీల్లో సీట్ల పొందాలని విద్యార్థుల తల్లి దండ్రులు పరితపిస్తుంటారు. పేరున్న కాలేజీల్లో సీటు వస్తే తెగ సంబర పడుతుంటారు. వీరి ఆనందానికి అవధులే ఉండవు. ఎందుకంటే కోరుకున్న కాలేజీలో సీటు లభిస్తే క్యాంపస్ నియామకాలు ఉంటాయని. అందులో చదువుతే తమ పిల్లలకు ఉద్యోగ భరోసా ఉంటుందని తల్లిదండ్రుల నమ్మకం. విద్యాసంవత్సరం ముగియడానికి వస్తున్నా ఇంకా ప్రాంగణ నియామకాలు జరగకపోవడంతో తల్లిదండ్రులు, విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. హైదరాబాద్‌లోని టాప్ కాలేజీల్లో పిల్లల చదువుకై సీట్ల కోసం పెరెంట్స్ నానా ఇబ్బందులు పడుతుంటారు. తల్లి దండ్రుల ఆశలపై నీరు చల్లే విధంగా ఈ విద్యాసంవత్సరం ఉండబోతుందని తెలుస్తోంది. ఈ ఏడాది క్యాంపస్ నియామకాలు బాగా తగ్గే అవకాశం ఉన్నట్లు వస్తున్న వార్తలు ఇంజనీరింగ్, పోస్ట్‌గ్రాడ్యుయేషన్ చదువుకునే విద్యార్థులకు ఆందోళన కలిగిస్తోంది. ఈ సారీ ఆశించిన మేరకు ప్రాంగణ నియామకాలు ఉండవని సమాచారం. నాలుగేళ్ల క్రితం దేశ వ్యాప్తంగా 2.17 లక్షల మందిని ఆయా ప్రముఖ కంపెనీలు ఇంజనీరింగ్ కాలేజీలకు వెళ్లి ఎంపిక చేసుకున్నాయి. కానీ అది క్రమేపి తగ్గుతూ ఈ ఏడాది లక్ష ముప్పై వేల మందిని ఎంపిక చేసుకోగలిగితే గొప్పేనని అంటున్నారు నిపుణులు. ఈ ఏడాది ఆప్రక్రియ చాలా మందకోడిగా ఉండబోతుందని తెలుస్తోంది. హైదరాబాద్‌లో జెఎన్‌టియు, ఉస్మానియా యూనివర్శిటీలు, కొన్ని కాలేజీలు మినహా ఎక్కడా క్యాంపస్ రిక్రూట్ మెంట్ జరగడం లేదు. ప్రథమ శ్రేణిలో ఉన్న కాలేజీలలోనే నియామకాల ప్రక్రియ అంతంతమాత్రంగానే ఉంటే ఆ తర్వాత శ్రేణిలో ఉన్న కాలేజీల పరిస్థితి మరీ దయనీయంగా ఉండవచ్చు. ఆటోమేషన్ డిజిటలైజేషన్ తదితర కారణాల వల్ల ఈ పరిస్థితి ఏర్పడింది. కొత్త ప్రాజెక్టులు వచ్చే పరిస్థితిని బట్టి రిక్రూట్‌మెంట్లు ఉండవచ్చు. అయితే అంతా ఇప్పుడు వేచి చూసే దోరణిలో ఉన్నారు. ఆటోమెషిన్, డిజటలైజేషన్ తదితర కారణాల వల్ల ఉద్యోగాలు ఈ సారీ భారీగా తగ్గే అవకాశాలు ఉండబోతున్నాయి. ఈ విషయం విద్యార్థుల్లో ఎంతో ఆందోళన కలిగిస్తోంది. కన్వీనర్ కోటా కింద ఇంజనీరింగ్‌లో సీటు రాకున్నా మేనేజ్‌మెంట్ కోటాలో రూ.లక్షల్లో ఫీజులు కట్టి చదువుతన్న విద్యార్థుల్లో ఇప్పటికే కలవరం మొదలైంది. మైక్రోసాఫ్ట్, టిసిఎస్, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ, విప్రో, టాటా, ఇన్ఫోసిస్, మహీంద్ర ఇత ర మల్టీనేషనల్ కంపెనీలు క్యాంపస్ రిక్రూట్‌మెంట్లను యూనివర్శిటీ, కాలేజీల్లో నిర్వహిస్తుంటాయి. ఇలాంటి కంపెనీల్లో ఉద్యోగాలు పొందితే ఉద్యోగ భరోసా ఉంటుందని చాలా మంది విద్యార్థులు టాప్ కాలేజీల్లో సీటు పొందారు. ఒక వేళ ప్రాంగణ నియామకాలు లేకపోతే రూ.లక్షలు పెట్టి కొనుకున్న సీటు వృధాగానే పోతుందని, ఉద్యోగం పొందే అవకాశాలు సన్నగిల్లాయనే ఆందోళనలో విద్యార్థులు ఉంటున్నారు. మరోపక్క ఇంజనీరింగ్ చదివే విద్యార్థులకు అయితే నెలకు కనీసం రూ.25,000 వేలకు పైనే ఇవ్వాల్సి ఉంటోంది. అదే కామర్స్, సైన్స్, ఆర్ట్స్ గ్రూపు చదివే విద్యార్థులకు ఉద్యోగాల్లో నియమించుకుంటే ఇంజనీరింగ్ విద్యార్థులకు ఇచ్చే జీతంలో సగం ఇవ్వొచ్చనే ధోరణిలో ఎంఎన్‌సీ కంపెనీలు ఉంటున్నాయి. ఈ నేపథ్యంలోనే ఇంజనీరింగ్ కాలేజీల్లో క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించడానికి ఎంఎన్‌సీ కంపెనీలు ముందుకు రావటంలేదని ఒక కారణంగా చెప్పుకోవచ్చు. సాధారణ డిగ్రీ పట్టభద్రులకు తగిన శిక్షణను ఇచ్చి ఉద్యోగాల్లో చేర్చుకోవాలనే ఆలోచనలో ఎంఎన్‌సీ కంపెనీలు ఉన్నట్లుగా తెలుస్తోంది. ఇందులోనూ సాంకేతిక పరిజ్ఞానంలో వచ్చే మార్పుల కారణంగా ఉద్యోగాలను కుచించే నిర్ణయాలు ఆయా కంపెనీ యాజమాన్యాలు తీసుకుంటున్నాయి. క్యాంపస్ నియామకాలు చేపట్టకుండా నేరుగానే ఇంటర్వ్యూలను చేపట్టి ఉద్యోగులను తీసుకోవాలని కంపెనీలు భావిస్తున్నాయి. ఆయా ప్రముఖ కంపెనీలు కాలేజీలకు వెళ్లి ఉద్యోగులను ఎంపిక చేసుకునే ప్రక్రియ గతేడాది నుంచే నెమ్మదిగా తగ్గిస్తూ వస్తునా న్నయి. గతంలో ఇంజనీరింగ్ పూర్తికాకముందే సెకండ్ ఇయర్‌లోనే ఉద్యోగాల్లో ఎంపికయ్యేవారు. కానీ ఇప్పుడూ ఫోర్త్ ఇయర్ పూర్తి కావొస్తున్నా కాలేజీల్లో ప్రాంగణ నియామకాలు జరగటం లేదు. దీంతో విద్యార్థులు ప్రత్యామ్నాయ మార్గాలను వెతుక్కుంటున్నారు. మరోపక్క విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనలో ఉన్నారు. ఇంజనీరింగ్ విద్యకు కోచింగ్ పేరుతో, సీటు పేరుతో రూ.లక్షలు ఖర్చు చేసి చదివించి టాప్ కాలెజిల్లో తమ పిల్లలను చేర్పించామని పేరెంట్స్ అంటున్నారు. ప్రాంగణ నియామకాలు ఉంటాయనే ప్రథమశ్రేణీ కాలేజీల్లో చదివిస్తున్నాం. కాళాశాల యాజమాన్యాలు సైతం ప్రముఖ కంపెనీలను తీసుకొచ్చి విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలను కల్పించాలని కోరుతున్నారు.

నకిలీపత్రాలతో స్థల విక్రయం -నిందితుల రిమాండ్

అధికారపార్టీ నేతల ఘరానా మోసం

ఘట్‌కేసర్, జనవరి 8, ప్రభాతవార్త: చనిపోయిన వ్యక్తి పేరుతో నకిలీపత్రాలు సృష్టించి అక్రమంగా భూమి విక్రయించిన ముగ్గురు అధికారపార్టీ నేతలతో పాటు మరో వ్యక్తిని అరెస్ట్ చేసి సోమవారం రిమాండ్‌కు తరలించినట్లు ఘట్‌కేసర్ సీఐ పి.రఘువీర్‌రెడ్డి తెలిపారు. ఉప్పల్ రాఘవేంద్రనగర్‌కు చెందిన అడపనాగిరెడ్డి గతంలో ఘట్‌కేసర్ మండలం అన్నోజీగూడగ్రామ సర్వే నంబరు 54లో 970 గజాల స్థలాన్ని కొనుగోలు చేశారు. 2014 సంవత్సరంలో ఆయన అనారోగ్యంతో చనిపోగా స్థలానికి సంబంధించిన ధస్తావేసులు ఇంట్లోనే ఉన్నాయి. కాగా ఉప్పల్‌కు చెందిన టీఆర్‌ఎస్ నేత బన్నాల ప్రవీణ్‌కుమార్ ము దిరాజ్ ఆస్థలంపై కన్నేశాడు. కాగా ప్రవీణ్‌కుమార్ నాగిరెడ్డి కుటుంబసభ్యులను అడిగి స్థలపత్రాలను తీసుకొని చూసి తిరిగి ఇస్తానని చెప్పి ఇవ్వకుండా దాటవేశాడు. నాగారెడ్డి మనువడు గోపినందన్‌రెడ్డి ప్రవీణ్‌కుమార్‌నుడాక్యుమెంట్ ఇవ్వాలని ఒత్తిడి తేగా ఇంట్లో పోయినవని చెప్పి తప్పించుకున్నాడు. ఉపల్ టీఆర్‌ఎస్ నేతలుబన్నాల ప్రవీణ్‌కుమార్‌తో పాటు సోలినేని సంపత్‌రావు, జె.దయాకర్‌రెడ్డిలు కలసి ఒరిజినల్ స్థల పత్రాలతో నకిలీ డాక్యుమెంట్ తయారు చేసి కె.వెంకట్‌రెడ్డి అనే వ్యక్తిని యాజమానిగా చూపించి రూ.32 లక్షలకు మరో వ్యక్తికి విక్రయించారు. చనిపోయిన నాగిరెడ్డి పేరుతో నకిలీ యాజమానిని అసలుగా చెప్పి అక్రమంగా స్థలాన్ని అమ్మేశారు. ఈవిషయం తెలుసుకున్న నాగిరెడ్డి మనువడు గోపినందన్‌రెడ్డి ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపి నలుగురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈకేసులో నిందితులు అధికార పార్టీ నేతలు కావడంతో వీరిని తప్పించేందుకు కొందరు ఫైరవీలు చేసినట్లు తెలిసింది.

బడి బస్సుల్లో సిసిటివి కెమెరాలు!

విద్యార్థుల రక్షణ కొత్త విధానానికి శ్రీకారం

బస్సు గంటకు 40కిమీలు మించకూడదు

కిటికీలకు అడ్డంగా చువ్వలు,తీగల జాలీలు ఏర్పాటు

ప్రమాదాలు జరగకుండా చర్యలు

హైదరాబాద్, జనవరి 8 ప్రభాతవార్త: నగరంలో కార్పొరేటు పాఠశాలల్లో విద్యార్దులను చేరవేసే బస్సుల విషయంలో ప్రభుత్వం ఎన్ని నిబంధనలు పెట్టిన,రెండురోజుల పాటు అమలు చేస్తూ మళ్లీ పాతబాట పడుతున్నారు. గ్రేటర్ పరిధిలో సుమారు 2500 ప్రైవేటు స్కూళ్లు సుమారు 15వేల బస్సులను విద్యార్దుల కోస ం ఏర్పాటు చేశారు. ఇందులో పనిచేసే డ్రైవర్ల విషయంలో మాత్రం పలు పాఠశాల యాజమాన్యాలు తక్కువ వేతనాలకు పనిచేసే వారినే తీసుకునేందుకు మొగ్గు చూపుతున్నారు. రోజుకో ఏదో ఒకచోటు పాఠశాలకు చెందిన బస్సులు ప్రమాదాలు చేసుకుంటున్న సంఘటనలు చోటు చేసుకుంటాయి.ఈప్రమాదాలపై గతంలో పలుమార్లు విద్యార్దుల తల్లిదండ్రులు స్కూళ్ల మేనేజ్‌మెంటుపై అధికారులు ఫిర్యాదు చేయడంతో పాటు బడుల వద్ద ఆందోళన చేసిన ఉదంతాలున్నాయి.రాష్ట్ర ప్రభుత్వం గడించిన ఏడాదిలో కొత్త చట్టాలు కూడా తీసుకొచ్చింది అయిన పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తూ రాజకీయ నాయకుల అండదండలతో ఎప్పటిలాగే ఫిట్‌నెస్‌లేని వాహనాలను ఏర్పాటు,అనుభవం లేని డ్రైవర్లను నియమించడం చేస్తుంది. వీటిని దృష్టిలో పెట్టుకుని కేంద్రం కొత్త విధానాలు తయారు చేసింది.మహానగరాల్లో ఉండే ప్రతి స్కూళ్లో సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేయాలని త్వరలో సిబిఎస్ కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. విద్యా ర్థుల భద్రత కోసం బస్సులో జీపిఎస్, సిసిటివి కెమరాలు, స్పీడ్ కంట్రోల్ సిస్టిమ్‌లు తప్ప నిసరిగా ఉండాలని నిబంధనలు విధించినట్లు అధి కారులు పేర్కొంటున్నారు. కిటికీలకు అడ్డంగా చువ్వలు, తీగల జాలీలు, స్పీడ్ లిమిట్ గంటలకు 40కి.మీల కు మించకుండా నియంత్రణ వ్యవస్థను బస్సులో బిగించాలని పాఠశాలకు సిబిఎస్ సూచిం చినట్లు సమాచారం. అలారం గంటలు, సైరన్ సదుపా యాలు ఉండాలని కూడా పేర్కొనట్లు తెలిసింది. వీటితో ఏలోపం ఉన్నా పాఠశాల యాజ మాన్యం, ప్రధానోపాధ్యాయులను బాధ్యులుగా పరిగణిస్తామని తెలిపింది. విద్యార్దుల భద్రత కోసం శిక్షణ పొందిన ఆయాలను కూడా నియమించి. ఆమె వద్ద సెల్‌ఫోన్ అందుబాటులో ఉండేలా చూడాలని పేర్కొనట్లు వెల్లడిస్తున్నారు...

ప్రభుత్వ నిబంధనలు : ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలు బస్సు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశాలున్నాయి. కానీ, కొత్త బస్సులు కొనుగోలు చేయాల్సి ఉంటుంది. మినీబస్సు, సాధారణ బస్సులను కొని నడపవచ్చు. కానీ 15ఏళ్ల తరవాత బస్సు కాలపరిమితి ముగిసిపోతుంది. ఇంతకు పైబడిన మినీబస్సులు, బస్సులను పాఠశాలకు వినియోగించే వీలులేదని చట్టం చెబుతున్నది. 13సీట్లు, 25సీట్లు, 33సీట్ల సామర్థ్యం ఉన్న బస్సులను నిర్దేశించారు. నిర్ధేశించిన సీట్ల కంటే ఎక్కువ మంది బస్సులో తీసుకెళ్లేందుకు అవకాశం లేదు. పాఠశాల బస్సుకు ఖచ్చితంగా పసుపు రంగు వేయాలి. పాఠశాల బస్సు పై విద్యార్దులున్నారు. జాగ్రత్త అని రాయించాల్సి ఉంటుంది. ప్రతి బస్సుకూ విధిగా ఇన్స్యూరెన్స్, హెవీ వెహికల్ డ్రైవింగ్ లెసెన్స్ కలిగిన డ్రైవరును నియమించుకోవాలి. బస్సు అద్దాలచుట్టూ చిన్నారులకు రెండు ఐరన్‌రాడ్లును ఏర్పా టు చేయాలి.

ఏడాదికోసారి ఫిట్‌నెస్ తప్పనిసరి : పాఠశాల బస్సులకూ ఏటా పిట్‌నెస్ పరీక్ష చేయించాలి .విద్యాసంవత్సరం ముగిసిన అనంతరం ఈపరీక్షలను రవాణా శాఖ అధికారుల వద్ద చేయించుకోవాల్సి ఉంటుంది. బస్సుకు సంబంధించిన స్టీరింగ్ ,బ్రేకింగ్ సిస్టమ్, ఇంజిన్ కండీషన్, బాడీ కండీషన్, సైడ్‌బార్స్‌ను పరిశీలిస్తారు. నిర్ణీత సామర్థ్యంతో ఉంటే దానికి పిటినెస్ సర్టిఫికెటు అందజేస్తారు.



స్వచ్ఛ ఆటోట్రాలీలను కేటాయించిన డ్రైవర్లే నడపాలి

జిహెచ్‌ఎంసి కమిషనర్ డా.బి.జనార్ధన్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి 8 ప్రభాతవార్త:ఇంటింటి నుంచి చెత్తను సేకరించేందుకు మంజూరీ చేసిన స్వచ్ఛ ఆటోట్రాలీలను కేటాయించిన డ్రైవర్లు మాత్రమే నడపాలని జిహెచ్‌ఎంసి కమిషనర్ డా.బి.జనార్ధన్‌రెడ్డి స్పష్టం చేశారు. స్వచ్ఛ్ ఆటోల పనితీరు, ఇంటింటి నుంచి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించే అంశాలపై కమిషనర్ సోమవారం అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తమకు కేటాయించిన స్వచ్ఛ్ ఆటోల నిర్వహణకు ఇతరులను నియమించి నడిపిస్తున్నట్లు సమాచారం అందుతున్న నేపథ్యంలో వారు కాకుండా ఇతరులకు అప్పగిస్తే నడిపే వారికే ఆటోలను కేటాయించేందుకు వెనకాడబోమని స్పష్టం చేశారు. ఇంటింటి నుంచి నెలకు చెత్త సేకరణకు వసూలు చేసే మొత్తం కూడా స్వచ్ఛ్ ఆటో డ్రైవర్లే స్వయంగా తీసుకోవాలని, ఈవిషయంలో ఇతరులకు ఇవ్వవద్దని కమిషనర్ నగరవాసులకు సూఇచించారు. కొన్ని ప్రాంతాలలో ప్రధానంగా గుడి మల్కాపూర్ ప్రాంతంలో ఒక వ్యక్తికి పలు స్వచ్ఛ్ ఆటోల ఉన్నాయని వార్తలపై సోమవారం అదనపు కమిషనర్ రవికిరణ్ విచారణ నిర్వహించారు. కొత్తగా అందించే 500 స్వచ్ఛ్ ఆటోలకు సంబంధించి బ్యాంకులకు లబ్దిదారుల వివరాలు కేటాయించడం జరిగిందన్నారు. ఇంటింటి నుంచి తడి, పొడి చెత్త సేకరణపై అవగాహన, చైతన్య కార్యక్రమాలు నిర్వహించడానికి వెళ్లే స్వచ్ఛ్ దూత్‌లకు తడి, పొడి చెత్తను తెలిపే ప్రచార సామాగ్రిని అందించాలని ఆదేశించారు. స్వచ్ఛ్ యాప్ ద్వారా అందే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ రవికిరణ్, జోనల్ కమిషనర్ రఘుప్రసాద్‌లు పాల్గొన్నారు.

ప్రపంచలోనే తెలంగాణ ఉత్తమ జైళ్ల శాఖ

గంగిరెద్దులవాళ్లు, బుడగజంగాలు బిక్షగాళ్లు కాదు: జైళ్ల శాఖ డిజి వి.కె.సింగ్



సోమవారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతున్న జైళ్ల శాఖ డిజి వి.కె.సింగ్

హైదరాబాద్ (సైదాబాద్), జనవరి 8, ప్రభాతవార్త: తెలంగాణా రాష్ట్ర జైళ్ల శాఖ ప్రపంచంలోనే ఉత్తమమైనదిగా ఉందని ఆ శాఖ డిజి వి.కె.సింగ్ అన్నారు. చంచల్‌గూడలోని సికా కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ గత మూడు సంత్సరాలుగా చేపడుతున్న సంస్కరణల వల్ల నేడు తెలంగాణా రాష్ట్ర జైళ్ల అనేక విజయాలతో దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే ముందంజలో ఉందన్నారు. దేశంలోనే ప్రథమంగా తెలంగాణా జైళ్ల శాఖను అవినీతిరహిత శాఖగా ప్రకటించడం జరిగిం దన్నారు. ఖైదీల సంక్షేమం కోసం అనేక చర్యలు చేపడుతున్నామని అన్నారు. మహాపరివర్తన్, ఉన్నతి, విద్యాదానం వంటి కార్యక్రమాలు సత్ఫలితాలు ఇస్తుండడంతో సమాజంలో నేరాల సంఖ్య తగ్గి జైలుకు వచ్చే నేరస్తుల సంఖ్య క్రమంగా తగ్గుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జైళ్లలో 6848 మంది ఖైదీలను ఉంచడానికి వీలుండగా ప్రస్తుతం అన్ని జైళ్లలో కలిపి 5474 ఖైదీలు ఉన్నారని అన్నారు. గత ఏడాది 68,369 అడ్మిషన్స్ నమోదయ్యాయని ఆయన పేర్కొన్నారు. జైళ్ల శాఖ నిర్వహిస్తున్న ఇండస్ట్రీలతో స్వయంసమృద్ధి దిశగా పయనిస్తున్నామని అన్నారు. సామాజిక బాధ్యతలో భాగంగా హైద్రాబాద్‌లో చేపడుతున్న బిక్షాటన నిర్మూలన కార్యక్రమాన్ని త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయనున్నట్లు డిజి తెలిపారు. మాస్టర్ హెల్త్ చెకప్, యోగ, పిటి, పరేడ్, పొగ నిషేదం వంటి వాటితో జైళ్లలో ఖైదీల మరణాల సంఖ్యను గణనీయంగా తగ్గించగలిగామని 2016లో 24 మరణాలు ఉండగా 2017లో 17 మాత్రమే జరిగాయని ఇది దేశంలోనే అతి తక్కువ అని అన్నారు. ప్రస్తుతం జైళ్లశాఖ టర్నోవర్ రూ.405,27,78,699గా ఉందన్నారు. 2016లో రూ.7,34,25,774 లాభం ఉండగా 2017లో రూ.12,85,70,276గా ఉందన్నారు. ఓపెన్ ఎయిర్ జైలు ఆదాయం కలిపితే మొత్తం రూ.15 కోట్లు లాభం రావడం జరిగిందన్నారు. వచ్చే ఏడాది రూ.30 కోట్లు లాభాలు ఆర్జించడానికి కార్యాచరణ రూపొందిస్తున్నామని అన్నారు. జైళ్ల శాఖ నిర్వహిస్తున్న పెట్రోలు బంకులలో 146మందికి, ఆయుర్వేదిక్ విలేజిలలో 5గురికి, మైనేషన్ అవుట్‌లెట్స్‌లో 40 మందికి ఉపాధి కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జైళ్లలో చేపడుతున్న 'ఉన్నతి' కార్యక్రమం మంచి సత్ఫలితాలు ఇస్తుండడంతో సమాజంలో నేరాల సంఖ్య, తిరిగి జైలుకు వచ్చే వారి సంఖ్య తగ్గుతుందని అన్నారు. ఇప్పటి వరకు 12 జైళ్లలో 34 బ్యాచులలో 1050 మంది ఖైదీలకు ఉన్నతిలో శాస్త్రీయమైన కౌన్సిలింగ్ ఇవ్వగా వారిలో కేవలం 20 మంది మాత్రమే తిరిగి జైలుకు రావడం జరిగిందన్నారు. తాము చేపడుతున్న ఉన్నతి కార్యక్రమం భారత ప్రభుత్వ ప్రశంసలతో పాటు ప్రపంచంలోని చాలా దేశాల నుంచి ప్రశంసలు అందుకుందన్నారు. 2014లో ప్రారంభించిన విద్యాదానంలో భాగంగా ఇప్పటి వరకు 1,10,066 మంది ఖైదీలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. జైళ్లశాఖ చేపడుతున్న సంస్కరణలు, అవినీతి నిర్మూలన వల్ల ఫిర్యాదుల సంఖ్య చాలా వరకు తగ్గిపోయిందన్నారు. 2016లో 20 ఫిర్యాదులు రాగా 2017లో 12 ఫిర్యాదులు మాత్రమే రావడం జరిగిందన్నారు. తాము చేపడు తున్న సంస్కరణల ఫలితాలను తెలుసుకోవడానికి థర్డ్ పార్టీ కాల్ సెంటర్ సహకారం తీసుకుంటు న్నామని దీనిలో కూడా 98 శాతం పైగా సంతృప్తికర ఫలితాలు రావడం జరిగిందన్నారు. జైళ్ల శాఖ నిర్వహిస్తున్న ఆనందాశ్రమాలకు ఇప్పటి వరకు 1818 బిక్షగాళ్లు రాగా వారిలో 1461మందిని తిరిగి బిక్షాటన చేయమన్న హామీతో వదిలివేయడం జరిగిందన్నారు. ఆనందాశ్రమం స్టార్ హోటల్ లాగా ఉంటుందని డిజి వివరించారు. గంగిరెద్దుల ఆడించే వారిని బుడగజంగాలు వంటి సాంప్రదాయక వృత్తులు చేసుకుంటున్న వారిని పరిగణించడం లేదని, వారిని ఇప్పటి వరకు తీసుకురాలేదని భవిష్యత్తులో కూడా తీసుకురామని డిజి స్పష్టం చేశారు. అదేవిధంగా బుడగజంగాల వంటి సాంప్రదాయక వేషధారణ ఉన్న వారిని కూడా ఆనందాశ్రమాలకు తీసుకురావడం జరగదని డిజి వివరించారు. రిపబ్లిక్ డే సందర్భంగా ఖైదీల క్షమాభిక్షకు సంబంధించి ప్రభుత్వం నుంచి జివో వచ్చిన తర్వాత తగిన నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు.



మేడారం సమ్మక్క- సారలమ్మ జాతరకు మహారాష్ట్ర గవర్నర్ విద్యాసాగర్‌రావును ఆహ్వానిస్తున్న రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు డా. కె.లక్ష్మణ్ ఆ పార్టీ నేతలు

మహారాష్ట్ర గవర్నర్, సిఎంలతో తెలంగాణ బిజెపి నేతల భేటీ

మేడారం సమ్మక్క-సారలమ్మల జాతరకు ఆహ్వానం

హైదరాబాద్, జనవరి 8 ప్రభాతవార్త: మహారాష్ట్ర గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్‌రావు, ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌ను సోమవారం బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కె. లక్ష్మణ్ బృందం కలిసింది. తెలంగాణలో ఘనంగా నిర్వహించనున్న మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు రాష్ట్ర సరిహద్దు రాష్ట్రాల గవర్నర్లను, ముఖ్య మంత్రులను ఆహ్వానించడంలో భాగంగా లక్ష్మణ్‌తోపాటు ఇతర నేతలు మహారాష్ట్ర వెళ్లారు. మొదట గవర్నర్ సిహెచ్. విద్యాసాగర్‌రావును కలిసి తెలంగాణలో గిరిజనుల అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మేడారం జాతరకు రావాలని కోరారు. లక్ష్మణ్ బృందంపై ఆహ్వానంపై మహారాష్ట్ర గవర్నర్ సానుకూలత వ్యక్తం చేశారు. తప్పకుండా మేడారం జాతరకు హాజరవుతానని బృందంలోని నేతలకు హామీ ఇచ్చారు. అనంతరం లక్ష్మణ్ బృందం మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌ను కలిసి ఆయన్ను మేడారం జాతరకు ఆహ్వానించారు. దీనిపై స్పందించిన సిఎం ఫడ్నవీస్ తప్పకుండా వస్తానని తెలిపారు గవర్నర్‌ను కలిసిన బృందంలో లక్ష్మణ్‌తోపాటు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.టి. రాజేశ్వర్‌రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ప్రేమేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు చందా లింగయ్యదొర, వన్నాల శ్రీరాములు, ఎస్టీ మోర్చా జాతీయ కార్యదర్శి అమర్‌సింగ్ పవార్ తదితరులు పాల్గొన్నారు.

పెరేడ్ గ్రౌండ్స్‌లో గణతంత్ర దినోత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయండి: సిఎస్ ఎస్.పి.సింగ్



సోమవారం గణతంత్ర వేడుకలపై అధికారులతో సమావేశం జరుపుతున్న సిఎస్ ఎస్పీ సింగ్

హైదరాబాద్, జనవరి 8 ప్రభాతవార్త: సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జనవరి 26న జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్ల కోసం వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసుకుని, పనుల పర్యవేక్షణతో పాటు పకడ్బంది ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యాదర్శి ఎస్.పి.సింగ్ వివిధ ఉన్నతాధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సోమవారం సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం సమావేశం నిర్వహించారు. జనవరి 26న ఉదయం పరేడ్ గ్రౌండ్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రారంభమవుతాయని, గవర్నర్ ఇఎస్‌ఎల్ నరసింహన్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని అన్నారు. వేడుకలకు అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లు చేపట్టాలని పోలీసు శాఖను ఆదేశించారు. జిహెచ్‌ఎంసి ద్వారా పరేడ్‌గ్రౌండ్‌లో పారిశుధ్యం, మొబైల్ టాయిలెట్లు తదితర ఏర్పాట్లు చేపట్టాలని, గన్‌పార్కు, క్లాక్ టవర్ ఫతేమైదనాలను విద్యుదీకరించాలని తెలిపారు. రహదారులు, భవనాలు శాఖ ద్వారా అవసరమైన భారీ కేడింగ్‌తో పాటు రాజ్ భవన్, సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టు, చార్మినార్‌లతో పాటు చారిత్రక ప్రాధాన్యత భవనాలను విద్యుత్ దీపాలతో అలకరించాలని తెలిపారు. విద్యుత్ శాఖ ద్వారా నిరంతర విద్యుత్ సరఫరా, మెట్రో వాటర్ వర్క్స్ ద్వారా మంచినీటి సరఫరా, సమాచారశాఖ ద్వారామీడియాకు ఏర్పాట్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టం, ఎల్‌ఈడిటివిలు కామెంటేటర్‌ల నియామకం, వేడుకల ప్రత్యక్ష ప్రసారానికి తగు ఏర్పాట్లు చేయాలన్నారు. ఉద్యానవన శాఖ ద్వారా పరేడ్ గ్రౌడ్‌లో పుష్పాలతో అలంకరణ వినూత్నంగా ఉండాలన్నారు. వేడుకలకు హాజరయ్యే పాఠశాల విద్యార్థుల కోసం ఆర్‌టిసి ద్వారా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలన్నారు. అంబులెన్స్, అగ్నిమాపక ఏర్పాట్లు ఉండాలన్నారు.

ఈ సమావేశంలో జిఎడి ముఖ్యకార్యదర్శి అధర్‌సిన్హా, గవర్నర్ ముఖ్యకార్యదర్శి హరిప్రీత్ సింగ్, రహదారులు, భవనాల శాఖముఖ్యకార్యదర్శి సునిల్‌శర్మ, జలమండలి ఎండి దానకిషోర్, హైదరాబాద్ పోలీసు కమిషనర్ శ్రీనివాసరావు, అగ్నిమాపక శాఖ డైరక్టర్ రతన్‌కుమార్, పోలీసు అధికారులు ఎం.కె.సింగ్, అంజనీకుమార్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ యోగితారాణా, ప్రోటోకాల్ డైరక్టర్ అర్విందర్ సింగ్, నార్త్‌జోన్ డిసిపి సుమతి, సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, మిలటరీ, అగ్నిమాపక, స్కౌట్ అండ్ గైడ్స్ తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీకి గవర్నర్ నరసింహన్, నేడు రాష్ట్రపతితో భేటీ

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి

హైదరాబాద్,జనవరి8: తెలుగు రాష్ట్రాల ఉమ్మడి గవర్నర్ ఈఎస్‌ఎల్ నరసింహన్ సోమవారం సాయంత్రం ఢిల్లీకి వెళ్లారు. మంగళవారంనాడు ఆయన రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను కలువనున్నారు. ఈ మధ్య జరిగిన గవర్నర్ల సమావేశంలో సంస్కరణల విషయంలో ఏర్పాటు చేసిన కమిటీకి నరసింహన్‌ను ఛైర్మన్‌గా నియమించారు. ఈమేరకు ఆయన రాష్ట్రపతికి నివేదిక సమర్పించనున్నారు. ఇదే సమయంలో రెండు తెలుగు రాష్ట్రాల పరిస్థితులను కూడా వివరించ నున్నారు.

మంత్రి కెటిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన మెప్మా ఉద్యోగులు

హైదరాబాద్, జనవరి 8 ప్రభాతవార్త: మెప్మా ఉద్యోగులు తమ జీతభత్యాల పెంపుదల కోసం ముఖ్యమంత్రి, పురపాలక శాఖ మంత్రిని హెచ్‌ఆర్ పాలసీని అమలు చేయాలని కోరామని తెలంగాణ రాష్ట్ర మెప్మా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు డా.ఎం.కృష్ణ చైతన్య తెలిపారు. ఈ విషయంలో మున్సిపల్ శాఖ మంత్రి అధికారులు, ఉద్యోగుల సంఘం నాయకులతో గతంలో సమావేశం ఏర్పాటు చేసి సాధ్యాసాధ్యాలపై కులంకుషంగా చర్చించి హెచ్‌ఆర్ పాలసీ అమలు పరిచేందుకు సానుకూలతను వ్యక్తపరిచారు. కాగా సోమవారం కరీంనగర్‌లో జరిగిన అభివృద్ధి కార్యాక్రమాల్లో మెప్మా ఉద్యోగులకు హెచ్‌ఆర్ పాలసీని అమలు చేసేందుకు అతి త్వరలో ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ విషయంలో మెప్మా ఉద్యోగుల తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు.

అర్చకత్వం, పౌరోహిత్యంపై అసక్తి ఉన్న బ్రాహ్మణులకు శిక్షణ: టిబిఎస్పీ యోచన

హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త: రాష్ట్రంలో అర్చకత్వం, పౌరోహిత్యంపై రోజురోజుకూ తగ్గుతున్న ఆదరణ దృష్ట్యా అసక్తి ఉన్న బ్రాహ్మణులకు శిక్షణ ఇవ్వాలని తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ (టీబీఎస్పీ) భావిస్తోంది. ఇందులో భాగంగా బ్రాహ్మణ యువకులకు మూడు నెలల నుంచి ఆరు నెలల వరకు ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వనుంది. ఈమేరకు త్వరలో జరుగనున్న టీబీఎస్పీ కార్యనిర్వాహక కమిటి సమావేశంలో తుది నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. అర్చకత్వం, పౌరోహిత్యంలో శిక్షణ పొందే బ్రాహ్మణులకు నెలకు రూ. 1000 చొప్పున స్టైపెండ్ కూడా ఇవ్వాలని యోచిస్తున్నారు. ఇటీవలి కాలంలో బ్రాహ్మణులకు ఆదరణ పూర్తిగా తగ్గిపోవడంతో జీవనోపాధికోసం ఇతరమార్గాలను ఎంచుకుంటున్నారు.తాత ముత్తాతలు సంపాదించిన ఆస్తులు కాలక్రమేణా కరిగిపోగా కాస్తో కూస్తో చదువుకుని చిన్నపాటి ఉద్యోగం చేస్తున్న కుటుంబాల పరిస్థితి కొంత మెరుగ్గా ఉండగా, మరికొందరు పౌరోహిత్యాన్నే నమ్ముకుని బతుకు బండిని వెళ్లదీస్తున్నారు. రాష్ట్రంలో బ్రాహ్మణ జనాభా దాదాపు 12 లక్షలు ఉండగా, వారిలో దాదాపు 8లక్షల మంది ఏ పూటకా పూట భారంగా వెళ్లదీస్తూ దారిద్ర్య రేఖకు దిగువన జీవిస్తున్నారంటే అతిశయోక్తి కాదు. బ్రాహ్మ ణుల్లో దాదాపు 30శాతం మంది పౌరోహిత్యం చేసుకుంటూనో, దేవాలయాల్లో పూజారులుగానో జీవనం వెళ్లదీస్తున్నారు. వీరంతా దాదాపు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారే. పూజారుల నెలసరి ఆదాయం రూ. 2 వేలకు మించని పరిస్థితిలో కటిక దారిద్ర్యంలో కుటుంబాన్ని వెళ్లదీస్తున్నారు. ఒకవేళ పౌరోహిత్యం చేసి బతుకు వెళ్లదీద్దామని ప్రయత్నించినా ఆ అవకాశాలూ అంతంత మాత్రమే. దీంతో దేవాలయాలను నమ్ముకుని కుటుంబాలకు పోషిస్తామనే విశ్వాసంలేక దేవాలయాలకు తాళంవేసి కొంతమంది క్షుద్బాధ తీర్చని పౌరోహిత్యాన్ని వదులుకుని మరికొంత మంది పొట్ట చేత పట్టుకుని పట్టణాలు, నగరాలకు వలస వస్తున్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలోని కొన్ని కూడళ్లలో మధ్యాహ్నం వరకు వేచి చూసి ఏ అవకాశమూ దొరక్క నిరాశతో ఇంటి ముఖం పట్టే బ్రాహ్మణులు రోజూ వందలసంఖ్యలోనే ఉంటారు. తాత ముత్తాతల నుంచి వచ్చిన భూములు కరిగిపోగా అన్నమో రామచంద్రా అంటూ ఉన్న ఊరిని వదిలి వలసలు వెళుతుండటంతో బ్రాహ్మణ కుటుంబాలు లేని గ్రామాలుగా మారుతున్నాయి. దీంతో అక్కడ శుభ, అశుభకార్యాలకు సైతం బ్రాహ్మణులు దొరకని పరిస్థితి నెలకొంది. మరోవైపు, పక్కనేఉన్న ఆంధ్రప్రదేశ్‌తో పోలిస్తే రాష్ట్రంలో అర్చకత్వం, పౌరోహిత్యంపై జీవిస్తున్న వారిసంఖ్య కూడా చాలా తక్కువగా ఉంది. ఇప్పటికే బెస్ట్ స్కీం ద్వారా బ్రాహ్మణులు వ్యాపారాలు నిర్వహించు కోవడానికి అవసరమైన ఆర్థిక సాయం, నిరుపేద బ్రాహ్మణుల పిల్లలకు ఉన్నత విద్యాభ్యాసం కోసం ప్రోత్సా హకాలు, చదువులో అత్యంత ప్రతిభ కనబరచిన బ్రాహ్మణ విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్‌లను టీబీఎస్పీ అందజేస్తున్నది. ఈ నేపథ్యంలో ఆసక్తి ఉన్న బ్రాహ్మణులకు అర్చకత్వం, పౌరోహిత్యం, యజ్ఞయాగాదులు, హోమాలు వంటి ఇతర వైదిక కార్యక్రమాల నిర్వహణపై టీబీఎస్పీ ప్రత్యేక శిక్షణ ఇవ్వనుంది.

శ్రీకాకుళం నుండి నెల్లూరు దాకా

నదుల అనుసంధానం

89 నీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత

పోలవరం ప్రాజెక్టుకు రాజకీయాలొద్దు

కాంగ్రెస్ పాదయాత్ర కాలక్షేపానికే : ఏపి సిఎం చంద్రబాబు



సోమవారం పోలవరం నమూనాగేట్లు స్విచ్చాన్ చేస్తున్న ఎపి సిఎం చంద్రబాబు

పోలవరం, జనవరి 8, ప్రభాతవార్త: పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో రాజకీయ శూన్యతతో కొంతమంది చేసే విమర్శలు ప్రాజెక్టును ఆపలే వని నిర్ణీత సమయంలో ప్రాజెక్టును పూర్తిచేసేం దుకు అన్నివిధాలా కష్టపడుతున్నామని సిఎం చంద్రబాబు అన్నారు. సోమవారం పశ్చిమగోదావరిజిల్లాలో పోలవరం ప్రాజెక్టును 22వసారి సందర్శించి ముఖ్యమంత్రి అవసర మైన చర్యలకు పచ్చజెండా ఊపారు. పోలవరం ప్రాజెక్టుకు కాంగ్రెస్‌పార్టీ చేస్తున్న పాదయాత్ర కేవలం పనిలేక కాలక్షేపం కోసమేనని ఎద్దేవా చేసారు. జగన్ విమర్శలుచేసినా కాంగ్రెస్ పాద యాత్రలు జరిపినా కేవలం రాజకీయాల కోసమేనని అయితే పోలవరంవిషయంలో రాజకీయాలు చేయడం ఎంతమాత్రం సరికాదన్నారు.ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా పోలవరం ప్రాజెక్టును నిర్ణీత సమయంలో పూర్తిచేసి తీరుతామ న్నారు. ఆటంకాలు సృష్టించేశక్తులను వ్యక్తులను నిరోధిం చాల్సిన అవసరం ఎంతోవుందన్నారు.అభివృద్ధికి అడ్డుపడే వారికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతా రన్నారు. రైతాంగానికి సమృద్ధిగా నీరందించే లక్ష్యంతో అత్యంత వేగంగా పోలవరం పనులను జరుపుతున్నారని అన్ని అడ్డంకులు తీరాయని సిఎం అన్నారు. రాష్ట్రంలో రైతాంగానికి సమృద్ధిగా సేద్యపునీరు అందించడానికి 89 నీటిప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇచ్చారని వాటిని త్వరలోనే పూర్తిచేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ప్రాజెక్టు స్పిల్‌వే ప్రాంతంలో సిఎం విలేకర్లతో మాట్లాడుతూ కరువురహిత రాష్ట్రంగా ఎపిని తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఇందుకోసం ఎన్ని వేలకోట్లు ఖర్చయినా వెనుకా డేదిలేదన్నారు. పోలవరం ప్రాజెక్టుకు సంబం దించి సాంకేతిక అనుమతులన్నీ పొందడం జరిగిందని ఢిల్లీలోని టెక్నికల్ డిపార్ట్‌మెంట్‌తో చర్చించి డిజైన్ అప్ స్ట్రీమ్ మరియు డౌన్ స్ట్రీమ్ పనులను కూడా చేపడతామన్నారు. ర్యాక్‌ఫిల్ డ్యామ్ 4.9 లక్షల క్యూబిక్ మీటర్లు పని పూర్తయిందని మిగిలిన 2.3 కిలోమీటర్ల పనులు పూర్తిచేస్తామని కాంక్రీట్ వాల్ పని 4.79 లక్షల క్యూబిక్ మీటర్ల పనిజరిగిందన్నారు. యుద్ధ ప్రాతిపదికనపై 42 గేట్ల నిర్మాణపనులు కూడా పూర్తిచేసి 4 వేల టన్నుల బరువు గల ఈ గేట్లను కూడా అమర్చుతామన్నారు. గోదావరితో పాటు పెన్నా, కృష్ణా, నాగావళి వంశధార నదులను కూడా అనుసందానం చేసి ఐదు దశల్లో పనులు పూర్తిచేయడానికి సంకల్పించినట్లు తెలిపారు. తద్వారా 9 జిల్లాలకు సమృద్ధిగా సేద్యపునీటితోపాటు త్రాగునీటినికూడా అందించ గలగుతామన్నారు. శ్రీకాకుళం నుండి నెల్లూరువరకు నదులు అనుసందానంచేయడం ద్వారా మహాసంగమానికి నిదర్శన మన్నారు. సముద్ర తీరప్రాంతంలో టూరిజం ప్రాజెక్టులను అభివృద్ధిచేసి ఎ.పి.ని టూరిజంహబ్‌గా మారుస్తామన్నారు. పట్టిసీమ ప్రాజెక్టు నుండి కృష్ణాడెల్టా ఆయకట్టుకు 105 టిఎంసిల నీటిని తీసుకురావడం జరిగిందని నాగార్జున సాగర్ నుండి 140 టిఎంసిల నీటిని రాయలసీమకు మళ్ళించడం ద్వారా ఆ ప్రాంత రైతుల అవసరాలు తీరాయన్నారు. తద్వారా ఆ ప్రాంతంలో భూగర్భ జలాలు నీటిమట్టం గణనీయంగా పెరుగుతందని రాష్ట్రవ్యాప్తంగా ఏడు లక్షల నీటి గుంతలు ఏర్పాటుచేసామన్నారు. పోలవరం ప్రాజెక్టుకు ఇప్పటి వరకు రూ.16 వేల కోట్ల రూపాయలు ఖర్చుచేయడం జరిగిందని ఇందుకు సంబందించిన పూర్తి సమాచారాన్ని కేంద్ర ప్రభుత్వానికి సమర్పించామని కేంద్రం నుండి రాష్ట్రానికి రావల్సిన నిధులు రాబట్టడానికి వారితో చర్చలు జరిపామన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం భూములు కోల్పోయిన నిర్వాసితులకు అన్ని విధాల ఆదుకుని అండగా నిలబడతామని నిర్వాసితులు ఎటువంటి అపోహలకు గురికావద్దని వారికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని సిఎం హామీ ఇచ్చారు. పోలవరం పనులను వేగంగా చేయడం కోసమే తెలంగాణాలోవున్న ఏడు మండలాలను ఎంతో కష్టపడి పోలవరం పరిధిలోకి తేవడం జరిగిందని అవిలేని పక్షంలో జాతీయప్రాజెక్టుగా చేపట్టిన పోలవరానికి సరైన ప్రగతివుండేది కాదని సిఎం స్పష్టంచేసారు. సిఎం ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించి పలు సూచనలు చేసారు. నమూనా గేట్లకు స్విచ్చాన్‌చేసారు. ఆయన వెంట రాష్ట్రమంత్రులు దేవినేని, పితాని తదితరులు పాల్గొన్నారు.

గాంధీ ఆస్పత్రికి గవర్నర్ నరసింహన్

హైదరాబాద్, జనవరి8, ప్రభాతవార్త: గాంధీ ఆస్పత్రికి గవర్నర్ నరసింహన్ మరోసారి వచ్చారు. సాధారణ వైద్య పరీక్షల నిమిత్తం గవర్నర్ ఆస్పత్రికి వచ్చినట్లు తెలిసింది. ఈ సందర్భంగా గవర్నర్‌కు గాంధీ ఆస్పత్రి వైద్యులు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఐసీయూలో రోగులకు అందుతున్న సేవలు, సౌకర్యాలపై వైద్యుల వద్ద గవర్నర్ ఆరా తీశారు. గతేడాది ఆగస్టులో కుడికాలుకు ఉన్న ఆనె సమస్యకు గవర్నర్ సర్జరీ చేయించుకున్న విషయం తెలిసిందే. గతంలోనూ పలుమార్లు గవర్నర్ నరసింహన్ ఆస్పత్రికి వచ్చి వైద్యం చేసుకున్నారు.

పనిచేయని కాంట్రాక్టర్లపై చర్యలు

ఒఆర్‌ఆర్‌పై సిఎం ఒఎస్‌డి ప్రియాంక వర్గీస్ ఆకస్మిక పర్యటన

కంపెనీలు, సంస్థలు పచ్చదనం పెంపుతో భాగస్వామ్యం కావాలి

జిహెచ్‌ఎంసి, హెచ్‌ఎండిఎ అధికారులతో కలిసి పచ్చదనం చర్యలపై పరిశీలన

హైదరాబాద్, జనవరి 8 ప్రభాతవార్త: ఔటర్ రింగు రోడ్డుపై ముఖ్యమంత్రి ఓఎస్‌డి ప్రియాంక వర్గీస్ ఆకస్మిక తనిఖీ చేశారు. హరితహారంలో భాగంగా ఔటర్ వెంట చేపట్టిన పచ్చదనం పనులను పరిశీలించారు. మేడ్చేల్ కండ్లకోయ జంక్షన్ నుంచి కీసర మీదుగా పెద్ద అంబర్‌పేట విజయవాడ జాతీయ రహదారి వెంట మొక్కలు ఎదుగుదలను స్వయంగా పరిశీలించారు. కీసర జంక్షన్‌లో నాటిని మొక్కలను పరిశీలించిన ఆమె ఔటర్ వెంట రహదారితో పాటు ప్రధాన జంక్షన్లలో సర్వీస్ రోడ్లు వెంట మరిన్ని మొక్కలు నాటాలని ఇప్పటికే ఉన్న మొక్కలకు రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. మొక్కలకు నీటి సౌకర్యంపై ఆరా తీసారు. ఔటర్‌తో పాటు విజయవాడ జాతీయ రహదారిపై పలు ప్రైవేటు కంపెనీలు మొక్కలను దత్తత తీసుకుని పెంచుతున్నాయన్నారు. అక్కడ మంచి ఫలితాలు రావడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఔటర్ వెంట ఉన్న మరిన్ని కంపెనీలు సంస్థలు పచ్చదనం పెంపుతో ప్రభుత్వ చర్యలకు బాసటగా నిలవాలని కోరారు. ఆయా సంస్థలు స్వచ్ఛందంగా కార్పోరేట్ సంస్థల సామాజిక బాధ్యతగా ముందుకు వచ్చి మొక్కలకు నీటి సౌకర్యం ట్రీ గార్డుల ఏర్పాటు చేయాలన్నారు. త్వరలోనే సిఎం స్వయంగా ఔటర్‌పై ప్రయాణించి పచ్చదనం పరిశీలిస్తారని ఔటర్ రింగ్‌రోడ్డుపై మొత్తం 158 కిలోమీటర్ల పొడవుగా చక్కటి గ్రీనరీ సిఎం ఆశయం అనానరు. ఎండిన మొక్కల స్థానంలో తక్షణం మంచి ఎత్తు ఉన్న మొక్కలను నాటాలని ఆదేశం పనుల్లో అలసత్యం పర్యవేక్షణలోపం ఉన్న కాంట్రాక్టర్లను పక్కన పెట్టాలని ఆదేశించారు. ఆమె వెంట జిహెచ్‌ఎంసి, హెచ్‌ఎండిఎ అధికారులు ఉన్నారు. కాగా మంగళవారం జిహెచ్‌ఎంసి పరిధిలో ఉన్న నర్సరీలను ప్రియాంకవర్గీస్ పరిశీలించనున్నారు.

టిఆర్టీ అప్లికేషన్లలో తప్పుల సవరణకు అవకాశం: టిఎస్‌పిఎస్సీ

హైదరాబాద్, జనవరి 8 ప్రభాతవార్త: టిఆర్‌టి అప్లికేషన్‌ల్లోని బయోడేటాలో తప్పులు ఉంటే ఈనెల 9వ తేదీ నుంచి 11వ తేదీ వరకు సవరించుకోవాలని టిఎస్‌పిఎస్సీ అధికారులు అభ్యర్థులకు సూచించారు. ఒక్కసారి మాత్రమే తప్పులు సవరించే అవకాశం ఉందని వారు వెల్లడించారు. ఒకసారి తప్పులు సవరించుకున్న తర్వాత అప్లికేషన్ సబ్‌మిట్ చేసిన అనంతరం మరోసారి అవకాశం ఉండదని అధికారులు స్పష్టం చేశారు. టిఆర్‌టి సబ్జెక్టుల వారీగా వచ్చిన అప్లికేషన్లు ఇలా ఉన్నాయి. స్కూల్ అసిస్టెంట్స్ (52/2017)-145158 అపికేషన్లు, సెకండరీ గ్రేడ్ టీచర్ (53/2017)-89149, లాంగ్వేజ్ పండిట్ (54/2017) 24219,స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ ఎడ్యుకేషన్) (55/2017) 2177,ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ (50/2017) 16871 అప్లికేషన్‌ల వచ్చాయని అధికారులు ప్రకటించారు.

పంచాయతీ వ్యవస్థపై కేబినెట్‌లో ఒక్క బిసి, ఎస్సీ, ఎస్టీ మంత్రి ఎందుకు లేరు?

2వ బ్యాచ్ శిక్షణ తరగతులను ప్రారంభించిన టిడిపి అధ్యక్షుడు ఎల్.రమణ

హైదరాబాద్, జనవరి 8 ప్రభాతవార్త: రాబోయే పంచాయతీ ఎన్నికలకు కేసిఆర్ కొత్త వ్యూహంతో వస్తున్నాడనీ..పంచాయతీ వ్యవస్థపై క్యాబినెట్ కమిటీని వేశారని, అందులో కేటీఆర్, హరీష్‌రావు, ఇంద్రకరణ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావులు ఉన్నారనీ, ఈ కమిటీలో ఒక్క బిసి, ఎస్సి,ఎస్టీ మంత్రిగాని ఎందుకు లేరని? టిడిపి-టిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.రమణ ప్రశ్నించారు. టిఆర్‌ఎస్ పాలన ఏవిధంగా సాగుతున్నదో ఇదొక ఉదాహరణ మాత్రమేనన్నారు. పంచాయతీ ఎన్నికల్లో ప్రత్యక్ష ఎన్నికలే తెలుగుదేశం పార్టీ డిమాండ్ అని, దీనిపై పార్టీలో చర్చించి టిడిపి అనుసరించాల్సిన వ్యూహాన్ని నిర్ణయిస్తామని ఆయన ప్రకటించారు. సోమవారం ఎన్టీఆర్‌భవన్‌లో టిడిపి-టిఎస్ 2వ బ్యాచ్ శిక్షణ తరగతులను రమణ ప్రారంభించారు. అంతకుముందు ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈశిక్షణ తరగతుల్లో మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొంటున్నారు. ఇవి 2 రోజులు జరుగుతాయి. 4,5 తేదీల్లో నిర్వమించిన మొదటి బ్యాచ్ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈశిక్షణ తరగతులకు రావుల చంద్రశేఖర్‌రెడ్డి నేతృత్వం వహిస్తుండగా అట్లూరి రమాదేవి, డి. శ్రీశైలం, కాశీనాథ్, రాజునాయక్ సమన్వయకర్తలుగా వ్యవ హరిస్తున్నారు. ఈ2వ బ్యాచ్ శిక్షణ తరగతులను ఉద్దేశించి రమణ మాట్లాడుతూ రాజకీయాల్లో నూతన ఒరవడిని సృష్టించిన ఎన్టీఆర్ పార్టీ శ్రేణుల్లో నాయకత్వాన్ని పెంచడానికి, ప్రజల సమస్యలపై అవగాహన పెంచుకొని సమాజానికి అంకితభావంతో శ్రేణులు సేవా చేయాలనే ఉద్దేశంతో 1982లోనే ఈశిక్షణ తరగతులను ప్రారంభించారని గుర్తు చేశారు. వాటిని చంద్రబాబునాయుడు నిరంతరం కొనసాగిస్తున్నారన్నారు. ఈశిక్షణ తరగతుల్లో పాల్గొన్నవారు లోక్‌సభ స్పీకర్ అయ్యారని, కేంద్రమంత్రుల య్యారన్నారు. స్థానిక సంస్థల్లో టిడిపి రిజర్వేషన్లు కల్పించడం వల్లనే గ్రామాల్లో సామాజిక న్యాయం జరిగిందని రమణ పేర్కొన్నారు. తనలాంటి వారు రాజకీయాల్లో ఎదిగారంటే అది ఎన్టీఆర్, చంద్రబాబు వల్లనేనన్నారు. ఇటీవల బిసి గర్జనసభకు ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ వచ్చారని హాస్టల్‌లో పురుగన్నం తిని తాను ఎదిగానని అందుకు సన్నబియ్యం పథకాన్ని తీసుకొచ్చామన్నారని గుర్తు చేశారు. అంత అనుభవమునద్న ఈటలకు రాష్ట్ర క్యాబినెట్ కూర్పు ఎలా ఉందో తెలియడం లేదా? ఎందుకు మహిళలకు, మాల, మాదిగలకు క్యాబినెట్‌లో స్థానం కలిపించలేదని ఆయన ప్రశ్నించారు. పదేళ్లు దోపిడి చేసన కాంగ్రెస్ పార్టీకి, గత మూడున్నరేళ్లుగా ఇచ్చిన హామీలను తుంగలోతొక్కి రాష్ట్రాన్ని దోచుకుంటున్న టిఆర్‌ఎస్ పార్టీకి తెలుగుదేశం పార్టీ సమానదూరం పాటిస్తుందన్నారు. ప్రజా ససమ్యలపై పార్టీ వాణిని వినిపిద్దామన్నారు. 8 లక్షల మంది టిడిపి సభ్యులున్న తెలంగాణ రాష్ట్రంలో 10 వేలమంది సుశిక్షుతులైన కార్యకర్తలను తయారు చేసుకుని 2019 ఎన్నికల్లో టిడిపి జెండాను ఎగురువేద్దామన్నారు. 2019 ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టినప్పుడు ఎన్టీఆర్ నిజమైన నివాళి అని ఎల్.రమణ వెల్లడించారు. పొలిట్‌బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో టిడిపి చేసిన అభివృద్ధే ఈనాటికి కనపడుతుందన్నారు. ఆనాటి పటేల్, పట్వారీ వ్యవస్తను ఎన్టీఆర్ కూకటివేళ్లతో పెకిలించి తెలంగాణ ప్రజలకు నిజమైన స్వాతంత్ర్యమిచ్చారన్నారు. ఆలాంటి టిడిపిని తెలంగాణలో అవసరం లేదనటం విడ్డూరంగా ఉందన్నారు. 1978 ఎన్నికలతో జనతా పార్టీ నుంచి గెలిచి, కాంగ్రెష్ పార్టీలో చేరిన వారందరూ తర్వాత ఎన్నికల్లో ఓడిపోయారని, అలాగే ఇప్పుడు ఫిరాయింపు చేసిన నాయకులందరూ రాబోయే ఎన్నికల్లో ఓడిపోవడం ఖాయమన్నారు. ఇంకా ఈకార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి జి. బుచ్చిలింగం, ప్రధాన కార్యదర్శి నన్నూరి నర్సిరెడ్డి, అధికార ప్రతినిధి కొమ్మినేని సాయివికాస్, సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పి. సాయిబాబ, మైనార్టీ సెల్ అధ్యక్షుడు తాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

తొలిటెస్ట్‌లో దక్షిణాఫ్రికా విజయం



72పరుగుల తేడాతో కోహ్లీ సేన ఓటమి

కేప్‌టౌన్: దక్షిణాఫ్రికా పర్యటనని పరాజయంతో భారత్ ఆరంభించింది. దోబూచులాడిన విజయం చివరికి ఆతిథ్య జట్టుకే దక్కింది. కేప్‌టౌన్ వేదికగా జరిగిన తొలి టెస్టులో దక్షిణాఫ్రికా 72 పరుగుల తేడాతో భారత్‌ను ఓడించింది. సోమవారం ముగిసిన తొలి టెస్టులో 208 పరుగుల లక్ష్య ఛేదనకి దిగిన భారత్ జట్టు సఫారీ బౌలర్ల ధాటికి 135 పరుగులకే కుప్పకూలింది. జట్టులో రవిచంద్రన్ అశ్విన్ (53 బంతుల్లో 5ఫోర్లతో 37 పరుగులు) ఒక్కడే కాసేపు దక్షిణాఫ్రికా జట్టుని ప్రతిఘటించాడు. ఆటలో నాలుగో రోజైన సోమవారం ఓవర్ నైట్ స్కోరు 65/2తో రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన సఫారీ జట్టుని 130కే ఆలౌట్ చేసిన భారత జట్టు...ఏ దశలోనూ గెలుపు దిశగా సాగలేదు. తొలి ఇన్నింగ్స్ తరహాలోనే రెండో ఇన్నింగ్సలోనూ టాప్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్ చేతులెత్తయడంతో 41.2 ఓవర్లలోనే కుప్పకూలిపోయింది. ఓపెనర్లు మురళీ విజయ్ (13) శిఖర్ ధావన్ (16) ఆదిలోనే పెవిలియన్‌కు చేరుకోగా...ఛతేశ్వర్ పుజారా (4), విరాట్ కోహ్లీ (28), రోహిత్ శర్మ (10), సాహా (8), హార్థిక్ (1)వరుసగా పెవిలియన్‌కు క్యూకట్టేశారు. తాజా విజయంతో మూడు టెస్టుల ఈ సిరస్‌లో దక్షిణాఫ్రికా 1-0తో ఆధిక్యంలో నిలిచింది. శుక్రవారం ఆరంభమైన ఈ టెస్టులో దక్షిణాఫ్రికా జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 286 పరుగులకి ఆలౌటవగా...శనివారం టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 209 పరుగులకి కుప్పకూలిన విషయం తెలిసిందే. వర్షం కారణంగా ఆదివారం ఆట పూర్తిగా రద్దవగా....నాలుగో రోజైన సోమవారం మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ ఆసక్తిని రెంట్టింపు చేస్తూ భారత బౌలర్లు చెలరేగారు. తొలి సెషన్ ఆరంభంలోనే మహ్మద్ షమీ పదునైన బంతులతో హాసీమ్ ఆమ్లా (4), రబాడ (5)ని పెవిలియన్‌కు పంపగా...తర్వాత జస్‌ప్రీత్ బుమ్రా చెలరేగాడు. కెప్టెన్ డుప్లెసిస్ (0), డికాక్ (8) బుమ్రా బంతుల్ని అర్థం చేసుకోలేక వికెట్ సమర్పించుకున్నారు. ఒక ఎండ్‌లో వికెట్లు పడుతున్నా...హిట్టర్ డివిలియర్స్ భారీ షాట్లతో భారత్‌ని కాస్త కంగారు పెట్టారు. అయితే దక్షిణాఫ్రికా జట్టు స్కోరు 130 వద్ద డివిలియర్స్ సిక్స్ కొట్టే ప్రయత్నంలో బుమ్రా బౌలింగ్‌లోనే భువనేశ్వర్ చేతికి చిక్కాడు. గాయం కారణంగా...తొలి ఇన్నింగ్స్ మధ్యలోనే బౌలింగ్ చేయకుండా డగౌట్‌కి వెళ్లిపోయిన డేల్ స్టెయిన్ బ్యాటింగ్‌కు వచ్చాడు. కానీ...అతను బౌలింగ్ చేయడని ఇప్పటికే దక్షిణాఫ్రికా బోర్డు ప్రకటించిన నేపథ్యంలో ముగ్గురు పేసర్లే భారత్ టాప్ ఆర్డర్‌ను ఎదుర్కొన్నారు.

స్కోరు వివరాలు:

దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్ : 286 ఆలౌట్

భారత్ తొలి ఇన్నింగ్స్ : 209 ఆలౌట్

దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్: 130 ఆలౌట్

భారత్ రెండో ఇన్నింగ్స్ : 135 ఆలౌట్

ధోనీ రికార్డులు బద్దలు కొట్టిన సాహా



వృద్ధిమాన్ సాహా

కేప్‌టౌన్: దక్షిణాఫ్రికాతో జరుగుతున్న తొలి టెస్టులో టీమిండియా వికెట్ కీపర్ వృద్ధిమాన్ సాహా అరుదైన రికార్డుని సాధించాడు. టీమిండియా తరుపున ఒక టెస్టులో అత్యధిక క్యాచ్‌లు అందుకున్న వికెట్ కీపర్‌గా ధోని రికార్డుని అధిగమించాడు. కేప్‌టౌన్ టెస్టులో తొలి ఇన్నింగ్స్‌లో ఐదు క్యాచ్‌లు అందుకున్న సాహా...రెండో ఇన్నింగ్స్‌లోనూ ఐదు క్యాచ్‌లు అందుకున్నాడు. తద్వారా పది వికెట్లను పడగొట్టడంలో భాగస్వామ్యం సాధించిన తొలి వికెట్ కీపర్‌గా అరుదైన ఘనత సాధించాడు. 2014-15 సీజన్‌లో మెల్‌బోర్న్ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టులో టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోని వికెట్ కీపర్‌గా 9 మంది బ్యాట్స్‌మెన్‌ను పెవిలియన్‌కు చేర్చాడు. ఇదిలా ఉంటే కేప్‌టౌన్ వేదికగా సొంతగడ్డపై భారత్‌తో జరిగిన తొలి టెస్టులో ఆతిథ్య దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్‌లో 130 పరుగులకే ఆలౌటైంది. వర్షం కారణంగా మూడో రోజు ఆట రద్దు అయిన నేపథ్యంలో నాలుగో రోజైన సోమవారం ఓవర్‌నైట్ స్కోరు 65/2తో ఇన్నింగ్స్‌ను కొనసాగించిన దక్షిణాఫ్రికా భారత పేసర్ల దాటికి వరుసగా వికెట్లు కోల్పోయింది. నాలుగో రోజు ఆటలో డివిలియన్స్ (35), కేశవ్ మహారాజ్ (15) మినహా మరే బ్యాట్స్‌మెన్ రెండంకెల స్కోరు చేయలేదు. అలా వచ్చి ఇలా ఔటయ్యారు. దీంతో రెండో ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా 41.2 ఓవర్లకు గాను 130 పరుగులు చేసి ఆలౌటైంది. దీంతో తొలి ఇన్నింగ్స్‌లో 77 పరుగుల ఆధిక్యం కలుపుకుని కోహ్లీసేనకు 208 పరుగుల విజయ లక్ష్యాన్ని నిర్దేశించింది.

భారత బౌలర్లలో షమీ, బుమ్రా చెరో 3 వికెట్లు తీసుకోగా...భువీ, పాండ్యా తలో 2 వికెట్లు తీసుకున్నారు. తొలి ఇన్నింగ్స్‌లోనూ ఈ నలుగురు బౌలర్లకు వికెట్లు దక్కాయి. రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ భారత్ తరుపున నలుగురు ఫాస్ట్ బౌలర్లు కనీసం ఒక వికెట్‌నైనా తమ ఖాతాలో వేసుకోవడం ఇదే తొలిసారి కావడం విశేషం.

ఆర్చర్ 'సురేఖ' పట్ల ఎందుకీ వివక్ష?



'వార్త' క్రీడాప్రతినిధి, తిరుపతి: ఆటగాళ్ల పట్ల పారదర్శకంగా వ్యవహరించాల్సిన రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ వివక్ష చూపుతోంది. ఈనేపథ్యంలో ప్రభుత్వ ఆశయం బెడిసి కొట్టి విమర్శల పాలవుతోంది. క్రీడాకారుల పట్ల శాప్ అధికారులు ఒక్కో విధంగా వ్యవహరించడం పలు ఆరోపణలకు దారి తీస్తోంది. రియో ఒలింపిక్స్‌లో రజతం సాధించిన పివి సింధు, క్వార్టర్ ఫైనలిస్టు శ్రీకాంత్‌కు ఆగమేఘాలపై నగదు, వెయ్యి గజాల స్థలం, గ్రూప్ 1 ఉద్యోగం ఇచ్చేస్తూ జివో విడుదల చేశారు. అయితే ఆర్చరీక్రీడాకారిణి జ్యోతి సురేఖకు రూ.కోటి, ఐదువందల గజాల స్థలం, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని స్వయంగా ముఖ్యమంత్రి ఆదేశించినా స్పందించక పోవడం గమనార్హం. గత ఏడాది ఆగస్టు 30న ముఖ్యమంత్రి ఆదేశిస్తే ఇప్పటికీ ప్రతిపాదన దశలోనే ఫైల్ వుంది. పైగా ఆమెకు ప్రకటించిన నజరానా కోటిలో కోతకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. సర్కార్ వివక్షకు జ్యోతి సురేఖ నిలువుటద్దం పడుతోంది. అడుగడుగునా ఇబ్బందులు ఎదురవుతున్నా అధికమించి పతకాలు కొల్లగొట్టినప్పటికీ ఛీత్కారాలు తప్పడం లేదు. ప్రోత్సహించాల్సిన వాళ్లే స్పాన్సర్లు దక్కకుండా చేస్తున్నారంటే సురేఖ పట్ల ఎంత వివక్ష చూపుతున్నారో ఇట్టే తెలుస్తోంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో 21 పతకాలను తన ఖాతాలో వెసుకుని రికార్డు సృష్టించి అటు దేశానికి, ఇటు రాష్ట్రానికి ఖ్యాతి తెచ్చి పెట్టినా సవతి తల్లి ప్రేమ ఎదుర్కోక తప్పడం లేదు.

గత ఏడాది ఎప్రిల్‌లో నూతన క్రీడా పాలసీ 2017-2022కి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దీంతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించే క్రీడాకారులకు భారీ నజరానా ముట్టనుంది. ప్రభుత్వ విధానాలను క్రీడాశాఖ తుంగలో తొక్కి ఆటగాళ్లకు అందాల్సిన నగదు పురస్కారాల్లో కోత పెడుతోంది. నూతన పాలసీ మేరకు ఆర్చర్ జ్యోతిసురేఖకు ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా కోటి రూపాయలు అందాల్సి వుంది. అయితే 77.30 లక్షల రూపాయల నగదు పురస్కారం మాత్రమే విడుదల చేసే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఏడేళ్లుగా దేశానికి ప్రతినిధ్యం వహించి కాంపౌండ్ విభాగంలో దేశంలో ప్రథమ స్థానం, అంతర్జాతీయస్థాయిలో 18ర్యాంక్‌లో నిలిచిన జ్యోతిసురేఖ అర్జున అవార్డును అందుకుంది. విదేశాల్లో శిక్షణ, విల్లు, బాణాలు కొనుగోలుకు కోటికిపై వ్యయం చేశారు. ఆర్థిక కష్టాలను సైతం అధికమించి పతకాలు సాధిస్తున్న సురేఖ విజయవాడలో అడుగు పెట్టినప్పటికీ శాప్ అధికారులు కన్నెత్తి చూడలేదంటే ఇంతకన్నా అవమానం మరొకటి లేదు. ఆసియా ఛాంపియన్‌షిప్‌కు ముందు 18 పతకాలను సొంతం చేసుకుంది. ఢాకా ఆసియా ఆర్చరీ చాంపియన్‌షిప్‌లో మిక్స్‌డ్ టీమ్, వ్యక్తిగత విభాగంలో ఒకస్వర్ణం, రెండురజతాలు చేజిక్కించుకుంది. ప్రపంచ ఆర్చరీ, ప్రపంచ వర్సిటీలు, ఆసియా క్రీడలు, ఆసియా చాంపియన్‌షిప్‌లలో ఒక మెరుపు మెరిసినా వివక్ష తప్పడం లేదని సురేఖ తండ్రి వాపోయారు. వివక్ష చూపలేదని అధికారులు స్పష్టం చేస్తే నగదు పురస్కారంతో పాటు తన యావదాస్తిని ప్రభుత్వానికే అప్పగిస్తానని వెల్లడించారు. కాగా, జ్యోతిసురేఖకు ముఖ్యమంత్రి ప్రకటించిన పురస్కారాలకు సంబంధిన ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు క్రీడలశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్వీ సుబ్రమణ్యం వెల్లడించారు. ప్రభుత్వం ఎవరి పట్ల వివక్షచూపడం లేదని స్పష్టంచేశారు.

'హాకీ'రజనీ పరిస్థితి అంతే

రియో ఒలింపిక్స్‌లో పాల్గొన్న భారత మహిళల హాకీ జట్టుకు రాష్ట్రం నుంచి గోల్‌కీపర్‌గా ప్రాతినిథ్యం వహించిన మొదటి క్రీడాకారిణిగా ఇ.రజనీ ఖ్యాతి పొందింది. అదేవిధంగా గత ఏడాది ఆసియా కప్ నెగ్గిన భారత మహిళల జట్టుకు గోల్‌కీపర్‌గా ప్రాతినిధ్యం వహించి స్వర్ణం చేజిక్కించున్న రజనీకి సైతం వివక్ష తప్పలేదు. రియో ఒలింపిక్స్‌లో రజతం నెగ్గిన పివి సింధు, క్వార్టర్ ఫైనలిస్టు శ్రీకాంత్‌కు విజయవాడలో ఘన సత్కారం లభించినప్పటికీ రజనీకి పిలుపు లేదు. చివరల్లో శాప్ మాజీ చైర్మన్ పిఆర్ మోహన్ గుర్తు చేయడంతో ముఖ్యమంత్రి నగదు పురస్కారం, స్థలం కేటాయిస్తామని ప్రకటించారు. అయితే ఆసియాకప్ నెగ్గిన తర్వాత ముఖ్యమంత్రిని కలిసింది. తిరుపతి సమీపంలో స్థలాన్ని పరిశీలించినప్పటికీ ఇంకా కేటాయించ లేదు.

హెచ్‌సిఎ తీరుపై అజార్ ఆగ్రహం



ఫతేమైదాన్, జనవరి 8 ప్రభాతవార్త: హైదరాబాద్ క్రికెట్ సంఘం హెచ్‌సిఎ, తీరుపై భారత మాజీ క్రికెట్ జట్టు మాజీ క్యాప్టెన్ పద్మశ్రీ అవార్డు గ్రహిత మహ్మద్ అజారుద్దీన్ హెచ్‌సిఎపై అగ్రహం వ్యక్తం చేశాడు. 10 ఏండ్ల భారత జట్టు క్యాప్టెన్‌గా పనిచేసిన తనను హైదరాబాద్ క్రికెట్ సంఘం తీవ్రంగా అవమానించిందని అజారుద్దీన్ తీవ్రంగా విమర్శించారు. ఆదివారం ఉప్పల్‌స్టేడియంలో హెచ్‌సిఎ అధ్యక్షుడు వివేకానంద ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ సమావేశానికి అనుమతించకపోవడంతో సుమారు గంట సేపు బయటనే నిలిచున్నానని ఆయన అవేదన వ్యక్తం చేశాడు. ఇది తనను తీవ్రంగా అవమానించడమేనని, హెచ్‌సిఎ పనితీరు సవ్వంగా లేదని సోమవారం ఈ ఘటనపై స్పందించాడు. నేను హైదరాబాద్ ఆటగాడినని 10 ఏండ్లు భాతర దేశానికి క్రికెట్‌కు కెప్టెన్‌గా నాయకత్వం వహించానని, కనీసం జీవితంలో ఒక్కసారైనా బ్యాట్‌లేదా, బంతి పట్టని వారు క్రికెట్‌పరిపాలన కొనసాగిస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. హైదరాబాద్ క్రికెట్ సంఘంలోని సభ్యులంతా మద్ధతు పలికితే హెచ్‌సిఎ అధ్యక్షుడిగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అజర్ పేర్కొన్నారు. హెచ్‌సిఎ తనకు ఎంతో పేరు ప్రతిష్టలు తీసుకువచ్చి పెట్టిందని, తిరిగి హైదరాబాద్ క్రికెట్‌కు ఎంతో కొంత సేవ చేయడమే తమ లక్ష్యమన్నాడు. ప్రొబిషన్‌పై తన విజెతనే ప్రశ్నించే అధికారం ఎవరికి లేదని అభ్యర్థిని పేర్కొన్నారు. హెచ్‌సిఏలో ఉన్న అవినీతిని ప్రశ్నించడానికి తాను ప్రయత్నిస్తానని ఆయన తెలిపారు. హైదరాబాద్ క్రికెట్ సంఘం పాలనంత అప్రజాస్వామికంగా జరుగుతుందని ఆయన అన్నారు. మ్యాచ్ ఫిక్సింగ్‌లో పాల్గొన్న నేరానికి బిసిసిఐ అజర్‌ను జీవితకాలం నిషేధించిన విషయం మనకు తెలిసిందే.

సఫారీ గడ్డపై అరుదైన రికార్డు



షమీ

కేప్‌టౌన్: దక్షిణాఫ్రికా గడ్డపై భారత్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీ అరుదైన మైలురాయిని అందుకున్నాడు. కేప్‌టౌన్ వేదికగా జరుగుతున్న తొలి టెస్టులో రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి మొత్తం 4 వికెట్లు పడగొట్టిన షమీ...విదేశీ గడ్డపై 50పై చిలుకు వికెట్లు పడగొట్టిన భారత 14వ బౌలర్‌గా రికార్డు నెలకొల్పాడు. టెస్టుల్లో నాలుగో రోజైన సోమవారం దక్షిణాఫ్రికా నైట్ వాచ్‌మన్ రబాడ (5)ని ఔట్ చేయడం ద్వారా...షమీ ఈఘనత సాధించాడు. విదేశీ గడ్డపై ఎక్కువ వికెట్లు తీసిన భారత బౌలర్ల జాబితాలో స్పిన్ దిగ్గజం అనిల్ కుంబ్లే 200 వికెట్లతో అగ్రస్థానంలో ఉండగా...కపిల్ దేవ్ (155), జహీర్ ఖాన్ (147), భిషన్ సింగ్ బేడి (123), హర్భజన్ సింగ్ (117), జవగళ్ శ్రీనాథ్ (117), ఇషాంత్ శర్మ (110), చంద్రశేఖర్ (92), రవిశాస్త్రి (65), వెంకటరాఘవన్ (62), బికెపి ప్రసాద్ (55), శ్రీశాంత్ (54) తర్వాత స్థానాల్లో ఉన్నారు. ఈ మ్యాచ్‌లో భారత్‌కు 208 పరుగుల టార్గెట్‌ని దక్షిణాఫ్రికా నిర్ధేశించింది.

చెన్నై సూపర్ కింగ్స్ ట్రైనర్‌గా గ్రెగరీ కింగ్

చెన్నై: భారత జట్టు మాజీ ట్రైనర్ అయిన గ్రెగరీ కింగ్‌ను చెన్నై సూపర్‌కింగ్స్ తమజట్టుకు ట్రైనర్‌గా నియమించింది. గత ఎనిమిది సీజన్ల నుంచి జట్టుకు సహకారమందిస్తోన్న గ్రెగరీనే ఆ జట్టుకు సరైన ట్రైనరని భావిస్తూ ఈ నిర్ణయం తీసుకుంది. ఆటగాళ్లతో, కోచ్‌లతో, సహాయ సిబ్బంది, యజమానుల మధ్య చెన్నై సూపర్ కింగ్స్ మంచి సంబంధాన్ని కొనసాగిస్తూ ఉంటుంది. నేను మంచి జట్టుతో కలిసి ప్రయాణిస్తున్నాను. మొదటి ఎనిమిది సీజన్లలోనూ నేను ఈజట్టులో భాగమైనందుకు సంతోషిస్తున్నానని గ్రెగరీ కింగ్ తన ఆనందాన్ని వ్యక్తపరిచాడు. ఐపిఎల్ ఎప్పుడు మొదలవుతుందో అనే ఆతురతతో ఎదురు చూస్తున్నా. మళ్లీ పాత మిత్రులను ఎప్పుడు కలుస్తానా అని ఆదుర్దాగా ఉందంటూ తన మనోగతాన్ని వ్యక్తపరిచాడు.

• ముక్కోణపు సిరీస్‌లో బెన్‌స్టోక్స్‌కు చోటు



ఢిల్లీ: ఇంగ్లాండ్ స్టార్ ఆల్‌రౌండర్ బెన్‌స్టోక్స్‌కు మరోసారి జట్టులో స్థానం దక్కించుకున్నాడు. స్థానం అయితే దక్కించుకున్నాడు కానీ ఈ సారైనా ఆడతాడా లేదా అని అభిమానులు ఆశగా ఎదురుచూస్తున్నారు. యాషెస్ సిరీస్, ఆ తర్వాత ఆసీస్‌తో వన్డే సిరీస్ కోసం ఎంపిక చేసిన ఇంగ్లాండ్ జట్టులో చోటు సంపాదించుకున్న స్టోక్స్ ఆ తర్వాత యాషెస్‌లో ఆడని సంగతి తెలిసిందే. అలాగే వన్డే సిరీస్ జట్టు నుంచి అతన్ని తప్పిస్తున్నట్లు తాజాగా ఇంగ్లాండ్, వేల్స్ బోర్డు ప్రకటించిన సంగతి తెలిసిందే. గత ఏడాది వెస్టిండీస్‌పై విజయం అనంతరం బ్రిస్టల్‌లో ఓ బార్‌కు వెళ్లిన స్టోక్స్ అక్కడ ఘర్షణ వివాదంలో చిక్కుకున్నాడు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు. పోలీసుల నుంచి ఎలాంటి క్లియరెన్స్ రాకపోవడంతో స్టోక్స్ జట్టులో స్థానం దక్కించుకున్నా...మ్యాచ్‌లు ఆడలేకపోతున్నాడు.

తాజాగా ఇంగ్లాండ్-ఆసీస్-న్యూజిలాండ్ మధ్య ఫిబ్రవరి 7 నుంచి ముక్కోణపు టీ20 సిరీస్ జరగనుంది. ఈ సిరీస్ కోసం ఇంగ్లాండ్ స్టోక్స్‌కు జట్టులో స్థానం కల్పించింది. సిరీస్ జరిగే సమయంలో విచారణ ఉంటుందో లేదో 48 గంటల్లో స్టోక్స్‌కు తెలియజేస్తామని పోలీసులు తెలిపారు. దీంతో జట్టులో చోటు దక్కించుకున్న స్టోక్స్ పరిస్థితి ఆగమ్యగోచరమే. స్టోక్ ఐపిఎల్‌కు ఉంటాడని ఆదేశ బోర్డు తాజాగా ప్రకటించిన విషయం తెలిసిందే.

ఫుట్‌బాల్ ప్లేయర్‌గా బోల్ట్



న్యూఢిల్లీ: ఎనిమిది సార్లు ఒలింపిక్స్ విజేత ఉస్సేన్ బోల్ట్ తన మనోగతాన్ని బయిటపెట్టాడు. తాజాగా తనకు ఫుట్‌బాల్‌లో కాలు పెట్టాలని యోచిస్తున్నాడు. ఇదే ఉద్ధేశ్యంతో ఫుట్‌బాల్ క్లబ్‌లో చేరాలని మాంచెస్టర్ యునైటెడ్ క్లబ్ లెజెండ్ సర్ అలెక్స్ ఫెర్గ్యూసన్‌ను సంప్రదించాడు. ఈ సమావేశంలో బోల్ట్‌కు ఒక పరీక్షను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. దానికి సిద్ధమైన బోల్ట్ మార్చి నెలలో బొరాస్సియా డార్ట్‌మండ్‌లో ఆడాల్సి ఉంది. ఈ మ్యాచ్‌లో ప్రతిభ ఆధారంగా భవిష్యత్ ఫుట్‌బాల్‌లో కొనసాగాలా లేదా అన్నది ఆలోచిస్తామని యునైటెడ్ క్లబ్ వారు ఆలోచించనున్నారట. గతేడాది లండన్‌లో జరిగిన ఒలింపిక్స్‌లో గాయంకావడంతో అథ్లెటిక్స్ నుంచితప్పుకుంటున్నట్లు ప్రకటించాడు.

ఈగాయం నుంచి త్వరగానే కోలుకున్న బోల్ట్ మాంచెస్టర్ యునైటెడ్ జట్టు తరుపున ఫుట్‌బాల్ ఆడాలని అలెక్స్ ఫెర్గ్యూసన్‌ను సంప్రదించాడు. నా కెరీర్ ఇప్పటి వరకు చాలా విజయవంతంగా దూసుకెళ్లింది. ఇక మీదటకూడా అలానే కొనసాగాలని కోరుకుంటున్నానని తన మనోగతాన్ని బయిటపెట్టాడు.

యాషెస్ సిరీస్ ఆస్ట్రేలియా కైవసం



ఇంగ్లాండ్‌పై సిరీస్ చేజిక్కించుకున్న ఆసీస్

రిక్తహస్తాలతో ఇంగ్లండ్ ఇంటికి

స్మిత్ సేనకు ప్రశంసల జల్లు

ప్రభాతవార్త స్పోర్ట్స్ ప్రతినిధి: ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్‌లో ఆస్ట్రేలియా తిరుగులేని ప్రదర్శనతో దుమ్మురేపింది. ఐదు టెస్టుల యాషెస్ సిరీస్‌ను స్మిత్ 4-0తో చేజిక్కించుకుంది. ఇంగ్లాడ్‌తో సిడ్నీ వేదికగా జరిగిన చివరి టెస్టులో ఇంగ్లాండ్‌పై ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ 123 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.

తమకు తిరుగులేదని నిరూపించింది. ఈసిరీస్‌లో ఇంగ్లాండ్‌కు ఎక్కడా అవకాశం ఇవ్వకుండా ఆసీస్ సిరీస్‌ను ఎగరేసుకుంది. ఆస్ట్రేలియా బౌలర్ల ముందు నిలవలేకపోయినా ఇంగ్లాండ్ ఆటగాళ్లు భారీ మూల్యం చెల్లించుకుని సిరీస్‌ను భారంగా ముగించారు.

123 పరుగుల తేడాతో ఐదో టెస్టులో ఆసీస్ విజయం.

పగుల లోటుతో రెండో ఇన్నింగ్స్‌ను ఆరంభించిన ఇంగ్లాండ్ జట్టు 180 పరుగులకే కుప్పకూలిపోయింది. ఆస్ట్రేలియా పతనాన్ని (4/39), నాథన్ లియోన్ (3/54) క్రమం తప్పకుండా వికెట్లు పడగొట్టి ఇంగ్లాండ్ పతనాన్ని శాసించాడు. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ జట్టు 346 పరుగులకి తొలి ఇన్నింగ్స్‌లో ఆలౌటవ్వగా...ఆస్ట్రేలియా జట్టు ఉస్మాన్ ఖవాజా (171), షాన్ మార్ష్ (156), మిచెల్ మార్ష్ (101) శతకాల మోత మోగించడంతో 649/7వద్ద తొలి ఇన్నింగ్స్‌ని డిక్లేర్ చేసింది. దీంతో 303 పరుగుల తొలి ఇన్నింగ్స్ లోటుతో రెండో ఇన్నింగ్స్ ఆడిన ఇంగ్లాండ్ జట్టు ఏ దశలోనూ మ్యాచ్‌ను కాపాడుకునే దిశగా బ్యాటింగ్ చేయలేకపోయింది. కెప్టెన్ జో రూట్ (58 రిటైర్డ్ ఔట్) ఒక్కడే పర్వాలేదనిపించినా...సోమవారం అనారోగ్యం కారణంగా అతను క్రీజులోకి రాలేకపోయాడు. ఈ సిరీస్‌లో స్టీవ్ స్మిత్ 137.40యావరేజీతో 687 పరుగులతో కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. ఇంగ్లాండ్‌ను కుప్పకూల్చిన కమిన్స్‌కు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ దక్కగా కెప్టెన్ ఇన్నింగ్స్‌తో ఆసీస్‌కు విజయాలను అందించిన స్మిత్ మ్యాచ్ ఆఫ్ ద సిరీస్ అవార్డుని సైతం అందుకున్నాడు.

సిరీస్ విజయంలో కీలక పాత్ర పోషించిన బౌలర్లు

ఈ సిరీస్‌లో ఇంగ్లాండ్‌పై ఆస్ట్రేలియా విజయం సాధించడంలో బౌలర్లు కీలక పాత్ర పోషించారు. కనీస ప్రదర్శన ఇవ్వలేకపోయిన ఇంగ్లీష్ బౌలర్లు ఏమాత్రం ప్రభావం చూపని ఆసీస్ గడ్డపై...ఆతిథ్య జట్టుకు చెందిన నలుగురు బౌలర్లు ఒక్కొక్కరు ఇరవైకి పైగా వికెట్లు సాధించారు. ఈ సిరీస్‌లో ఆస్ట్రేలియాకు చెందిన బౌలర్లు మిచెల్ స్టార్క్ (22), జోష్ హెజల్ ఉడ్ (21), కమ్మిన్స్ (23), నాథన్ లియాన (21) ఇలా ప్రతి ఒక్కరు 20కిపైగా వికెట్లు తీసి జట్టు విజయాల్లో కీలకపాత్ర పోషించారు. దీన్ని బట్టి ఆసీస్ బౌలింగ్ ఎంత దుర్భేద్యంగా ఉందో అర్థం అవుతుంది. ఇలా యాషెస్ సిరీస్‌లో నలుగురు బౌలర్లు ఇరవైకి పైగా వికెట్లు సాధించడం ఇది రెండో సారి. 2006-07 జరిగిన యాషెస్ సిరీస్‌లో స్టువార్ట్ క్లార్క్ (26), షేన్ వార్న్ (23), మెక్ గ్రాత్ (21), బ్రెట్ లీ(20) ఈ ఘనత సాధిఇంచారు. ఆపై దశాబ్ధ కాలం తర్వాత ఆస్ట్రేలియా తిరిగి ఆ ఫీట్‌ను అందుకుంది. మరోవైపు పర్యాటక ఇంగ్లాండ్ జట్టులో జేమ్స్ అండర్సన్ ఒక్కడే 17 వికెట్లు తీసుకున్నాడు.

బ్యాట్స్‌మెన్‌ల హవా

ఆసీస్ బౌలర్లకు పోటీగా బ్యాట్స్‌మెన్ పరుగులు రాబట్టారు. కెప్టెన్ స్టీవ్ స్మిత్ అద్భుత ఫామ్‌ను యాషెస్ సిరీస్‌లోనూ కొనసాగించాడు. ఈ సిరీస్‌లో అత్యధికంగా 687 పరుగులతో అగ్రస్థానంలో నిలిచాడు. తర్వాత స్థానాలలో షాన్ మార్ష్ (445), డేవిడ్ వార్నర్ (441) పరుగులతో తర్వాత స్థానాలలో ఉన్నారు. కీలక సమయాల్లో ఉస్మాన్ ఖవాజా, మిచెల్ మార్ష్, షాన్‌లు రాణించడంతో ఆసీస్‌కు తిరుగులేకుండా పోయింది.

సిరీస్‌లో ఆస్ట్రేలియా విజయాలు ఇలా

ఈ సిరీస్‌లో భాగంగా బ్రిస్బేన్ వేదికగా జరిగిన తొలి టెస్టులో ఆస్ట్రేలియా 10 వికెట్ల తేడాతో విజయం సాదించగా...అడిలైడ్ వేదికగా జరిగిన రెండో టెస్టులో 120 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఇక, పెర్త్ వేదికగా జరిగిన మూడో టెస్టులో కెప్టెన్ స్టీవ్ స్మిత్ డబుల్ సెంచరీ (239)తో రాణించడంతో ఇన్నింగ్స్ 41 పరుగుల తేడాతో ఆసీస్ భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఆ తర్వాత మెల్‌బోర్న్ వేదికగా జరిగిన బాక్సింగ్ డే టెస్టుకు వరుణుడు అడ్డంకిగా మారడంతో డ్రాగా ముగిసింది. మ్యాచ్ అనంతరం మెల్‌బోర్న్ పిచ్‌పై ఐసిసి పూర్ రేటింగ్ ఇచ్చిన సంగతి కూడా తెలిసిందే. తాజాగా సిడ్నీ వేదికగా జరిగిన చివరి టెస్టులో ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ 123 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌ను 4-0తో కైవసం చేసుకోవడంతో ఆసీస్ మాజీ క్రికెటర్లు స్మిత్ సేనపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

టెస్టు ర్యాంకింగ్స్‌లో మూడో స్థానానికి ఆసీస్

5 మ్యాచ్‌ల యాషెస్‌సిరీస్‌ను 4-0తో ఆస్ట్రేలియా కైవసం చేసుకోవడంతో 104 పాయింట్లతో తాజా ఆసీస్ ఐసిసి టెస్టు ర్యాంకింగ్స్‌లో 3వ స్థానానికి ఎగబాకింది. మరో పక్క ఇంగ్లాండ్ ఐదో స్థానానికి పడిపోయింది. 124 పాయింట్లతో భారత్ అగ్రస్థానంలో కొనసాగుతోంది.

ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్‌కు వివాదం కారణంగా బెన్ స్టోక్స్ దూరం కావడంతో ఇంగ్లాండ్‌కు ఆలోటు తీవ్రంగా కనిపించింది. ఈ సిరీస్‌లో కెప్టెన్ జో రూట్ పోరాట పటిమ ప్రదర్శించినా మిగతా బ్యాట్స్‌మెన్ సహకారం అందించక పోవడం ఇంగ్లాండ్ ఘోర ఓటమికి కారణంగా చెప్పవచ్చు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.